2-11Pg1exHMNWJQE.qxdO/P:2-11Pg1exHMNWJQE.qxd 1/1/02 9:15 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

శ్రీకాకుళం

: fb.com/vaartha Digital

Published from Srikakulam ,Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem

2-11-2025 ఆదివారం సంపుటి: 31 సంచిక: 271 పేజీలు: 16 వెల: 8.00

వాయు కాలుష్యానికి 17 లక్షలమంది బలి

భారత్‌కు మూడు గిన్నిస్ రికార్డులు 5లో

## ప్రపంచ పర్యాటకంలో ఎపిని నిలబెడతాం



### 4 నుంచి 6 దాకా లండన్‌లో మంత్రి దుర్గేష్ పర్యటన

**విజయవాడ,నవంబరు 1,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచ పర్యాటక యవనికపై ఏపీని నిలబెడుతామని మంత్రి కందుల దుర్గేష్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్రసాంస్కృతిక వైభవాన్ని పరిచయం చేయడంతో పాటు రాష్ట్రాన్ని ప్రపంచ పర్యాటక గమ్యస్థానంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా మంత్రి కందుల దుర్గేష్ నవంబర్ 4 నుండి 6 వరకు లండన్ లో పర్యటించనున్నారు. సుస్థిర పర్యాటక రంగ వృద్ధి, డిజిటలైజేషన్ చేయడం, ఇన్ బౌండ్ టూరిజంను మెరుగుపరిచే ఉద్దేశంతో మూడు రోజులపాటు లండన్ దేశంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగే వరల్డ్ ట్రావెల్ మార్కెట్ (డబ్ల్యూటీఎం)2025 సమావేశంలో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా లండన్ లో 30 మంది ప్రతినిధులతో ప్రత్యేకంగా చర్చించనున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటకానికి ప్రమోషన్ కల్పించనున్నారు. పర్యాటక రంగం అభివృద్ధికి ఏపీ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను, విప్లవాత్మక నిర్ణయాలను వెల్లడించి అక్కడికి వచ్చే ఇన్వెస్టర్లను ఆకర్షించనున్నారు.వరల్డ్ ట్రావెల్ మార్కెట్ వేదికగా ఏపీ స్టాల్ ను ఏర్పాటు చేసి రాష్ట్రంలోని అద్భుతమైన సహజ సిద్ధ ప్రదేశాలు, చరిత్ర, వారసత్వ సంపదను ప్రపంచ దేశాల పర్యాటకులకు తెలిపేలా ప్రచారం చేయనున్నారు. రాష్ట్రానికి సంబంధించిన ప్రఖ్యాత పర్యాటక ప్రదేశాల ఛాయాచిత్రాల ప్రదర్శనను ప్రదర్శించనున్నారు. అంతేగాక ఏపీ బృందంతో పాటు ప్రఖ్యాత స్టేక్ హోల్డర్స్ ను, ట్రావెల్ ఆపరేటర్లను తీసుకెళ్లనున్నారు. అక్కడికి వచ్చే ప్రతినిధులకు కూచిపూడి నృత్యంతో స్వాగతం పలికి, అరకు కాఫీని, ఆంధ్రా ఫేమస్ పూతరేకుల రుచి చూపించడంతో పాటు జీఐ ట్యాగ్ పొందిన ఏటికొప్పాక, కొండపల్లి బొమ్మలను బహుమతిగా అందించనున్నారు. లండన్ పర్యటనలో భాగంగా పలు దేశాల్లో పర్యాటక రంగం ఎలా అభివృద్ధి చెందుతున్నదో అధ్యయనం చేసి ఏపీ పర్యాటకానికి అంతర్జాతీయ స్థాయి గుర్తింపు తీసుకువచ్చేందుకు చర్యలు తీసుకుంటామని, ఏపీకి ప్రపంచ వ్యాప్తంగా ఉన్న పర్యాటకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చేందుకు కృషి చేస్తానని మంత్రి >>2

## ఆలయంలో విషాదం

### మృతుల కుటుంబాలకు రూ.15 లక్షల పరిహారం 2లో

కేంద్రసాయం రూ.2లక్షలు

క్షతగాత్రులకు రూ.3 లక్షలు

నిర్మాణ లోపాలు, నిర్వాహకుల వైఫల్యమే కారణం: మంత్రి లోకేష్



శనివారం కాశీబుగ్గ వెంకటేశ్వర ఆలయంలో తొక్కిసలాట జరిగిన దృశ్యం



ఆసుపత్రిలో బాధితులను పరామర్శిస్తున్న కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, మంత్రి లోకేష్

# తొక్కిసలాటలో 9 మంది దుర్మరణం

కాశీబుగ్గ వెంకటేశ్వర ఆలయంలో దుర్ఘటన

40మందికి గాయాలు, నలుగురి పరిస్థితి విషమం

క్యూలైన్ రెయిలింగ్ ఊడిపడడమే కారణం!

ఏకాదశి కావడంతో పోటెత్తిన భక్తులు

ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి

ఘటనా స్థలానికి వెళ్లిన మంత్రులు, లోకేష్, అనిత, శ్రీనివాస్, అచ్చెన్నాయుడు

**పలాస (శ్రీకాకుళం జిల్లా), నవంబరు 1 ప్రభాతవార్త:** శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. కాశీబుగ్గలో ఉన్న విజయ వెంకటేశ్వర ఆలయంలో తొక్కిసలాట జరిగింది. 9మంది భక్తులు చనిపోగా పలువురికి గాయాలయ్యాయి. క్షతగాత్రుల్ని వెంటనే దగ్గరలోని ఆస్పత్రికి తరలించారు. కార్తీక మాసం, ఏకాదశి శనివారం కావడంతో వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామివారి దర్శనానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. అక్కడ సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఏకాదశి కావ డంతో వెంకటేశ్వర స్వామి ఆలయానికి భారీగా వచ్చిన భక్తులు తరలి వచ్చారు. అయితే మృతుల >>2



శనివారం కాశీబుగ్గ ఆలయంలో క్యూలైన్ రెయిలింగ్ కూలిపోయిన దృశ్యం

## భిక్షాటన నివారణ చట్టం అమలులోకి

### సమగ్ర పునరావాసం కల్పించేలా చర్యలు

**విజయవాడ,నవంబరు1,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో భిక్షాటన నివారణ (సవరణ) చట్టం-2025అధికారికంగా అమలులోకి వచ్చింది. ఏపీ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా భిక్షాటనను పూర్తిగా నిషేధించేందుకు ఈ చట్టాన్ని అమలులోకి తీసుకుని వచ్చింది. వ్యవస్థీకృత భిక్షాటన మాఫియాను గుర్తించి నిర్మూలించడంతో పాటు, సమగ్ర పునరావాసం కల్పించేలా చట్టాన్ని రూపొందించారు. ఈ చట్టానికి గవర్నర్ అక్టోబర్ 15న ఆమోదముద్ర వేశారు. అక్టోబర్ 27న ఆంధ్రప్రదేశ్ గెజిట్‌లో ప్రచురించారు. ఈ మేరకు జీవో ఎంఎస్ నంబర్ 58ను విడుదల చేశారు. ఈ చట్టం 1959లో ఇప్పటికే ఉన్న భిక్షాటన నివారణ చట్టంకు సవరణలు తీసుకొచ్చి, ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా మార్చారు. ముఖ్యంగా, పేదలు, వికలాంగులు, మహమ్మారులతో >>2

# మొంథా బాధితులను ఆదుకొంటాం

### పింఛన్ల పంపిణీలో దేశంలోనే కొత్త రికార్డు

### తుఫాను వల్ల 5,244కోట్ల ఆస్తి నష్టం

### కాశీబుగ్గలో తొక్కిసలాట బాధాకరం

### సత్యసాయిజిల్లా పర్యటనలో సిఎం చంద్రబాబు

**శ్రీసత్యసాయి జిల్లా, నవంబరు 1, ప్రభాతవార్త ప్రతినిధి:** పేదలకు పెన్షన్ అందించేందుకై తమ ప్రభుత్వం ఇప్పటివరకు రూ. 50,764 కోట్లు ఖర్చు పెట్టిందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. శ్రీసత్యసాయి జిల్లా తలుపుల మండలం పెద్దన్నవారిపల్లి గ్రామంలోశనివారం రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారం అప్పగించారనీ, అందుకే నిత్యం ప్రజల గురించే మా ప్రభుత్వం ఆలోచిస్తుందన్నారు. ప్రతీ నెలా మీ అందరినీ కలిసేందుకు మీ దగ్గరకే వస్తున్నానని, గత పాల కుల్లా బటన్ నొక్కొచ్చు, పరదాలు కట్టుకుని రావచ్చు, ఇంట్లోనే కూర్చొవచ్చు కానీ, ప్రజల మనిషిని కాబట్టే మీ ఇంటికి వచ్చి మీ దగ్గరకే వచ్చి పెన్షన్ పోయిన ప్రతీ ఒక్కరినీ ఆదుకునేందుకు ప్రయత్నిస్తామని, తుపాను వల్ల రూ.5,244 కోట్ల ఆస్తి నష్టం రాష్ట్రంలో జరిగిందన్నారు. ఇద్దరు ప్రాణాలు కోల్పోయారన్నారు.తనతోపాటు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ఐటీ మంత్రి లోకేష్ లు ఆర్టీజీఎస్ ద్వారా క్షేత్రస్థాయికి ఎప్పటికప్పుడు ఆదేశాలిచ్చామని, తుపాను వల్ల



శనివారం శ్రీసత్యసాయి జిల్లా పెద్దన్నవారిపల్లి గ్రామంలో జరిగిన ప్రజావేదిక సభలో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు


పర్యటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పింఛన్లు పంపిణీ దేశంలోనే ఒక రికార్డు అని, అతిపెద్ద డీబీటీ కార్యక్రమం అన్నారు. ప్రజల సంక్షేమం కోసం పెద్ద పీట వేయటంతో పాటు సుప రిపాలన ద్వారా రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేస్తున్నామన్నారు. గత ఎన్నికల్లో ప్రజలు 94 శాతం స్ట్రైక్ రేట్ తో కూటమిని గెలిపించి ఇస్తున్నామన్నారు. గతంలో హెలికాప్టర్ లో వచ్చినా కింద చెట్లు నరికేసిన పరిస్థితి ఉండేదన్నారు. ఒక్క పెన్షన్ ఇవ్వడానికే 2.65 లక్షల మంది వాలంటీర్లను పెట్టారనీ, దానికంటే మెరుగ్గా ఇప్పుడు మూడు గంటల్లోనే పెన్షన్ ఇస్తున్నామన్నారు. మొంథా తుపాను వచ్చి రాష్ట్రంలో విధ్వంసం సృష్టించిందనీ, టెక్నాలజీ సాయంతో ముందస్తుగా హెచ్చరికలు ఇచ్చామన్నారు. తుపాను వల్ల నష్ట రూ.5244 కోట్ల మేర నష్టం జరిగిందని సహకారం అందించాలని కేంద్రానికి నివేదిక పంపించామన్నారు. మంత్రులు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ యంత్రాంగం అంతా సమర్థంగా పనిచేసి సేవలు అందిస్తున్నారన్నారు. ఎన్డీఏ ప్రభుత్వంపై నమ్మకంతోనే గూగుల్ సంస్థ విశాఖలో రూ.1.33లక్షలకోట్లతో డేటా సెంటర్ పెడుతోందనీ, గతంలో టీడీపీ ప్రభుత్వంపై విశ్వాసంతోనే కియా >>2



గృహమంత్రి దక్షిత పురస్కారానికి ఫణిభూషణ్ ఎంపిక

## ఫోరెన్సిక్ అధికారికి కేంద్ర పురస్కారం

**విజయవాడ. నవంబరు1, ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రతిష్టాత్మక 'కేంద్రీయ గృహమంత్రి దక్షిత'పతకం 2025 సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీ (ఏపీఎఫ్ఎస్ఎల్) డీఎన్ఏ విభాగంలో సహాయ సంచాలకులుగా విధులు నిర్వహిస్తున్న బొమ్మకంటి ఫణిభూషణ్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఫణిభూషన్ ను అభినందిస్తూ ఫణిభూషణ్ ఎంపిక రాష్ట్రానికి గర్వకారణమన్నారు. ఆయన అందించిన సేవలకు గాను కేంద్ర ప్రభుత్వం "గృహమంత్రి దక్షిత" పతకాన్ని ప్రకటించిందన్నారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ ఫోరెన్సిక్ విభాగంలో ప్రభుత్వం తీసుకువచ్చిన అనేక సంస్కరణలు, నిధులు, శాస్త్రీయ పరికరాల లభ్యత, నేరస్థల పరిశీలన, మార్గదర్శకాలు, త్వరితగతిన నేరస్థల సందర్శన, నైపుణ్యసహిత నివేదికలు, దీర్ఘకాలిక జాప్య నివేదికలను తక్షణమే >>2



## నా కుటుంబాన్ని టార్గెట్ చేసిన గత ప్రభుత్వం

### మాజీ సిజెఐ ఎన్వీరమణ సంచలన ఆరోపణలు

**విజయవాడ,నవంబరు 1,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో గత ప్రభుత్వం తన కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకుని వేధింపులకు పాల్పడిందని సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ నూతలపాటి వెంకట రమణ సంచలన వ్యాఖ్యలు చేసారు.ఫ్యామిలీపై క్రిమినల్ కేసులు పెట్టారని ఆరోపించారు. శనివారం వీఐటీ యూనివర్సిటీలో 5వ స్నాతకోత్సవం అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి జస్టిస్ ఎన్వీ రమణ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు పట్టాలు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో జస్టిస్ రమణ మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వ హయాంలో తన కుటుంబాన్ని లక్ష్యం గా చేసుకుని క్రిమినల్ కేసులు >>2

## రాష్ట్రంలో 21 మంది ఐపిఎస్‌ల బదిలీ 2లో





మొంథా ఫైటర్లతో సీఎం చంద్రబాబు నాయుడు

## మొంథా తుఫాన్ ఫైటర్లకు ధన్యవాదాలు

### ఉత్తమ సేవకులను అభినందించిన సిఎం చంద్రబాబు

**విజయవాడ, నవంబరు 1,ప్రభాతవార్తప్రతినిధి:** ఆపత్కాలంలో ప్రాణాలకు తెగించి యుద్ధయోధుల్లా తుఫాన్ సహాయక చర్యల్లో పనిచేసిన అధికార యంత్రాంగం,సిబ్బంది సేవలు మరువలేనివన్నారు.ఎదుటి వారిని ఇబ్బందులనుంచి బయటకు తీసుకుని రావాలనే తపన మానవత్వానికి ప్రతిరూపమన్నారు.వారందరితో కలిసి పనిచేసాన్న ఆనందం తనకెంతో సంతృప్తినిచ్చిందన్నారు.మొంథా తుఫాన్‌ను టీమ్ స్పిరిట్‌తో సమర్థవంతంగా ఎదుర్కొన్నామని, ఇకపైనా ఇదే స్ఫూర్తి కొనసాగించాలన్నారు. సైక్లోన్ మొంథా ఫైటర్ల అభినందన కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. తాను మంచి సంకల్పంతో చేపట్టే పనికి ఇందరి అండ ఉంటుందని స్వయంగా చూసి ఎంతో సంతోషిస్తున్నా అన్నారు.ప్రకృతి వైపరీత్యాలను మనమంతా కలిసి ఎదుర్కొందమన్నారు. శనివారం క్యాంపు కార్యాలయంలో మొంథా తుఫాను సమయంలో విశేష ప్రతిభ కనబరిచిన 137 మందికి మెమొంటోలు, సర్టిఫికెట్లను సీఎం అందించారు. ప్రతీ సంక్షోభం మనకు ఒక అవకాశం. ఈసారి తుఫాన్ నష్టాన్ని తగ్గించగలిగిన రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరికీ ప్రజలందరి తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ప్రభుత్వ యంత్రాంగం, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో అద్భుతంగా పనిచేశారని కితాబిచ్చారు. ఈ సైక్లోన్ అనుభవాన్ని ముమ్మందు విపత్తుల కార్యాచరణ కోసం మాన్యువల్‌గా రూపొందిద్దామని అన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అందరినీ సమన్వయ పరుచుకుంటూ ముందుకెళ్తుందనే దానికి ఫలితంగానే మొంథా తుఫాన్ నష్టాన్ని తగ్గించగలిగామని ముఖ్యమంత్రి అన్నారు. ఒకటి రాయలసీమకు కరువు, రెండోది కోస్తాంధ్రకు తుఫాన్లు. సమర్థ నీటి నిర్వహణతో, ప్రాజెక్టుల నిర్మాణంతో ఈరోజు రాయలసీమలో కరువు అనేది లేకుండా చేశాం. గతంలో హారికేన్ వచ్చింది...ఉభయ గోదావరి జిల్లాల్లో అప్పుడు వారం నుంచి 10 రోజుల్లో సాధారణ పరిస్థితులు తీసుకురాగలిగాం.ఈసారి మొంథా తుఫాన్ ఎదుర్కొనేందుకు ప్రతిభ కనబరిచే అధికారులతో ఒక టీమ్‌ను సిద్ధంచేశాం. వారంతా అద్భుతంగా పనిచేశారు. వారికి టెక్నాలజీ సపోర్ట్ ఇచ్చాం. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ మోడల్స్ ద్వారా తుఫానును సమర్థవంతంగా ఎదుర్కొన్నాం. మోనిటరింగ్, అలెర్ట్ మెకానిజం,రెస్క్యూ మెకానిజం, రిహాబిలిటేషన్,నార్మల్సీ ఇలా 5 పాయింట్ ఫార్ములా అనుసరించి నష్టాన్ని తగ్గించాం. ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా చూశాం అని ముఖ్యమంత్రి అన్నారు.

# తిరుమలలో కొనుగోళ్ల కుంభకోణం

### విజిలెన్స్‌వింగ్ ఎవిఎస్‌ఒపై బదిలీవేటు

### శాలువాలతో కదులుతున్న అవినీతి డొంక

### కొందరు అధికారులపైనా చర్యలు?



**తిరుమల,నవంబరు 1ప్రభాతవార్తప్రతినిధి:** హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతిదేవస్థానంలో నిజాయితీతో,భక్తిభావంతో విధులు నిర్వహించాల్సిన కొందరు అధికారులు కమీషన్ల కోసం కక్కుర్తిపడి పలు రకాలుగా దేవుని ఆదాయాన్ని అప్పనంగా అందినకాడికి దోచేయడం ఇప్పుడు పెద్దదుమారం రేపుతోంది. ఏకంగా టిటిడిలో కొనుగోళ్ళలో 50కోట్ల రూపాయలు మేరకు అవినీతి జరిగిందనే ఉదంతం ఇటీవల టిటిడి ధర్మకర్తలమండలి సమావేశంలో ఛైర్మన్ బిఆర్‌నాయుడు ఆధారాలతో అధికారులను అడగడం సంచలనంగా మారింది. టిటిడి కొనుగోళ్ళ విభాగంలో గత ధర్మకర్తలమండలి పెద్దలు, అధికారులు అక్రమాలకు పాల్పడి ఏకంగా శాలువాలను ఒక్కక్కటి 350 రూపాయల వరకు ధర ఉండగా 1,300 రూపాయలు వెచ్చించి కొనుగోలు చేశారనే వివరాల రికార్డులు పరిశీలించారు. వాటిని ధర్మకర్తలమండలి సమక్షంలో చర్చించడంతో ఇప్పుడు అవినీతి ఏమేరకు జరిగిందనేది సర్వత్రా టిటిడి వర్గాల్లో భయపెడుతోంది. కొనుగోళ్ల విభాగంలో భారీగా అవినీతి అక్రమాలు జరిగినట్లు గుర్తించామని, దీనిపై విచారణ చేపడుతున్నట్లు గత మంగళవారం ఛైర్మన్ బిఆర్‌నాయుడు మీడియాకు వెల్లడించారు. శనివారం ఈ అక్రమాల డొంకలో ఏకంగా ఉద్యోగుల నుండి మామూళ్ళు డిమాండ్ చేశారనే ఆరోపణలపై తిరుపతిలోని విజిలెన్స్ వింగ్ ఏవిఎస్ఒ కళావతిపై బదిలీ వేటు వేశారు. ఆమెను టిటిడి నుండి బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఆమె మాతృసంస్థలో డిజి వద్ద రిపోర్ట్ చేసుకోవాలని అందులో పేర్కొన్నారు. టిటిడిలో దేవుని సొమ్ముకు కాపలాదారులుగా ఉండాల్సిన నిఘాభద్రత విభాగం అధికారులు అక్రమార్కుల నుండి మామూళ్ళు డిమాండ్ చేయడం గుప్పుమనింది. అవినీతికి పాల్పడిన ఉద్యోగుల నుండి డబ్బులు డిమాండ్ చేసినట్లు ఆరోపణలు ఇప్పటికే బోర్డుకు చేరడంతో తాజాగా వింగ్ ఏవిఎస్ఒ బదిలీ అనివార్యమైంది. కంచే చేనుమేసిన చందంగా అక్రమాలను,అవినీతిని కట్టడిచేసి ఉద్యోగులపై చర్యలకు సిఫార్సు చేయాల్సిన విజిలెన్స్ వింగ్ ఏవిఎస్ఒ అక్రమాలకు పాల్పడటం టిటిడి అధికారులకు మింగుడుపడలేదు.పైగా ముక్కుసూటితనంతో, నిక్కచ్చిగా నిర్మొహమాటంగా మాట్లాడే టిటిడి ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్ కొనుగోళ్ళకమిటీ అవినీతిపై తీవ్ర స్థాయిలో ఆగ్రహించెందారు. ఇప్పుడు తొలివికెట్‌గా వింగ్ ఏవిఎస్ఒపై బదిలీ వేటువేశారు. మరీ సోమవారం(రేపు)ఈ కమిటీలో >>2

## నేడు నింగిలోకి జిశాట్-7ఆర్

### ఆదివారం సాయంత్రం గం.5.26కు ముహూర్తం

**సూళ్లూరుపేట, నవంబరు 1 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధన కేంద్రం అంతరిక్ష రంగంలో మరో చారిత్రాత్మకమైన ఘట్టానికి సిద్ధమైంది. అత్యంత బరువైన ఉపగ్రహాలను అవలీలగా కక్ష్యలోకి ప్రవేశపెట్టే సామర్థ్యం ఉన్న ఎల్‌విఎం3-ఎం5 రాకెట్ ద్వారా జిశాట్-7ఆర్ (సిఎంఎస్03) ఉపగ్రహాన్ని నింగిలోకి పంపనున్నారు. ఇందుకు సంబంధించి శనివారం సాయంత్రం 5 గంటల 26 నిమిషాలకు కౌంట్‌డౌన్ ప్రారంభమైంది. 24 గంటల పాటు ఈ కౌంట్‌డౌన్ కొనసాగుతుంది. భారత భూభాగంలో విస్తృత సముద్ర ప్రాంతాల్లో పరిశోధన సమాచారం. సైనిక అవసరాలకోసం >>2

2-11pg2exHMNWJQE.qxd:2-11pg2exHMNWJQE.qxd 1/1/02 8:56 AM Page 1





శనివారం కాశీబుగ్గ ఆలయ దుర్ఘటనపై ఆరా తీస్తున్న పోలీసులు, చిత్రంలో మంత్రి శ్రీనివాస్



శనివారం ఆలయంలో పరిశీలిస్తున్న మంత్రులు రామ్మోహన్ నాయుడు, లోకేష్, అనిత తదితరులు



క్షతగాత్రులను అంబులెన్స్‌లో తరలిస్తున్న దృశ్యం

# తొక్కిసలాటలో 9 మంది మృతి

>> సంఖ్య పెరిగే అవకాశం ఉందని చెబుతున్నారు. ఏకాదశి కావడంతో స్వామివారిని దర్శించుకోవడానికి భక్తులు భారీగా వచ్చారని స్థానికులు చెబుతున్నారు. ఆలయంలో ఏర్పాటు చేసి క్యూలైన్లకు సంబంధించిన రెయిలింగ్ ఊడి పడటంతో భక్తులు కిందపడిపోవడంతో తొక్కిసలాట జరిగినట్లు చెబుతున్నారు. ఆలయానికి వచ్చిన వారిలో ఎక్కువమంది మహిళా భక్తులు ఉన్నారని చెబుతున్నారు. ఈ ఆలయాన్ని 12 ఎకరాల్లో నిర్మించినట్లు చెబుతున్నారు. ఓ భక్తుడు తిరుమల శ్రీవారి ఆలయంలో దర్శనం దక్కలేదని కాశీబుగ్గలో నిర్మించినట్లు స్థానికులు చెబుతున్నారు. 12 ఎకరాల్లో రూ.10 కోట్లతో ఈ ఆలయాన్ని నిర్మించారు. ఏకాదశి రోజు ఇంతమంది భక్తులు వస్తారని అంచనా వేయకపోవడంతోనే ఈ ఘటన జరిగిందంటున్నారు.ఇది ఒక ప్రైవేటు వ్యక్తి నిర్మించిన దేవస్థానం. పలాసలో స్థిరపడిన ఒడిశా రాజ కుటుంబానికి చెందిన హరిముకుంద పండా ఈ ఆలయాన్ని నిర్మించారు. పలాస-కాశీబుగ్గ జంట పట్టణాల్లో కాశీబుగ్గ పెట్రోలు బంకు వెనుక ఉన్న పండా తోటల్లో సువిశాలమైన శ్రీ విజయ వేంకటేశ్వర స్వామి ఆలయం రూపుదిద్దుకుంది. హరిముకుంద పండా కుటుంబానికి కాశీబుగ్గలో సుమారు వందెకరాల భూమి ఉంది. ఈ 100 ఎకరాల్లో ఉండే పండాగారి కొబ్బరిఏకాదశి కావడం అందులోనూ శ్రీవారికి ప్రీతిపాత్రమైన రోజు కావడంతో భక్తులు పోటెత్తారు. ఆలయ సామర్థ్యం దాదాపు 3 వేల మంది అయితే 25 వేల వరకు భక్తులు వచ్చినట్టు సమాచారం. తోటలకు సుదీర్ఘ చరిత్ర ఉంది. అయితే, 12 ఎకరాల 40 సెంట్ల విస్తీర్ణంలో వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని పండా నిర్మించారు. ఈ ఆలయాన్ని 2023 ఆగస్టులో ప్రారంభించి భక్తులకు అందుబాటులోకి తెచ్చారు. అప్పటి నుంచీ ఈ ఆలయాన్ని జంట పట్టణాల్లోని భక్తులు తరలివస్తున్నారు. శనివారంశ్రీకాకుళం జిల్లాలోని కాశీబుగ్గ వెంకటేశ్వర ఆలయంలో జరిగిన తొక్కిసలాట ఘటన కలచివేసిందని సీఎం చంద్రబాబు అన్నారు. శ్రీకాకుళం జిల్లాలోని కాశీబుగ్గ వెంకటేశ్వర ఆలయంలో తొక్కిసలాట ఘటన కలచివేసింది. ఈ దురదృష్టకర ఘటనలో భక్తులు మరణించడం అత్యంత విషాదకరం. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. గాయాల పాలైన వారికి మేలైన సత్వర చికిత్స అందించాలని అధికారులను ఆదేశించారు. ఘటనా స్థలానికి వెళ్లి సహాయక చర్యలను పర్యవేక్షించాల్సిందిగా స్థానిక అధికారులను, ప్రజాప్రతినిధులను కోరినట్లు చంద్రబాబు ట్వీట్ చేశారు. ఇటు దేవాదాయశాఖ మంత్రి ఆనం నారాయణరెడ్డి, జిల్లాకు చెందిన మంత్రి అచ్చెన్నాయుడు అధికారుల్ని అడిగి మరిన్ని వివరాలు తెలుసు కుంటున్నారు. ఈ ఘటనలో గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, పలాస మాజీ శాసనసభ్యుడు సీదిరి అప్పలరాజు ఘటనాస్థలికి వెళ్లారు. ఆయన స్వతహాగా డాక్టర్ కావడంతో అపస్మారక స్థితిలో ఉన్న కొంతమంది భక్తులకు సీపీఆర్ చేశారు. ఈ విపత్కర పరిస్థితిలో తన వంతు సాయం చేయడానికి ప్రయత్నించారు. అలాగే, మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, ఎమ్మెల్యే గౌతు శిరీషలు ఘటనాస్థలిని పరిశీలించారు. సహాయక చర్యలను దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు.

## మృతుల కుటుంబాలకు రూ.15 లక్షల నష్ట పరిహారం

**పలాస (శ్రీకాకుళం జిల్లా), నవంబరు 1 ప్రభాతవార్త:** శ్రీకాకుళం జిల్లాలోని కాశీబుగ్గ వేంకటేశ్వరస్వామి ఆలయం వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనపై రాష్ట్ర ఐటీ, పంచాయతీరాజ్ శాఖ మంత్రి నారా లోకేష్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. దుర్ఘటన జరిగిన వెంటనే హుటాహుటిన శనివారం సాయంత్రం పలాస ఆసుపత్రికి చేరుకున్న ఆయన, సహాయక చర్యలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ మృతుల కుటుంబాలకు, క్షతగాత్రులకు ప్రభుత్వం, పార్టీ తరఫున అందించే తక్షణ సహాయాన్ని ప్రకటించారు. కాశీబుగ్గ తొక్కిసలాట దుర్ఘటనలో మృతి చెందిన 9 మంది భక్తుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.15 లక్షలు, కేంద్ర ప్రభుత్వం రూ.2 లక్షలు కలిపి మొత్తం రూ.17 లక్షల ఆర్థిక సాయం అందిస్తుందని మంత్రి లోకేష్ ప్రకటించారు. తీవ్రంగా గాయపడిన వారికి రాష్ట్రం నుంచి రూ.3 లక్షలు, కేంద్రం నుంచి రూ.50 వేలు కలిపి మొత్తం రూ.3.5 లక్షలు ఇస్తారు. మృతుల కుటుంబాలకు మట్టి ఖర్చుల కింద తక్షణ సహాయంగా రూ.పదివేలు పరిహారం లభిస్తుంది. అంతేకాక, మృతుల్లో తెలుగుదేశం పార్టీ సభ్యత్వం ఉన్న ముగ్గురు కార్యకర్తల కుటుంబాలకు పార్టీ తరఫున బీమా కింద ఒక్కొక్కరికి అదనంగా రూ.5 లక్షల చొప్పున సాయం అందుతుందని మంత్రి తెలిపారు.

**గుడి నిర్మాణంలో లోపాలపై దృష్టి :** ఈ ఘటనలో మొత్తం 16 మంది క్షతగాత్రులు కాగా, వారిలో ముగ్గురు ఇంటెన్సివ్ కేర్ యూనిట్‌లో చికిత్స పొందుతున్నారని మంత్రి తెలిపారు. ఆలయం నిర్మించి నాలుగు సంవత్సరాలు అవుతున్నప్పటికీ, ఇంత పెద్ద సంఖ్యలో భక్తులు వస్తారనే విషయాన్ని నిర్వాహకులు పోలీసులకు ముందస్తు సమాచారం ఇవ్వలేదు. దశల వారీగా గుడి నిర్మాణం జరిగింది. భారీ గేట్లు వేశారు కానీ, ఫౌండేషన్ (పునాది) బలంగా లేకపోవడం ప్రమాద తీవ్రతను పెంచింది. గుడి నిర్మాణంలో జరిగిన లోపాలపై పై అధికారులు పూర్తిస్థాయిలో విచారణ జరుపుతారని లోకేష్ వెల్లడించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని అన్నారు. క్షతగాత్రులకు పూర్తి స్థాయిలో వైద్యంతో పాటు ఇతర సహకారం అందిస్తామని, వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఎప్పుడెప్పుడు ఏయే కట్టేరో అన్న వివరాలు తెలుసుకుంటామని, ఇటువంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మంత్రి లోకేష్ వెంట కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, హోం మంత్రి వంగలపూడి అనిత, వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సహా ఎమ్మెల్యేలు గౌతు శిరీష, మామిడి గోవిందరావు, గొండు శంకర్, బగ్గు రమణమూర్తి, టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ తదితర ప్రముఖులు లోకేష్‌తో పాటు పర్యటించిన వారిలో ఉన్నారు. డిఐజి గోపీనాథ్ జట్టి, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎస్పీ కేవీ మహేశ్వర్ రెడ్డి వంటి ఉన్నతాధికారులు కూడా మంత్రితో పాటు ఉన్నారు.

## కాశీబుగ్గ ఘటనపై ప్రధాని మోడీ దిగ్భ్రాంతి

**న్యూఢిల్లీ, నవంబరు 1:** శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలో వేంకటేశ్వరస్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాట ఘటనపై ప్రధాని మోడీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటన జరగడం విచారకరమని సోషల్ మీడియా వేదికగా స్పందించారు. ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం జిల్లాలో గల వేంకటేశ్వరస్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాట ఘటన బాధాకరం. తమ కుటుంబ సభ్యులను కోల్పోయిన వారి గురించే నా ఆలోచనంతా. క్షతగాత్రులు త్వరగా కోలు కోవాలని ప్రార్థిస్తున్నా అని మోడీ విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు రూ.2 లక్షల చొప్పున, గాయపడిన వారికి రూ.50,000 చొప్పున ఎక్స్‌గ్రేషియా అందచేస్తామని పిఎంఒ కార్యాలయం ప్రకటించింది. ఈ ఘటనపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పందిస్తూ తొక్కిసలాటలో భక్తులు ప్రాణాలు కోల్పోవడం తీవ్ర దిగ్భ్రాంతి కలిగించింది. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా అని విచారం వ్యక్తం చేశారు. ఏకాదశి సందర్భంగా శనివారం వేంకటేశ్వరస్వామి ఆలయానికి భక్తులు భారీగా పోటెత్తారు. ఈ నేపథ్యంలోనే తొక్కిసలాట చోటుచేసుకుంది. పలువురుభక్తులు స్పృహతప్పి పడిపోయారు. ఈ ప్రమాదంలో పలువురు ప్రాణాలుకోల్పోయారు. మృతుల్లో ఎక్కువమంది మహిళలుఉన్నారని తెలుస్తోంది.సుమారు 20మంది గాయపడినట్లు సమాచారం.

## కాశీబుగ్గ ఆలయంలో తొక్కిసలాట విషాదకరం ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

**విజయవాడ ప్రభాతవార్త ప్రతినిధి:** శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలోని శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయం వద్ద చోటుచేసుకున్న తొక్కిసలాట ఘటన తీవ్రంగా కలచివేసిందని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వ్యాఖ్యానించారు. ఆ మేరకు ఆయన కార్యాలయం నుంచి ఒక ప్రకటన వెలువరించారు కార్తీక ఏకాదశి సందర్భంగా ఆలయానికి భక్తుల తాకిడి ఎక్కువగా ఉన్న క్రమంలో తొక్కిసలాట మూలంగా తొమ్మిది మంది మృతి చెందారని తెలిసి ఆవేదనకు లోనయ్యాను. ఈ విషాదకర ఘటనలో మృతి చెందినవారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నాను. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అధికారులకు స్పష్టం చేయడమైంది. సహాయక చర్యలు చేపట్టాలని జిల్లా అధికార యంత్రాంగానికి ప్రభుత్వం దిశానిర్దేశం చేసింది. బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకొంటుంది. ప్రైవేట్ వ్యక్తుల నిర్వహణలో ఉన్న ఈ ఆలయంలో చోటు చేసుకున్న విషాదకర ఘటనపై విచారణ చేపడుతుంది. కార్తీక మాసంలో రాష్ట్రంలోని శైవ క్షేత్రాలతోపాటు, ప్రముఖ ఆలయాలకు భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుంది. క్యూ లైన్ల నిర్వహణ పకడ్బం దీగా చేపట్టాలని దేవా దాయ శాఖ అధి కారులకు సూచి స్తున్నాను. మహిళలు, చిన్న పిల్లలు, వృద్ధులకు ఎలాంటి ఇబ్బం దులు లేకుండా చూడాలి. ఆలయ ప్రాంగణాల్లో తగిన రక్షణ చర్యలు చేపట్టాలి. భక్తుల రద్దీ ఎక్కువగాఉంటుందన్నారు.

## పోలీసు బందోబస్తుతోపాటు, మెడికల్ క్యాంప్స్ ఏర్పాటు చేయాలి

### కాశీబుగ్గ ఘటనపై సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి

**విజయవాడ,నవంబరు 1,ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీకాకుళంలోని కాశీబుగ్గ వేంకటేశ్వర ఆలయంలో జరిగిన తొక్కిసలాట ఘటనపై సిఎం చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈఘటన తనను కలచివేసిందన్నారు. యాత్రికులు మృతి చెందడం అత్యంత విషాదకరమని పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. క్షతగాత్రులకు వెంటనే చికిత్స అందించాలని అధికారులను ఆదేశించారు. ఘటనా స్థలానికి వెళ్లి సహా యకచర్యలను పర్యవేక్షించాలని స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులకు సూచించారు.

## ఫోరెన్సిక్ అధికారికి కేంద్ర పురస్కారం

>> నివేదించటం వంటివి ఇప్పుడు సత్ఫలితాలను ఇస్తున్నాయని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ఫోరెన్సిక్ సైన్స్ లాబోరేటరీ సంక్లిష్టమైన కేసుల పరిష్కారంలో దేశంలోనే ప్రథమస్థానం సాధిస్తుందని డైరెక్టర్ పాలరాజు, ఐజీపీ అభిలషించారు. ఈ అవార్డుకు ఎంపికైన ఫణిభూషణ్ ను ఈ సందర్భంగా అభినందించారు. ఈ పతకం ప్రతి సంవత్సరం అక్టోబర్ 31వ తేదీన సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా ప్రకటించబడుతుంది. పనిలో నిబద్ధత, వృత్తిపరమైన ఉన్నత ప్రమాణాలను ప్రోత్సహించడానికి ఈ అవార్డు ప్రధానం చేయబడుతుందని హోం వ్యవహారాల మంత్రిత్వశాఖ తెలిపింది. ఫణిభూషణ్ మధ్యప్రదేశ్లోని డాక్టర్ హరిసింగ్ గౌర్ విశ్వవిద్యాలయం నుంచి ఫోరెన్సిక్ సైన్సులో ఎంఎస్సీ పట్టా పొందారు. ఆయన 1997 ఏపీఎఫ్ఎస్ఎల్‌లో శాస్త్రీయ సహాయకుడిగా చేరి 2005లో శాస్త్రీయ అధికారిగా ఎదిగి, అనంతరం 2013లో సహాయ సంచాలకులుగా పదోన్నతి పొందారు. 28 సంవత్సరాలకు పైగా విశిష్ట సేవలతో, టాక్సికాలజీ, సెరాలజీ, దీవితి విశ్లేషణ, నేరస్థల నిర్వహణ రంగాలలో విశేష నైపుణ్యం సంపాదించి, అనేక క్లిష్టమైన కేసుల పరిష్కారంలో టెక్నికల్ మార్గదర్శకత్వం అందించారు.

## ప్రపంచ పర్యాటకంలో ఎపిని నిలబెడతాం

>> కందుల దుర్గేష్ ప్రకటనలో పేర్కొన్నారు. కేంద్ర సహకారం, సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ల నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పర్యాటక రంగానికి తీసుకుంటున్న చర్యలను వరల్డ్ ట్రావెల్ మార్కెట్ వేదికగా వినిపించి ఏపీ పర్యాటక రంగాన్ని సరికొత్తగా పరిచయం చేస్తామన్నారు. ఏపీ పర్యాటక రంగాన్ని విశ్వవ్యాప్తం చేయడం వల్ల విదేశీ పర్యాటకుల తాకిడి పెరిగి పర్యాటక రంగం అభివృద్ధి చెందుతుందని, తద్వారా రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు సైతం పెరుగుతాయని భావిస్తున్నట్లు మంత్రి దుర్గేష్ తెలిపారు. పర్యటనలో మంత్రి కందుల దుర్గేష్ తో పాటు పర్యాటక శాఖ ప్రత్యేక కార్యదర్శి అజయ్ జైన్ పాల్గొననున్నారు. మంత్రి కందుల దుర్గేష్ ను వరల్డ్ ట్రావెల్ మార్కెట్ 2025లో పాల్గొనేందుకు అనుమతిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో నవంబర్ 2వ తేదీన లండన్ పర్యటనకు బయలుదేరనున్నారు.

## కాశీబుగ్గ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం ప్రకటన

**విజయవాడ,నవంబరు 1,ప్రభాతవార్తప్రతినిధి:** కాశీబుగ్గ ఆలయంలో తొక్కిసలాట ఘటనపై ప్రభుత్వం శనివారం ప్రకటన చేసింది. నేడు ఆలయానికి 15వేల మంది ప్రజలు వచ్చారని అధికారులు వెల్లడించారు. రెయిలింగ్ ఊడి పడటంతో తొక్కిసలాట చోటు చేసుకుందని, ఘటనా స్థలంలో ఏడుగురు, పలాస ఆస్పత్రిలో చికిత్సపొందుతూ ఇద్దరు ప్రాణాలు కోల్పోయినట్లు తెలిపారు.

## రాష్ట్రంలో 21 మంది ఐపిఎస్‌ల బదలీ

**విజయవాడ,నవంబరు 1,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో 21మంది ఐపిఎస్‌లను బదిలీ చేస్తూ శనివారం బాగా పొద్దుపోయిన తరువాత ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. విశాఖ నగర డిప్యూటీ కమీషనర్‌గా మణికంఠ చందోలు, విజయవాడ డిప్యూటీ కమీషనర్‌గా కృష్ణకాంత్ పటేల్, సైబర్ క్రైమ్ సీఐడీ ఎస్పీగా ఆదిరాజ్ సింగ్ రాణా, ఇంటెలిజెన్స్ ఎస్పీగా కె.శ్రీనివాస రావు, ఏసీబీ జాయింట్ డైరెక్టర్ ఈజీ అశోక్ కుమార్ నియమితులయ్యారు.మిగిలిన బదిలీల వివరాలు తెలియవలసి ఉంది.

## భిక్షాటన నివారణ చట్టం అమలులోకి

>> బాధపడుతున్న వారిని లక్ష్యంగా పెట్టుకుని, వారికి ఆహారం, ఆవాసం, ఉపాధి అవకాశాలు కల్పించే వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఈ చట్టం నిర్దేశిస్తోంది. ఈ చట్టాన్ని అమలు చేయడానికి మహిళా, బాలలు సంక్షేమ శాఖ, పోలీసు శాఖలు కలిసి పనిచేస్తాయి. పోలీసులు భిక్షాటన చేస్తున్న వారిని గుర్తించి, మొదట పునరావాస కేంద్రాలకు పంపుతారు. రెండోసారి మళ్లీ చేస్తే జరిమానా రూ.500 నుంచి రూ.5,000 వరకు లేదా జైలు శిక్ష 3 నుంచి 6 నెలలు విధిస్తారు. మాఫియా గ్యాంగ్‌లు లేదా వ్యవస్థీకృత భిక్షాటనలో పాల్గొంటే, ఐపిసి సెక్షన్ 370 ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటారు. భిక్షాటన చేసేవారిని గుర్తించి, వారి వివరాలు సేకరించి, పునరావాస కేంద్రాల్లో ఉంచుతారు. ఇక్కడ వారికి వైద్య సేవలు, వృత్తి శిక్షణ, ఉపాధి అవకాశాలు అందిస్తారు. ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 50కి పైగా పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయాలని ప్రణాళిక రచించింది. భిక్షాటన సామాజిక సమస్య.. శిక్షించడం ద్వారా కాకుండా.. సహాయం చేయడం ద్వారా నిర్మూలించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో సెప్టెంబర్ 19న ఈ బిల్‌ను పాస్ చేశారు. దీనికి ముందు, రాష్ట్రంలో భిక్షాటన సంఖ్య 20 పెరిగినట్టు ఎన్‌సీఆర్బీ డేటా సూచిస్తోంది. విజయవాడ, విశాఖపట్నం, గుంటూరు వంటి నగరాల్లో మాఫియా గ్యాంగ్‌లు పిల్లలు, మహిళలను బలవంతంగా భిక్ష చేయించడం సాధారణమైంది. ఈ సవరణలు, వికలాంగులు, కుష్టరోగులపై ఉన్న వివక్షా పదాలను తొలగించి, వారిని కూడా పునరావాసంలో చేర్చనున్నారు. భారతదేశంలో భిక్షాటనకు సంబంధించి కేంద్ర చట్టం లేదు, కానీ రాష్ట్రాలు , కేంద్రపాలిత ప్రాంతాలు తమ సొంత చట్టాల ద్వారా దీన్ని నిషేధిస్తున్నాయి. ఎక్కువగా బాంబే ప్రివెన్షన్ ఆఫ్ బెగ్గింగ్ యాక్ట్, 1959ను మోడల్‌గా తీసుకుని రూపొందించిన ఈ చట్టాలు, భిక్షాటనను నేరంగా పరిగణించి, శిక్షలు (జరిమానా, జైలు) , పునరావాసం కల్పించే వ్యవస్థలను ఏర్పాటు చేస్తున్నాయి.2011 జనాభా లెక్కల ప్రకారం, దేశవ్యాప్తంగా 4.13 లక్షల మంది భిక్షాటన చేసేవాళ్లురు ఉన్నారు. ఈ సమస్యను పరిష్కరించడానికి 2022 రాష్ట్రాల కేంద్రపాలిత ప్రాంతాలు చట్టాలు రూపొందించాయి. ఆంధ్రప్రదేశ్‌లో భిక్షాటన నివారణ (సవరణ) చట్టం-2025 అమలుచేసే దిశకు ఉపక్రమించారు.

## తిరుమలలో కొనుగోళ్ల కుంభకోణం

>> గతంలో సభ్యులుగా పనిచేసిన కొందరు అధికారులపై శాఖాపరంగా చర్యలు తీసుకుని ఆయా స్థానాల నుండి తప్పించనున్నారనేది టిటిడిలో గుప్పుమంటోంది. ప్రాథమిక విచారణలోనే ఈ అవినీతి వెలుగుచూసిందంటే ఇప్పుడు లోతుగా చేపట్టే విచారణలో ఏఏ ముడి సరుకుల కొనుగోళ్ళలో ఎంతమేరకు అవినీతి జరిగిందనేది బయటకు రానున్న విషయం. ప్రతి ఏటా తిరుమల ఆలయంలో లడ్డూల తయారీకి, శ్రీవారికి నైవేద్యాల ప్రసాదాలు, అన్నప్రసాదాల తయారీకి నెయ్యితోబాటు ఎండుద్రాక్ష, జీడపప్పు, యాలకులు, బెల్లం, చక్కెర,బియ్యం, పప్పుదినుసులు వంటివి టెండర్ల రూపంలో కొనుగోలుచేస్తారు. మరీ టెండర్‌దారుల నుండి కూడా ఏమేరకు అక్రమాలు వసూలుచేశారనేది ఇప్పుడు టిటిడిని కుదిపేస్తున్న విషయం. ఇప్పటికే 2020 నుండి 2024వరకు టిటిడికి కల్తీనెయ్యి సరఫరా చేయడం, దాని పరిణామాలపై సుప్రీంకోర్టు ధర్మాసనం కలుగజేసుకుని సిబిఐ సిట్ విచారణకు ఆదేశించడం జరిగింది. సిట్ అధికారుల లోతైన దర్యాప్తులో సంచలన విషయాలు, అక్రమాలు వెలుగుచూస్తున్నాయి. భారీగా కమీషన్లు ముట్టుకున్న వారిని కటకటాల్లోకి పంపుతున్నారు. ఇంకొందరిని త్వరలోనే పంపడానికి చర్యలు తీసుకుంటున్నారు. టిటిడికి కొనుగోళ్ళలో అక్రమాలు జరిగాయనే విషయం వెలుగుచూడటం,దేవుని సొమ్ముకే శఠగోపం పెట్టిన ఘనులను తేల్చనున్నారు. ఏడుకొండల వేంకటేశ్వరస్వామి వడ్డీకాసుల వాడిగా భక్తుల నుండి మొక్కుబడులు వసూలు చేస్తాడనే విశ్వాసం వుంది.

అయితే ఆయన ఖజానాకే ఏకంగా దోపిడీ చేసిన వారంతా ఎంతటివారనేది ఇప్పుడు తేల్చాల్సిన అంశం. ప్రముఖులు శ్రీవారి దర్శనార్థం తిరుమలకు వచ్చిన సందర్భంలో వారికి మర్యాదపూర్వక స్వాగతం పలికి దుశ్శాలువలతో సన్మానించే శాలువల ఖరీదు మార్కెట్లో నాణ్యమైనవి 300-350 రూపాయలు లోపేఉంటే, 1,300 రూపాయలు వెచ్చించికొనుగోలుచేశారనేది ఇప్పుడు అక్రమాలకు పరాకాష్టగా మారింది.కొనుగోళ్ళలో భారీ అక్రమాలపై ఏసిబి విచారణలో బయటకు రానుంది.

## వారం - వర్జ్యం

**02-11-2025, ఆదివారం**
**శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,**
**కార్తీకమాసం, దక్షిణాయణం**
**శరద్ ఋతువు, శుక్లపక్షం**
ఏకాదశి ఉ.7.32, ద్వాదశి తె.5.07
పూర్వాభాద్ర సా.5.39, స్వాతి కార్తె
వర్జ్యం : రా.7.00-9.13
దు.సా.4.01-4.50
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం :** దూర ప్రయాణాలలో తొందర పాటు వద్దు. బంధువుల కలయిక. అరుదైన ఆహ్వానాలు అందుకుంటారు.

**వృషభం:** ఇబ్బందులలో పడిన మీ ఆత్మీయ వర్గానికి రహస్యంగా పరోక్షంగా సహాయ పడతారు. వాహన సౌఖ్యం కలుగుతుంది.

**మిథునం:** అనుకోని సమస్యలు ఎదురైనా చాకచక్యంగా ఎదుర్కొంటారు. వృత్తి, వ్యాపారాలు అభివృద్ధిచెందుతాయి.

**కర్కాటకం:** బంధువుల నుండి కీలక సమాచారం అందుకుంటారు. సాహిత్యాలపై ఆసక్తి చూపుతారు.విహారయాత్రలు చేస్తారు.

**సింహం:** భాగస్వామ్య వ్యాపారాలలో స్వల్ప మార్పులు వుంటాయి. ఉద్యోగ, విద్యావకాశాలు లభిస్తాయి.కొత్త వస్త్రాలు కొనుగోలు.

**కన్య :** నూతన ఒప్పందాలలో కాస్త నిదానం అవసరం. వాహనయోగం. దీర్ఘ కాలిక ఋణాలు తీరి ఊరటచెందుతారు.

**తుల:** కుటుంబ సభ్యుల నుండి ప్రోత్సాహం లభిస్తుంది. ధనలాభం. కోర్టు వివాదాలనుండి బయటపడతారు.

**వృశ్చికం:** నూతన పెట్టుబడులకు అనుకూలమైన కాలం.శుభకార్యాలలో పాల్గొంటారు. అనుకోని ఆహ్వానాలు అందు కుంటారు.

**ధనుస్సు:** నూతన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి. ఉద్యోగాలలో పదోన్నతులు. వృత్తి, వ్యాపారాలు విస్తరిస్తారు.

**మకరం:** భాగస్వామ్య వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి. కాంట్రాక్టులు దక్కించు కుంటారు. సంగీత సాహిత్యాలపై ఆసక్తి చూపుతారు.

**కుంభం:** వివాదాస్పద అంశాలు ఎదురయినప్పుడు సమాధానం ఇవ్వక మౌనం వహించండి.ధన, వస్తు లాభాలు పొందుతారు.

**మీనం:** దూర ప్రాంతంలోని సన్నిహిత వర్గం ద్వారా మాట సహాయం పొందుతారు.వస్తువులను కొనుగోలు చేస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## నేడు నింగిలోకి జిశాట్-7ఆర్

>> ఈ ఉపగ్రహాన్ని రూపొందించారు. ఇస్రో ఛైర్మన్ వి.నారాయణన్ ఆధ్వర్యంలో ఇస్రో శాస్త్రవేత్తల బృందం ఈ కమ్యూనికేషన్ ఉపగ్రహాన్ని అభివృద్ధి చేసింది. ఈ ప్రయోగం సక్సెస్ అయితే పూర్తి స్వదేశీ సాంకేతికత సాధించిన విజయంగా ఇస్రో తన ఖాతాలో వేసుకుంటుంది. ఇస్రో ఛైర్మన్ శ్రీహరికోటకు చేరుకుని ప్రయోగానికి సంబంధించిన ప్రక్రియను ఇస్రో శాస్త్రవేత్తల బృందంతో కలిసి పర్యవేక్షిస్తున్నారు. ఆదివారంసాయంత్రం 5 గంటల 26 నిమిషాలకు 4,400కేజీల బరువైన ఉపగ్రహాన్ని (సిఎంఎస్03) నింగిలోకి పంపనున్నారు.

# మొంథా బాధితులను ఆదుకొంటాం

>> పరిశ్రమ కూడా అనంతపురం జిల్లాకు వచ్చిందన్నారు. ప్రజల ధనం పైసా కూడా వృథా కాకుండా, పేదలకు సంక్షేమం అందించేలా సుపరిపాలన అందిస్తున్నా మన్నారు. ఎన్ని ఇబ్బందులు ఉన్నా పేదలకు పెన్షన్ పంపిణీ కార్యక్రమం వాయిదా వేయబో మన్నారు. గత రెండు రోజులుగా పెద్దఎత్తున తుఫాన్ వచ్చినా ప్రాణాలు కాపాడాలని ప్రయత్నం చేసామని , అయినా ఇద్దరు చనిపోయారన్నారు. రాష్ట్రంలో వైసిపి ఒక ఫేక్ పార్టీ అని, వారికి ఏమీ దొరకటం లేదనీ, వారి జీవితమే ఫేక్ అన్నారు. వివేకానంద రెడ్డిని గొడ్డలితో చంపి తనపై నెట్టేశారనీ, సీఎంగా నన్నూ మోసం చేశారన్నారు. సాక్షిలో గుండెపోటు అని వస్తే నేనూ నమ్మేశాననీ, నేనెప్పుడూ రాగద్వేషాలతో పనిచేయనన్నారు. ఓ సర్కిల్ ఇనస్పెక్టర్ ను దగ్గర పెట్టుకుని రక్తం పడిన గదిని కడిగి ఆధారాలు చెరిపేసారన్నారు. వివేకా కుమార్తె ఫిర్యాదు చేసిన తర్వాత అప్పుడు గొడ్డలి పోటని ప్లేటు ఫిరాయించారనీ, అలాంటి వాళ్లకు రాజకీ యాలు చేసేందుకు, పార్టీ నడిపేందుకు అర్హత ఉందా? అని ప్రశ్నించారు.కర్నూలులో బస్సు దగ్ధం ఘటన జరిగితే అందులోనూ ఫేక్ ప్రచారాలకు తెరతీశారన్నారు. ఆంధ్రప్రదేశ్ కు చెందిన వ్యక్తి ఒడిశాలో బస్సు రిజిస్ట్రేషన్ చేసి హైదరాబాద్ నుంచి బెంగుళూరు మధ్య నడుపుతున్నారనీ, ఏపీలో ప్రమాదం జరిగితే దానిపై కూడా ఫేక్ ప్రచారం చేస్తున్నారన్నారు. వీరి గురించి ప్రతిరోజు చెప్పు కోవాలా అని ప్రశ్నించారు.ప్రజల ప్రయోజనాలకు నష్టం జరుగు తుందని అనుకుంటే ఎంతటి వారినైనా ఢీ కొంటానన్నారు. రాయ లసీమ ఫ్యాక్షన్‌ను, హైదరాబాద్‌లో మత విద్వేషాలు, నక్సల్స్ సమస్యనూ అణచివేశామని, అందుకే అలిపిరిలో నాపై క్లైమోర్ మైన్స్ పేల్చారన్నారు. వైసీపీకి ఓ పాంప్లెట్ ఉంది. ఓ ఛానల్ కూడా ఉంది. కానీ ఆ వ్యక్తులు బయటకు వచ్చి మాకు ఛానల్ లేదు, పేపర్ లేదని ఫేక్ ప్రచారం చేసుకుంటున్నారు. వాహనాల రిజిస్ట్రే షన్ల అంశంపైనా కేంద్రానికి కూడా ఓ లేఖ రాస్తాననీ, పేపర్, ఛానల్ ద్వారా శవరాజకీయాలు చేస్తే తీవ్ర పరిణామాలు ఉం టాయని హెచ్చరించారు. అడుగడుగునా సీసీ కెమెరాలు, ఆధారాలు ఉన్నాయనీ, అన్నిటినీ బయటపెడతా మన్నారు. అమాయకులను మోసం చేస్తూ కులం, మతం, ప్రాంతం పేరుతో చిల్లర రాజకీ యాలు చేస్తున్నారనీ మండిపడ్డారు. శనివారం ఓ ప్రయివేటు వ్యక్తి ఏర్పాటు చేసిన కాశిబుగ్గ వెంకటేశ్వర దేవాలయంలో కార్తీక మాసం సందర్భంగా తొక్కిసలాట జరిగి 9 మంది చనిపోవడం, 5 మంది గాయపడడం చాలా బాధాకర మన్నారు.ప్రాణాలు చాలా ముఖ్యం మని, మనంకూడా బాధ్యతగా ఉండాల్సిన అవసరం ఉంది అన్నారు. ఇందుకు కారణమైన వారిని అదుపులోకి తీసుకుని విచారణ చేసి చర్యలు తీసుకుంటామన్నారు. చనిపోయిన కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ, వారి ఆత్మ శాంతి కలగాలనీ ప్రార్థిస్తున్నాను అన్నారు. ఈ సందర్భంగా దేవుని సన్నిధిలో చనిపోయిన వారికి నివాళులు అర్పిస్తూ 2 నిమిషాలు మోనం పాటించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ, జిల్లా ఇన్చార్జ్ మంత్రి అనగాని సత్యప్రసాద్, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ , చేనేత జౌలి శాఖ జిల్లా మంత్రి సవితమ్మ, హిందూపూర్ ఎంపి బి. కే. పార్థసారథి, జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్, ఎస్పీ ఎస్ సతీష్ కుమార్, జేసి మోర్య భరద్వాజ్, కదిరి, రాప్తాడు, పుట్టపర్తి ఎమ్మెల్యేలు కందికుంట వెంకటప్రసాద్, పరిటాల సునీతమ్మ, పల్లె సింధూర రెడ్డి, ఆర్డీవోలు వివిఎస్ శర్మ, సువర్ణ ఆనంద కుమార్, మహేష్, మాజీ ఎంపీ నిమ్మల కిష్టప్ప, మాజీ మంత్రి పల్లె రఘునాథ రెడ్డి, కదిరి, మడకశిర మాజీ ఎమ్మెల్యేలు పార్థసారథి, ఈరన్న, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, బీజేవైఎం నాయకులు వంశీ, రాష్ట్ర మైనార్టీ అధ్యక్షురాలు పర్వీన్ భాను, పెనుకొండ ఉప్పర కార్పొరేషన్ ఛైర్మన్ వెంకట రమణ తదితరులు ఘనంగా స్వాగతం పలికారు.

## నా కుటుంబాన్ని టార్గెట్ చేసిన గత ప్రభుత్వం

>> నమోదు చేశారని ఆయన ఆరోపించారు. గత ప్రభుత్వ పాలనలో జరిగిన పరిణామాలను ప్రస్తావించారు. ఆ సమయంలో తనను మాత్రమే కాకుండా, చివరికి తన కుటుంబాన్ని కూడా టార్గెట్ చేశారని, వారిపై క్రిమినల్ కేసులు బనాయించారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఆయన వ్యాఖ్యలు ప్రస్తుతం రాజకీయ, న్యాయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. రాజధాని అమరావతి నిర్మాణం రైతుల కష్టం, త్యాగాల పునాదులపై జరుగుతోందని జస్టిస్ రమణ అన్నారు. దేశ స్వాతంత్రం వచ్చిన తర్వాత ఒక రాజధాని కోసం ఇంత సుదీర్ఘంగా పోరాటం చేసిన ఘనత అమరావతి రైతులదేనని కొనియాడారు. కష్టకాలంలో న్యాయ వ్యవస్థపై రైతులు నమ్మకం ఉంచినందుకు వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.అమరావతి రైతుల పోరాట సమయంలో తనను మాత్రమే కాకుండా, చివరికి తన కుటుంబంపైన గురిపెట్టి అనేక ఆరోపణలు చేశారన్నారు. వారిపై క్రిమినల్ కేసులు బనాయించారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఆయన వ్యాఖ్యలు ప్రస్తుతం రాజకీయ, న్యాయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. రాజధాని అమరావతి నిర్మాణం రైతుల కష్టం, త్యాగాల పునాదులపై జరుగుతోందని జస్టిస్ రమణ అన్నారు. దేశ స్వాతంత్రం వచ్చిన తర్వాత ఒక రాజధాని కోసం ఇంత సుదీర్ఘంగా పోరాటం చేసిన ఘనత అమరావతి రైతులదేనని కొనియాడారు. కష్టకాలంలో న్యాయ వ్యవస్థపై రైతులు నమ్మకం ఉంచినందుకు వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. భాష. సంస్కృతి. సంప్రదాయాలకు యువత ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు. గమ్యం నిర్దేశించుకున్నప్పుడు ఆ దిశలో శక్తివంచన లేకుండా కృషి చేయాలన్నారు.

02-11Pg3exHMNWJQETCK.qxd:02-11Pg3exHMNWJQETCK.qxd 1/1/02 8:52 AM Page 1



# దేశంలో మొదటి హెల్త్‌వర్సిటీ

**39 యేళ్లుగా వైద్య సేవలందిస్తున్న ఎన్టీఆర్ ఆరోగ్యవిశ్వవిద్యాలయం**

## - రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ కొత్త మధు మూర్తి



ఎన్టీఆర్ హెల్త్ యూనివర్శిటీ 39 వ వార్షికోత్సవాన్ని జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభిస్తున్న రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ కొత్త మధు మూర్తి

**విజయవాడ,నవంబరు1, ప్రభాతవార్తప్రతినిధి:** అందుబాటులోకి వచ్చిన కొత్త సాంకేతిక పరిజ్ఞానం వల్ల నేడు మూరుమూల పల్లెలకు కూడా వైద్యం అందుబాటులోకి రావడం మంచి పరిణామమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ కే. మధు మూర్తి తెలిపారు. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్శిటీ 39 వ వార్షికోత్సవాన్ని ఎన్టీఆర్ హెల్త్ యూనివర్శిటీలోని ఆలోచనా హాలులో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ కే. మధు మూర్తి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఆరోగ్య విద్యకు ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడిన భారతదేశంలోని మొట్టమొదటి విశ్వవిద్యాలయం ఎన్టీఆర్ హెల్త్ యూనివర్శిటీ అని అన్నారు. రాష్ట్రంలో ప్రతి జిల్లాలో మెడికల్ కాలేజీ రావడం వల్ల వైద్య సేవలు సామాన్యుడుకు కూడా అందుబాటులోకి వస్తున్నాయన్నారు. వైద్య రంగంలో నూతన సాంకేతి విజ్ఞానాన్ని ఉపయోగించుకుని ముందుకు వెళ్లాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. సమైక్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం రోజైన నవంబర్ 1 న ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం ఆవిర్భావ దినోత్సవం జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు.. అందరికీ అందుబాటు లో క్వాలిటీ ఎడ్యుకేషన్ అందించాలని యూనివర్సిటీ ఏర్పాటు చేశారన్నారు. దేశం లో మొదటి సారి మెడికల్ ఎడ్యుకేషన్ లో యూనివర్సిటీ ఏర్పాటు చేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి దివంగత ఎన్టీ రామారావు దక్కుతుందన్నారు. రానున్న రోజుల్లో టెక్నాలజీ అభివృద్ధి చెంది హెల్త్ కేర్ అందరికీ అందుబాటులోకి వస్తుందన్నారు.. కోవిడ్ టైమ్ లో మెడికల్ కేర్ ప్రొఫెషనల్స్ అందరికీ అందుబాటులోకి వచ్చాయన్నారు. క్వాంటమ్ టెక్నాలజీ, ఏఐ ను యువత అవకాశాలను అందిపుచ్చుకుని ముందుకు వెళ్లాలన్నారు. డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ జి. రఘునందన్ మాట్లాడుతూ రాష్ట్రం లో వైద్య విద్యలో యూజీ, పీజీ సీట్లు పెరగటం సంతోషదాయకమన్నారు.. అదేవిధంగా ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ కి మా సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు.. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్శిటీ ఉపాధ్యక్షులు డా. పి. చంద్రశేఖర్ మాట్లాడుతూ 1986 నవంబర్ 1 న ఎన్టీఆర్ హెల్త్ యూనివర్శిటీ ని మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీ రామారావు ప్రారంభించారన్నారు. యూనివర్శిటీని స్థాపించి 39 సంవత్సరాలు పూర్తి చేసుకుందన్నారు. వచ్చే ఏడాదికి 40 సంవత్సరాలు పూర్తి అవుతాయని ఆ ఏడాదిని ఘనంగా సెలబ్రేషన్స్ చేస్తామన్నారు. యూనివర్శిటీ పరిధిలో 554 కాలేజీలు పనిచేస్తున్నాయన్నారు. యూనివర్శిటీలో రీసెర్చ్ కార్యక్రమాలను ప్రోత్సహిస్తామన్నారు. ఇందుకోసం కొంత బడ్జెట్ ను కూడా అందిస్తున్నామన్నారు. సైకాలజీలో ఎం.ఫిల్ కోర్సు ను ప్రారంభిస్తున్నామన్నారు. యూనివర్శిటీకి అమరావతిలో రాష్ట్ర ప్రభుత్వం భూములను కేటాయిస్తుందని, అందుకు రాష్ట్ర గవర్నర్ కు ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. రాష్ట్ర గవర్నర్ ను ఇటీవల కలిసినప్పుడు యూనివర్శిటీ పాలనపై ఆయన చాలా సంతోషం వెలిబుచ్చారన్నారు. అన్ని మెడికల్ కాలేజీల్లో ఎమర్జెన్సీ మెడిసిన్స్ ను ఏర్పాటు చేస్తామన్నారు. యూనివర్శిటీలో పనిచేసిన మాజీ ఉద్యోగులకు ఒక ఏసీ రూమును ప్రారంభించి వారికి అందుబాటులో ఉంచడం ఆనందించదగ్గ విషయమన్నారు. తొలుత యూనివర్శిటీ ప్రాంగణంలో గల మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీ రామారావు విగ్రహానికి ఉద్యోగులతో కలిసి పూలమాలలు అర్పించారు. కార్యక్రమంలో ఎన్టీఆర్ హెల్త్ యూనివర్శిటీ రిజిస్ట్రార్ డాక్టర్ వి. రాధికా రెడ్డి, సైకియాట్రిస్ట్ ఎండ్ల రామసుబ్బారెడ్డి, ఐఆర్‌సీఎఫ్ చైర్మన్ చక్రధర్ రావు, యూనివర్శిటీ ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# శ్రీకాకుళం ప్రమాదం దురదృష్టకరం

## :హోంమంత్రి అనిత

**విజయవాడ,నవంబరు 1,ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీకాకుళంలో జరిగిన ఘటన చాలా దురదృష్ట మని హోంమంత్రి అనిత వ్యాఖ్యానించారు. అధికారులు చెప్పిన సమాచారం ప్రకారం నాలుగు నెలల క్రితమే ఆలయం తెరిచారని తెలిపారు. శనివారం ఏకాదశి కావడం వల్ల మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో గుడికి వచ్చారని వెల్లడించారు. వేంకటేశ్వర స్వామి దర్శనానికి భక్తులు వెళ్లిన సమయంలో ఈ తొక్కిసలాట జరిగిందని వివరించారు. మొదటి అంతస్తులో స్వామివారి ఆలయం ఉంటుందని.. మెట్లు ఎక్కే సమయంలో రైలింగ్ విరిగిపడి ఈ దుర్ఘటన జరిగిందని వెల్లడించారు. రైలింగ్‌తో పాటు భక్తులు పడిపోవడంతోనే ఇంతమంది చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై సమగ్ర విచారణకు డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారని పేర్కొన్నారు భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా గట్టి చర్యలు తీసు కుంటామని హోంమంత్రి స్పష్టం చేశారు. ఒకేసారి 15 వందల మంది వచ్చేసరికి తోపు లాట జరిగిందని చెప్పుకొచ్చారు. ఏది ఏమైన ప్పటికీ ఇది చాలా విషాదకర ఘటన అని తెలి పారు. భక్తులు ఎవరూ ఆందోళనకి గురికావొద్దని ధైర్యం చెప్పారు. ఫైర్, పోలీస్ శాఖల అధి కారులు తక్షణం సహాయ కార్యక్రమాలు చేపట్టా రని పేర్కొన్నారు. ఈ ఘటనలో చనిపోయిన కుటుంబసభ్యులందరికీ తన ప్రగాఢమైన సానుభూతి తెలిపారు. సింహాచలం, తిరుపతి ఘటనల తర్వాత ప్రత్యేక చర్యలు తీసుకుంటు న్నామని చెప్పుకొచ్చారు. పర్వదినాల సమ యంలో ప్రత్యేక భద్రత ఏర్పాట్లు సైతం ఏర్పాటు చేస్తున్నామని హోంమంత్రి వంగల పూడి అనిత స్పష్టం చేశారు.

# తిరుమల సమాచారం

## మహిళల బిసిసిఐ ప్రపంచకప్‌లో భారత్ విజయం సాధించాలి

**- అలిపిరి వద్ద కొబ్బరికాయలు కొట్టిన క్రీడాకారులు**



**తిరుమల,నవంబర్ 1ప్రభాత వార్త ప్రతినిధి:** మహిళ బిసిసిఐ ప్రపంచ కప్‌లో భారత్‌జట్టు విజయం సాధించాలని ఆకాంక్షిస్తూ క్రీడా కారులతో కలసి శనివారం ఉద యం తిరుపతి అలిపిరి పాదాల మండపం వద్ద కొబ్బరికాయలు కొట్టి మొక్కుకున్నారు. ఆస్ట్రేలి యాపై ఘనవిజయం సాధించి ఫైనల్స్‌కు చేరుకున్న భారత మహిళ జట్టు ఫైనల్ ఆటలో కూడా తప్పక విజయంసాధిస్తుందని ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ సంయుక్తకార్యదర్శి విజయ్‌కుమార్ తెలిపారు. బిసిసిఐ నిర్వహించిన మహిళ ప్రపంచకప్ ఆటలో ఐదు మ్యాచ్‌లు విశాఖపట్నంలో జరిగేందుకు ఏసిఏ అధ్యక్షుడు కేశినేని శివనాథ్(చిన్ని),కార్యదర్శి సాన సతీశ్‌బాబు విశేష కృషి చేశారన్నారు. అందులో మన మహిళ జట్టు ఎక్కువ మ్యాచ్‌లు విశాఖపట్నంలో ఆడటం గొప్ప విషయమన్నారు.

విశాఖలో మ్యాచ్ ఆడేందుకు వచ్చిన మహిళ క్రీడాకారులను,వారి కుటుంబసభ్యులను అన్ని విధాలా ప్రోత్సహించిన ప్రజలకు ధన్యవాదాలన్నారు. భారతమహిళ జట్టు ప్రపంచకప్‌లో తప్పక విజయం సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరుజిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాసమూర్తి,కార్యదర్శి సతీశ్‌కుమార్‌యాదవ్, సంయుక్తకార్యదర్శి హరిప్రసాద్,సభ్యులు, మహిళ క్రికెటర్లు పాల్గొన్నారు.

## నేటి వేకువజామున ఉగ్రశ్రీనివాసమూర్తి ఊరేగింపు

**తిరుమల,నవంబర్ 1ప్రభాతవార్తప్రతినిధి:** కార్తీకమాసంలో పవిత్రమైన ద్వాదశి ఘడి యల్లో కైశిక ద్వాదశి ఉత్సవం తిరుమలలో అత్యంత వేడుకగా జరుగుతుంది.

ఆదివారం (నేటి)వేకువజామున సూర్యో దయానికి ముందే ఉగ్రశ్రీనివాసమూర్తి ఉభయ దేవేరులతో కలసి ఆలయ మాఢవీధుల్లో ఊరేగిస్తారు. భక్తులకు దర్శనం కల్పిస్తారు. వైష్ణవక్షేత్రాల్లో కైశిక ద్వాదశి అత్యంత పవిత్రమైనది. ఏడాదిలో ఒక్కరోజు మాత్రమే ఉగ్రశ్రీనివాసమూర్తి ఆల యం నుండి వెలుపలకు వచ్చి ఊరేగింపు ఉంటుంది. మిగిలిన రోజుల్లో మలయప్ప స్వామి ఉత్సవమూర్తులు ఊరేగిస్తారు.

## ప్రమాదాల నివారణకు గరుడవారధిపై బ్లీకింగ్ లైట్లు, రేడియం ఏరోమార్క్స్



**తిరుపతి,నవంబర్ 1ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతినగరంలో ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా దేశం నలుమూలల నుండి తిరుమలకు వస్తున్న యాత్రికులు సాఫీగా అలిపిరికి చేరుకునేందుకు వీలుగా అందుబాటులో ఉన్న గరుధవారధిపై ప్రమాదాల నివారణకు తిరుపతి జిల్లా పోలీసులు చర్యలు తీసుకున్నారు. గరుధవారధిపై ఇటీవల కాలంలో లక్ష్మీపురంకూడలి సమీపంలో వాహనాలు వేగంగా రావడం, అదుపుతప్పి క్రిందపడి ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. తరచూ గరుధవారధిపై ప్రమాదాలకు కారణమైన మలుపుల వద్ద ప్రమాదాల నివారణకు తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, కమిషనర్ మౌర్య ప్రత్యేక దృష్టి సారించారు. వారధిపై ప్రమాదాలు నివారణకు సమన్వయంతో మలుపుల వద్ద బ్లీకింగ్ లైట్లు, రేడియం ఏరోమార్క్స్ సూచికలు, బారికేడ్లు వంటివి ఏర్పాటు చేశారు. శనివారం వీటన్నిటినీ ప్రయోగాత్మకంగా పరిశీలించారు. జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, అదనపు ఎస్పీ రవిమనోహరాచారి, ట్రాఫిక్ డిఎస్పీ రామకృష్ణమాచారి, తిరుపతి డిఎస్పీ భక్తవత్సలం,తో కలసి యుద్ధప్రాతిపదికన ప్రమాద నివారణ చర్యలను కొనసాగించారు. ఫ్లైవర్‌పై రాత్రిపగలు ట్రాఫిక్ పోలీసులు పహారాకాస్తూ వాహనాల రాకపోకలను పర్యవేక్షిస్తారని ఎస్పీ తెలిపారు. హెచ్చరిక బోర్డులను గమనించి ప్రయాణంసాగించాలని ఆయన కోరారు. గరుధవారధిపై వర్షం సమయంలో ఎత్తైన ప్రాంతాల్లో మరింత జాగ్రత్తలు తీసుకోవాలని వాహనదారులకు ఎస్పీ సుబ్బరాయుడు సూచనలు చేశారు.

## శ్రీవారి ఆశీస్సులతో శుభాలు కలగాలి



**తిరుమల,నవంబర్ 1ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ తిరుమల వేంక టేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ శుభాలు కలగాలని, సుఖసంతోషాలతో ఉండాలని దేవుని ప్రార్థించినట్లు పలు వురు ప్రముఖులు తెలిపారు. శనివారం ఉదయంనైవేద్యాల విరామ సమయంలో కర్నాటక హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కెఎస్ ముదగల్, తెలంగాణ మంత్రి శ్రీహరి ఉదయం ఆలయంలోనికి చేరుకుని వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



# ఇస్రో చరిత్రలో మొదటిసారి భారీ ప్రయోగం

## -4,400కిలోల బరువుతో సమాచార ఉపగ్రహం :ఇస్రో చైర్మన్ నారాయణన్

**తిరుమల, నవంబర్1, ప్రభాతవార్తప్రతినిధి:** భారత అంతరిక్ష పరివోధనసంస్థ (ఇస్రో)మొదటిసారిగా భారీ ఉపగ్రహ ప్రయోగం చేపడుతోందని, 4,400 కిలోల బరువుతో సమాచార ఉపగ్రహం నేటి సాయంత్రం ప్రయోగిస్తామని ఇస్రో చైర్మన్ వి.నారాయణన్ తెలిపారు. అత్యంత బరువైన పేలోడ్లను అంతరిక్షంలోకి మోసుకెళ్ళే ఎల్‌విఎం 3-ఎం5రాకెట్‌ను ఇస్రోకేంద్రంలోని రెండవ ప్రయోగ వేదిక నుండి నేటి సాయంత్రం 5.26గంటలకు ప్రయోగి స్తామ న్నారు. ఈ ప్రయోగానికి ముందు కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులందుకునేందుకు శనివారం ఉదయం ఇస్రో చైర్మన్ నారాయణన్, శాస్త్రవేత్తలు ఏకె పాత్ర, యశోధ,శ్రీనివాసమూర్తితో కలసి తిరుమలకు వచ్చారు. ఉదయం నైవేద్యవిరామసమయంలో ఎల్‌విఎం-3 ఎం5 రాకెట్ నమూనాను శ్రీవారి పాదాలచెంత ఉంచి ప్రత్యేక పూజలు చేశారు. ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రయోగం విజయవంతం కావాలని వేడుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు వారికి దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# కల్తీనెయ్యి సరఫరా వెనుక ఇక కీలక వ్యక్తుల విచారణ?

## - సూత్రధారుల వాటాలపై నిగ్గుతేల్చనున్న సిట్



**తిరుమల,నవంబర్ 1ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల లడ్డూల తయారీలో కల్తీనెయ్యి సరఫరా చేసిన బాగోతంలో ఇప్పుడు కీలకమైన కొందరు సూత్రధారులతోబాటు టిటిడి అధికారుల పాత్రపై కూడా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికే కల్తీనెయ్యి వ్యవహారం పలు మలుపులుతిరిగి టిటిడి మాజీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి పాత్ర వరకు సిట్ అధికారులు ఆధారాలు సేకరించారనేది సమాచారం. అయితే 2019వ సంవత్సరంలో టిటిడిలో వైవి సుబ్బారెడ్డి చైర్మన్‌గా 38మంది వరకు జంబో పాలకమండలి ఏర్పాటైంది. ఆ పాలకమండలి కొలువుదీరిన తరువాత 2020వ సంవత్సరం నుండి టిటిడికి తిరుమల ఆలయానికి అవసరమైన నెయ్యి సరఫరాకు టెండర్లు పిలవడం, టెండర్లలో పాల్గొన్న డెయిరీ సంస్థల యాజమాన్యం టిటిడి నిబంధనలు ఉల్లంఘించి నాణ్యతలేని నెయ్యిసరఫరాచేశారనేది ప్రధాన ఆరోపణ. అయితే ఈ వ్యవహారంలో గత బోర్డు సభ్యుల పాత్రకంటే కూడా అప్పటి టిటిడి అధికారుల పాత్ర కీలకమనేది సంచలనంగా మారింది. పలువురి రిమాండ్ రిపోర్టు ఆధారంగా టిటిడి అధికారుల పాత్రపై కూడా పలు అనుమానాలు సిట్ అధికారులు వ్యక్తం చేస్తున్నారనేది తెలుస్తోంది. త్వరలోనే టిటిడి అధికారులు,మాజీ అధికారుల అరెస్ట్ తప్పదనేది పెద్ద చర్చమొదలైంది. కల్తీనెయ్యి సరఫరాలో కీలకమైన మాజీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి ఆంతరంగికుడు, వ్యక్తిగత సహాయకుడు చిన్నఅప్పన్నను, పలువురు డెయిరీ ప్రతినిధులను సిబిఐ సిట్ అరెస్ట్ చేసి రిమాండ్‌లో పెట్టింది. ఇప్పటికే గత పదినెలలుగా సిట్ అన్ని కోణాల్లో పూర్తిస్థాయిలో లోతుగా దర్యాప్తుచేపట్టి నివేదికలు సిద్ధం చేసి వరుసక్రమంలో నోటీసులు జారీచేసి అరెస్ట్‌లు చేస్తోంది. రానున్న రెండుమూడు రోజుల్లో సిట్ చేతికి జిక్కే కీలక వ్యక్తులెవరనేది టిటిడిలో హాట్‌టాఫిక్‌గా మారింది. లడ్డూల తయారీలో వినియోగిస్తున్న ఆవునెయ్యిలో పందికొవ్వు, గొడ్డుకొవ్వునూనెలతోబాటు శాఖాహారపదార్థాలతో తయారుచేసిన నూనెలు కల్తీచేశారనేది ప్రధాన ఆరోపణలు.కల్తీనెయ్యి తిరుమలకు సరఫరాచేసిన కాంట్రాక్టర్లు, ఇక్కడ పరీక్షించి వెనక్కుపంపాల్సిన టిటిడి మార్కెటింగ్ అధికారులు, ల్యాబ్, విజిలెన్స్ ఉద్యోగుల పాత్రపై నివేదికలు సిద్ధమయ్యాయి. పవిత్రమైన దేవుని లడ్డూలను కలుషితంచేసిన పాపంలో రానున్న రోజుల్లో ఎవరి పాపం పండుతుందనేది మాత్రం సిట్ అధికారుల చేతిలో కీలకం.

# డిగ్రీ విద్యార్థి ఆత్మహత్యతో ఉద్రిక్తత

**కళాశాలను చుట్టుముట్టిన విద్యార్థులు, కుటుంబ సభ్యులున- సాయి తేజకు న్యాయం జరగకపోతే దూకేస్తామంటున్న మృతుని సోదరుడు, స్నేహితులు**

**( విశాఖ క్రైమ్ ప్రభాతవార్త):** ఎంవీపీలోని సమతా కళాశాలలో శనివారం ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఈ నేపథ్యంలో కళా శాలను చుట్టుముట్టిన విద్యార్థులు, కుటుంబ సభ్యులు కళాశాల లోపలికి వెళ్ల డానికి ప్రయత్నించారు. సకాలంలో పోలీసులు చేరుకుని వారిని నిలువరిం చడంతో శనివారం సాయంత్రం వరకు ఆందోళన కొనసాగింది.

సమతా కళా శాలలో డిగ్రీ తృతీయ సంవత్సరం చదువుతున్న సాయితేజ శుక్రవారం ఆత్మహత్యకు పాల్పడిన విషయం తెలి సిందే. కళాశాల అధ్యాపకురాలి వేధిం పులు కారణంగానే ఆత్మహత్య చేసు కున్నాడని విద్యార్థి కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. దీంతో శనివారం విద్యా ర్థి సంఘ నాయకులు, విద్యార్థి కుటుంబ సభ్యులు న్యాయం జరిగే వరకు కళాశాల ప్రాంగణం నుంచి కదిలేది లేదని తోటి విద్యార్థులతో నిరసన చేపట్టారు. పోలీసులు వారించే ప్రయత్నం చేస్తున్నా పట్టించుకోకుండా గేట్లు తోసుకుంటూ సాయితేజ కుటుంబ సభ్యులు, విద్యార్థులు ముందుకెళ్లడంతో ఆందోళన కారులు, పోలీసులకు మధ్య తోపులాట జరిగింది. జిల్లా కలెక్టర్ వచ్చి సమా ధానం చెప్పే వరకు కళాశాల వద్ద నుంచి కదిలేది లేదని కళాశాల బయట రహదారిపై బైఠాయించారు. అదే సమయంలో సమతా కళాశాల బిల్డింగ్ పై సాయి తేజ సోదరుడు సిద్దు, మరో ముగ్గురు స్నేహితులు ఎక్కి న్యాయం జరగకపోతే బిల్డింగ్ పై నుండి దూకేస్తామని కేకలు వేశారు. వారిని కిందకు దించేందుకు పోలీసులు నానా అవస్థలు పడుతున్నారు. కుమారుడి సిద్దు బిల్డింగ్ పైకి ఎక్కిన విషయం తెలిసి సాయి తేజ తల్లి కింద నుంచి కేకలు వేస్తూ న్యాయం జరిగింది రారా బాబు అంటూ కుప్పకూలిపోయింది. ఎంత బతిమిలాడుతున్న సిద్దు, అతని స్నేహితులు కిందకు రాకపోవడంతో పోలీసులు డ్రోన్ ఎగరవేసి పర్యవేక్షి స్తున్నారు. న్యాయం జరగకపోతే కిందికి దూకేస్తామంటూ సిద్దు, అతని స్నేహి తులు నిరసనకు దిగారు.

మరోవైపురోడ్డు మీద విద్యార్థి తల్లి దండ్రులు, బంధువులు ఆందోళన చేస్తున్నారు. ఈ నేపథ్యంలో సంఘటన స్థలానికి ఏసిపి, సీఐలు, ఎస్ఐలు, ఇతర అధికారుల సిబ్బంది చేరుకొని అవాంఛ నీయ సంఘటన జరగకుండా పర్యవేక్షి స్తున్నారు.

# రాష్ట్రంలో మూడు జిల్లాల్లోని 37 మండల్లాలో కరవు

**విజయవాడ,నవంబరు 1,ప్రభాతవార్తప్రతినిధి:** ఖరీఫ్ పంటకాలంలో ఏపీలో మూడు జిల్లాల పరిధి లోని 37 మండలాలన కరువు ప్రభావిత మైనదిగా ప్రభుత్వం ప్రకటించింది. శ్రీసత్యసాయి జిల్లాలో మొత్తం 25 కరవు మండలాలను ప్రకటించగా వాటిలో 12 తీవ్ర,13 మధ్యస్థ కరవు ప్రాంతాలుగా పేర్కొన్నారు. అన్నమయ్య జిల్లాలో 9,ప్రకాశం జిల్లాలో 3 మండాల్ని మధ్యస్థ కరువు మండలాలుగా ప్రకటించారు. అన్నమయ్య జిల్లాలో గాలివీడు,లక్కిరెడ్డిపల్లి, రామాపురం,వీరబల్లె, వాల్మీకిపురం, కురబలకోట, మదనపల్లె, నిమ్మనపల్ల, రామసముద్రం, మండలాల్లో మధ్యస్థ కరువుగా పేర్కొన్నారు. శ్రీసత్యసాయి జిల్లాలోని ఆగలి, ఆమడ గూరు, గాండ్లపెంట, హిందూపురం, మడకశిర, ముదిగుబ్బ, ఎన్‌పీ కుంట,ఓడి చెరువు,రామగిని, రోళ్ళ, తలుపుల,తనకల్ మండలాల్లో తీవ్ర కరవుగా ప్రకటించారు. అమరాపురం, బత్తపల్లి, బుక్క పట్నం, ధర్మ వరం, గుడిబండ, కదిరి, కనగానిపల్లి, కొత్త చెరువు, లేపాక్షి, నల్లచెరువు,నల్లమడ,పుట్టపర్తి,సోమందేపల్లి మండలాల్లో మధ్యస్థ కరవుగా గుర్తించారు. ప్రకాశం జిల్లా కొండపి,జరుగుమల్లి,పొన్నలూరు మండలాల్లో మధ్యస్థ కరవుగా పేర్కొన్నారు.

# ల్యాండ్ పూలింగ్ భూనిర్వాసితులకు పునరావాసం కల్పించాలి: హైకోర్టు

**విజయవాడ,నవంబరు1,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధానికి ల్యాండ్ పూలింగ్‌లో భూమి కోల్పోయిన వారికి ప్రభుత్వమే పునరావాసం కల్పించాలి అని ఏపీ హైకోర్టు ఆదేశించింది,. గుంటూరు జిల్లా, తుళ్లూరు మండలం, రాయపూడి గ్రామానికి చెందిన నెల్లూరి శేషగిరమ్మ, ఆమె మనవరాలు శ్యామలకు రాష్ట్ర ప్రభుత్వమే పునరావాసం కల్పించాలని హైకోర్టు ఆదేశించింది. శేషగిరమ్మ మనవరాలు శ్యామల మానసిక వైకల్యంతో బాధపడుతున్నందున జీవించి ఉన్నంతకాలం ఆమె బాధ్యతను ప్రభుత్వం తీసుకోవాలంది. శేషగిరమ్మ కుటుంబ సభ్యుల నుంచి సిఆర్‌డిఏ తీసుకున్న భూమిలో ఉన్న బోర్ల ద్వారా ఆ కుటుంబం ఆదాయం పొందుతుందని గుర్తు చేసింది. భూమికి బదులు మరోచోట భూమి ఇస్తే సరిపోదని చెప్పింది. వారికి ఆదాయాన్ని చూపించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని చెప్పింది. విచారణను వచ్చే వారానికి వాయిదా వేస్తూ జస్టిస్ గన్నమనేని రామకృష్ణ ప్రసాద్ శుక్రవారం ఉత్తర్వులిచ్చారు. రాయపూడి గ్రామం పరిధిలో తమకున్న 5 సెంట్ల ఇంటి స్థలాన్ని నిరక్షరాస్యత కారణంగా పొరపాటున ల్యాండ్ పూలింగ్ స్కీమ్ కింద సిఆర్‌డిఏకు అప్పగించామని,

తిరిగి తమకు ఆ స్థలం ఇచ్చేలా సిఆర్‌డిఏకు ఉత్తర్వులివ్వాలంటూ 80 ఏళ్ల వయసు గల నెల్లూరి శేషగిరమ్మ,

చెరుకూరి వెంకాయమ్మ, మనవరాలు చెరుకూరి శ్యామల పిటిషన్ వేశారు. శ్యామల 90 శాతం మానసిక వైకల్యంతో బాధపడుతున్నట్లు అధికారులు నిర్ధారించారని న్యాయవాది చెప్పారు. పిటిషనర్లలో ఒకరైన శేషగిరమ్మ కుమార్తె వెంకాయమ్మ పిటిషన్ వేసిన అనంతరం మరణించారని చెప్పారు.

# ప్రజల అవసరాలకు అనుగుణంగా సిఎం చంద్రబాబు సంక్షేమ పథకాలు అమలు



పల్లగిరిలో సామాజిక భద్రతా పెన్షన్ల పంపిణీ చేస్తున్న ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య.ఎంపీ కేశినేని చిన్ని

**విజయవాడ,నవంబరు 1,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజల అవసరాలకు అనుగుణంగా సీఎం చంద్రబాబు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని) ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య అన్నారు.ఎన్టీఆర్ జిల్లా నందిగామ మండలం పల్లగిరి గ్రామంలో శనివారం సామాజిక భద్రతా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది. ఈ కార్యక్రమంలో విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాద్ చిన్ని కలిసి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య గపాల్గొన్నారు.ఎమ్మెల్యే సౌమ్య అధికారులు, కూటమినేతలతో కలిసి ఇంటింటికి వెళ్లి ప్రజల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి పెన్షన్ దారుని ఆప్యాయంగా పలకరించి, ప్రభుత్వ పథకాల ద్వారా అందుతున్న సేవలపై వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. వృద్ధులు, విధవలు, వికలాంగులు, నిరుపేదలు ఇలా అందరికీ ప్రభుత్వం అందిస్తున్న సహాయం గురించి వారిని అడిగితెలుసుకున్నారు. ఎంపీ కేశినేని శివనాద్ చిన్ని మాట్లాడుతూ, ప్రజల పట్ల సేవాభావంతో ప్రభుత్వం పనిచేస్తోందని, గ్రామస్థుల సమస్యలను పరిష్కరించడంలో తాము ఎల్లప్పుడూ ప్రజలతో ఉంటామని చెప్పారు. ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య గారు మాట్లాడుతూ సమాజంలోని ప్రతి బలహీన వర్గానికి ప్రభుత్వం అండగా ఉంది.

# విద్యార్థిని ఆత్మహత్యాయత్నంతో దిగి వచ్చిన కళాశాల యాజమాన్యం

**- వైద్య ఖర్చులు చెల్లింపునకు అంగీకారం**




సీతమ్స్ కళాశాల ఎదుట విలేకరులతో మాట్లాడుతున్న ఆత్మహత్యాయత్నంకు పాల్పడిన విద్యార్థిని తల్లి

**చిత్తూరు, నవంబర్ 1 ప్రభాతవార్త:** చిత్తూరు మురకంబట్టు సీతమ్స్ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం బిటెక్ 3వ సంవత్సరం విద్యార్థిని నందిని ఆత్మహత్యా యత్నం వ్యవహారంలో కళాశాల యాజమాన్యం దిగి వచ్చింది. ప్రస్తుతం వేలూరు సిఎంసి ఆసుపత్రిలో వైద్యం పొందుతున్న విద్యార్థిని నందినికి ఇప్పటి వరకు అయిన ఖర్చు చెల్లించి, ఆపై బెంగళూరు వైదేహీ ఆసుపత్రిలో పూర్తి వైద్యం చేయించడానికి కళాశాల యాజమాన్యం అంగీకరించింది. ఈ మేరకు శుక్రవారం నందిని తల్లితో పాటు ఆమె బంధువర్గం, విద్యార్థి సంఘాలు సీతమ్స్ ఇంజనీరింగ్ కళాశాల ఎదుట ఆందోళనకు దిగారు. ఈ పరిస్థితుల్లో తాలుకా పోలీస్ స్టేషన్ ఇన్స్‌పెక్టర్ నిత్యబాబు, టుటౌన్ ఇన్స్‌పెక్టర్ నెట్టికంఠయ్యలు అక్కడికి చేరుకుని బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ విషయం తెలియడంతో ట్రైనీ కలెక్టర్ నరేంద్ర పాడెల్ అక్కడికి చేరుకుని విద్యార్థిని తల్లిదండ్రులతో చర్చించారు. ఈ మేరకు అప్పటికే కళాశాల యాజమాన్యం విద్యార్థిని ఆత్మహత్యాయ్నం విషయంలో కళాశాల అధ్యాపకుల తప్పిదం ఏమి లేదని పేర్కొని, ప్రస్తుతం వేలూరు సిఎంసి ఆసుపత్రులో వైద్యం కోసం ఖర్చు చేసిన డబ్బులు కళాశాల చెల్లిస్తుందని కళాశాల యాజమాన్యం పేర్కొంది.

## 13 గంటల్లోనే డిఎన్‌ఎ పరీక్షలు పూర్తి

**-ఫోరెన్సిక్ ప్రయోగశాల డైరెక్టర్ సహా బృందాల్ని అభినందించిన డిజీపి హరీష్‌గుప్తా**

**విజయవాడ,నవంబరు 1,ప్రభాతవార్తప్రతినిధి:** కర్నూలు శివారులో జరిగిన వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సు ప్రమాద ఘటనలో సజీవ దహనమైన వారి మృతదేమాలకు 13 గంటల వ్యవధిలో డిఎన్‌ఏ పరీక్షలు పూర్తి చేసి నివేదికలు ఇచ్చినందుకు ఏపీ ఫోరెన్సిక్ ప్రయోగశాల డైరెక్టర్ పాలరాజు,సంబంధిత బృందాల్ని డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా అభినందించారు. డీఎన్‌ఏ ప్రొఫైలింగ్ వేగంగా చేయడం వల్ల మృతదేహాలను త్వరితగతిన భాధితుల కుటుబీకులకు అందచేయడం సాధ్యపడిందని పేర్కొన్నారు.

మొంథా తుఫాన్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో అన్నదాతలకు కన్నీటిని మిగిల్చింది. తుఫాన్ ప్రభావంతో రెండు రాష్ట్రాల్లోని పలుజిల్లాల్లో కురిసిన భారీ వర్షాలకు అన్నదాతలు కకావికలంఅయ్యారు. దిగుబడి రాక ఇబ్బందులు పడుతుంటే ప్రకృతి రైతుపై పగబట్టినట్లు పంట చేతికొచ్చే సమయంలో తుఫాన్ విరుచుకుపడటంతో రైతుల పరిస్థితి అస్తవ్యస్తమైంది. రెండురాష్ట్రాల్లో ఆరుగాలం శ్రమను నీటిపాలు చేసి రైతుకుకన్నీళ్లు మిగిల్చింది. ఒక పక్క కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసుకున్న ధాన్యాన్ని తడిపిముద్దచేసింది. పలుచోట్ల ధాన్యం కుప్పలు కొట్టుకుపోయాయి. ఇంకా కోయని చేళ్లను నేలరాల్చి అపార నష్టాన్ని తెచ్చింది. లక్షలాదిఎకరాల్లో వరి, పత్తి, మొక్కజొన్న పంటలకు నష్టం కలిగించింది. నోటికి వచ్చిన పంటలను తుఫాన్ ఎగరేసు కెళ్లడంతో ఎక్కడ చూసినా రైతులు కన్నీటి పర్యంతమవుతున్నారు. భారీవర్షాలు, ఈదురు గాలుల కారణంగా రెండు రాష్ట్రాల్లోని పలు జిల్లాల్లోని చెరువులు, కుంటలు తెగి పంటలు కొట్టుకుపోయాయి భారీగా పంటనష్టం జరిగింది. ఎడతెగని వానతో అనేకజిల్లాల్లో వేలాది ఎకరాల్లో వరి, పత్తి, మక్క, మిరప పంటలు దెబ్బతిన్నాయి. కొనుగోలు కేంద్రాలతో పాటు కల్లాల్లోని వడ్లు కూడా తడిసిముద్దవడంతో రైతులు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికే భారీ వర్షాలు, తెగుళ్లతో దిగుబడి తగ్గిపోయి నష్టాల్లో కూరుకుపోతున్నామని ఆందోళనచెందుతున్న పత్తిరైతులను కూడా తుఫాన్ ఆగం చేసింది. తెలంగాణలోని పలుచోట్ల పంట చేనుల్లో నీరు నిలిచి నష్టం వాటిల్లింది. లక్షలాది ఎకరాల్లో పంట ఇంకా నీట మునిగే ఉన్నది. పొలాలన్నింటినీ వరద దున్నేసింది. వేల ఎకరాల్లో చేతికొచ్చిన పత్తి పంట రాలిపోయింది. వివిధ జిల్లాల్లో, చేతికొచ్చిన వరి, అరటి, పత్తి, మొక్కజొన్న, కూరగాయలు తది తర పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. కష్టపడి పండించిన పంట నాశనం కావడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు.

# రైతులను ముంచిన మొంథా తుఫాన్

**సిహెచ్ వి వి రఘుబాబు**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌ల్లో మొంథా తుఫాను రైతులను ముంచేసింది. వర్షాలకు తోడు, పంటల బీమా అమలు కాక రెండు రాష్ట్రాల్లో రైతులకు పూర్తి స్థాయిలో పరిహారం అందే పరిస్థితి లేకుండా పోయింది. ఆంధ్రలో మొక్కుబడిగా బీమా అమలు చేయగా, తెలంగాణలో అసలు ఎటువంటి బీమా కూడా లేకుండా పోయింది. తెలంగాణలోని వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జనగామ జిల్లాల్లో భారీగా పంట వరదపాలైంది. రాష్ట్రవ్యాప్తంగా అత్యధికంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే భారీ నష్టం వాటిల్లిందని అధికారిక లెక్కలతో స్పష్టమవుతున్నది. ఉమ్మడి మెదక్, కరీంనగర్, ఆదిలాబాద్, ఖమ్మం, రంగారెడ్డి జిల్లాల్లోనూ భారీ నష్టం వాటిల్లింది. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. కల్లాల్లో, రోడ్లపై ఆరబెట్టిన ధాన్యం కొట్టుకు పోయింది. కోతకు వచ్చిన పైరు నేలవాలింది. పంట కోసే సమయంలో నేలకొరగడంతో దిగుబడి తగ్గే అవకాశాలున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. కొత్తగూడెం జిల్లాలోని వివిధ మండలాల్లో మిర్చి, పత్తి, మక్కతో పాటు వరి పంటలు దెబ్బతిన్నాయి. మహబూబాబాద్ జిల్లాలో వాగులు పొరడంతో వందల ఎకరాల్లో వరి నీట మునిగింది. ఆరబెట్టిన మక్కలు తడిసి ముద్దయ్యాయి. మహబూబాబాద్, కేసముద్రం మార్కెట్ యార్డ్‌కు తెచ్చిన మక్కలు తడిసిపోయాయి. ఆదిలాబాద్ జిల్లాలో వర్షాలకు వల్ల పత్తి ఏరేందుకు వీలు లేకుండా పోయింది. పత్తి, సోయాపంటలో తేమ శాతం పెరిగిపోయి నష్టపోవాల్సివస్తోంది. సోయా కోతలు పూర్తయి నెలరోజులైనా కొనుగోలు చేయకపోవడంతో పంట ముక్కిపోయే ప్రమాదం ఉంది. సిద్ధిపేట, హుస్నాబాద్ మార్కెట్ యార్డుల్లో ధాన్యం తడిసిపోపోయింది. ఆరబోసి వడ్లు వరద నీటిలో కొట్టుకుపోయాయి. సంగారెడ్డి జిల్లాలోవరి, పత్తి, సోయాపంటలు దెబ్బతిన్నాయి. భూపాలపల్లి జిల్లాలో రైతులు పత్తి ఏరేందుకు సన్నద్ధమవుతుండగా భారీ వర్షాలతో చేలల్లోనే పత్తి తడిసి రంగు మారుతోంది. ఎకరాకు నాలుగు క్వింటాళ్ల దిగుబడి కూడా వచ్చే పరిస్థితి కనిపించడం లేదు. ఈదురు గాలులకు వరి, మిరప తోటలు నేలవాలాయి. వేలాది ఎకరాల్లో వరి నీట మునగగా తోటల్లో నీరు నిలిచి జాలువారి మొక్కలు చనిపోతున్నాయి. జనగామ జిల్లాలో కోతదశలో ఉన్న వరి నేలవాలింది. సిరిసిల్ల, జగిత్యాల జిల్లాలో వరి పంట దెబ్బతినగా, కొన్ని చోట్ల వడ్లు, మక్కలు తడిసిపోయాయి. నాగర్‌కర్నూల్ జిల్లాలో చెరువుల కింద ఉన్నపొలాలు నీటమునిగాయి. మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాలో ముసురువానలతో పత్తి పూర్తిగా తడిసి రాలిపోతోంది. పత్తి నల్లగా మారి మొలకెత్తుతోంది.



నల్గొండ, సూర్యాపేట జిల్లాల పరిధిలో కోతలకు సిద్ధంగా ఉన్న వందల ఎకరాల్లోని వరి భారీవర్షాలు, బలమైన ఈదురు గాలులతో నేలకొరిగింది. తెంపడానికి సిద్ధంగా ఉన్న పత్తి, ఇప్పటికే తెంపిన పత్తి వర్షానికి పూర్తిగా తడిసిపోవడంతో బరువు తగ్గి, రంగుమారడంతో సరైన ధర వచ్చే అవకాశాలు కనిపించడం లేదు. కొత్తగూడెం జిల్లాలో కోతదశకు వచ్చిన వరి చేన్లు నేలవాలాయి. జిల్లాలో 2లక్షల ఎకరాల్లో వరి వేయగా 30 శాతం పంట దెబ్బతినే అవకాశం ఉందని వ్యవసాయ శాఖ అంచనా వేసింది. కామారెడ్డి జిల్లాలో ఆగకుండా పడిన వానలతో వడ్లు, మక్కలు తడిసి ముద్దయ్యాయి. వివిధ మండలాల్లో సెంటర్లలో అరబోసిన వడ్లకుప్పలతో పాటు, మొక్కజొన్న తడిసి ముద్దయ్యాయి. ఇక తుఫాను కారణంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 4,47,864 ఎకరాల్లో పంట నష్టం జరిగినట్టు వ్యవసాయ శాఖ ప్రాథమికంగా అంచనా వేసింది. ఈ మేరకు నివేదికను ప్రభుత్వానికి అందించింది. తుపాను ప్రభావంతో 12 జిల్లాల్లో 179 మండలాల్లో 2,53,033 మంది రైతులకు చెందిన 4,47,864 ఎకరాల్లో పంట నష్టం జరిగింది. అత్యధికంగా వరి, పత్తి, మిర్చి, కూరగాయలు, మొక్కజొన్న పంటలు దెబ్బతిన్నాయి. వరి 2,82,379 ఎకరాల్లో, పత్తి 1,51,707 ఎకరాల్లో నష్టం జరిగినట్లు వ్యవసాయ శాఖ ప్రాథమిక నివేదికలో తెలిపింది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 1,30,200ఎకరాల్లో పంట నష్టం వాటిల్లగా, ఖమ్మం జిల్లాలో 62,400 ఎకరాలు, నల్లగొండ జిల్లాలో 52,071 ఎక రాల్లో పంట నష్టం జరిగింది. ఈ నేపథ్యంలో నష్టపోయిన ప్రతీ రైతును ఆదుకుంటామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. అయితే ఎకరాకు ఎంతపరిహారం ఇవ్వాలన్నదానిపై ఇంకా ఒక నిర్ణయానికి రాలేదు. మొంథా తుఫాన్ వల్ల ఆంధ్రప్రదేశ్‌వ్యాప్తంగా దాదాపు 15 లక్షల ఎకరాలలో పంట నష్టం సంభవించింది. ము ఖ్యంగా వరి వంటి పంటలు నేలకొరిగాయి. రైతులు తమ కళ్లముందే చేతికి వచ్చిన పంట నాశనం కావడంతో తీవ్ర ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. మొంథా తుఫాన్ వరి రైతులను నిండా ముంచేసింది. భారీ వర్షాలకు ఈదురుగాలు తోడవడంతో పంటనష్టం మరింత పెరిగింది. బాపట్ల, వేమూరు, రేపల్లె, తెనాలి ప్రాంతాలలో వేల ఎకరాలలో వరి నేలవాలిపోయింది. కంకుల దశకు వచ్చిన వరి పంట పూర్తిగా నేలకొరిగింది. కంటిన్యూగా వర్షం కురియడంతో పంట పై రైతులు ఆశ వదిలేసుకోవాల్సి న పరిస్థితి ఏర్పడింది. కళ్లముందే పంట నాశనం కావడంతో రైతులు ఆవేదన చెందుతున్నారు. తుఫాన్ ప్రభావంతో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని వరి పంటలకు అపార నష్టం వాటిల్లింది. చేతికి అంది వచ్చిన సమయంలో వరి పంట నేలకొరిగింది. ఆరుగాలం కష్టించి పండించిన వరి పంటలు నేలపాలు కావడంతో రైతులు గగ్గోలు పెడుతున్నారు. ఎకరానికి 30వేల నుండి 40 వేల రూపాయల వరకు నష్టం వాటిల్లింది. ఎకరానికి 40 బస్తాలు వచ్చే దిగుబడి ఇప్పుడు 10 నుండి 20 బస్తాలు మాత్రమే వచ్చే పరిస్థితి నెలకొంది. పంట నష్టాన్ని ఏపీ ఎయి మ్స్ (ఆంధ్రప్రదేశ్ అగ్రికల్చర్ ఇన్‌ఫర్మేషన్ అండ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్) యాప్‌ల ద్వారా నమోదు చేయాలని వ్యవసాయశాఖ నిర్ణయించింది. రాష్ట్రంలో తొలిసారిగా ఉపగ్రహ ఛాయా చిత్రాలు, ఇతర సాంకేతిక సమాచారం ఆధారంగా కాకినాడ, కోనసీమ, నెల్లూరు జిల్లాల్లో పూర్తిస్థాయిలో పంటనష్టాన్ని అంచనా వేసేందుకు సిద్ధమవుతోంది. ఇదే సమయంలో తుఫాన్‌తో రూ.5,265 కోట్ల మేర నష్టం సంభవించినట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమికంగా అంచనా వేసింది. శాటిలైట్ చిత్రాలు, డ్రోన్లు, సీసీ కెమెరాల ఫుటేజ్ ఆధారంగా నష్టాన్ని అంచనా వేసింది. తుఫాన్ వల్ల వ్యవసాయ పంటలకు రూ.829కోట్లు, ఉద్యాన పంటలు రూ.39 కోట్లు, పట్టు పరిశ్రమ రూ.65 కోట్లు, ఆక్వా రూ.1,270 కోట్లు, ఆర్‌అండ్‌బీ రోడ్లు రూ.2,079 కోట్లు, పురపాలక శాఖ రూ. 109 కోట్లు, జలవనరుల విభాగం రూ.207 కోట్లు, పంచాయతీరాజ్ రూ.8 కోట్లు, విద్యుత్ శాఖ రూ.16 కోట్లు, పశుసంవర్ధక శాఖకు రూ.71 లక్షలు నష్టం వాటిల్లగా, రాష్ట్రవ్యాప్తంగా 120 పశువులు చనిపోయాయి. త్వరలోనే నష్టాన్ని పూర్తి స్థాయిలో అంచనా వేసి, కేంద్రానికి నివేదిక పంపుతున్నట్లు ప్రభుత్వం తాజాగా ప్రకటించింది. మరోపక్క డబుల్ ఇంజిన్ సర్కార్ విధానం తుఫాన్ సృష్టించిన విలయానికి లక్షల ఎకరాల్లో పంటనష్టాలను చవిచూసిన రైతులకు అందాల్సి న కొద్దిపాటి బీమాకు దూరం చేసింది. ఖరీఫ్‌లో వ్యవసాయ, ఉద్యానవన పంటలన్నీ కలుపుకొని కోటిఎకరాలకు పైగా రైతులు సాగు చేయగా దిగుబడి ఆధారిత, వాతావరణ ఆధారిత రెండు బీమా పథకాల్లో చేరిన విస్తీర్ణం 19.57 లక్షల ఎకరాలు మాత్రమే. తమ పంటలకు ఇన్సూరెన్స్ చేయించుకున్న రైతులు సుమారు ఏడున్నర లక్షల మంది మాత్రమే. గత ఖరీఫ్ కంటే ఈ ఖరీఫ్ లో భారీగా బీమా చేయించిన విస్తీర్ణం, రైతుల సంఖ్య తగ్గడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్వాకమే కారణం. దీంతో రైతులకు పంట నష్ట పరిహారం అందే పరిస్థితి లేకుండా పోయింది. ●

పశ్చిమ బెంగాల్

భయపడేవారికి తాడు కూడా పాములా కనిపిస్తుందంటారు. అదే సర్పరజ్జు భ్రాంతి. కొన్ని పార్టీలు, వాటి నాయకులు 'సర్' పై చేస్తున్న వ్యాఖ్యలు వింటుంటే అదే గుర్తుకు వస్తుంది. ఎన్నికలముందు ఓటర్ల జాబితాలు సవరించడం, ఆ జాబితాలలో పొరబాట్లు లేకుండా, ఏ ఓటరుకు నష్టం రాకుండా పారదర్శకంగా చెక్ చేయడం ఎన్నికల కమిషన్ విధుల్లోని చాలా ముఖ్యమైన అంశం. ప్రతి ఎన్నికల సమయంలో ఏదో ఒక స్థాయిలో ఈ ప్రక్రియ చేపడుతూనే ఉంటారు. కానీ 'సర్'అనే పేరుతో చేపడుతున్న ప్రత్యేక సవరణలే ఇప్పుడు వివాదాస్పదంగా మారాయి. 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్' ( సర్) అనే పేరుతో బీహార్ ఎన్నికల సందర్భంగా ఇటీవల ఎన్నికల కమిషన్ రూపొందించిన జాబితాలను కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ సహా చాలా మంది విపక్ష నేతలు దుమ్మెత్తి పోశారు. అందుకు వారి కారణాలు వారికి ఉండవచ్చు. కానీ సిఇసి జ్ఞానేశ్ కుమార్ చెబుతూనే ఉన్నారు. అర్హులైన ఓటర్లలో ఏ ఒక్కరూ తమ హక్కును కోల్పోరనీ, తాము చేసిన సవరణలు 'క్రిస్టల్ క్లియర్'గా ఉన్నాయనీ సిఇసి వివరిస్తూనే ఉన్నారు. అయినా ప్రజాస్వామ్యానికి ఏదో ప్రళయం వచ్చినట్లుగా విపక్షాలు కత్తులు దూయడమే ఆశ్చర్యం కలిగిస్తుంది. బీహార్‌లో సవరణలకు వ్యతిరేకంగా రాహుల్ పాదయాత్రలే నిర్వహించారు. ఆర్జేడీ వంటి ఇతర పక్షాలుకూడా 'సర్'ను వ్యతిరేకించాయి. అయినా ఇసి చేయవలసిందేదో చేసి ఎన్నికల దాకా వచ్చింది. గతవారం రెండో విడత సర్‌ను సిఇసి ప్రకటిస్తూ 12రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఓటరు జాబితాల సవరణ చేపట్టనున్నట్లు తెలిపింది. వాటిలోని నాలుగు రాష్ట్రాల్లో వచ్చే యేడాది ఎన్నికలు జరుగుతాయి. తమిళనాడు, పశ్చిమ బెంగాల్ కూడా ఆ నాలుగు రాష్ట్రాల్లో ఉన్నాయి. సిఇసి జ్ఞానేశ్ కుమార్ గత ఆదివారం (26, అక్టోబరు) రెండో విడత సర్‌ను ప్రకటించగానే పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తాము దానిని అంగీకరించబోమనీ, తన రక్తంలోని ఆఖరి బొట్టు వరకు సర్‌కు వ్యతిరేకంగా పోరాడుతాననీ ప్రకటించారు. మరోవంక తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ కూడా అదే వైఖరి కనబరిచారు. మమతా బెనర్జీ సిఇసిని చాలా నిశితంగా విమర్శిస్తూ సర్ పేరుతో 12 రాష్ట్రాల్లో ఓటు చోరీ ఆట ఆడేందుకు మోదీ ప్రభుత్వం, ఎన్నికల కమిషన్ కుమ్మక్కయ్యారనీ, తాము వారి ఆట సాగనివ్వబోమనీ హెచ్చరించారు. బీహార్‌లో 69 లక్షల ఓటర్ల తొలగింపునకు దారి తీసిన సర్‌ని ఇప్పుడు దేశవ్యాప్తంగా విస్తరించి ఓటరు జాబితా మోసాలకు కుట్ర పన్నారని కూడా ఆమె ఆరోపించారు. సుప్రీంకోర్టులో ఈకేసు విచారణ పెండింగ్‌లో ఉండగా దేశ వ్యాప్తంగా సర్‌ను అమలు చేయడానికి ఎన్నికల కమిషన్ ఎందుకు తొందర పడుతోందని ప్రశ్నించారు. వెస్ట్ మిద్నపూర్‌కు చెందిన ఓ వృద్ధుడు ఇటీవల మరణించడానికి కారణం 'సర్' అంటూ ముఖ్యమంత్రిఆరోపించడం ఆశ్చర్యం కలిగిస్తుంది. కుమార్తె ఇంటిలో ఉన్న ఆయన స్వగ్రామంలోని తన ఓటు పోతుందేమోననే బాధతో మరణించా డని ప్రచారం చేశారు. రెండు జిల్లాల్లో కాదు. రెండు రాష్ట్రాల్లో ఓటరుగా నమోదు చేయించుకొని కొనసాగుతున్నవారు నిజానికి లక్షల్లోఉన్నారు. అటువంటిదే బీహార్‌లోని జన్ సురాజ్ పార్టీ అధినేత ప్రశాంత్‌కిశోర్ వ్యవహారంకూడా. ఆయనకుబీహార్, బెంగాల్ రెండు చోట్లా ఓటుహక్కు ఉన్నట్లు కనుగొని ఇసి నోటీసులు జారీ చేసింది. పైకి ఎన్నో ఆదర్శాలువల్లించే ప్రశాంత్ కిశోర్ కే రెండుచోట్ల ఓటు హక్కు ఉన్నప్పుడు సాధారణ ప్రజలకు ఉండదని ఎలా చెప్పగలం! అటువంటిఅక్రమాలను కనుగొనడం, వాటిని ఏరివేయడం ఎన్నికల కమిషన్ విధి కనుక 'సర్' వంటి చర్యలను అమలు చేస్తూ ఉంటుంది. అర్హులైన ఓటర్లను ఇసిమాత్రం ఎందుకు తొలగిస్తుంది? అలా చేస్తే చరిత్రలో ఎంతచెడ్డపేరు మూటగట్టు కుంటుంది! పైగా అన్ని జాబితాలను పూర్తిగా స్థానిక కార్యాలలో సైతం ప్రదర్శిస్తున్నారు, కంప్యూటర్లలో అందుబాటులో ఉంటున్నాయి. ఎవరైనా చూడవచ్చు, ఎలాంటి అభ్యంతరాన్నయినా తెలియజేయవచ్చు. అటువంటప్పుడు ప్రక్రియను అడ్డుకోవడానికి ప్రయత్నించడం సబబుకాదుకదా! ప్రజాస్వామ్య హననానికి ఇసి యత్నిస్తున్నదనీ, ఆ చర్యలను తాము ఎదుర్కొంటామనీ తమిళ సిఎం స్టాలిన్ అనడంకూడా ఆశ్చర్యం కలిగిస్తుంది. ఓటర్ల జాబితాల సవరణ ప్రజాస్వామ్య హనన మెలా అవుతుందో ఆయనకే తెలియాలి. ప్రజలను అలా రెచ్చగొట్టడంవల్ల ఆ నేతలకు లభించే ప్రయోజనమేమిటో మరి! ఓటర్లు వివిధప్రాంతాలకు వలస పోవడం, అనేకచోట్ల వారు రిజిస్టర్ చేసుకోవడం, మృతులపేర్లు జాబితాల నుంచి తొలగించకపోవడంవంటి అనేక కారణాలు ఓటరు జాబితాలసవరణ ఆవశ్యకతను తెలియజేస్తున్నాయి. దానిని ప్రజాస్వామ్య హననంఅని ఎలాఅనగలం? తమిళనాడు, పశ్చిమబెంగాల్‌తో పాటు కేరళ, జార్ఖండ్ కూడా సర్‌నువ్యతిరేకిస్తున్నాయి. అయితే కొన్ని రాష్ట్రాల్లో అక్రమఓటర్లు అధికంగా ఉన్నారనీ, అందువల్ల ఆరాష్ట్రాలే సర్‌నువ్యతిరేకిస్తున్నాయనీ బిజెపి నేతలు వాదిస్తున్నారు. నిజానికి ఈవాదన కూడా సమర్థనీయం కాదు. అక్రమ ఓటర్లు అధికంగా ఉంటే అక్కడి ప్రభుత్వానికే తొలుత నష్టం సంభవిస్తుంది. అక్రమ ఓటర్లను జాబితాలనుంచి తొలగిస్తే ఆరాష్ట్రాలలోని పార్టీలకే తొలుతప్రయోజనం చేకూరుతుంది. పశ్చిమబెంగాల్‌లో బీహార్ కంటే ఎక్కువ అక్రమ ఓటర్లు ఉన్నారనీ, వారిని తొలగించకుండా ఎన్నికలు జరిపితేఅధికార తృణమూల్ కాంగ్రెస్‌కే ఎక్కువ నష్టమనీ పరిశీలకులు కూడా అంటున్నారు. కానీ మమత మాత్రం తాను పట్టిన కుందేలుకు మూడే కాళ్ళు అన్నట్లుగా సర్‌ను అమలుచేయడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే అంటున్నారు. ఏదిఏమైనా తదుపరిఎన్నికలలోకూడా సర్‌వివాదమే ప్రధానంగాఉండేసూచనలే కనిపిస్తున్నాయి. ప్రజలను ఎవరుతప్పు దోవ పట్టించినా అది గర్హనీయమే. తాము కూర్చున్న కొమ్మనే నరుక్కునే నాయకులను ఏమనాలి? ●

# సర్ X మేడమ్!

**ఎ.వి.వి ప్రసాద్**



మమతా బెనర్జీ

నెదర్లాండ్స్

వాయవ్య ఐరోపాలోని చిన్నదేశంలో జరిగిన ఎన్నికలు ఇప్పుడు ప్రపంచదేశాల్లో చర్చా వేదికగా మారాయి. 1.85 కోట్ల మంది మాత్రమే జనాభా ఉన్న ఈ దేశం అభివృద్ధి చెందిన దేశంగానే భాసిల్లుతోంది. దశాబ్దాలుగా అధికారంలో ఉన్న పివివి పార్టీని కాదని ఇప్పుడు ఆదేశ ప్రజలు డి66 డచ్ లిబరల్ ప్రగతిశీల పార్టీ అధికారం చేపట్టబోతోంది. అందులోనూ 38ఏళ్ల వయసున్న పిన్నవయసు ప్రధానిగా ఇప్పుడు ఆపార్టీ నేత రాబ్‌జెట్టెన్ ప్రధాని పీఠం ఎక్కబోతున్నాడు. అధికారంలో ఉన్న పివివి పార్టీ, డి66 పార్టీలు చెరొక 26సీట్లను గెలుచుకుంటుంటే ఇతరత్రా ఉన్న వివిడి 22 సీట్లు, పివిడిఎ జిఎల్20, సిడిఎ 18, జెఎ 21 పార్టీ తొమ్మిది, ఎఫ్వీడీ ఏడు ట్రిపుల్‌బి నాలుగు ఇలా సీట్లను పంచుకోనున్నాయి. ఎగ్జిట్‌పోల్స్‌లో కూడా పివివి, డి66 పార్టీలకు 26 సీట్ల చొప్పున మాత్రమే వస్తాయని వేసిన అంచనాలు తప్పకుండా ఫలితాలు వచ్చాయి. మరొక్క స్థానంలో డి66 అభ్యర్థి గెలుస్తారన్న నమ్మకంతో ఇప్పుడు ఆ పార్టీకి 27 సీట్లుతో నెదర్లాండ్స్‌లో అతిపెద్ద పార్టీగా అవతరిస్తోంది. దేశవ్యాప్తంగా ఉన్న పోస్టల్ బ్యాలెట్‌ల లెక్కింపు తర్వాత నెదర్లాండ్స్‌లో జెట్టెన్ భవిష్యత్తు తేలిపోతుందని పరిశీలకుల అంచనా. ఎన్నికల్లో జెట్టెన్ లిబరల్స్ పార్టీ 16.9శాతం ఓట్లు సాధిస్తే వైల్డర్స్ ఫ్రీడమ్ పార్టీ 16.7శాతం ఓట్లు సాధించి డి66కు గట్టి పోటీగానే నిలుస్తోంది. బ్రిటిష్ వలసవాదుల నుంచి విముక్తి పొందిన దేశంగా నెదర్లాండ్స్‌కు పేరున్నా ఇప్పటికీ రాజరికవ్యవస్థ కూడా అమలవుతోంది. అధ్యక్ష, ప్రధానులు అమెరికాను పోలిన పార్లమెంటు వ్యవస్థ కొనసాగుతోంది. ఇప్పటివరకూ అధికారం కొనసాగించిన వైల్డర్స్ పార్టీ ఇస్లాం వ్యతిరేక వైఖరి, వలసలపై కరుడుగట్టిన విధానంతో ప్రజలు కొంత వ్యతిరేకత చూపించారు. ఈసారి కూడా సంకీర్ణం తప్పదని రూఢి అయింది. ఇందుకోసం జెట్టెన్ ఇప్పటినుంచే కసరత్తులు ప్రారంభించాడు. 150 సీట్ల పార్లమెంటులో అధికారం చేపట్టేందుకు కనీసం 76 సీట్ల మెజార్టీ మార్కు అవసరం అవుతుంది. ఇందుకోసం జెట్టెన్ ఇతర చిన్న పార్టీలన్నింటినీ కలుపుకుని ప్రభుత్వం ఏర్పాటు చేయగలమన్న ధీమాను వ్యక్తం చేసారు. డచ్ ప్రజలు మనకు విజయం ఇచ్చారని, ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా పాలన సాగిస్తానని హామీ ఇచ్చినా ప్రభుత్వం ఏర్పాటు ఆయనకు సవాళ్లతో కూడు కున్నదే. ప్రస్తుత డి66, పివివి ఈ రెండు పార్టీలు మినహా మరేఇతర పార్టీకి ఆస్థాయి స్థానాలు రాలేదు. ఇక మిగిలిన విడివి 22, జిఎల్ 290, సిడిఎ 18 స్థానాలు రాబట్టుకోగలిగాయి. వీటిని బుజ్జగించి వాటి గొంతెమ్మకోరికలకు ఓకే చెపితే సులువుగానే జెట్టెన్ ప్రధాని కాగలుగుతారు. గతం నుంచి కూడా ఈ డచ్ దేశంలో ఏ ఒక్క పార్టీ కూడా 30 సీట్లకు మించి గెలిచింది లేదు. సంకీర్ణ ప్రభుత్వాలతోనే నెదర్లాండ్స్ నెట్టుకొస్తోంది. ఇపుడు కాబోయే ప్రధాని జెట్టెన్ పివిడిఎ, గ్రీన్‌లెఫ్ట్ అలయన్స్, క్రిస్టియన్ డెమొక్రాట్లను తనవైపు తిప్పుకునే వ్యూహాలు ముమ్మరం చేసారు. గతంలో కూడా ప్రభుత్వం ఏర్పాటైన 11 నెలలకే కూలిపోయింది. ఈసారి అలా కాకుండా పూర్తికాలం పనిచేసే విధంగా సంకీర్ణ భాగస్వాములను మెప్పించే పనిలో జెట్టెన్ ఉన్నారు. డచ్ ఓటర్లు ఎక్కువ ఓట్లు వేసిన పార్టీలు విధిగా తనకు మద్దతునిస్తాయన్న ఆశాభావం తో ఉన్నారు. నెదర్లాండ్స్‌లో ఉన్న ఇళ్లకొరత, శరణార్థుల పెరుగుదల, అక్రమ వలసలను కట్టడి చేస్తానని దేశాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకుపో తానని చెపుతున్న జెట్టెన్ ప్రసంగాలపై ఓటర్లు కూడా ప్రభావితులయ్యారు. ప్రస్తుత ప్రధాని డిక్ స్కూఫ్ మళ్లీ తానే ప్రధాని అవుతానన్న ధీమాతో ఉన్నారు. 2023లో ఎన్నికయిన స్కూఫ్ 11నెలలకే తన సొంత ప్రభుత్వాన్ని రద్దుచేసుకోవాల్సి వచ్చింది. తన సంకీర్ణ భాగస్వాములతో శరణార్థి, వలసల విధానాలపై విభేదించడంతో ఆయన ప్రభుత్వం కుప్పకూలి మళ్లీ ఎన్నికలకు వచ్చింది. అయితే క్రిస్మస్ నాటికి నేనే ప్రధాని అయి అందరినీ ఆశ్చర్య పరుస్తానని ఢంకా బజాయించి ప్రచారం చేసుకుంటున్నారు. ఈ తరుణంలో డి66 పార్టీ నేత జెట్టెన్ వ్యూహాలు ఎలా ఉంటాయన్నదే ఇతర పార్టీలకు అంతుబట్టకుండా ఉంది. డచ్ ప్రజల అభీష్టాన్ని అనుసరించి అన్ని పార్టీలు ప్రభుత్వం ఏర్పాటుకు కలిసి రావాలని ఆయన పిలుపునిచ్చారు. గృహ మార్కెట్‌తోపాటు వలసలు, శరణార్థులపై వైఖరి, వాతావరణం, ఆర్థిక వ్యవస్థ వంటి అంశాలు ఇప్పుడు ప్రభుత్వానికి కీలకమని ఇందుకోసం భావసారూప్యత ఉన్న అన్ని పార్టీలు కలిసిరావాలని జెట్టెన్ ఇచ్చిన పిలుపునకు సానుకూల స్పందన కనిపించింది. జెట్టెన్‌కు ఉన్న ఆకట్టుకునే వ్యక్తిత్వం, క్లీన్‌కట్ ఇమేజ్, సానుకూల దృక్పథం, ప్రజల్లోకి చొచ్చుకునిపోయే తత్వం వంటివి ఆయనకు ప్రధాని కాగల లక్షణాలుగా రాజకీయ పరిశీలకులు పేర్కొంటున్నారు. అనుకున్నట్లుగానే టివిడిబేట్లలోను, చర్చా వేదికల్లోను, ఎన్నికల ప్రచారంలో కూడా జెట్టెన్ తనదైన శైలిలో దూసుకునిపోయారు. మరోసారి డిక్ స్కూఫ్ ఎన్నికయ్యే అవకాశాలు ఉన్నా ఆయన అనుసరించిన అణిచివేత వైఖరి ప్రజలకు ఎంత మాత్రం రుచించలేదు. వలసలు, శరణార్థులను బలవంతంగా వెనక్కి పంపించడం, ఉక్రెయిన్ శరణార్థులపట్ల ఆయన అనుసరించిన కఠిన వైఖరి నెదర్లాండ్స్ ప్రజల్లో తీవ్ర వ్యతి రేకతను పెంచింది. దీనికితోడు దేశ ఆర్థిక వ్యవస్థ, ఆర్థికవృద్ధి, పారిశ్రామిక ఉత్పత్తి, సేవలరంగం రూపురేఖలను మార్చడంకంటే ఆయన ప్రతిపక్షాలను తొక్కిపెట్టేందుకే ఎక్కువ సమయం వెచ్చించారన్న భావన పెరిగిపోయింది. అందువల్లనే డచ్‌ప్రజలు ఇప్పుడు రాబ్‌జెట్టెన్ ఆయన పార్టీ డి66కి మొగ్గు చూపిస్తున్నట్లు స్పష్టం అవుతోంది. దీనితో డచ్ చరిత్రలో అతిపిన్న వయసు ప్రధానిగా ఇప్పుడు రాబ్ జెట్టెన్ పదవీబాధ్యతలు చేపట్టనున్నారు. ●

# పిన్నవయసు ప్రధాని!

**గన్ని మోహన్**




రాబ్‌జెట్టెన్

# పారిశ్రామికవేత్తలకు భూముల ధారాదత్తం!

**బొల్లిముంతసాంబశివరావు**

ఆంధ్రప్రదేశ్లో ఏర్పడిన ఏ ప్రభుత్వమైనా బడా పారిశ్రామికవేత్తలకు భూములు కట్టబెడుతూనే ఉన్నాయి. నేడు చంద్రబాబు నాయకత్వాన ఉన్నకూటమి ప్రభుత్వం పరిశ్రమాధిపతులకు ఎంతోవిలువైన భూములను అప్పగిస్తూ నిర్ణయాలు తీసుకోవడంలో దేశంలోనే ముందు ఉన్నది. ప్రజల మనుగడకు భూమి ఆధారం. భూమికి ఎంతో ప్రాధాన్యత ఉంది. అలాంటి భూమి ప్రజలవద్దే ఉండాలి తప్ప దోపిడీదారుల పరంకాకూడదు. గ్రామీణ రైతులకు వ్యవసాయ భూమి ప్రాణవాయువు లాంటిది. కన్నబిడ్డతో సమానంగా భూమిని రైతు కాపాడుకుంటాడు. సేద్యం ద్వారా తన కుటుంబాన్ని బతికించుకోవడమే కాకుండా దేశ ప్రజలకు ఆహారాన్ని అందించి వారినీ బతికిస్తున్నాడు. అంతటి ప్రాధాన్యత ఉన్నభూమిని రైతాంగం నుండి పాలకులు దూరం చేస్తున్నారు. ఇప్పటివరకు పాలించిన, పాలిస్తున్న కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు రైతాంగ ప్రయోజనాలను పక్కన పెట్టి బడాపారిశ్రామికవేత్తల, విదేశీసంస్థల దోపిడీ ప్రయోజనాల కోసం భూమిని వినియోగించే విధానాలు అమలు జరుపుతున్నాయి. ఏపీలో కూటమి ప్రభుత్వం శరవేగంగా దీన్ని అమలుచేస్తున్నది. బ్రిటిష్ వలస పాలకులు, తమ అవసరాల కోసం నిర్మించే రైల్వేల నిర్మాణం కోసం ఇతర ప్రాజెక్టులకు భూసేకరణ కోసం 1870లో భూస్వాధీన చట్టం చేసింది. భూయజమానుల రక్షణ, భూమి విలువకు సంబంధించిన అంగీకారం లేనప్పుడు కోర్టు నిర్ణయం కోసం కలెక్టర్కు నివేదించాలని ఆచట్టంలో పేర్కొన్నారు. దీనివల్ల చిన్న రైతులు భూమి విలువకన్నా చాలా ఎక్కువ మొత్తాన్ని కోర్టు ఖర్చులకు చెల్లించాల్సి రావటంతో రైతాంగం తీవ్రంగా నష్టపోయారు. 1870 చట్టంరైతాంగ ప్రయోజనాలకు వ్యతిరేకంగా ఉండటంతో, ఆచట్టం వెడల వ్యతిరేకవ్యక్తమైంది. అలాంటి పరిస్థితుల్లో 1894లో మరొక భూసేకరణ చట్టాన్ని వలస పాలకులు చేయటం జరిగింది. ఈ చట్టం, ప్రజా ప్రయోజనాలకోసం భూమిని పొందేందుకు ప్రభుత్వానికి హక్కు కల్పించింది. భూసేకరణ ప్రక్రియను క్రమబద్ధీకరణ, న్యాయమైన పరిహారం నిర్ధారించడం, పర్యావరణ పరిణామాలను పరిగణలోకి తీసుకోవటం గురించి చట్టంలో పేర్కొన్నారు. ఈ చట్టంలో పునరావాసం (ఆర్అండ్ఆర్) గురించి ఎటువంటి ప్రస్తావన లేకపోవటం వల్ల బాధిత కుటుంబాలకు ఆశ్రమం, ఉద్యోగాలు జీవనోపాధి లేకుండా పోయింది. భూమికి ఇచ్చేపరిహారం కూడా ప్రభుత్వ ఇష్ట ప్రకారం నిర్ణయించడం వల్ల చాలా తక్కువ పరిహారం లభించేది. ఈచట్టం కూడా రైతాంగ వ్యతిరేకమైనదే. ఈచట్టానికి అనుగుణంగా వలసపాలకులు మొదటిసారి భూసేకరణ ప్రారంభించారు. ఆవిధంగా దేశంలో భూసేకరణ ప్రారంభమైంది. అధికారమార్పిడి తర్వాత ఏర్పడిన స్వతంత్ర పాలనలో కూడా 2013 దాకా1894 చట్టాన్ని అనుసరించే దేశంలో భూసేకరణ, పరిహారం అమలు జరుగుతూ వచ్చింది. వలస పాలనలో చేసిన ఈ చట్టాన్ని రద్దుచేసి రైతాంగ ప్రయోజనాలకు అనుగుణంగా చట్టం చేయాలని రైతాంగం, రైతుసంఘాలు, ప్రజాతంత్ర వాదులు డిమాండ్ చేయడంతో ఆనాటి యుపిఎప్రభుత్వం 2013లో మరో భూసేకరణ చట్టం చేసింది. ఈ చట్టానికి 1894 చటమే ఆధారంగా ఉంది. ఈచట్టంలో న్యాయమైన పరిహారం, పునరావాసం కల్పించడం, ప్రభుత్వం భూమిని సేకరించే ముందు సామాజిక ప్రభావ అంచనాను పరిగణలోకి తీసుకోవటం, పబ్లిక్ ప్రైవేట్ భాగస్వామ్యంతో కూడిన ప్రాజెక్టులకు భూమిని సేకరించడానికి ప్రభావిత కుటుంబాల్లో కనీసం 70 కుటుంబాల ముందస్తు అనుమతి తప్పనిసరి, పట్టణప్రాంతంలో తీసుకునే భూమికి, భూమివిలువ కంటే రెట్టింపు, గ్రామీణ ప్రాంతాల్లో నాలుగురెట్లు ఎక్కువ పరిహారం ఇవ్వాలని చట్టంలో పేర్కొన్నారు. ఈ చట్టంలో కూడా పరిహారం పెంపు, ముందస్తు అనుమతి, పునరావాసం గురించి పేర్కొన్నారే తప్ప భూసేకరణకు రైతు అనుమతి గురించి ప్రస్తావన లేదు. ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యం పేరుతో రైతుల భూములను ఈచట్టం ద్వారా కట్టబెడుతుంది. గ్రామ సభల తతంగం ఎలాంటిదో ప్రజలకు



బాగానే అనుభవం ఉంది. అమెరికా, ఇంగ్లండ్ దేశాల్లో తమకు అవసరమైన భూమిని పారిశ్రామికవేత్తలు రైతుల నుండి కొనుగోలు చేస్తారు. ప్రభుత్వాలు సేకరించవు. అలాంటి విధానాన్ని భారత పాలకులు ఎందుకు అమలు జరపరు. సెజ్ల ఏర్పాటు బడా పారిశ్రామిక వేత్తలకు భూములు కేటాయించడంలో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో కొనసాగుతన్నది. 1894 చట్టాన్ని అనుసరించి 2013 దాకా భూసేకరణ కొనసాగింది. ఈచట్టాన్ని అనుసరించే 2005లో రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం ప్రత్యేక ఆర్థికమండల్ల (సెజ్) చట్టం చేసిపరిశ్రమల పేరుతో వేలాది ఎకరాల రైతుల, పేదల అసైండ్భూములను బడా పారిశ్రామిక వేత్తలకు కట్టబెట్టింది. సెజ్చట్టం కొత్త భూఎస్టేట్ దారుల ఏర్పాటుకి దారితీసింది. కిరణ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా సెజ్ల పేరుతో పారిశ్రామికవేత్తలకు భూములు కేటాయింపు కొనసాగించింది. ప్రైవేట్ సంస్థలకు భూములు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2012లో భూకేటాయింపుల విధానం అమల్లోకి వచ్చినప్పటికీ, గత13సంవత్సరాల్లో రాష్ట్ర పాలకులు బడా పారిశ్రామికవేత్తలకు పెద్దఎత్తున భూములు ఇచ్చారు. ల్యాండ్ మేనేజ్మెంట్ అథారిటీ ద్వారా ప్రభుత్వ, ప్రైవేట్ కంపెనీలకు 1,82,270 ఎకరాలను కేటాయించారు. వీటి విలువ లక్ష కోట్లరూపాయలు. భూకేటాయింపుల్లో ఎక్కువ భాగం ఏపీఐఐసీదే. పరిశ్రమలు, కంపెనీలస్థాపనకు, ల్యాండ్బ్యాంకు పేరిట ఏపీఐఐసీకి 64,788 ఎకరాలు కేటాయించారు. ఈ భూములను పరిశ్రమలస్థాపన పేరుతో తక్కువ ధరకు పరిశ్రమాధిపతులకు కేటాయించారు. ఇవికాకుండా సోలార్, విండ్, ఇతర విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టుల కోసం 42,084 ఎకరాలు కేటాయించింది. రాజధాని పేరుతో రైతుల భూములు స్వాధీనం 2014 ఎన్నికల్లో గెలిచిన టిడిపి చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రభుత్వం ఏర్పాటు చేసింది. చంద్రబాబు ప్రభుత్వం రాష్ట్రంలో ప్రైవేటీకరణ విధానాలను అమలు జరిపింది. బడా పారిశ్రామికవేత్తలకు అనుకూలంగా నిర్ణయాలు తీసుకుంది. ప్రపంచంలోనే గొప్పరాజధాని పేరుతో, దేశ, విదేశీ బడాపారిశ్రామిక వేత్తలకు భూములు కట్టబెట్టేందుకు 34 వేల ఎకరాలను ల్యాండ్పూలింగ్పేరుతో రైతుల అసైన్డ్భూములను తీసుకున్నది. 2019ఎన్నికల్లో గెలుపొందిన వైసిపి జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ఈ ప్రభుత్వం కూడా పెట్టుబడిదారీ అనుకూల విధానాలను అమలుచేస్తూ, పారిశ్రామికవేత్తలకు భూములు కేటాయించింది. 2024లో మరోసారి ముఖ్యమంత్రి అయిన చంద్రబాబు పెద్దఎత్తున భూసేకరణ ప్రారంభించాడు. భూసేకరణ వల్ల భూములకు 2013 భూసేకరణ చట్టంప్రకారం పరిహారం ఎక్కువ ఇవ్వాల్సి వస్తుందని గత ల్యాండ్పూలింగ్మాదిరిగా మరో 44 వేల ఎకరాలను సేకరిస్తున్నట్లు చంద్రబాబు ప్రకటించాడు. దీనిపైరైతుల్లో తీవ్రవ్యతిరేకత వ్యక్తమైంది. ఇవికాక ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ కార్పొరేషన్ ప్రకారం ఏపీలోలక్షా 4వేల ఎకరాలకుపైగా భూమిల్యాండ్బ్యాంకుల్లో ఉంది. అనేక రాష్ట్రాల్లో 500లేక 1000 ఎకరాల్లో మంచి రాజధానుల ఏర్పాటు జరిగింది. ఏపీలో రాజధానికోసం లక్షఎకరాల సేకరణ ఎందుకు? ఈభూములను పారిశ్రామికవేత్తలకు కట్టబెట్టటానికే గదా! కూటమి ప్రభుత్వం అతిచౌకగా రాజధాని అమరావతిలో వివిధ సంస్థలకుభూములు కేటాయిస్తూ మార్చి 2025న ఉత్తర్వులు జారీచేసింది. మంత్రుల బృందం సిఫార్సుల మేరకు ఈకేటాయింపులు జరిగాయి. ఇంకా అనేక సంస్థలకు భూకేటాయింపులకు కూటమి ప్రభుత్వంనిర్ణయంతీసుకుంది. ఈ సెజు ముందుకు సాగలేదు. ఇంకా అనేక సెజ్ల పరిస్థితి కూడా ఇలాగేఉంది. సెజ్ల నిమిత్తం టిడిపిప్రభుత్వం 2018లో 18,242 ఎకరాలను కేటాయించింది. ఇందులో 7,355 ఎకరాలు మాత్రమే వినియోగించబడ్డాయి. సెజ్లద్వారా లభించిన ఉద్యోగాలు నామమాత్రమే. సెజ్ యాజమానులుమాత్రం ప్రభుత్వం ఇచ్చిన భూములు, రాయితీలద్వారా లబ్ధిపొందగా, రైతులు మాత్రం భూములు కోల్పోయారు. రాష్ట్రంలోఏపార్టీ ప్రభుత్వం అధికారంలో ఉన్నా రైతాంగ వ్యతిరేక విధానాలనే అమలు జరుపుతున్నాయి. సెజ్లు, పరిశ్రమల పేరుతో రైతుల, ప్రభుత్వ భూములను బడాపారిశ్రామికవేత్తలకు కట్టబెడుతున్నాయి. నేడుచంద్రబాబు ప్రభుత్వం బడాపారిశ్రామిక వేత్తలకు కారుచౌకగా కట్టబెట్టడాన్నివ్యతిరేకిస్తూ, రైతులనుండి భూసేకరణను విరమించాలని, ప్రభుత్వ భూములను పేదలకు పంచాలని గ్రామీణపేదలు, రైతాంగం ఉద్యమించాలి. ●

2-11Pg5.qxd:2-11Pg5.qxd 1/1/02 8:01 AM Page 1





# వాయుకాలుష్యానికి 17 లక్షలమంది బలి

## ప్రాణాంతక రుగ్మతలతో మరికొన్ని లక్షల మంది

**న్యూఢిల్లీ, నవంబరు 1:** భారత్‌లో వాయు కాలుష్యం పెనుభూతంలా మారుతూ లక్షలాది మంది ప్రాణాలను బలిగొంటోంది. 2022లో ఒక్క ఏడాదిలోనే విషపూరిత గాలి కారణంగా 17 లక్షల మందికి పైగా భారతీయులు మరణించారని తాజా అధ్యయనం తేల్చింది. 2010తో పోలిస్తే ఈ మరణాల సంఖ్య ఏకంగా 38 శాతం అధికం కావడం ఆందోళన కలిగిస్తోంది. "లాన్సెట్ కౌంట్‌డౌన్ ఆన్ హెల్త్ అండ్ క్లైమేట్ చేంజ్" నివేదిక ఈ నిజాలను వెలుగులోకి తెచ్చింది. 71 విద్యాసంస్థలు, ఐక్యరాజ్యసమితి ఏజెన్సీలకు చెందిన 128 మంది నిపుణులు ఈ నివేదికను రూపొందించారు. శిలాజ ఇంధనాలపై మితిమీరిఆధారపడటం, వాతావరణ మార్పులను ఎదుర్కోవడంలో విఫలమవడం ప్రజల ఆరోగ్యంపై ఎలాంటి తీవ్ర ప్రభావం చూపుతోందో ఇది స్పష్టం చేసింది. ఈ నివేదికపై ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌వో) అసిస్టెంట్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ జెరెమీ ఫర్రార్ మాట్లాడుతూ, "వాతావరణ సంక్షోభం అంటే ఆరోగ్య సంక్షోభమే. పెరుగుతున్న ప్రతి డిగ్రీ ఉష్ణోగ్రత ప్రజల ప్రాణాలను, జీవనోపాధిని బలిగొంటోంది. ప్రభుత్వాల నిర్లక్ష్యం ప్రజలను చంపుతోంది. అయితే, వాతావరణ మార్పులపై సరైన చర్యలు తీసుకుంటే అదే మనకు గొప్ప ఆరోగ్య అవకాశం. స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన ఆహారం, పటిష్టమైన ఆరోగ్య వ్యవస్థలు లక్షలాది మంది ప్రాణాలను కాపాడగలవని వివరించారు. ఈ నివేదిక ప్రకారం, 2012-23 మధ్య కాలంలో భారత్ సుమారు 23.3 లక్షల హెక్టార్ల అటవీ భూమిని కోల్పోయింది. కేవలం 2023లోనే 1.43 లక్షల హెక్టార్ల అడవులు కనుమరుగయ్యాయి.

గడిచిన పదేళ్లలో పట్టణ ప్రాంతాల్లో పచ్చదనం 3.6శాతం మేర తగ్గింది. ఈ నివేదిక వెలువడిన సమయానికే దేశ రాజధాని ఢిల్లీఎన్‌సీఆర్‌లో వాయు కాలుష్యం ప్రమాదకర స్థాయికి చేరింది. దీని కారణంగా శ్వాసకోశ సంబంధిత వ్యాధులతో ఆసుపత్రులకు వచ్చేవారి సంఖ్య 15 శాతం పెరిగినట్లు నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా వృద్ధులు, చిన్నారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గొంతులో మంట, అలసట, తలనొప్పి వంటి లక్షణాలు వారిని వేధిస్తున్నాయి. అపోలో ఆసుపత్రికి చెందిన పల్మనాలజీ నిపుణుడు డాక్టర్ రాజేశ్ చావ్లా మాట్లాడుతూ "గాలిలోని ప్రమా దకర కాలుష్య కారకాలు క్యాన్సర్, గుండె పనితీరు మందగించడం వంటి దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలకు దారితీస్తాయి.

ఈ నెలల్లో రోగుల సంఖ్య 15 శాతం పెరిగింది. వారు కోలుకోవ డానికి కూడా ఎక్కువ సమయం పడుతోందని తెలిపారు. సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ డేటా ప్రకారం గత వారంలో ఢిల్లీలో పీఎం 2.5 కణాల సాంద్రత క్యూబిక్ మీటర్‌కు 488 మైక్రోగ్రాములకు చేరింది. ఇది గత ఐదేళ్లలో అత్యధికం కావడం గమనార్హం.



# మహిళల ఆరోగ్యసంరక్షణలో భారత్‌కు 3 గిన్నిస్ రికార్డులు!

**న్యూఢిల్లీ, నవంబరు 1:** మహిళల ఆరోగ్య సంరక్షణ రంగంలో భారత్ సరికొత్త చరిత్ర సృష్టించింది. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన 'స్వస్థ్ నారి సశక్త్ పరివార్ అభియాన్' కార్యక్రమం ఏకంగా మూడు గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ టైటిళ్లను కైవసం చేసుకుంది. కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జేపీ నడ్డా శనివారం అధికారికంగా ప్రకటించారు. మంత్రి తర ఎక్స్ (ట్విట్టర్) వేదికగా ఓ పోస్ట్ చేశారు. "మహిళల ఆరోగ్యానికి రికార్డు స్థాయి మైలురాయి! 'స్వస్థ్ నారి సశక్త్ పరివార్ అభియాన్' ద్వారా భారత్ మూడు గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ సాధించింది. ఇది మహిళా కేంద్రక, నివారణ ఆరోగ్య సంరక్షణ పట్ల మా నిబద్ధతను మరోసారి చాటుతోంది" అని ఆయన పేర్కొన్నారు. పోషణ్ మాహ్ కార్యక్రమంలో భాగంగా ఈ ఏడాది సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళలు, కౌమార బాలికలు, చిన్నారులలో ఆరోగ్యం, పోషకాహార విలువలను మెరుగుపరచడమే లక్ష్యంగా ఈ ప్రచారం సాగింది. ఇందులో భాగంగా దేశవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో 19.7 లక్షలకు పైగా ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేయగా, 11 కోట్లకు పైగా ప్రజలు వీటి ద్వారా సేవలు పొందారని నడ్డా వివరించారు. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ, మహిళా శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టాయి. ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులు, ఆరోగ్య నిపుణుల భాగస్వామ్యంతో జన భాగస్వామ్య అభియాన్‌గా దీనిని తీర్చిదిద్దారు. దేశంలోని మారుమూల ప్రాంతాలకు సైతం ఆరోగ్య సేవలను చేర్చడంలో అంగన్‌వాడీల వంటి వేదికలను సమర్థవంతంగా వినియోగించుకున్నారు. ఈ శిబిరాల్లో భాగంగా చర్మ సంబంధిత వ్యాధులు, రక్తపోటు (హైపర్‌టెన్షన్), రక్తహీనత (అనీమియా), పునరుత్పత్తి ఆరోగ్య సమస్యలు, రొమ్ము, గర్భాశయ క్యాన్సర్, మధుమేహం (డయాబెటిస్), క్షయ (టీబీ), సికిల్ సెల్ వ్యాధి వంటి వాటిపై ప్రత్యేకంగా పరీక్షలు నిర్వహించారు. గిరిజన ప్రాంతాల్లో వారికి అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కౌన్సెలింగ్ సెషన్లు కూడా ఏర్పాటు చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ స్ఫూర్తితో సేవ, భారత్ ఫస్ట్ అనే నినాదంతో చేపట్టిన ఈ కార్యక్రమం స్వస్థ్ నారి, సశక్త్ పరివార్, వికసిత్ భారత్ లక్ష్య సాధనలో ఒక గర్వకారణమైన ముందడుగని జేపీ నడ్డా తన పోస్టులో పేర్కొన్నారు.



# ఢిల్లీపేరును 'ఇంద్రప్రస్థ'గా మార్చాలి

## హోంమంత్రికి ఢిల్లీ బిజెపి ఎంపి లేఖ

**న్యూఢిల్లీ, నవంబరు 1:** దేశ రాజధాని ఢిల్లీ పేరును 'ఇంద్రప్రస్థ'గా మార్చాలని బీజేపీ ఎంపీ ప్రవీణ్ ఖండేల్వాల్ డిమాండ్ చేశారు. అలాగే పాత ఢిల్లీ రైల్వే స్టేషన్‌ను 'ఇంద్రప్రస్థ జంక్షన్'గా, అంతర్జాతీయ విమానాశ్రయాన్ని 'ఇంద్రప్రస్థ విమానాశ్రయం'గా మార్చాలని కోరారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు శనివారం లేఖ రాశారు. ఢిల్లీ చరిత్ర వేల సంవత్సరాల నాటిది మాత్రమే కాదని, భారతీయ నాగరికత, ఆత్మతోపాటు పాండవులు స్థాపించిన శక్తివంతమైన 'ఇంద్రప్రస్థ' నగరం సంప్రదాయాన్ని కూడా ప్రతిబింబిస్తుందని ఆ లేఖలో పేర్కొన్నారు. ఢిల్లీ పేరును 'ఇంద్రప్రస్థం'గా మార్చడం వల్ల చరిత్ర, సంస్కృతి, విశ్వాసం పునరుజ్జీవితమవుతుందన్నారు. కాగా, దేశంలోని ఇతర చారిత్రక నగరాలైన ప్రయాగ్‌రాజ్, అయోధ్య, ఉజ్జయిని, వారణాసి వంటివి వాటి పురాతన గుర్తింపులతో తిరిగి కనెక్ట్ అవుతున్నాయని ఢిల్లీ బీజేపీ ఎంపీ ప్రవీణ్ ఖండేల్వాల్ గుర్తు చేశారు. అదే విధంగా ఢిల్లీని కూడా పురాతన మూలాలతో అనుసంధానం చేయాలని కోరారు. 'ఢిల్లీ కేవలం ఆధునిక మహానగరం మాత్రమే కాదు. భారతీయ నాగరికత, ఆత్మ. ఢిల్లీని దాని అసలు రూపంలో గౌరవించాలి. పేరు మార్పు చారిత్రక న్యాయం మాత్రమే కాదు. సాంస్కృతిక పునరుజ్జీవనం వైపు ఒక ముఖ్యమైన అడుగు కూడా. ఇది చరిత్రను పునరుద్ధరిస్తుంది. చారిత్రక న్యాయం, సాంస్కృతిక గౌరవాన్ని సూచిస్తుందని ఆ లేఖలో పేర్కొన్నారు. మరోవైపు ఢిల్లీ పేరును 'ఇంద్రప్రస్థ'గా మార్చడం వల్ల భారత రాజధాని అధికార కేంద్రమే కాదని మతం, నీతి, జాతీయవాదానికి చిహ్నం అనే సందేశాన్ని భవిష్యత్ తరాలకు పంపుతుందని బీజేపీ ఎంపీ ప్రవీణ్ ఖండేల్వాల్ తెలిపారు. అలాగే పాండవుల గొప్ప విగ్రహాలను దేశ రాజధానిలో ఏర్పాటు చేయాలని కోరారు. పాండవుల నీతి, ధర్మం, ధైర్యానికి చిహ్నంగా కొత్త తరానికి ఇవి గుర్తు చేస్తాయని ఆ లేఖలో పేర్కొన్నారు. ఢిల్లీ సీఎం రేఖా గుప్తాతోపాటు ఇతర మంత్రులకు కూడా ఆ లేఖ ప్రతులను ఆయన పంపారు.

# భారత్ భర్త, రష్యా భార్య..బిడ్డ సంరక్షణ ఎవరిది?

## చిన్నారి భవిష్యత్తుపై సుప్రీం ఆందోళన



**న్యూఢిల్లీ, నవంబరు 1:** భారత్‌కు చెందిన భర్త, రష్యాకు చెందిన భార్య మధ్య జరుగుతున్న బిడ్డ సంరక్షణ (కస్టడీ) కేసులో సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ సున్నితమైన కేసులో రెండు దేశాల మధ్య సంబంధాలను దెబ్బతీసేలా ఎలాంటి ఉత్తర్వులు జారీ చేయాలనుకోవడం లేదని స్పష్టం చేసింది. బిడ్డ సహా అదృశ్యమైన రష్యా మహిళ ఆచూకీపై ఆ దేశ ఎంబసీ నుంచి సరైన స్పందన రాకపోవడంపై ఆందోళన వ్యక్తం చేసింది. ఇది ఒక చిన్నారి భవిష్యత్తుకు సంబంధించిన చాలా సున్నితమైన అంశం. తన తల్లితో ఉన్నందున ఆ బిడ్డ క్షేమంగానే ఉన్నాడని ఆశిస్తున్నాం. ఇది చిన్నారుల అక్రమ రవాణా కేసు కాదని భావిస్తున్నామని జస్టిస్ అభయ్ ఎస్. ఓకా, జస్టిస్ ఉజ్జల్ భూయాన్‌లతో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది. మహిళ ఆచూకీకి సంబంధించిన వివరాలు సేకరించేందుకు అధికారులకు రెండు వారాల గడువు ఇచ్చింది. తన నుంచి విడిపోయిన రష్యన్ భార్య, కోర్టు ఆదేశాలను ఉల్లంఘించి బిడ్డను తనతోపాటే తీసుకెళ్లిందని తండ్రి సుప్రీంకోర్టును ఆశ్రయించారు. జులై 7 నుంచి ఆమె, బిడ్డ కనిపించడం లేదని, ఆమెను న్యాయస్థానం పరిధి నుంచి తప్పించే ప్రయత్నం జరుగుతోందని తన పిటిషన్‌లో ఆరోపించారు. జులై 4న రష్యన్ ఎంబసీ వెనుక ద్వారం నుంచి ఓ దౌత్య అధికారి ఆమెను లోపలికి తీసుకెళ్లినట్లు ఆరోపణలున్నాయి. ఈ కేసు విచారణ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం తన వాదనలు వినిపించింది. సదరు మహిళ సరిహద్దు దాటి నేపాల్‌లోకి ప్రవేశించి, అక్కడి నుంచి షార్జా మీదుగా రష్యాకు వెళ్లినట్లుగా భావిస్తున్నామని కోర్టుకు తెలిపింది. మాస్కోలోని భారత రాయబార కార్యాలయం ఆమె వివరాల కోసం ప్రయత్నించినా రష్యా అధికారుల నుంచి ఎలాంటి స్పందన రాలేదని విదేశాంగ శాఖ వివరించింది. గత విచారణలో సుప్రీంకోర్టు ఈ కేసుపై తీవ్రంగా స్పందించిన విషయం తెలిసిందే. "తల్లిగానీ, తండ్రిగానీ కస్టడీలో లేని బిడ్డను సుప్రీంకోర్టు సంరక్షణ నుంచి లాక్కెళ్లారని వ్యాఖ్యానించింది. భర్త ఫిర్యాదుపై ఢిల్లీ పోలీసులు వెంటనే స్పందించి ఉంటే ఆమె దేశం విడిచి వెళ్లే పరిస్థితి ఉండేది కాదని ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆమెను గుర్తించేందుకు ఇంటర్‌పోల్ సహాయం తీసుకోవాలని ఇప్పటికే కేంద్రాన్ని ఆదేశించింది.

# వాయుసేన అమ్ములపొదిలోకి 'మిటియార్'

## 200 కిలోమీటర్ల దూరంలో లక్ష్యాలు ఛేదించే క్షిపణి



**న్యూఢిల్లీ, నవంబరు 1:** ఆపరేషన్ సిందూర్ విజయవంతమైన నేపథ్యంలో భారత వాయుసేన (ఐఏఎఫ్) తన పోరాట సామర్థ్యాన్ని మరింత పెంచుకోవడంపై దృష్టి సారించింది. ఇందులో భాగంగా, గగనతలంలో సుదూర లక్ష్యాలను ఛేదించగల యూరప్ తయారీ 'మిటియార్' క్షిపణులను భారీ సంఖ్యలో కొనుగోలు చేయాలని నిర్ణయించింది. ఈ అత్యాధునిక అస్త్రాల చేరికతో భారత వాయుసేన బలం గణనీయంగా పెరగనుంది. మిటియార్ క్షిపణి రామ్‌జెట్ ప్రొపల్షన్ సిస్టమ్‌తో పనిచేస్తుంది. దీనివల్ల ఇది అత్యధిక వేగంతో ప్రయాణించడమే కాకుండా 200 కిలోమీటర్లకు పైగా దూరంలోని శత్రు విమానాలను కూడా కచ్చితత్వంతో కూల్చివేయగలదు. "తొలి షాట్‌లోనే లక్ష్యాన్ని ఛేదించగలిగే సామర్థ్యం దీని సొంతం. ఇప్పటికే ఐఏఎఫ్ అమ్ములపొదిలో ఉన్న 36 రఫేల్ యుద్ధ విమానాలకు ఈ క్షిపణులను అనుసంధానించారు. త్వరలో నౌకాదళం కోసం కొనుగోలు చేస్తున్న 26 రఫేల్ మెరైన్ ఫైటర్ జెట్‌లకు కూడా వీటిని అమర్చనున్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత విమానాలు పాకిస్థాన్‌లోని సైనిక, ఉగ్రవాద స్థావరాలపై సుదూర ఆయుధాలతో దాడులు చేశాయి. దీనికి ప్రతిగా పాకిస్థాన్ వాయుసేన, చైనా నుంచి సేకరించిన పీఎల్15 క్షిపణులను భారత విమానాలపై ప్రయోగించినప్పటికీ, అవి లక్ష్యాలను చేరుకోవడంలో విఫలమయ్యాయి. ఈ నేపథ్యంలోనే వాయుసేన తన సామర్థ్యాన్ని మరింత పటిష్ఠం చేసుకుంటోంది. విదేశీ ఆయుధాల కొనుగోలుకు సమాంతరంగా, రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీవో) ఆధ్వర్యంలో స్వదేశీ క్షిపణుల తయారీ కార్యక్రమాన్ని కూడా భారత్ వేగవంతం చేసింది. 200 కి.మీ. పైగా రేంజ్ ఉన్న అస్త్ర మార్క్2ఖి క్షిపణిని అభివృద్ధి చేస్తోంది. రాబోయే సంవత్సరాల్లో సుమారు 700 అస్త్ర క్షిపణులను కొనుగోలు చేయాలని వాయుసేన యోచిస్తోంది. వీటిని సుఖోయ్ ఎస్‌యూ30ఎంకేఐ, హెచ్ఏఎల్ తేజస్ వంటి ఫైటర్ జెట్‌లకు అనుసంధానిస్తారు. ఇదేకాకుండా, రఫేల్ యుద్ధ విమానాలకు స్వదేశీ పరిజ్ఞానంతో తయారైన రుద్రం సిరీస్ యాంటీరేడియేషన్ క్షిపణులను కూడా అమర్చనున్నారు. ఈ క్షిపణులు శత్రు రాడార్ వ్యవస్థలను నాశనం చేయడంలో కీలకపాత్ర పోషిస్తాయి. మొత్తం మీద, ఒకవైపు అత్యాధునిక విదేశీ ఆయుధాలను సమకూర్చుకుంటూనే, మరోవైపు రక్షణ రంగంలో స్వావలంబన సాధించేందుకు భారత్ వ్యూహాత్మకంగా ముందుకు సాగుతోంది.

# శ్రీసత్యసాయి సంజీవని ఆస్పత్రిని సందర్శించిన ప్రధాని మోడీ

## చికిత్స పొందిన చిన్నారులకు ప్రత్యేక ధ్రువపత్రాలు అందజేత



**రాయ్‌పూర్, నవంబరు 1:** ఛత్తీస్‌గఢ్‌లో రాయ్‌పూర్‌లోని శ్రీ సత్యసాయి సంజీవని ఆస్పత్రిని ప్రధాని నరేంద్ర మోడీ సందర్శించారు. గుండె సంబంధిత శస్త్రచికిత్సలు చేయించుకున్న చిన్నారులతో ప్రత్యేకంగా మాట్లాడారు. ఆస్పత్రికి చేరుకున్న మోడీకి 'వన్ వరల్డ్ వన్ ఫ్యామిలీ మిషన్' వ్యవస్థాపకుడు మధుసూదన్ సాయి స్వాగతం పలికారు. సత్యసాయి సంజీవని ఆస్పత్రుల ఛైర్మన్ శ్రీనివాసన్ ప్రధానికి చిత్రపటాన్ని అందజేశారు. సత్యసాయి బాబా విగ్రహానికి పూజలు నిర్వహించిన తర్వాత ఆ ఆస్పత్రిలో చికిత్స పొందిన చిన్నారులకు ప్రత్యేక ధ్రువపత్రాలు అందజేశారు. చిన్నారుల ప్రశ్నలకు ఓపిగ్గా సమాధానమిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ క్రికెటర్, సత్యసాయి సంజీవని ఆస్పత్రి ట్రస్టీల్లో ఒకరైన సునీల్ గవాస్కర్ కూడా పాల్గొన్నారు. వన్ వరల్డ్ వన్ ఫ్యామిలీ మిషన్‌లో భాగంగానే 'శ్రీ సత్యసాయి సంజీవని' ఆస్పత్రులను నిర్వహిస్తున్నారు. ఈ మిషన్ వైద్యం, విద్య, పోషకాహార రంగాల్లో వం దకుపైగా దేశాల్లో సేవలందిస్తోంది. భారత్‌లోని 25 రాష్ట్రాల్లో 4 కేంద్ర పాలిత ప్రాంతాల్లో రోజూ కోటి మంది ప్రభుత్వ పాఠశాలల చిన్నారులకు పోషకాహారాన్ని అందిస్తోంది. అంతేకాకుండా దేశంలోని మొట్టమొదటి ఉచిత ప్రైవేట్ వైద్య కళాశాలను కూడా నిర్వహిస్తోంది. ఈ మెడికల్ కాలేజీని ప్రధాని నరేంద్ర మోడీ 2023లో ప్రారంభించారు. ఉచిత వైద్య కళాశాలతోపాటు శ్రీ సత్య సాయి యూనివర్సిటీ ఫర్ హ్యూమన్ ఎక్సలెన్స్ పేరిట ఓ విశ్వవిద్యాలయం కూడా ఉంది. అంతేకాకుండా కర్ణాటక, తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాల్లో 6వ తరగతి నుంచి పిహెచ్‌డి వరకు విద్యార్థులకు పూర్తిగా ఉచితంగా విద్యను అందిస్తున్నారు. దేశంలోని చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని తగ్గించడమే లక్ష్యంగా అన్నపూర్ణ ట్రస్ట్ ద్వారా ప్రభుత్వ పాఠశాలల చిన్నారులకు పోషకాహారాన్ని అందిస్తున్నారు.

# ఇన్నాళ్లు ప్రజల కోసం పనిచేశా, నా కుటుంబం కోసం కాదు

## బీహార్ ముఖ్యమంత్రి నితీశ్‌కుమార్



**పాట్నా, నవంబరు 1:** బీహార్‌లో ఎన్నికలు సమీపిస్తున్నాయి. మరో అయిదు రోజుల్లో తొలి దశ ఎన్నికలకు పోలింగ్ జరగనుంది. ఈ క్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నితీశ్‌కుమార్ ప్రజలను ఉద్దేశిస్తూ ఓ వీడియో విడుదల చేశారు. గత రెండు దశాబ్దాలుగా తమ ప్రభుత్వం సాధించిన విజయాలను ప్రస్తావిస్తూ ఇన్నాళ్లు తాను ప్రజల కోసమే పనిచేశానని వ్యాఖ్యానించారు. గతంలో రాష్ట్రంలో శాంతిభద్రతలు చాలా దారుణంగా ఉండేవన్నారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత మొదట వాటిని మెరుగుపరిచినట్లు తెలిపారు. దీంతోపాటు యువతకు విద్య, ఆరోగ్యం, రోడ్లు, విద్యుత్, నీటి సరఫరా, వ్యవసాయం, ఉపాధి అవకాశాలు గణనీయంగా పెంచామన్నారు. ఈ క్రమంలో కాంగ్రెస్, ఆర్జేడీలపై తీవ్ర విమర్శలు చేశారు. ఆ కూటమి అధికారంలో ఉన్నప్పుడు మహిళలకు ఏమీ చేయలేదన్నారు. తమ ప్రభుత్వంలో మహిళలకు సాధికారత కల్పించి, స్వతంత్రులను చేశామన్నారు. సమాజంలోని అన్ని వర్గాల అభివృద్ధి కోసమే పనిచేశాం తప్ప, తమ కుటుంబాల కోసం కాదని నితీశ్‌కుమార్ అన్నారు.

ఈ సందర్భంగా ప్రధాని మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం బీహార్ అభివృద్ధికి పూర్తి మద్దతు ఇస్తుందన్నారు. ఎన్డీయే మాత్రమే రాష్ట్రాన్ని అభివృద్ధి చేయగల దన్నారు. కేంద్రం, రాష్ట్రాల్లో ఎన్డీయే కూటమి ఉండటంవల్లే దేశం వేగంగా అభివృద్ధి చెందు తుందన్నారు. ఈ సందర్భంగా తమకు మరో అవకాశం ఇవ్వాలని ప్రజలను అభ్యర్థించారు. బీహార్ అభివృద్ధి ఎన్డీయే అధికారంలో ఉంటేనే అవుతుందని నొక్కి చెప్పారు. రాష్ట్రంలో మొత్తం 243 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. ఈ నెల 6,11 తేదీల్లో ఇక్కడ ఎన్నికలు జరగనున్నాయి. 14న ఫలితాలు వెలువడనున్నాయి.

# ఎన్నికల్లో గెలుపు కోసం ఎన్డీయే విభజన రాజకీయాలు

## కాంగ్రెస్ అగ్రనాయకురాలు ప్రియాంక గాంధీ



**న్యూఢిల్లీ, నవంబరు 1:** ఎన్నికల్లో గెలిచేందుకు ఎన్డీయే సర్కార్ విభజన రాజకీయాలకు పాల్పడుతోందని కాంగ్రెస్ అగ్రనాయకురాలు ప్రియాంక గాంధీ ఆరోపించారు. నకిలీ జాతీయవాదాన్ని ప్రచారం చేస్తోందని విమర్శించారు. సమస్యల నుంచి ప్రజల దృష్టిని మళ్లించలేకపోవడంతోనే ఓట్ల చోరీకి పాల్పడుతోందని బిజెపిపై మండిపడ్డారు. ఓట్ల తొలగింపు అనేది హక్కుల ఉల్లంఘనతో సమానమని పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బెగుసరాయ్‌లో తన తొలి ప్రచార సభలో ఈ మేరకు ప్రసంగించారు. దేశాభివృద్ధికి బీహార్ ఎంతో దోహదపడింది. కానీ, రాష్ట్రాభివృద్ధి విషయంలో మాత్రం వెనుకబడిపోయింది. నెహ్రూ, ఇందిరాగాంధీలను బిజెపి నేతలు విమర్శిస్తున్నారు. నిరుద్యోగం, వలసల వంటి అసలైన సమస్యలను పట్టించుకోవడం లేదు. విభజన రాజకీయాలు చేస్తున్నారు. అయినప్పటికీ సమస్యల నుంచి ప్రజల దృష్టిని మళ్లించలేకపోయారు. అందుకే ఓట్ల చోరీకి పాల్పడుతున్నారని ప్రియాంక గాంధీ విమర్శలు గుప్పించారు. ఎన్డీయే వాగ్దానాలు చూసి మోసపోవద్దని ఓటర్లకు సూచించారు. బీహార్‌లో డబుల్ ఇంజిన్ సర్కార్ లేదని, ప్రతిదీ ఢిల్లీ నుంచి నియంత్రిస్తారని ప్రియాంక పేర్కొన్నారు. ఎన్డీయే పాలనలో ప్రైవేటీకరణ పెద్ద ఎత్తున జరుగుతోందన్నారు. ప్రభుత్వరంగ సంస్థలను ప్రధాని మోడీ కొందరికి అప్పగించారని ఆరోపించారు. అంతకుముందు పాట్నా విమానాశ్రయంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో ఇండియా కూటమి విజయం సాధిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. బిజెపి కోటి ఉద్యోగాల హామీపై స్పందిస్తూ ఇన్నేళ్ల పాలనలో ఏం చేసిందని ప్రశ్నించారు.

# 150 కంటే ఎక్కువ, లేదంటే 10 కంటే తక్కువ

## ప్రశాంత్ కిశోర్ సంచలన వ్యాఖ్యలు



**పాట్నా, నవంబరు 1:** బీహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో జన్ సురాజ్ పార్టీ వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిశోర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ ఎన్నికల్లో తమ పార్టీకి 150 కంటే ఎక్కువ సీట్లు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. తాము ఏ పార్టీతో పొత్తు పెట్టుకోబోమని స్పష్టం చేశారు. ఎన్నికల్లో ఎన్ని సీట్లు గెలవొచ్చని అంచనా వేస్తున్నారని ప్రశాంత్ కిశోర్‌కు ప్రశ్న ఎదురైంది. ఇక్కడ నేను రెండు అవకాశాలు ఉండవచ్చని అనుకుంటున్నాను. ప్రజలు జన్‌సురాజ్‌ను ఒక ప్రత్యామ్నాయంగా చూస్తున్నారు. అయితే దీర్ఘకాలంగా నిరాశావాదాన్ని చూసిన ఓటర్లు ముందడుగు వేయడానికి విశ్వాసం అవసరం అని అన్నారు. నేను ఎన్నికల్లో పోటీ చేస్తానని ఎన్నడూ ధ్రువీకరించలేదు. ఒకవేళ నేను పోటీ చేస్తే కర్గాహార్ నుంచి బరిలో ఉంటానని చెప్పాను. నేనేమీ ఎక్స్ ఫ్యాక్టర్ కాదు. ఎన్నికల ఫలితాలు నవంబర్ 14న వెల్లడి కానున్నాయి. ఎన్నికల్లో విజయం గురించి ఆలోచించేటప్పుడు జన్‌సురాజ్ గెలిచిన సీట్లను చూస్తారా? లేక నేను పోటీ చేశానా లేదా అనే దానిని చూస్తారా? బీహార్‌లో మహాగట్‌బంధన్ లేక ఎన్డీయేకు ప్రత్యామ్నాయం లేదనే అభిప్రాయంఉంది. అభిప్రాయం వేరు, వాస్తవం వేరు. బీహార్‌లో మూడింట ఒక వంతు మంది ఈ రెండు కూటములకు ఓటు వేయాలని అనుకోవడం లేదు. 160,170 సీట్లలో జన్‌సురాజ్ గట్టి పోటీ ఇస్తుందని భావిస్తున్నట్లు చెప్పారు అని తాను పోటీ చేయకపోవడం గురించి సమాధానమిచ్చారు. అలాగే పొత్తుల గురించి మాట్లాడుతూ ఈ ఎన్నికల ఫలితాల తర్వాత జన్‌సురాజ్ కింగ్ మేకర్‌గా ఎదిగినా వారితో పొత్తు, వీరితో పొత్తు అంటూ రాజకీయాలు చేయబోం. ప్రజలు మాకు అనుకూలంగా తీర్పు ఇవ్వకపోతే మా పని మేం కొనసాగిస్తాం. ఇది నేను మీకు రాసి స్తాను. ఎన్నికల ముందు తర్వాత మేము ఎలాంటి పొత్తులు పెట్టుకోం. ఒకవేళ హంగ్ ఏర్పడి మేం లేకుండా ప్రభుత్వం ఏర్పాటు చేయలేని పరిస్థితి వస్తే నేతలు పార్టీలు మారతారు. అది నాకు తెలుసు. వారిని నేను ఆపలేను. డబ్బు, కేసుల భయం అందుకు కారణం కావచ్చు అని విమర్శించారు. రాష్ట్రంలో ఈనెల 6,11 తేదీల్లో రెండు విడతల్లో పోలింగ్ నిర్వహించనున్నారు. నవంబరు 14వ తేదీన ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.

# సంక్షిప్తంగా..

## మాతృభాష ప్రోత్సాహానికి చట్టం తేవాలి: సిద్ద రామయ్య




**బెంగళూరు, నవంబరు 1:** కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపికి, పలు దక్షిణాది రాష్ట్రాలకు మధ్య హిందీభాష విషయంలో మాటల యుద్ధం నడుస్తోన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కీలక వ్యాఖ్యలు చేశారు. ఇంగ్లీష్, హిందీభాషలు దక్షిణాది రాష్ట్రాల్లో పిల్లల నైపుణ్యాలను బలహీనపరుస్తున్నాయన్నారు. విద్యా సంస్థల్లో మాతృభాషను ప్రోత్సహించేలా కేంద్రం చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం కర్ణాటకపై సవతి తల్లి వైఖరిని ప్రదర్శిస్తూ హిందీని తమపై బలవంతంగా రుద్దుతోందన్నారు. కర్ణాటక రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతూ సిద్ధరామయ్య ఈ వ్యాఖ్యలు చేశారు. అభివృద్ధి చెందిన దేశాల పిల్లలు తమ మాతృభాషలోనే నేర్చుకుంటారని, కానీ మన దేశంలో పరిస్థితి దానికి విరుద్ధంగా ఉందని సిద్ధరామయ్య అసహనం వ్యక్తం చేశారు. ఇంగ్లీష్, హిందీ మన పిల్లల ప్రతిభను బలహీన పరుస్తున్నాయన్నారు. ఈ సమస్యను నివారించాలంటే మాతృభాషను బోధనా మాధ్యమంగా ప్రవేశపెడుతూ చట్టాలను తీసుకురావాలన్నారు.

## కెనడాలో భారతీయుడికి 25 యేళ్ల జైలు

**ఒట్టావా, నవంబరు 1:** ఓ హత్య కేసులో భారత సంతతి వ్యక్తికి కెనడా న్యాయస్థానం 25యేళ్ల జైలు శిక్ష విధించింది. మూడేళ్ల క్రితం బాల్‌రాజ్ బస్రా (25)పై నమోదైన ఆరోపణలు రుజువు కావడంతో బ్రిటిష్ కొలంబియా సుప్రీంకోర్టు ఈ మేరకు తీర్పు వెలువరించింది. 2022 అక్టోబరు 17న యూనివర్సిటీ ఆఫ్ బ్రిటిష్ కొలంబియాకు చెందిన గోల్ఫ్‌క్లబ్ ప్రాంతంలో చోటుచేసుకున్న విశాల్ వాలియా (35) హత్య ఘటనలో శిక్షపడిన వారిలో బాల్‌రాజ్ మూడో వ్యక్తి. ఈ కేసులో ఇక్బాల్‌కాంగ్ (24), డియాండ్రె బాప్టిస్ట్ (21)అనే వారికి 17యేళ్ల చొప్పున జైలు శిక్షలుపడ్డాయి. ఈ ముగ్గురూ కలిసి వాలియాను కాల్చిచంపి, వాహనంలో అతడిని అగ్నికి ఆహుతిచేశారు. మరో వాహనంలో పరారైన అనుమానితులను వెంటనేగుర్తించి,వెంటాడి పోలీసులు కొన్ని నిమిషాల వ్యవధిలోనే అదుపులోకి తీసుకున్నారు.

## టాంజానియా ఎన్నికల్లో హింస: 700 మంది మృతి



**డోడోమా, నవంబరు 1:** ఆఫ్రికన్ దేశం టాంజానియాలో బుధవారం జరిగిన సాధారణ ఎన్నికలు తీవ్ర రక్తపాతానికి దారితీశాయి. అణచివేత, ఎన్నికల మోసంపై దేశవ్యాప్తంగా పౌరుల్లో ఆగ్రహం పెల్లుబికింది. ఎన్నికల ఫలితాలను ఆపాలని ఎన్నికల సంఘాన్ని డిమాండ్ చేస్తూ పౌరులు దేశమంతా నిరస నలతో హోరెత్తించారు. దీంతో ప్రభుత్వం పౌరులపై అణచివేతకు దిగింది. పెద్దఎత్తున మిలిటరీని దించింది. పలుచోట్ల నిరసనకారులై కాల్పులు జరిగాయి. బాష్పవాయువును ప్రయోగించారు. ఇంటర్నెట్‌ను నిలిపివేశారు. ఇప్పటివరకు 10మంది మరణించారని ఐరాస పేర్కొనగా, 700 మందికిపైగా మరణించారని విపక్షాలు ఆరోపిస్తున్నాయి.

## దుర్భర పేదరికాన్ని నిర్మూలించిన తొలి రాష్ట్రం కేరళ



**తిరువనంతపురం, నవంబరు 1:** దారిద్ర్య రహిత రాష్ట్రంగా కేరళ అవతరించినట్లు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి పినరయి విజయన్ ప్రకటించారు. దేశంలో అత్యంత దుర్భర పేదరికాన్ని నిర్మూలించిన తొలి రాష్ట్రంగా గుర్తింపు పొందిందన్నారు. కేరళ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న సిఎం ఈ విషయాన్ని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు 21,263 మందికి మొదటిసారిగా రేషన్ కార్డులు, ఆధార్, పెన్షన్లు వంటి ముఖ్యమైన పత్రాలు మంజూరు చేసిందని తెలి పారు. 4,394కుటుంబాలకు జీవనోపాధి ప్రాజెక్టుల ద్వారా పని కల్పించామన్నారు. ప్రజలందరికీ సమానహక్కులు నివాసం, విద్య, వైద్యం అందుతున్నట్లు తెలిపారు. దీనివల్ల రాష్ట్రం అత్యంత దుర్భర పేదరికం నుంచి బయటపడిందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

## బ్రీచ్‌కాండీ ఆసుపత్రిలో చేరిన సీనియర్ నటుడు ధర్మేంద్ర



**ముంబయి, నవంబరు 1:** బాలీవుడ్ సీనియర్ నటుడు ధర్మేంద్ర ఆసుపత్రిలో చేరారన్న వార్త ఆయన అభిమానులను ఆందోళనకు గురిచేసింది. శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది తలెత్తడంతో ఆయన్ను ముంబైలోని బ్రీచ్‌క్యాండీ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన ఐసీయూలో చికిత్స పొందుతున్నారు. శుక్రవారం రాత్రి జర్నలిస్ట్ విక్కీ లాల్వానీ సోషల్ మీడియా ద్వారా ఈ విషయాన్ని వెల్లడించడంతో ధర్మేంద్ర ఆరోగ్యంపై చర్చ మొదలైంది. 'శ్వాస సంబంధిత సమస్యతో ధర్మేంద్ర ఆసుపత్రికి వచ్చారు. ఆయన ప్రస్తుతం ఐసీయూలో ఉన్నార'ని ఆసుపత్రి సిబ్బంది ఒకరు చెప్పినట్లు ఆయన పేర్కొన్నారు. హృదయ స్పందన రేటు 70 కాగా, రక్తపోటు 140/80గా ఉంది. ఇతర పారామీటర్లు కూడా సాధారణంగానే ఉన్నాయని సదరు సిబ్బంది స్పష్టం చేసినట్లు తెలిసింది.

2-11pg6exHMNWJQE.qxd OK:2-11pg6exHMNWJQE.qxd 1/1/02 8:48 AM Page 1



# లీజుకు దేవాదాయ శాఖ స్థలాలు

## ప్రత్యేక కమిటీ ఏర్పాటు - ఉత్తర్వులు జారీ

**విజయవాడ,నవంబరు 1,ప్రభాతవార్తప్రతినిధి:** పట్టణ ప్రాంతాల్లోని ఆలయాల భూములను సద్వినియోగం చేసుకునేలా వాటిని దీర్ఘకాలిక లీజులను ఇచ్చే అంశాన్ని పరిశీలించేందుకు కమిటీని ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. దేవాదాయ శాఖ కార్యదర్శి కమీషనర్,ఆ శాఖ ఛీఫ్ ఇంజనీర్,ఆయా ఆలయాల ఈవోలు ఈ కమిటీలో ఉంటారు. పట్టణ ప్రాంతాల్లోని ఆలయాల భూములను సద్వినియోగం చేసుకునేలా,వాటిని దీర్ఘకాలిక లీజులకు ఇచ్చే అంశాన్ని పరిశీలించేదుకు కమిటీని ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. దేవాదాయ శాఖ కార్యదర్శి,కమీషనర్,ఆ శాఖ చీఫ్ ఇంజనీర్ ఆయా ఆలయాల ఈవోలు ఈ కమిటీలో ఉంటారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ నగరాలు,పట్టణాల్లోని ప్రధాన,ముఖ్య ఆలయాలకు చెందిన భూములు ఖాళీగా ఉన్నాయి. వాటిలో భక్తులకు వసతుల కలపనకు వీలుగా పెద్ద హోటళ్ళ వంటివి నిర్మించేందుకు ముందుకొచ్చే వారికి అవసరమైన భూములను దీర్ఘకాలిక(33 ఏళ్ళకు) లీజులకు ఇవ్వాలని భావిస్తున్నారు. దీనివల్ల ఆయా ఆలయాలకు వచ్చే భక్తుల సౌకర్యాలు అందుబాటులోకి రావడంతో పాటు,ఆలయానికి అదనపు రాబడి రానుంది. ఇందుకు సంబంధించిన అన్ని అంశాలను పరిశీలించేందుకు ప్రభుత్వం కమిటీని ఏరా ్పటు చేసింది.రాష్ట్రం లోని ఆలయాలకు చెందిన ఖాళీ స్థలాలను 11 ఏళ్ళకు లీజుకు ఇచ్చేలా ప్రతిపాదనలు పంపాలని అన్ని జిల్లాల దేవాదాయశాఖ అధికారులకు..ఆ శాఖ కమీషనర్ కె.రామచంద్రమోహన్ ఆదేశాలు జారీ చేశారు. పది రోజుల్లో ప్రతి జిల్లా నుంచి కనీసం 10 ప్రతిపాదనలు పంపాలని కోరారు. వీటిని టెండరు/బహిరంగ వేలం ద్వారా కేటాయించనున్నారు.రాష్ట్రం లోని ఆలయాలకు చెందిన ఖాళీ స్థలాలను 11 ఏళ్ళకు లీజుకు ఇచ్చేలా ప్రతిపాదనలు పంపాలని అన్ని జిల్లాల దేవాదాయశాఖ అధికారులకు...ఆ శాఖ కమీషర్ కె.రామచంద్రమోహన్ ఆదేశాలు జారీ చేశారు. పది రోజుల్లో ప్రతి జిల్లా నుంచి కనీసం 10 ప్రతిపాదనలు పంపాలని కోరారు. వీటిని టెండరు/బహిరంగ వేలం ద్వారా కేటాయించనున్నారు.

ప్రతి జిల్లా దేవాదాయ శాఖ అధికారి...నెలకు కనీసం మూడు చొప్పున ఆక్రమణలు తొలగించేలా చర్యలు తీసుకోవాలని కమీషనర్ కోరారు. ఆలయ భూములను ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకునేలా ఆదేశాలిచ్చారు.దేవాదాయశాఖకు చెందిన 80,973 ఎకరాలు ఇంకా వెబ్‌ల్యాండ్‌లో నమోదు కాలేదని గుర్తించారు.అన్ని జిల్లాల దేవాదాయశాఖ అధికారులు అక్కడి కలెక్టర్లు...జెసీలకు లేఖలు రాసి,ఆ భూములను వెబ్‌ల్యాండ్‌లో నమోదయ్యేలా చూడాలని కమీషనర్ ఆదేశించారు.

# డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్ మీటరింగ్ పూర్తి చేయాలి

## - ఆర్డీఎస్ఎస్ కింద స్మార్ట్ మీటర్ అమలు పురోగతిని సమీక్షించిన - ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్



**విజయవాడ, నవంబర్1, ప్రభాతవార్తప్రతినిధి:** 100 శాతం ఫీడర్ మరియు డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్ మీటరింగ్‌ను నిర్దిష్ట కాలపరిమితిలో పూర్తిచేయడం పై దృష్టి పెట్టాలని , హెడ్ ఎండ్ , మీటర్ డేటా మేనేజ్‌మెంట్ సిస్టమ్ (ఎండీఎంఎస్) ద్వారా విశ్వసనీయ కమ్యూనికేషన్ , డేటా ఇంటిగ్రేషన్‌ను నిర్ధారించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ విద్యుత్ పంపిణి సంస్థలను ఆదేశించారు.శనివారం డిస్కాంల సీఎండీలు ఎల్. శివశంకర్, ఐ. పృథ్వీ తేజ్, పి. పుల్లారెడ్డి లతో కలిసి ఆర్డీఎస్ఎస్ (రివెంప్డ్ డిస్ట్రిబ్యూషన్ సెక్టార్ స్కిం) కింద స్మార్ట్ మీటర్ ఇన్‌స్టాలేషన్ పురోగతిపై సిఎస్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ స్కిం అమలు వేగాన్ని పెంచడం, క్షేత్ర స్థాయిలో సామర్థ్యాన్ని మెరుగుపరచడం, స్మార్ట్ మీటరింగ్ కోసం వినియోగదారుల భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడంపై దృష్టి పెట్టాలని డిస్కాములకు సిఎస్ సూచించారు. అన్ని డిస్కాంలు, అడ్వాన్స్‌డ్ మీటరింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సర్వీస్ ప్రొవైడర్లను , సిబ్బందిని పెంచి, ప్రభుత్వ, వాణిజ్య, మరియు అధిక వినియోగ గృహ వినియోగదారుల వద్ద ఏర్పాటు చేసే ప్రక్రియ వేగవంతం చేయాలని ఆదేశించారు.ఏపీ విద్యుత్ పంపిణి సంస్థలు ఇప్పటివరకు 17.96 లక్షల స్మార్ట్ మీటర్లను ఏర్పాటు చేశాయని, ఇవి మంజూరైన మీటర్లలో సుమారు 45 కాగా, వీటిలో దాదాపు 96 విజయవంతంగా వినియోగంలో ఉన్నాయని, ఇది మెరుగైన సిస్టమ్ ఇంటిగ్రేషన్‌ను సూచిస్తోందని చీఫ్ సెక్రటరీ తెలిపారు. ఇప్పటివరకు డిస్కమ్లు చేపట్టిన పనులు ప్రశంసనీయమని , రాబోయే మూడు నెలల్లో గరిష్టంగా ఎంత మేర చేయగలరో అంత మేర స్మార్ట్ మీటర్ రోలౌట్ సాధించేందుకు భాగస్వామ్యులందరు మరింత కృషి చేయాలని సిఎస్ సూచించారు. ఏపీఈపీడీసిఎల్ పరిధిలో ప్రీపెయిడ్ మీటర్ల పైలట్ ప్రాజెక్టు కింద చేపట్టిన ఇన్‌స్టాలేషన్లు విజయవంతంగా ప్రారంభమ య్యాయని, అన్ని ప్రభుత్వ విభాగాలలో ప్రీపెయిడ్ ఆపరేషన్లను విస్తరింపచేయాలని తెలిపారు , కొత్త గ్రూప్ వాలెట్ మెకానిజం ద్వారా బకాయిలను సమయానుకూలంగా క్లియర్ చేయడంతో పాటు, విద్యుత్ వినియోగాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని డిస్కాములను సిఎస్ ఆదేశించారు. చెక్ మీటర్ ఇన్‌స్టాలేషన్ల పూర్తి స్థితి, రీకనెక్షన్, వినియోగదారుల సేవల కోసం వీ లీ బృందాల బలోపేతం, శీలితి కంప్యూటేషన్ టూల్స్ వినియోగం, సైబర్ సెక్యూరిటీ అంచనాలు, డేటా సమగ్రతను నిర్ధారించడం, అలాగే ప్రీ పెయిడ్ మీటరింగ్‌కు మార్పు కోసం వినియోగదారుల అవగాహన కోసం మరిన్ని కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని చీఫ్ సెక్రటరీ వివరించారు.స్మార్ట్ మీటరింగ్ బిల్లింగ్ సామర్థ్యాన్ని పెంచడం, నష్టాలను తగ్గించడం, వినియోగదారులను పారదర్శకమైన, డిజిటల్ విద్యుత్ నిర్వహణ వంటి కార్యక్రమాల ద్వారా బలోపేతం చేస్తుందని సిఎస్ అన్నారు. డిస్కాంలను పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ (పీఎఫ్సి ) , కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ (ఎం ఓ పీ )తో సమన్వయం చేసుకుని ఆర్డీఎస్ఎస్ మార్గదర్శకాలకు అనుగుణంగా పనిచేయాలని సూచించారు.ఆర్డీఎస్ఎస్ కింద ఫీడర్ మానిటరింగ్, స్మార్ట్ మీటరింగ్‌లో డిస్కాములు సాధించిన విశేష పురోగతిని సిఎస్ ప్రశంసిం చారు. రాష్ట్రంలోని 11 కేవీ ఫీడర్లలో 92.65 ఆన్లైన్ మానిటరింగ్ సాధించడమైందన్నారు.

## మొంథా తుఫాన్‌కి బయటపడిన900 సంవత్సరాల నాటి విగ్రహం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాబ్యూరో, నవంబర్ 1( ప్రభాతవార్త ):** మొంథా తుఫానుకు తూర్పుగోదావరి జిల్లా, గోపాలపురంలో 900 సంవత్సరాల నాటి రుక్మిణి సమేత గోపాల స్వామి విగ్రహం బయటపడింది. గోపాలపురం లో 100 సంవత్సరాల నాటి విఘ్నేశ్వర స్వామి ఆలయం జీర్ణావస్థకు రావడంతో పునర్ నిర్మించడానికి దేవాలయాన్ని వినాయక భక్తులు కూల్చారు ఈ నేపథ్యంలో దేవాలయం క్రింద ఉన్న మట్టిని తీసి ట్రాక్టర్లతో రెండు నెలల క్రితం ఊరి చివరన కారంపూడి సత్యనారాయణ కు చెందిన కర్రల మిషన్ లో వేశామనివారు తెలిపారు. తుఫాను నేపథ్యంలో కురిసిన భారీ వర్షానికి మట్టి కరిగి విగ్రహం తల కనపడటంతో అక్కడే ఉన్న సత్యనారాయణ అనుమానంతో తవ్వి చూశారు విగ్రహం బయటపడడంతో గ్రామస్తులు అక్కడకు చేరుకుని విగ్రహాన్ని పూజాది కార్యక్రమాలు నిర్వహించారు.

## బెల్ట్ షాపుల నిర్వాహకులపై కఠిన చర్యలు: మంత్రి కొల్లు రవీంద్ర



**విజయవాడ,నవంబరు 1,ప్రభాతవార్తప్రతినిధి:** బెల్ట్ షాపుల నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ శాఖ, భూగర్భ గనుల శాఖా మంత్రి కొల్లు రవీంద్ర అధికారులను ఆదేశించారు. మీడియాతో ఆయన మాట్లాడుతూ.. అక్రమ మద్యం నిర్మూలనకు సురక్షా యాప్‌పై ప్రజల్లో మరింత అవగాహన కల్పించాలన్నారు. సురక్షా యాప్‌ను 1.69 లక్షల మంది డౌన్ చేసుకున్నాని, 4,60,415 బాటిళ్లను స్కాన్ చేసినట్లు తెలిపారు. ప్రతి మద్యం దుకాణం, బార్‌లలో ప్రజలకు అవగాహన కల్పించేందుకు వెయ్యి కర పత్రాలు పంపిణీ చేయడంతోపాటు, రెండు పోస్టర్లు ప్రదర్శిస్తున్నారని వివరించారు. యాప్ ద్వారా స్కాన్ చేసిన అనంతరమే మద్యం బాటిళ్లను విక్రయించాలని ఆదేశించినట్లు తెలిపారు. రాష్ట్రంలో 25 జిల్లాలను ఇప్పటికే ఐడి లిక్కర్ రహితంగా ప్రకటించినట్లు ఎన్ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ తెలిపారు. కల్తీ మద్యం కేసులో దర్యాప్తు కొనసాగుతుందని నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటాన్నామని ఆయన తెలిపారు. లక్ష్యాలకు అనుగుణంగా పని చేయాలి ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా గనుల శాఖ అధికారులు పని చేయాలని మంత్రి ఆదేశించారు.జ ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 3,320 కోట్లు ఆదాయం లక్ష్యంగా పెట్టుకోగా అక్టోబరు నాటికి రూ.1,617 కోట్లు లక్ష్యంగా ఉండగా రూ.1,584 కోట్లు సాధించినట్లు తెలిపారు. మేజర్ మినరల్స్ నుంచి రూ.404 కోట్లు, మైనర్ మినల్స్ నుంచి 1,180 కోట్లు సాధించినట్లు తెలిపారు. లీజుల కోసం 6,500 పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను 30 నుంచి 45 రోజుల్లో పరిష్కరించాలని ఆదేశించారు. లీజుల్లో 15 శాతాన్ని వడ్డెర సంఘాలకు రిజర్వు చేసి, వారి ఆర్థిక స్థితిగతుల మెరుగుదలకు తోడ్పాటునందించాలన్నారు. ఈ సమీక్షలో గనుల శాఖ ముఖ్య కార్యదర్శి ముకేష్ కుమార్ మీనా, ఎపి ఎండిసి ఎండి ప్రవీణ్ కుమార్, డిఎంజి చంద్రశేఖర్, జెడి శ్రీనివాస్ తదితరులు పాల్గన్నారు.

# మొంథా తుఫాన్ వల్ల రాష్ట్రంలో 20లక్షల ఎకరాల్లో పంటనష్టం : వైఎస్.షర్మిల

## - ప్రభుత్వం తక్కువ నష్టం చూపిస్తోంది - ఎకరాకి రూ.25వేలు పరిహారం ఇవ్వాలి



పంటలు నష్టపోయిన రైతులతో మాట్లాడుతున్న షర్మిల

**గన్నవరం(కృష్ణా), నవంబర్ 1, ప్రభాతవార్త :** మెంతా తుఫాన్ కారణంగా రాష్ట్రవ్యాప్తంగా 20 నుండి 22 లక్షల ఎకరాల్లో పంటలకు నష్టం వాటిల్లినట్లు అంచనా వేస్తున్నామని రాష్ట్ర కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు వైఎస్.షర్మిల తెలిపారు. శనివారం ఉదయం కృష్ణాజిల్లా బంటుమిల్లిలో పర్యటించిన ఆమె ముంపుకు గురైన పొలాలను పరిశీలించి పంటలు నష్టపోయిన రైతులను ఓదార్చారు. ఈసందర్భంగా మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మెంతా తుఫాన్ వల్ల పంటలకు అపారనష్టం వాటిల్లిదన్నారు. 13లక్షల ఎకరాల్లో వరిపంటకు నష్టంవాటిల్లిందని, 3లక్షల ఎకరాల్లో పత్తిపంట, 1.50లక్షల ఎకరాల వేరుశనగ, 2.50లక్షల ఎకరాల్లో మొక్కజొన్న పంటలకు నష్టం జరగ్గా మొత్తం రూ.20వేల కోట్లకు పైగా రైతులు నష్టపోయినట్లు పేర్కొన్నారు. ఇప్పటి వరకు రైతులు ప్రతి ఎకరాలకు రూ.35వేల వరకు పెట్టుబడులు పెట్టగా ఒక్కరూపాయికూడా తిరిగి వచ్చే పరిస్థితిలేదని ఆవేదన వ్యక్తం చేసారు. అప్పులు తెచ్చి పంటలు సాగుచేస్తున్న రైతులకు మెంతా తుఫాన్ కోలుకోలేని నష్టాన్ని మిగిల్చిందన్నారు. ఇంత పెద్దఎత్తున పంటలకు నష్టం వాటిల్లితే ప్రభుత్వం కేవలం రూ.800 కోట్లుమాత్రమే పంటనష్టం వాటిల్లినట్లు ప్రకటించటాన్ని ఆమె తప్పుపట్టారు. రాష్ట్రప్రభుత్వం పంటనష్టాన్ని తక్కువగా చూపిస్తుందని ఆరోపించారు. రాష్ట్రంలో రైతులు తీవ్ర ఇబ్బందుల్లో ఉంటే ప్రధాని ఈసమస్యపై స్పందించికపోవటం శోచనీయమన్నారు. రాష్ట్రంలో వైసిపి పాలనలో మూడేళ్ళపాటు పంటల భీమా ఇవ్వలేదని, అప్పట్లో రూ.3వేలకోట్లు వైసిపి ప్రభుత్వం పంటల భీమా పెండింగ్ పెట్టినట్లు సాక్షాత్తు పార్లమెంటులోనే మంత్రి ప్రకటించిన సంగతి ఈసందర్భంగా షర్మిల గుర్తుచేసారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం సైతం వైసిపి బాటలో పయనిస్తూ ఉచిత భీమాను అమలు చేయకపోవటం సరికాదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 80లక్షల మంది రైతులు ఉండగా, 20లక్షల మంది రైతులకు మాత్రమే ఫసల్‌భీమా పరిధిలోకి రాగా ఇందులో 14లక్షల మంది రైతులు బ్యాంకుల ద్వారా రుణం తీసుకున్నవారేనని, మిగిలిన 6లక్షల మంది రైతులు భీమాచేయించుకోగా మరో 60లక్షల మంది రైతులు భీమాకు నోచుకోలేదని పేర్నొన్నారు.

## కాశీబుగ్గ ఆలయంలో తొక్కిసలాట పట్ల సిపిఐ రాష్ట్ర కమిటీ దిగ్భ్రాంతి

**విజయవాడ,నవంబరు1,ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీకాకుళం కాశీబుగ్గ వెంకటేశ్వరస్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాటలో 10 మంది మృతి చెందడం పట్ల సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. దీనికి సంబంధించి శనివారం సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ఓ ప్రకటనను విడుదల చేశారు. తొక్కిసలాట ఘటనలో మరణించినవారిలో మహిళలు, చిన్నపిల్లలు ఉండడం విచారకరమన్నారు. వారి కుటుంబాలకు సిపిఐ(యం) సానుభూతిని తెలియజేస్తున్నదన్నారు. ఈ ఘటనలో అనేకమంది తీవ్రంగా గాయపడ్డారని, చనిపోయినవారి కుటుంబాలకు, గాయపడిన యాత్రికులకు నష్టపరిహారం చెల్లించాలని సిపిఐ(యం) డిమాండ్ చేస్తున్నదన్నారు. శనివారం ఏకాదశి కావడంతో పెద్ద సంఖ్యలో ప్రజలు వస్తారని తెలిసినా ముందస్తు ఏర్పాట్లు చేయడంలో నిర్వాహకుల వైఫల్యం కనపడుతున్నదని ఆరోపించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ యంత్రాంగ నిరక్ష్యం కూడా కనిపిస్తోందన్నారు.



గిరిజన స్వాభిమాన ఉత్సవాల ప్రారంభ కార్యక్రమంలో కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశ

# గిరిజన యోధుల త్యాగాలు చిరస్మరణీయం

## - ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**విజయవాడ,నవంబరు1, ప్రభాతవార్తప్రతినిధి:** ప్రాణాలను పణంగా పెట్టి భావితరాలకు స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను అందించాలనే మహోన్నత లక్ష్యంతో ఎందరో గిరిజన యోధులు గొప్ప పోరాటం చేశారని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.వారి త్యాగాలు చిరస్మరణీయమని.. మహనీయుల ఆశయాల స్ఫూర్తిగా ప్రతిఒక్కరూ ముందడుగు వేయాలన్నారు.ఈ నెల 15న జన జాతీయ గౌరవ దినోత్సవం (బిర్సా ముండా జయంతి) సందర్భంగా ఈ నెల 1 నుంచి 15వ తేదీ వరకు గిరిజన స్వాభిమాన ఉత్సవాలు జరగనున్నాయి. ఈ ఉత్సవాల ప్రారంభ కార్యక్రమం జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో శనివారం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ.. గిరిజన సంక్షేమం కోసం విశేష కృషిచేస్తున్న వారితో కలిసి బిర్సా ముండా, అల్లూరి సీతారామరాజు, గాం గంటం దొర తదితర యోధుల చిత్రపటాలకు పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనుల సంక్షేమం కోసం ఆరోగ్యం, ఆవాసం, ఆరోగ్యం, నైపుణ్యాభివృద్ధి, తాగునీరు, విద్య, మౌలిక వసతుల కల్పన తదితరాల్లో వివిధ పథకాలు, కార్యక్రమాలు అమలుచేస్తున్నాయని.. వీటిని సద్వినియోగం చేసుకొని ఉన్నతంగా ఎదుగుతూ తోటివారు ఎదిగేందుకు చేయూతనివ్వాలన్నారు. బాగా చదువుకొని ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలు పెంచుకొని, సుస్థిర ఉపాధిని, జీవన ప్రమాణాలను సొంతం చేసుకోవాలన్నారు. ఒకవైపు మూలాలను మరిచిపోకుండా మరోవైపు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లాలో ఎ.కొండూరు, గిరిజన తండాల్లోని గిరిజనుల జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు కృషిచేస్తున్నట్లు తెలిపారు. బాల్య వివాహాల నిర్మూలనకు గ్రామస్థాయిలో కమిటీలు పనిచేస్తున్నాయన్నారు. గిరిజన ప్రాంతాల్లోని స్వయం సహాయక సంఘాల మహిళలు జీవనోపాధి రుణాలను సరైన విధంగా ఉపయోగించుకుంటూ తమతో పాటు మరో పది మందికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. గిరిజన స్వాభిమాన ఉత్సవాల ప్రాధాన్యతను జిల్లా గిరిజన సంక్షేమం, సాధికారత అధికారి ముదిగొండ ఫణి ధూర్జటి వివరించారు. గిరిజనుల విద్యకు, నైపుణ్యాభివృద్ధికి బాల భవన్ చేస్తున్న కృషిని ఆ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జోసెఫ్ తంబి వివరించారు. అదేవిధంగా బ్రిటిష్ వలసవాదంపై తిరుగుబాటుగా సాగిన భారత స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న యోధునిగా గుర్తింపు సాధించిన భగవాన్ బిర్సా ముండా పోరాట పటిమను, ఆయన ఆశయాలను డా. బి.జ్యోతిలాల్ నాయక్ వివరించారు. కార్యక్రమంలో గిరిజన సంక్షేమ సంఘాల ప్రతినిధులు, గిరిజనులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. పేదలు సమాజంలో గౌరవప్రదంగా జీవించేందుకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు దోహదం చేస్తున్నాయని.. జిల్లాలో అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు.ఎన్టీఆర్ భరోసా పథకం కింద సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీలో భాగంగా శనివారం జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ విజయవాడ అర్బన్ పరిధిలోని ఖుద్దూస్ నగర్ కేదారేశ్వరపేట ప్రాంతంలో అధికారులతో కలిసి లబ్దిదారులకు సామాజిక భద్రత పెన్షన్లను పంపిణీ చేసే కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా లబ్దిదారులకు ప్రభుత్వ ఉద్యోగుల ద్వారా పెన్షన్లు పంపిణీ చేస్తున్న తీరును పరిశీలించారు. లబ్ధిదారులతో స్వయంగా మాట్లాడి ఏవైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎక్కడా ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా పెన్షన్ల మొత్తాన్ని లబ్ధిదారుల ఇళ్లవద్దే అందిస్తున్నట్లు తెలిపారు. ఆర్డీవోలు, మునిసిపల్ కమిషనర్లు, నియోజకవర్గాల ప్రత్యేక అధికారులు కూడా పెన్షన్ల పంపిణీ ప్రక్రియను ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తున్నట్లు వెల్లడించారు. జిల్లాలో సామాజిక భద్రత పెన్షన్ల ద్వారా 2,29,393 మంది లబిద్దారులకు పెన్షన్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. వివిధ క్యాటగిరీల పెన్షన్లకు సంబంధించి రూ. 99 కోట్ల 43 లక్షల మొత్తాన్ని లబ్దిదారులకు అందజేయడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. కలెక్టర్ వెంట డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు, యూసీడీ పీవో పి.వెంకట నారాయణ తదితరులు పాల్గొన్నారు.



## మూడవ ప్రపంచ తెలుగు మహా సభలకు త్రిపుర గవర్నర్ కు ఆహ్వానం

### ఆంధ్ర సారస్వత పరిషత్తు అధ్యక్షుడు డా.గజల్ శ్రీనివాస్

**విజయవాడ,నవంబరు 1. ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్ర సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో గుంటూరు 3వ ప్రపంచ తెలుగు మహాసభలు జనవరితో మూడు రోజులు జరుగుతాయి,ఈ సభలో భాగంగా 4 వ తారీఖున సాయంత్రం నిర్వహించే " తెలుగు వైభవ పురస్కారాల". సభకు ముఖ్య అతిథి గా విచ్చేయమని త్రిపుర గవర్నర్ శ్రీ ఎన్. ఇంద్ర సేనా రెడ్డిని పరిషత్తు అధ్యక్షులు డా.గజల్ శ్రీనివాస్ హైదరాబాద్ కలసి ఆహ్వానించారు. ఆహ్వానాన్ని ఆయన ఎంతో సానుకూల రీతిలో స్పందించారు.తప్పక ప్రపంచ మహా సభలలో పాల్గొంటామని, మాతృ భాషను నిలబెట్టు కోవడం తెలుగు వారి అందరి బాధ్యత అని. ఇంద్రసేనారెడ్డి అన్నారని శ్రీనివాస్ తెలిపారు.

## శివయ్య సేవలో కేంద్ర మంత్రి పూజలు

**శ్రీకాళహస్తి,నవంబర్ 1 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో మహిమాన్వితంగా నిర్వహించే రాహుకేతుదోష నివారణ పూజలను కేంద్ర మంత్రి కుటుంబసభ్యులతో జరిపించుకున్నారు. శనివారం కేంద్రపరిశ్రమలు, కామర్స్ శాఖ సహాయ మంత్రి కృష్ణకుమార్,కేకే విష్ణోయ్ కుటుంబసభ్యులతో రాగా దక్షిణ గోపురం వద్ద వారికి ఆలయ మర్యాదలతో వేదపండితులతో ప్రోటోకాల్ ఎఇఒ మోహన్, ఎపిఆర్ఓ రవిలు స్వాగతం పలికారు. మంత్రి ఇక్కడ నిర్వహించే రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకోవాలని కోరారు. వవెంటనే ఆలయ ఎఇఒ విద్యాసాగర్‌రెడ్డి సహస్రలింగేశ్వరుని ఆలయం వద్ద ఏర్పాటు చేసారు. రాహుకేతుదోషనివారణ పూజలను వేదపండితులు నిర్వహించారు. పూజల అనంతరం వారికి స్వామి అమ్మవార్ల అంతరాయల దర్శనం ఏర్పాటు చేసారు. మృత్యుంజయ స్వామి ఆలయం వద్ద వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు అందించారు. స్వామి అమ్మవార్ల చిత్రపటాలను అందించారు. ఆలయ ఇన్స్‌పెక్టర్ వెంకటస్వామి, ఎపిఆర్ఓలు రవి,శేఖర్ శశిధర్‌లు పాల్గొన్నారు.

## శివయ్య సేవలో ఇస్రో ఛైర్మన్ పూజలు



ఇస్రో ఛైర్మన్‌కు స్వామి అమ్మవార్ల చిత్రపటాలను అందిస్తున్న ఎఇఒ విద్యాసాగర్‌రెడ్డి

**శ్రీకాళహస్తి,నవంబర్ 1 ప్రభాతవార్త** శ్రీహరి కోట నుంచి ఈనెల 2న ఉపగ్రహ ప్రయోగం జరగనుంది.ఈ నేపథ్యంలో అక్కడి అధికారుల మనోభావాలకు అనుగుణంగా శనివారం శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఛైర్మెన్ నారాయణన్ వారి సిబ్బందితో కలసి ప్రత్యేక పూజలు జరిపించుకున్నారు.ప్రతి సారి ప్రయోగాలకు ముందు ముల్లోకాల్ని ఏలే ముక్కంటీశుని సన్నిధిలో పూజలు జరిపి తమప్రయోగాలను విజయవంతం చేయాలని పూజించే ఆనవాయితి ఉంది,ఈ నేపథ్యంలో శనివారం ఛైర్మెన్ నారాయణన్ రాగా దక్షిణ గోపురం వద్ద ఆలయ మర్యాదలతో ఎఇఒ మోహన్,ఆలయ ఎఇఒ విద్యాసాగర్‌రెడ్డిలు వేదపండితులతో స్వాగతం చెప్పారు. ఆలయంలో స్వామి సన్నిధిలో ఏకాగ్రతతో పూజలు జరుపుకున్న వారికి దక్షిణా మూర్తి ఆలయం వద్ద వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు అందించారు. వారికి ఆలయ ఛైర్మెన్ కొట్టెసాయిప్రసాద్ సభ్యులు వాకచర్ల గుర్రప్పశెట్టి స్వామి అమ్మవార్ల చిత్రపటాలను అందించారు. ఏర్పాట్లను పర్యవేక్షకులు నాగభూషనం ఎపిఆర్ఓలు రవి,శ్రీనివాసులు పర్యవేక్షించారు.

## రవాణా వాహనాల హరిత పన్ను తగ్గింపు

**విజయవాడ.,నవంబరు 1,ప్రభాతవార్తప్రతినిధి:** రవాణా వాహనాల హరిత పన్ను(గ్రీన్ టాక్స్) తగ్గింపునకు సంబంధించి ప్రభుత్వం శుక్రవారం గెజిట్ ప్రచురించింది. వైకాపా ప్రభుత్వం ఈ పన్నును 4 స్లాబ్‌లుగా మార్పు చేసి,వాహన దారులపై భారం వేసింది. 7-10 ఏళ్ళ వాహనాలకు సగం త్రైమాసిక పన్ను (హాఫ్ క్వార్టర్లీ ట్యాక్స్) విలువ,10-12 ఏళ్ళ వాహనాలకు త్రైమాసిక పన్ను విలువ,12 ఏళ్ళు దాటిన వాటికి రెండు త్రైమాసిక పన్నుల విలువ మేర చెల్లించేలా 2022 నుంచి అమలు చేసింది. తర్వాత త్రైమాసిక పన్నులూ పెంచడంతో వాహనదారులపై మరింత భారం పడింది. కొన్ని వాహనాలకు ఏడాదికి గరిష్టంగా రూ.20 వేలు వరకు చెల్లించాల్సి వచ్చింది. దీనిపై లారీల యజమానులు విజ్ఞప్తులు చేయడంతో.. .అధికారంలోకి వచ్చాక పన్ను తగ్గిస్తానని కూటమి నేతలు హామీ ఇచ్చారు. ఆ మేరకు హరిత పన్నును 2 స్లాబులుగా మార్పు చేశారు. 7-12 ఏళ్ళ వాహనాలకు ఏడాదికి రూ.1,500,12 ఏళ్ళు దాటి వాహనాలకు రూ.3 వేలు మాత్రమే హరిత పన్నుగా ఖరారు చేశారు. దీనిని ఈ ఏడాది ఆగస్టు నుంచి అమల్లోకి తీసుకొచ్చారు. ఈ పన్ను తగ్గింపుకు సంబంధించి ఏపీ మోటారు వాహన పన్ను విధానంలో సవరణ బిల్లుకి గత నెలలో జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ఆమోదం లభించింది. దీనికి సంబంధించి గెజిట్ ప్రచురించారు.

## తుఫాను ప్రాంతాల్లో ఉత్తమంగా పనిచేసిన మంత్రి కందుల దుర్గేష్‌కు సిఎం చంద్రబాబు సన్మానం





**విజయవాడ.నవంబరు 1,ప్రభాతవార్తప్రతినిధి:** ..సైక్లోన్ నేపథ్యంలో నిడదవోలు నియోజకవర్గంలో అత్యుత్తమంగా పనిచేసినందుకు మంత్రి కందుల దుర్గేష్‌కు సీఎం చంద్రబాబు నాయుడు సన్మానం, చేసారు. సీఎం క్యాంప్ కార్యాలయంలో మంత్రి దుర్గేష్ ను సైక్లోన్ మొంథా ఫైటర్ గా గౌరవిస్తూ మెమొంటోతో పాటు సన్మాన పత్రం సీఎం చంద్ర బాబు అందజేసారు సమర్థ పాలన వల్లే ఇది సాధ్యమైందని, మొంథా తుఫాన్ ఎదుర్కోవడంలో సహకరించిన ప్రతి ఒక్కరికి మంత్రి కందుల దుర్గేష్ ధన్యవాదాలు తెలిపారు తుఫాను సమయంలో ప్రదర్శించిన అంకితభావం, నాయకత్వం, ప్రజలను సంసిద్ధులను చేయడం, సహాయక చర్యలలో అవిశ్రాంత కృషికి గుర్తింపుగా సహచర మంత్రులతో పాటు మంత్రి కందుల దుర్గేష్ ను సీఎం చంద్రబాబు నాయుడు. అభినందించారు.సమర్థ పాలనలో సమిష్టి కృషి వల్లే మొంథా తుఫాన్ ను దీటుగా ఎదుర్కొని విజయం సాధించామని ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్. అన్నారు.మొంథా తుఫాన్ ఎదుర్కోవడంలో సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలను :మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు

## ఎన్టీఆర్ జిల్లాలో పత్తి, మిర్చి రైతులను ఆదుకోవాలి : రైతుకూలీసంఘం

**విజయావాడ, నవంబర్ 1, ప్రభాతవార్త :** మొంతా తుఫాన్ కారణంగా ఎన్టీఆర్‌జిల్లాలో పత్తి, మిర్చి పంటలకు అపారనష్టం వాటిల్లిందని, పంటల నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఉదారంగా ఆదుకోవాలని జిల్లారైతుకూలీసంఘం నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. తుఫాన్ కారణంగా పంటల నష్టం వివరాలు నమోదు చేసి రైతులకు, కౌలురైతులకు పరిహారం అందించాలని రైతుకూలీసంఘం ఉమ్మడి కృష్ణాజిల్లా అధ్యక్షులు యం.రాంబాబు శనివారం ఓప్రకటనలో కోరారు. నందిగామ నియోజకవర్గంలో శిథిలావస్థకు చేరిన వంతెనలను నిర్మించాలని, రహదారుల మరమత్తులు చేపట్టాలని కోరారు. సిసిఐ ద్వారా పత్తికి క్వింటాలుకు కనీసం రూ.12వేల చొప్పున చెల్లించాలని, తుఫాన్ బాధిత రైతుల రుణాలు రద్దుచేయాలని, విదేశాల నుండి దిగుమతి చేసుకునే పత్తిపై సుంకాలను పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈకార్యక్రమంలో యాదల నాగేశ్వరావు, ఏ.నాగమల్లీశ్వరి, ఆర్.కోట్యానాయక్, పానుగంటి గుర్నాధం, అరిగెల తాతయ్య తదితరులు పాల్గొన్నారు.

# సీమాంధ్ర మీదుగా అరకు, యలహాంక మధ్య ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, నవంబర్ 01, ప్రభాత వార్త:** ఔత్సాహిక పర్యాటకులు, ప్రకృతి ప్రేమికుల సౌకర్యార్థం రైల్వేశాఖ అరకుయలహాంక అరకు మధ్య ప్రత్యేక రైలు సర్వీసులను నడుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ఈనెల 13,23 తేదీలలో అరకు నుండి యలహాంక వెళ్ళే నంబర్ 08551 ఎక్స్ ప్రెస్ అరకు నుండి మధ్యాహ్నం 12:00 గంటలకు బయలుదేరి మరుసటిరోజు ఉదయం 10:15 గంటలకు యలహాంక చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో యలహాంక నుంచి అరకు వెళ్ళే నంబర్ 08552 ఎక్స్ ప్రెస్ యలహాంక నుంచి ఈనెల 14,24 తేదీలలో మధ్యాహ్నం 01:30 గంటలకు యలహాంక నుంచి బయలుదేరి మరుసటి రోజు మధ్యాహ్నం 02:30 గంటలకు అరకు చేరుకుంటుంది.

అలాగే అరకు నుండి యలహాంక వెళ్ళే నంబర్ 08555 మరో సర్వీసు ఈనెల 17,24 తేదీలలో అరకు నుండి మధ్యాహ్నం 12:00 గంటలకు బయలుదేరి మరుసటి రోజు ఉదయం 10:15 గంటలకు యలహాంక చేరుకుంటుంది.తిరుగు ప్రయాణంలో యలహాంక నుంచి అరకు వెళ్ళే నంబర్ 08556 ఎక్స్ ప్రెస్ ఈనెల 18,25 తేదీలలో యలహాంక నుండి మధ్యాహ్నం 02:00 గంటలకు బయలుదేరి మరుసటి రోజు మధ్యాహ్నం 02:30 గంటలకు అరకు చేరుకుంటుంది. మార్గమధ్యంలో ఈరైళ్ళు బుర్రగుహలు, శృంగావరపు కోట,కొత్తవలస, దువ్వాడ, అనకాపల్లి,తుని,సామర్లకోట, రాజమండ్రి, విజయవాడ, గుంటూరు, నంద్యాల,గుత్తి, ధర్మవరం,సత్యసాయి ప్రశాంతి నిలయం స్టేషన్ లలో నిలుస్తాయి.

2-11-TERA PAGE 8.qxd:2-11-TERA PAGE 8.qxd 1/1/02 9:01 AM Page 1



# 14న ప్రేక్షకుల ముందుకు 'స్కూల్ లైఫ్'..

నైనిషా క్రియేషన్స్ బ్యానర్‌పై గంగాభవని నిర్మాతగా పులివెందుల మహేష్ రచన దర్శకత్వంలో బాలల దినోత్సవ సందర్భంగా నవంబర్ 14 వ తేదీన దేశవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానున్న చిత్రం స్కూల్ లైఫ్. పులివెందుల మహేష్ హీరోగా నటించగా తనతో జంటగా సావిత్రి, షన్ను నటించారు. హీరో సుమన్, ఆమని, మురళీధర్ గౌడ్ తదితరులు. ఈ చిత్రంలో కీలకపాత్రను పోషించారు. ధర్మ జిజి ఈ చిత్రానికి సినిమాటోగ్రాఫర్‌గా పని చేయగా నందమూరి హరి, ఎన్టీఆర్(సూపర్ గుడ్ ఫిలిమ్స్) ఈ చిత్రాన్ని ఎడిట్ చేశారు. షేక్ బాజీ ఈ చిత్రానికి సంగీతం అందించగా క్రౌడ్ ఫండింగ్ రూపంలో ఈ చిత్రాన్ని ఆర్థికంగా సమకూర్చారు. విడుదల తేదీ దగ్గర అవుతున్న ఈ సమయంలో దర్శకుడు తన తల్లిదండ్రుల చేతుల మీదగా ఈ చిత్ర ట్రైలర్ లాంచ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా హీరో సుమన్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. స్కూల్ లైఫ్ అనే సినిమా నాకు ఎంతో ప్రత్యేకమైనది. ఇప్పటికే ఎన్నో వందల సినిమాలలో నేను నటించినప్పటికీ ఈ సినిమాలోని పాత్ర నా మనసుకు చాలా దగ్గరగా అనిపించింది. ఒక రైతు పాత్రలో రైతులకు అండగా నిలబడేలా నా పాత్ర ఉండబోతుంది. సినిమా షూటింగ్ సమయంలో నాకు ఒక యాక్సిడెంట్ వల్ల కొన్ని రోజులు షూటింగ్ చేయలేకపోయాను. వేరే ఎవరితో అయినా షూటింగ్ చేసుకునే అవకాశం ఉన్నప్పటికీ మహేష్ ఎక్కడా కాంప్రమైజ్ అవ్వకుండా కేవలం ఆ పాత్రను నేను మాత్రమే చేయాలని పట్టుదలతో నా కోసం వెయిట్ చేసి ఆ పాత్రను నాతో నటించేలా చేశారు. ఆ పాత్ర కోసం నేను పులివెందుల వెళ్లి అక్కడ లొకేషన్స్‌లో షూటింగ్ చేస్తున్నప్పుడు అక్కడ ప్రజలను ఎంతగానో అభిమానించారు. ఈ చిత్రంలో ఆమని




నాకు భార్యగా నటించారు. ఈ చిత్ర టైటిల్ విషయానికి వస్తే స్కూల్ లైఫ్. అందరికీ ఎప్పటికీ గుర్తుండిపోయే జీవితం అది. ఆ వయసులో ప్రేమ చాలా స్వచ్ఛంగా ఉంటుంది. ఈ చిత్రషూటింగ్ సమయంలో ఎన్ని కష్టాలు వచ్చినా మహేష్ వాటిని ఎదుర్కొని ఈ చిత్ర షూటింగును సవ్యంగా పూర్తి చేశారు. అందుకే అతను పబ్లిక్ స్టార్ పులివెందుల మహేష్ అయ్యారు. తల్లిదండ్రుల చేతుల మీదగా ఈ చిత్ర ట్రైలర్ లంచ్ చేయడం అనేది ఎంత గొప్ప విషయం. అలాగే ఈ చిత్రానికి ఇతర కాస్ట్, సాంకేతిక నిపుణులు కూడా ఎంతో అద్భుతంగా సపోర్ట్ చేస్తూ వచ్చారు. ఈ చిత్రం ద్వారా ఎంతో మంది కొత్త ఆర్టిస్టులు సినీ పరిశ్రమకు పరిచయం కాబోతున్నారు. నవంబర్ 14వ తేదీన విడుదల కాబోతున్న ఈ చిత్రాన్ని ప్రేక్షకులు అందరూ ఆశీర్వదించాల్సిందిగా కోరుకుంటున్నాను అన్నారు. దర్శకుడు, హీరో పబ్లిక్ స్టార్ పులివెందుల మహేష్ మాట్లాడుతూ, మా సినిమాను సపోర్ట్ చేస్తూ ఇక్కడికి వచ్చిన మీడియా వాళ్లందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు. మా సినిమాలో కీలకపాత్రలు పోషించి, సినిమాకు ఎంతో సపోర్ట్ చేసిన సుమన్‌కి, ఆమనికి, మురళీధర్‌కి మరొకసారి ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. ఈ సినిమా కోసం నేను ఎన్నో పోగొట్టుకున్నాను. ఒక సామాన్య ఆర్టిస్టుస్థాయి నుండి ఈరోజు సినిమా చేసే వరకు వచ్చాను. సినిమాలు బ్రతకాలి. అందుకే నేను ఈ సినిమాను మీ ముందుకు తీసుకు వస్తున్నాను. చిన్న సినిమాలను సపోర్ట్ చేయండి. భవిష్యత్తులో కొత్తవారి అందరికీ నా బ్యానర్ సపోర్ట్‌గా నిలుస్తుంది. సినిమాలలో హీరో కథ, బడ్జెట్ కాదు. క్రౌడ్ ఫండింగ్ చేసి ఈ సినిమాను పూర్తి చేసాము. ఈరోజు పెద్ద స్థాయిలో ఉన్న వారంతా ఒకప్పుడు కొత్త వారే. మా సినిమా టికెట్ కేవలం వంద రూపాయలు మాత్రమే ఉండబోతుంది. హీరోయిన్ షన్ను మాట్లాడుతూ, మా చిత్ర ట్రైలర్ లాంచ్ సందర్భంగా ఈ కార్యక్రమానికి వచ్చిన అందరికీ ధన్యవాదాలు. మా సినిమాలో అందరూ సపోర్ట్ చేసి నవంబర్ 14వ తేదీన సినిమాలు మొత్తం హిట్టు చేస్తారని మీడియాని అలాగే ప్రేక్షకులను కోరు కుంటున్నాను. ఎంతో కింద నుండి వచ్చి ఈ సినిమాను పూర్తి చేసాము. నాకు ఈ సినిమాలో అవకాశం ఇచ్చిన మహేష్‌కి, ఈ సినిమాలో నటించిన సుమన్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. అలాగే ఈ చిత్రం కోసం పనిచేసిన ఇతర నటీనటులకు, సాంకేత నిపుణులకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. ఈ చిత్రంలో నాది మూడు నిమిషాల ఒకటే డైలాగ్ ఉంటుంది. అందరూ చూసి సపోర్ట్ చేస్తారని అనుకుంటున్నాను అంటూ ముగించారు. హీరోయిన్ సావిత్రి మాట్లాడుతూ, స్కూల్ లైఫ్ చిత్ర ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌కు వచ్చిన వారందరికీ మా ధన్యవాదాలు. నాకు ఈ సినిమాలో అవకాశం ఇచ్చిన మహేష్‌కి ధన్యవాదాలు .14న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. అందరూ చూసి ఆశీర్వదించవలసిందిగా కోరుకుంటున్నాను అన్నారు.

# 'ది గర్ల్ ఫ్రెండ్' ప్రతి ఒక్కరికీ కనెక్ట్ అవుతుంది



నిర్మాతలు : ధీరజ్ మొగిలినేని, విద్య

కొప్పినీడి నేషనల్ క్రష్ రశ్మిక మందన్న, టాలెంటెడ్ హీరో దీక్షిత్ శెట్టి జంటగా నటిస్తున్న సినిమా 'ది గర్ల్ ఫ్రెండ్'. ఈ సినిమాను ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ సమర్పణలో గీతా ఆర్ట్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్ టైన్ మెంట్ బ్యానర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఇంటెన్స్, ఎమోషనల్ లవ్ స్టోరీతో దర్శకుడు రాహుల్ రవీంద్రన్ రూపొందిస్తున్నారు. ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి నిర్మాతలుగా వ్యవహిస్తున్నారు. సరికొత్త ప్రేమ కథగా తెరకెక్కుతున్న ఈ సినిమా ఈ నెల 7న హిందీతో పాటు తెలుగులో ఈ నెల 14న, తమిళ, మలయాళ, కన్నడ భాషల్లో వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రాబోతోంది. ఈ రోజు జరిగిన ఇంటర్వ్యూలో మూవీ హైలైట్స్ తెలిపారు నిర్మాతలు ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి. ధీరజ్ మొగిలినేని మాట్లాడుతూ, లాక్ డౌన్ టైమ్‌లో థియేటర్స్ క్లోజ్ అయ్యాయి. ఆ తర్వాత థియేటర్స్ అన్నీ అందుబాటులోకి వచ్చాయి. ఆ టైమ్ లో స్క్రిప్ట్ డెవలప్ చేసే దశలో ఉన్నాం. థియేటర్స్ అన్నీ ఓపెన్ అయ్యాక ఈ సినిమాను థియేట్రికల్ గా రిలీజ్ చేయాలని అనుకున్నాం. మేము ఈ ప్రాజెక్ట్ టేకోవర్ చేసినప్పటి నుంచి థియేట్రికల్ గానే వెళ్లేందుకు ప్లాన్ చేశాం. ప్రొడ్యూసర్‌గా కమర్షియల్‌గా మూవీ ఉండాలని కోరుకుంటాం. కానీ మేము రిస్క్ చేసినా ఫర్వాలేదు అనేంత బాగా ఈ స్టోరీ నచ్చింది. విద్యతో మంచి బాండింగ్ ఉంది. ప్రొడక్షన్ వైజ్ డెసిషన్స్ తీసుకోవడంలో ఎలాంటి ఇబ్బంది రాలేదు. మనం లవ్ స్టోరీస్‌ను ఎవరో ఒకరి పాయింట్ ఆఫ్ వ్యూలో చెప్పాలి. ఈ కథ హీరోయిన్ కోణంలో ఉంటుంది. అలాంటప్పుడు స్టార్స్‌ను ఈ మూవీకి హీరోగా తీసుకోలేం. పర్ ఫార్మర్స్ నే తీసుకోవాలి. దీక్షిత్ మంచి పర్ ఫార్మర్. రశ్మిక లాగే తన క్యారెక్టర్ లో ఆకట్టుకునేలా నటించాడు. ఈ ఏజ్ గ్రూప్ లో నాకు తెలిసిన వాళ్లలో దీక్షిత్ ఈ మూవీకి పర్ఫెక్ట్ అనిపించింది. సినిమా చూశాక మీకూ అదే ఫీల్ కలుగుతుంది. 'ది గర్ల్ ఫ్రెండ్' సినిమాను మేమే సొంతంగా డిస్ట్రిబ్యూట్ చేస్తున్నాం. థియేట్రికల్‌గా ఈ మూవీ బాగా వర్కవుట్ అవుతుందని నమ్ముతున్నాం. దీక్షిత్‌ను తీసుకోవడం వల్ల కన్నడ మార్కెట్ కు ఉపయోగపడుతుందని అనుకోలేదు, ఆ క్యారెక్టర్ కు ఆయన కరెక్ట్‌గా సెట్ అవుతాడనే తీసుకున్నాం. అయితే రశ్మిక, దీక్షిత్ ఉండటం వల్ల కన్నడలో అడ్వాంటేజ్ అవుతుంది. తెలుగులో వస్తున్న పెద్ద సినిమాలను కన్నడ వెర్షన్ లో రిలీజ్ చేస్తున్నారు. చిన్న సినిమాలూ ఇలా ట్రై చేస్తున్నా కొన్నిసార్లు టైమ్ సరిపోక కన్నడ వెర్షన్ లో రిలీజ్ చేయడం లేదు. "ది గర్ల్ ఫ్రెండ్' సినిమాను ఈ నెల 7న హిందీ, తెలుగులో రిలీజ్ చేస్తున్నాం. సో హ్యాపీగా టెన్షన్ లేకుండా ఉన్నాం.

# మాహాతేజ క్రియేషన్స్ జి.ఓ.ఎ.టి షూటింగ్ పూర్తి



జైశ్నవ్ ప్రొడక్షన్, మాహాతేజ క్రియేషన్స్ లో అద్భుతం, టేనంట్ వంటి అద్భుతమైన చిత్రాలని నిర్మించిన మొగుళ్ళ చంద్రశేఖర్ నిర్మాణం లో... క్రికెట్ నేపథ్యం లోనే కామెడీ ప్రధాన అంశంగా సుడిగాలిసుధీర్, దివ్యభారతి ప్రధాన పాత్రధారులుగా జి.ఓ.ఎ.టి మూవీ షూటింగ్ పూర్తి చేశారు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు చివరి దశకి చేరుకున్నాయి. సినిమా చాలా అద్భుతంగా వచ్చిందని, తను నిర్మించిన సినిమాలలో మంచి చిత్రంగా ఈ సినిమా నిలుస్తుందని నిర్మాత మొగుళ్ళ చంద్రశేఖర్ తెలియజేశారు. త్వరలోనే టీజర్, పాటలు అన్నీ అప్డేట్స్ తో.. ముందుకు రాబోతున్నారు. నటీనటులు: సుడిగాలి సుధీర్, దివ్యభారతి, మొట్ట రాజేంద్రన్, సర్వదమన్‌బెనర్జీ, నితిన్‌ప్రసన్న, పృథ్వి, అడుకులం నరైన్, ఆనంద రామ రాజు, పమ్మి సాయి, చమ్మక్ చంద్ర, నవీన్ నేని బ్యానర్: జైశ్నవ్ ప్రొడక్షన్, మాహాతేజ క్రియేషన్స్ నిర్మాత: మొగుళ్ళ చంద్రశేఖర్ పీఆర్వో: తేజస్వి సజ్జా.

# 'సందిగ్ధం' విజయం సాధించాలని కోరుకుంటున్నా

## టీజర్ లాంచ్ ఈవెంట్‌లో నటుడు, నిర్మాత అశోక్ కుమార్..

సస్పెన్స్, క్రైమ్, థ్రిల్లర్ జానర్‌లో తీర్థ క్రియేషన్స్ బ్యానర్ మీద సంధ్య తిరువీధుల నిర్మాతగా పార్ధ సారథి కొమ్మోజు తెరకెక్కించిన చిత్రం 'సందిగ్ధం' ఈ చిత్రంలో నిహాల్, ప్రియా దేశ్ పాగ్, అర్జున్ దేవ్, కాజల్ తివారి, జీవ కోచెర్ల, నవీన్ రాజ్, చిట్టిబాబు, ఆనంద్ భారతి, రైజింగ్ రాజు, అప్పారావు, నాగి వంటి వారు ముఖ్య పాత్రలను పోషించారు. ఈ క్రమంలో 'సందిగ్ధం' టీజర్‌ను నటుడు, నిర్మాత అశోక్ కుమార్ శుక్రవారం నాడు రిలీజ్ చేశారు. 'సందిగ్ధం' టీజర్ గమనిస్తే.. ఓ ఊరు, అందులో జరిగే వింత ఘటనలు, ప్రేమ కథ ఉన్నట్టుగా కనిపిస్తోంది. ఇక ఇందులో చూపించిన విజువల్స్, యాక్షన్ సీక్వెన్స్ ఎంతో సహజంగా కనిపిస్తున్నాయి. సస్పెన్స్, క్రైమ్, థ్రిల్లర్ జానర్‌కి సరిపోయే మంచి ఆర్ఆర్ కూడా ఉంది. టీజర్‌తో సినిమా మీద మంచి బజ్‌ను అయితే క్రియేట్ చేశారు. టీజర్ లాంఛ్ అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో, నటుడు, నిర్మాత అశోక్ కుమార్ మాట్లాడుతూ, ప్రస్తుతం ఓ సినిమా సక్సెస్ అవ్వడం చాలా కష్టంగా మారింది. కాస్ట్ ఆఫ్ ప్రొడక్షన్ చాలా పెరిగింది. పది, పదిహేను కోట్లు లేకపోతే సినిమా తీయలేకపోతోన్నారు. కరోనా తరువాత పరిస్థితులు మారిపోయాయి. మూవీకి మంచి టాక్ వస్తే జనాలు థియేటర్లకు వస్తున్నారు. జనాలకి రీచ్ అయ్యేలా సినిమాని ప్రమోట్ చేయాలి. సందిగ్ధంటీజర్ చాలా గ్రిప్పింగ్‌గా ఉంది. ఎలాంటి అంచనాలు లేకుండా వచ్చే చిన్న చిత్రాలు కూడా పెద్ద విజయాన్ని సాధిస్తున్నాయి. భార్యభర్తలైన సంధ్య, పార్ధు కష్టపడి తీసిన ఈ చిత్రం విజయం సాధించాలని కోరుకుంటున్నాను. దర్శక, నిర్మాతలు పడిన కష్టానికి తగిన ప్రతిఫలం రావాలి. చిత్రయూనిట్‌కు ఆల్ ది బెస్ట్ అని అన్నారు. హీరో నిహాల్ మాట్లాడుతూ, పార్ధ సారథి గారు చెప్పిన కథ నాకెంతో నచ్చింది. ఆయన వల్లే నేను ఈ మూవీలోకి వచ్చాను. పార్ధు గారు, సంధ్య ఈ మూవీ కోసం చాలా కష్టపడ్డారు. ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా ఈ సినిమాను నిర్మించారు. 'సందిగ్ధం'మూవీని అందరూ ఆదరించాలని కోరుకుంటున్నాను అని అన్నారు. హీరో అర్జున్ దేవ్ మాట్లాడుతూ, పార్ధు, సంధ్య సందిగ్ధంమూవీ కోసం చాలా కష్టపడ్డారు. మా కోసం వచ్చిన అశోక్ కుమార్‌కి థాంక్స్. సినిమాను చూసి అందరూ సపోర్ట్ చేయాలని



అన్నారు. దర్శకుడు పార్ధ సారథి మాట్లాడుతూ, 'సందిగ్ధం' విషయంలో ప్రతీ ఒక్క ఆర్టిస్ట్, టెక్నీషియన్ నాకు ఎంతో సపోర్ట్ చేశారు. ఈ మూవీ చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉంటుంది. ఇలాంటి కథ ఇంత వరకు రాలేదని చెప్పొచ్చు. ఆద్యంతం ఆకట్టుకునేలా ఈ సినిమా ఉంటుంది. ఈ ప్రయాణంలో నాకు వెన్నంటే ఉండి నా భార్య సంధ్య తోడుగా నిలిచారు. నన్ను దర్శకుడిగా చేయాలని ఎంతో కష్టపడి ఈ సినిమాను నిర్మించారు. ఈ చిత్రాన్ని అందరూ చూసి ఆదరిస్తారని ఆశిస్తున్నాను. కొత్త వాళ్లను మీడియా సపోర్ట్ చేసి ముందుకు తీసుకువెళ్లాలని కోరుకుంటున్నాను అని అన్నారు. ప్రియా దేశ్ పాగ్ మాట్లాడుతూ, సందిగ్ధంలో అవకాశం ఇచ్చిన దర్శక, నిర్మాతలకు థాంక్స్. ఈ ప్రయాణంలో నాకు సహకరించిన ప్రతీ ఒక్కరికీ ధన్యవాదాలు. టీజర్ అందరికీ నచ్చిందని ఆశిస్తున్నాను. ఈ చిత్రం మంచి విజయాన్ని సాధించాలని కోరుకుంటున్నాను అని అన్నారు. సంగీత దర్శకుడు గౌతమ్ మాట్లాడుతూ, పార్ధు నాకు చాలా ఏళ్ల నుంచి తెలుసు. పట్టుదలతో సొంత బ్యానర్‌లో ఈ మూవీని రూపొందించారు. ఈ చిత్రం సక్సెస్ అవ్వాలని కోరుకుంటున్నాను అని అన్నారు. నటుడు నవీన్ రాజు మాట్లాడుతూ, నాకు పార్ధుతో చాలా ఏళ్ల నుంచి అనుబంధం ఉంది. పార్ధు ఫ్యామిలీ ఎంతో కష్టపడి ఈ మూవీని నిర్మించింది. వారి కష్టానికి తగ్గ ప్రతిఫలం రావాలి. 'సందిగ్ధం' పెద్ద విజయం సాధించాలని కోరుకుంటున్నాను అని అన్నారు. నరసింహా రాజు మాట్లాడుతూ, ఇండస్ట్రీలోకి కొత్తవాళ్లు రావాలని అందరూ కోరుకుంటారు. మా చెల్లి నిర్మాతగా, మా బావ దర్శకుడిగా ఈ 'సందిగ్ధం' మూవీ వచ్చింది. ఈ చిత్రం కచ్చితంగా విజయం సాధిస్తుంది. దర్శక, నిర్మాతలకు మంచి పేరు రావాలని కోరుకుంటున్నాను అని అన్నారు.

# 12ఎ రైల్వే కాలనీ నుంచి కన్నోదిలి కలనోదిలి సాంగ్ రిలీజ్



అల్లరి నరేష్ అప్ కమింగ్ థ్రిల్లర్ 12ఎ రైల్వే కాలనీ నవంబర్ 21న థియేటర్లలో విడుదల కానుంది. నూతన దర్శకుడు నాని కాసరగడ్డ దర్శకత్వంలో, శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్ బ్యానర్‌పై శ్రీనివాసా చిట్టూరి నిర్మించారు. పవన్‌కుమార్ సమర్పణలో పోలిమేర సిరీస్‌తో పాపులరైన డాక్టర్ అనిల్ విశ్వనాథ్ షోరన్నర్‌గా పనిచేస్తున్నారు. ఆయన ఈ చిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే, డైలాగ్స్ రాశారు. మ్యూజిక్ ప్రమోషన్‌లను ప్రారంభించడానికి మేకర్స్ ఫస్ట్ సింగిల్ కన్నోదిలి కలనోదిలిని విడుదల చేశారు. భీమ్స్ సిసిరోలియో స్వరపరిచిన ఈ ట్రాక్ లవ్ ఫీలింగ్‌ని అందంగా హైలైట్ చేస్తుంది. భీమ్స్ సాఫ్ట్ కంపోజింగ్ ఇన్స్టంట్ హిట్ అయ్యింది. వాషమ్ అబ్దుల్ వహాబ్ వోకల్స్ ఈ పాట అదనపు ఆకర్షణ తీసుకొచ్చింది. ఆయన వాయిస్ మ్యాజిక్‌లా వుంది. దేవ్ పవార్ సాహిత్యం అద్భుతంగా వుంది. అల్లరినరేష్, డాక్టర్ కామాక్షి భాస్కర్ల మధ్య కెమిస్ట్రీ లవ్లీగా వుంది. విజువల్స్ చాలా ప్లజెంట్‌గా వున్నాయి. ఇప్పటికే విడుదలైన టీజర్‌లు సినిమాపై అంచనాలు పెంచాయి. 12ఎ రైల్వే కాలనీని ఎమోషన్స్, ప్రేమ, థ్రిల్ ఎలిమెంట్స్‌తో మంచి సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ఇవ్వనుంది. సాయికుమార్, వైవాహర్ష, గెటప్ శ్రీను, సద్దాం, జీవన్‌కుమార్, గగన్‌విహారి, అనిష్‌కురువిల్లా, మధుమణి కీలక పాత్రలు పోషించారు. కుశేందర్ రమేష్ రెడ్డి సినిమాటోగ్రఫీని నిర్వహిస్తుండగా, ఎ.దర్శకుడు నాని కాసరగడ్డ స్వయంగా ఎడిటర్‌గా చేస్తున్నారు.

## శ్రీకాంత్ తనయుడు

# రోషన్ హీరోగా 'చాంపియన్' చిత్రం

యంగ్ హీరో రోషన్ పీరియాడిక్ స్పోర్ట్స్ డ్రామా 'ఛాంపియన్'తో అలరించబోతున్నారు. జాతీయ అవార్డు గ్రహీత ప్రదీప్ అద్వైతం దర్శకత్వం వహిస్తున్నారు. జీ స్టూడియోస్ సమర్పణలో స్వప్న సినిమాస్, ఆనంది ఆర్ట్ క్రియేషన్స్, కాన్సెప్ట్ ఫిల్మ్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. కథల ఎంపికలో, ప్రతిసారీ బ్లాక్‌బస్టర్‌లను అందించడంలో స్వప్న సినిమాస్ వెరీ స్పెషల్. ఇప్పటికే విడుదలైన రోషన్, అనస్వర రాజన్ ఫస్ట్ లుక్ పోస్టర్స్, గ్లింప్స్ మంచి హైప్ క్రియేట్ చేశాయి. ఇప్పుడు టీజర్ రిలీజ్ చేశారు మేకర్స్.

స్వాతంత్ర్యానికి ముందు హైదరాబాద్లో నివసించే ఆర్మీ మాన్, ఫుట్‌బాలర్ మైఖేల్ సీ. విలియమ్స్. మైదానంలో ప్రత్యర్థులను సవాలు చేస్తూ తన ప్రతిభను ప్రదర్శించే ఈ యంగ్‌మ్యాన్‌కి ఇంగ్లండ్‌లో రాణి ఎలిజబెత్‌ను కలుసుకునే అవకాశం దక్కుతుంది. దేశం కోసం ఆడే అవకాశమొచ్చినా, అతని మనసు మాత్రం తన ప్రేయసి వద్దే ఉంటుంది. కానీ జీవితం అతనికి మరిన్ని సవాళ్లు, భావోద్వేగాలు, యుద్ధం, ప్రేమ.. అన్నీ ఒకేసారి ఎదురుచూపిస్తుంది. ఫుట్‌బాలర్‌గా రోషన్ పూర్తిగా కొత్త లుక్‌లో కనిపించాడు. హైదరాబాదీ యాసలో హిందీ మిక్స్ చేసిన అతని డైలాగ్ డెలివరీ చాలా న్యాచురల్‌గా, క్యారెక్టర్‌కి తగినట్టుగా ఉంది. యాక్షన్ సన్నివేశాల్లో ఎనర్జీ, రొమాంటిక్ సీన్స్‌లో ఫినెస్, ఆత్మవిశ్వాసంతో కూడిన అటిట్యూడ్‌తో రోషన్ ఆకట్టుకున్నాడు. అనస్వర రాజన్ అందంగా కనిపించింది.



ఉంది. దర్శకుడు ప్రదీప్ అద్వైతం స్పోర్ట్స్, డ్రామా, యాక్షన్, రొమాన్స్, వార్ అన్నీ ఎలిమెంట్స్ లో అద్భుతమైన నారేషన్‌తో ఆకట్టుకున్నాడు. ప్రొడక్షన్ వాల్యూస్ అద్భుతంగా ఉన్నాయి. ప్రొడక్షన్ డిజైనర్ తోట తరణి ప్రీఇండిపెండెన్స్ కాలాన్ని అద్భుతంగా రీక్రియేట్ చేశారు. సినిమాటోగ్రాఫర్ ఆర్. మధీ వండర్ ఫుల్ విజువల్ క్యాప్చర్ చేశారు. మిక్కీ జె. మేయర్ మ్యూజిక్ టెన్షన్, ఎమోషన్ రెండింటినీ అద్భుతంగా బ్లెండ్ చేశారు. ఎడిటర్ కోటగిరి వెంకటేశ్వరరావు కట్టింగ్ ఎడ్జ్ ఎడిటింగ్‌తో పేస్‌ను మెయింటైన్ చేశారు. ఛాంపియన్ టీజర్ హిస్టరీ, స్పోర్ట్స్ డ్రామా, లవ్ స్టోరీ, అద్భుతమైన కంటెంట్‌తో సినిమాపై అంచనాలు పెంచింది. ఈ చిత్రం డిసెంబర్ 25న క్రిస్మస్‌కు విడుదల కానుంది.



## ప్రభాస్ చేతుల మీదుగా

# 'శంబాల'ట్రైలర్ విడుదల..

వెర్సటైల్ హీరో ఆది సాయి కుమార్ నటించిన మిస్టికల్ థ్రిల్లర్ 'శంబాల: ఎ మిస్టికల్ వరల్డ్ ప్రస్తుతం అందరిలోనూ బజ్‌ను క్రియేట్ చేస్తూ ట్రెండ్ అవుతోంది. మరింత హైప్‌ను పెంచేలా రెబల్ స్టార్ ప్రభాస్ ఈ చిత్రం ట్రైలర్‌ను ఆవిష్కరించి, బృందానికి తన శుభాకాంక్షలు తెలిపారు. ఈ ట్రైలర్‌ను చూస్తే ఆడియెన్స్‌కి ఓ అద్భుతమైన సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్‌ను అందించబోతోన్నట్టుగా కనిపిస్తోంది. కొన్ని వేల సంవత్సరాల క్రితం పరమశివుడికి, అసురుడికి మధ్య జరిగిన ఓ భీకర యుద్ధం.. ఈ కథకి మూలం అంటూ సాయి కుమార్ గంభీరమైన వాయిస్ ఓవర్‌తో ట్రైలర్ ఆరంభంమైనప్పుడు దుష్ట శక్తులు జంతువుల్ని సైతం ఆవహిస్తాయివాళ్లేమో చీమ కుట్టినా శివుడి ఆజ్ఞ అని నమ్ముతారు.. విక్రమ్ ఏమో చావులో సైతం సైన్స్ ఉందనే రకం మీరు చెబుతున్న శాస్త్రం మితం.. మీరు తెలుసుకోవాల్సిన మా శాస్త్రం అనంతం అనే డైలాగ్స్, ట్రైలర్‌లోని విజువల్స్, బీజీఎం, యాక్షన్ సీక్వెన్స్ చూస్తుంటే సరైన పాన్ ఇండియా కంటెంట్‌లా కనిపిస్తోంది.

ఆది సాయి కుమార్ యాక్షన్, అప్పియరెన్స్ మరింత పవర్ ఫుల్‌గా కనిపిస్తున్నాయి. యుగంధర్ ముని మేకింగ్, ప్రవీణ్ కె బంగారి విజువల్స్, శ్రీ చరణ్ పాకాల హాంటింగ్ బీజీఎం నెవ్వర్ బిఫోర్ అనేలా ఉన్నాయి. ఇక నిర్మాతలు రాజశేఖర్ అన్న భిమోజు, మహీధర్ రెడ్డి ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా ఈ మూవీని భారీ ఎత్తున నిర్మించారని ట్రైలర్ చూస్తేనే తెలుస్తోంది.

# 'పెద్ది' నుంచి జాన్వీ ఫస్ట్ లుక్..



పక్కా మాస్ క్యారెక్టర్ ఇక నేడు రిలీజ్ చేసిన పోస్టర్‌లో, ముఖ్యంగా ఓపెన్ టాప్ జీపుపై నిలబడి, జనం మధ్యలో అభ్నివాదం చేస్తున్న లుక్ అదిరిపోయింది. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, 'ఉప్పెన'ఫేమ్ బుచ్చిబాబు సానా కాంబినేషన్‌లో వస్తున్న 'పెద్ది' సినిమాపై అంచనాలు హై లెవెల్ లో ఉన్నాయి. ఇప్పటికే చరణ్ మేకోవర్, సినిమా బ్యాక్‌డ్రాప్ గురించి రకరకాల వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ఇప్పుడు, ఆ అంచనాలను నెక్స్ట్ లెవల్‌కు తీసుకెళ్తూ, మేకర్స్ ఈ సినిమా నుంచి హీరోయిన్ జాన్వీ కపూర్ ఫస్ట్ లుక్‌ను రిలీజ్ చేశారు. ఈ ఒక్క పోస్టర్‌తో జాన్వీ తన ఇమేజ్‌ను పూర్తిగా మార్చేసేలా కనిపిస్తోంది. జాన్వీకపూర్ అనగానే మనకు గుర్తొచ్చేది బాలీవుడ్ గ్లామర్, ఫ్యాషన్ ఐకాన్. కానీ ఎద్దిఖి కోసం ఆమె చేసిన మేకోవర్ చూసి అందరూ షాక్ అవుతున్నారు. ఇది సింపుల్ డీ గ్లామ్ రోల్ కాదు, పక్కా మాస్ క్యారెక్టర్. శ్రీదేవి కూతురిగా ఖిఅతిలోక సుందరిఖి ఇమేజ్ ఉన్న జాన్వీ, ఇప్పుడు ఖిఅచ్చియమ్మఖిగా పూర్తి మాస్ అవతార్‌లో కనిపించబోతోంది. ఇది ఆమె కెరీర్‌లోనే బిగ్గెస్ట్ ట్రాన్స్‌ఫర్మేషన్. ఇక నేడు రిలీజ్ చేసిన పోస్టర్ లో, ముఖ్యంగా ఓపెన్ టాప్ జీపుపై నిలబడి, జనం మధ్యలో అభివాదం చేస్తున్న లుక్ అదిరిపోయింది. ఆ కట్టుబొట్టు, ఆ సన్ గ్లాసెస్, ఆ బాడీ లాంగ్వేజ్ చూస్తుంటే, ఇది కేవలం హీరో పక్కన పాటలు పాడుకునే హీరోయిన్ పాత్ర కాదని, కథలో చాలా పవర్ ఉన్న రోల్ అని అర్థమవుతోంది. అందుకే మేకర్స్ ఆమె క్యారెక్టర్‌ను "ఫియర్స్ అండ్ ఫియర్‌లెస్"అని పిలుస్తున్నారు. డైరెక్టర్ బుచ్చిబాబు సానా తన గురువు సుకుమార్ స్టైల్‌లోనే, హీరోయిన్ పాత్రలను చాలా బలంగా డిజైన్ చేసినట్లున్నాడు. 'ఉప్పెన'లో 'బేబమ్మ' పాత్రకు ఎంత ఇంపార్టెన్స్ ఇచ్చాడో, ఇప్పుడు 'అచ్చియమ్మ' పాత్రను కూడా అంతే పవర్‌ఫుల్‌గా మలిచాడని ఈ లుక్ ప్రూవ్ చేస్తోంది.

# నేడే బిగ్ ఫైట్

## దక్షిణాఫ్రికా, భారత్ మధ్య హోరాహోరీ






**న్యూఢిల్లీ:** మహిళల వన్డే ప్రపంచ కప్-2025 ఫైనల్లో టీమిండియాకు దక్షిణాఫ్రికాకు మధ్య తుది పోరు జరగనుంది. ఈ నెల 2వ తేదీన జరిగే ఈ ఫైనల్ పోరులో ట్రోఫీ దక్కించుకుని టీమిండియా చరిత్ర సృష్టిస్తుందని యావత్ భారత్ ఉత్కంఠతతో ఎదురు చూస్తోంది. ఇదే సమయంలో లారా వాల్వార్ట్, కాప్ వంటి సఫారీ స్టార్‌లను నిలువరించడమే భారత్ ముందున్న అతి పెద్ద సవాల్.

అయితే భారత్‌తో తలపడనున్న సఫారీ సేన కూడా ఇప్పటి వరకు ఐసీసీ వన్డే ప్రపంచ కప్‌ను ఒక్కసారి కూడా అందుకోలేదు. సౌతాఫ్రికా జట్టు ప్రధాన బలం కెప్టెన్ లారా వాల్వార్ట్. ఈ వన్డే ప్రపంచ కప్‌లో అత్యధిక పరుగులు చేసిన జాబితాలో అగ్రస్థానం ఆమెదే. సెమీస్‌లో ఇంగ్లండ్‌పై ఏకంగా 169 పరుగుల భారీ ఇన్నింగ్స్ ఆడింది. మొత్తంగా 8 మ్యాచ్‌లు ఆడిన లారా 470 పరుగులు చేసింది. ఆమెను కట్టడి చేయగలిగితే మిగతా వారిని అడ్డుకోవడం సులువు అవుతుంది. అలాగే ఆ జట్టు ప్రధాన పేసర్ కాప్ చురకత్తుల్లాంటి బంతులను సంధిస్తూ ప్రత్యర్థులకు చుక్కలు చూపిస్తుంది. అత్యంత బలమైన ఇంగ్లండ్ బ్యాటింగ్ లైనప్ కకావికలం చేయడంలో కాప్‌దే కీలక పాత్ర. ఆమెతో పాటు ఖాకా కూడా చాలా డేంజర్. వీరిద్దరితో టీమిండియా కాస్త చూసుకుని జాగ్రత్తగా ఆడాల్సిందే. నదిన డి క్లార్క్, ట్రైయన్ కూడా డేంజరేస్ బ్యాటర్లే. అందుకే రేణుకా ఠాకూర్, క్రాంతి గౌడ్ టాప్ ఆర్డర్ పని పడితే, స్పిన్నర్లు శ్రీ చరణి, దీప్తి శర్మ, రాధ యాదవ్ మిగతా బ్యాటర్లను ఔట్ చేసే పనిలో ఉండాలి. స్మృతి మంధాన, జెమీమా, హర్మన్, రిచా, దీప్తి శర్మ టీమిండియా బ్యాటింగ్ లైనప్, షెఫాలీ వర్మ దూకుడు అద్భుతం.

కాప్, ఖాకా బౌలింగ్‌ను స్మృతితో కలిసి షెఫాలీ ఎలా ఎదుర్కొంటునేదే ప్రశ్న. ఆఖర్లో రిచా ఘోష్ మెరిస్తే తిరుగుండదు. సఫారీల బౌలింగ్ ఎటాక్‌ను భారత బ్యాటర్లు పంచుకుంటే ఎలాంటి ఇబ్బంది లేకుండా విజయం సాధించొచ్చు.



### ఇంగ్లండ్‌పై 3-0తో వన్డే సిరీస్

## కివీస్ క్లీన్ స్వీప్

**న్యూఢిల్లీ:** వన్డేలో ఇంగ్లండ్‌కు ఘోర పరాభవం ఎదురైంది. న్యూజిలాండ్ చేతిలో చిత్తయింది. ఇంగ్లండ్‌తో జరిగిన మూడో వన్డేలో 2 వికెట్లు తేడాతో న్యూజిలాండ్ విజయం సాధించింది. దీంతో మూడు వన్డేల సిరీస్‌ను 3-0తో కివీస్ క్లీన్ స్వీప్ చేసింది. వెల్లింగ్టన్ వేదికగా శనివారం జరిగిన చివరి వన్డేలో తొలుత బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ 40.2 ఓవర్లలో కేవలం 222 పరుగులకే ఆలౌట్ అయింది. ఇంగ్లిష్ జట్టు టాపార్డర్ విఫలమైనప్పటికీ ఆల్‌రౌండర్ జెమీ ఓవర్టన్ అద్భుత ప్రదర్శన కనపరిచాడు. అతడు 62 బంతుల్లో 10 ఫోర్లు, 2 సిక్స్‌లతో 68 పరుగులు చేశాడు. అతడితో పాటు, జోస్ బట్లర్ (38), బ్రైడన్ కార్స్ (36) ఫర్వాలేదనిపించారు. న్యూజిలాండ్ బౌలర్లలో బ్లెయిర్ టిక్నర్ 4 వికెట్లు, జాకబ్ డఫీ 3, జకారీ ఫౌల్క్స్ 2 వికెట్లు పడగొట్టారు. అనంతరం స్వల్ప లక్ష్య ఛేదనలో న్యూజిలాండ్ కూడా కాస్త తడబడింది. ఓపెనర్లు రచిన్ రవీంద్ర (46), డెవాన్ కాన్వే (34) తొలి వికెట్‌కు 78 పరుగులు జోడించారు. దీంతో బ్లాక్ క్యాప్స్ ఈజీగా గెలుస్తుందని అంతా భావించారు. కానీ న్యూజిలాండ్ వరుస క్రమంలో వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. కివీస్ 118 పరుగుల వ్యవధిలో 8 వికెట్లు కోల్పోయింది. అయితే టెయిలెండర్లు జాకరీ ఫోల్క్స్ (14 నాటౌట్), బ్లెయిర్ టిక్నర్ (18 నాటౌట్) ఆచితూచి ఆడుతూ జట్టును విజయతీరాలకు చేర్చారు. ఫలితంగా ఈ లక్ష్యాన్ని న్యూజిలాండ్ 44.4 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి ఛేదించింది.

### ఆసీస్‌తో మూడో టి20..

## సిరీస్ రేస్‌కై ఇద్దరిపై వేటు

### నేటి మ్యాచ్ టీమిండియాకు కీలకం



**న్యూఢిల్లీ:** ఆస్ట్రేలియాతో ఐదు టీ20ల సిరీస్‌లోనూ వెనుకంజలో నిలిచిన టీమిండియా మరో ఆసక్తికరపోరుకు సిద్ధమైంది. హోబర్ట్ వేదికగా ఈ నెల 2న జరిగే మూడో టీ20లో ఆతిథ్య ఆసీస్‌తో టీమిండియా అమీతుమీ తేల్చుకోనుండటంతో ఇది కీలకమైంది. ఇరు జట్ల మధ్య తొలి టీ20 వర్షార్పణం కాగా, రెండో టీ20లో ఆసీస్ 4 వికెట్ల తేడాతో భారత్‌ను చిత్తు చేసింది. చెత్త బ్యాటింగ్‌తో భారత్ 125 పరుగులే చేయగా, ఆసీస్ మరో 40 బంతులు మిగిలి ఉండగానే ఛేదించింది. పరిస్థితులు అంచనా వేయకుండా దూకుడుగా ఆడటం టీమిండియాకు నష్టం చేసింది. పవర్ ప్లేలోనే నాలుగు వికెట్లు కోల్పోవడంతో కోలుకోలేకపోయింది. దీంతో ఐదు టీ20ల సిరీస్‌లో 1-0తో ఆధిక్యంలోకి దూసు కెళ్లింది. ఈ క్రమంలోనే మూడో టీ20లో విజయం సాధించి సిరీస్ రేసులో నిలవాలనే పట్టుదలతో టీమిండియా ఉంది. దీంతో ఈ సారి కాంబినేషన్‌లో మార్పులు జరుగుతున్నాయి. ముఖ్యంగా టాప్ బౌలర్ అర్ష్‌దీప్ సింగ్‌ను కాదని హర్షిత్ రాణాను తొలి 2టీ20లు ఆడించారు. బ్యాటింగ్ డెప్త్ కోసం రాణాను బరిలోకి దించితే బ్యాట్‌తో రాణించినా బౌలింగ్‌లో తేలిపోయి కరెక్ట్ రిజల్ట్ రాలేదు. ఈసారి అతడిని తప్పించి ఆ స్థానంలో స్పిన్ ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్‌ను ఆడించే ఛాన్స్ ఉంది. అలాగే రెండో టీ20లో ధారళంగా పరుగులిచ్చిన కుల్దీప్ యాదవ్‌ను తప్పించి అర్ష్‌దీప్ సింగ్‌ను ఆడించవచ్చు. పిచ్‌లు పేస్, బౌన్స్‌కు అనుకూలంగా ఉండటంతో ఇద్దరు స్పెషలిస్ట్ స్పిన్నర్లు అవసరం లేదనేది ఉంది. ఇక మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి సత్తా చాటుతుండటంతో కుల్దీప్‌ను బెంచ్‌కు పరిమితం చేయనుంది. ఒకవేళ కుల్దీప్‌ను కంటిన్యూ చేస్తే రాణా స్థానంలో అర్ష్‌దీప్ బరిలోకి దిగుతాడు. ఇక బ్యాటింగ్‌లో విఫలమైనా పెద్దగా మార్పులు చేసే అవకాశం లేదు. ఓపెనర్లుగా శుభ్‌మన్ గిల్, అభిషేక్ శర్మ బరిలోకి దిగనున్నారు. రెండో టీ20లో బ్యాటర్లంతా విఫలమైన వేళ అభిషేక్ ఒంటరి పోరాటం చేశాడు. శుభ్‌మన్ కూడా చెలరేగాల్సి ఉంది. ఈ ఇద్దరూ పవర్ ప్లే పూర్తయ్యే వరకు క్రీజులో ఉంటే భారత్‌కు తిరుగుండదు. మూడో స్థానంలో బరిలోకి దిగిన సంజూ శాంసన్, తొలి టీ20లో చెలరేగి, రెండో టీ20లో మాత్రం రాణించలేని సూర్యకుమార్ సత్తా చాటాల్సి ఉంది. తిలక్ వర్మ, శివమ్ దూబే, అక్షర్ పటేల్ చెలరేగాల్సి ఉంది. స్పెషలిస్ట్ పేసర్‌గా బుమ్రాకు అర్ష్‌దీప్ అండగా నిలవనున్నాడు.



### పారిస్ మాస్టర్స్..

## టైటిల్ పోరుకు సిన్నర్

**న్యూఢిల్లీ:** పారిస్ మాస్టర్స్-2025లో జానిక్ సిన్నర్ దూసుకుపోతున్నాడు. ఇటాలియన్ ఆటగాడు జానిక్ సిన్నర్ 6-3, 6-3 తేడాతో తన ఐదవ సీడ్ ప్రత్యర్థి బెన్ షెల్టన్‌పై విజయం సాధించాడు. తదుపరి అలెగ్జాండర్ జ్వెరెవ్‌తో తలపడనున్నాడు. పారిస్ మాస్టర్స్‌లో భాగంగా శనివారం జరిగిన సెమీఫైనల్లో రెండు మ్యాచ్ పాయింట్లను కాపాడుకుని డేనియల్ మెద్వెదేవ్‌ను 2-6, 6-3, 7-6 (5) తేడాతో ఓడించాడు. అంతకు ముందు జరిగిన పారిస్ మాస్టర్స్ క్వార్టర్ ఫైనల్స్‌లో బెన్ షెల్టన్‌పై సునాయాస విజయంతో జానిక్ సిన్నర్ ప్రపంచ నంబర్ వన్ ర్యాంకింగ్‌ను తిరిగి పొందడానికి ఒక అడుగు దగ్గరగా వేశాడు. ప్రస్తుత ఛాంపియన్ అలెగ్జాండర్ జ్వెరెవ్‌తో ఘర్షణకు సిద్ధమయ్యాడు. ప్రత్యర్థి కార్లోస్ అల్కరాజ్ రెండవ రౌండ్‌లో కామెరాన్ నోరీ చేతిలో జరిగిన షాక్ ఓటమిని సద్వినియోగం చేసుకోవాలని చూస్తున్న సిన్నర్, ఇండోర్ హార్డ్ కోర్టులలో తన విజయ పరంపరను వరుసగా 24 మ్యాచ్‌లకు విస్తరించాడు. లా డిఫెన్స్ అరీనాలో టైటిల్ గెలుచుకోవడం ద్వారా సిన్నర్ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో ఉన్న అల్కరాజ్‌ను అధిగమించేందుకు పట్టుదలతో ఉన్నాడు.

### రెండో టి20లో

## పాకిస్థాన్ గెలుపు

### దక్షిణాఫ్రికా 9 వికెట్ల తేడాతో చిత్తు

**న్యూఢిల్లీ:** రెండో టీ20 ఇంటర్నేషనల్‌లో పాకిస్థాన్ దక్షిణాఫ్రికాను చిత్తు చేసింది. తొమ్మిది వికెట్ల తేడాతో విజయం సాధించిన పాకిస్థాన్, మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను 1-1తో సమం చేసింది. శనివారం జరిగిన మూడవ మరియు చివరి మ్యాచ్‌కు ముందు ఆతిథ్య జట్టు 41 బంతులు మిగిలి ఉండగానే విజయాన్ని సాధించింది. బాబర్ అజామ్ 18 బంతుల్లో 11 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లలో



4,234 పరుగులు చేసి భారత రోహిత్ శర్మను అధిగమించి అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా నిలిచాడు. ఓపెనర్ సైమ్ అయూబ్ 38 బంతుల్లో 71 పరుగులు చేయగా, సీమర్ ఫహీమ్ అష్రఫ్ 423 వికెట్లు పడగొట్టాడు. టాస్ గెలిచి ముందుగా ఫీల్డింగ్ ఎంపిక పాకిస్తాన్, దక్షిణాఫ్రికా టాప్ ఆర్డర్‌ను కుప్పకూల్చింది. దీంతో 19.2 ఓవర్లలో 110 పరుగులకు ఆలౌట్ అయింది. పాకిస్తాన్ వికెట్ వెలుపల అద్భుతమైన సీమ్‌ను కనుగొన్నందున దక్షిణాఫ్రికా బ్యాట్స్‌మెన్లలో ఆరుగురు బౌలింగ్‌లో ఉన్నారు. అయితే డెవాల్డ్ బ్రెవిస్ మాత్రమే 16 బంతుల్లో 25 పరుగులు చేసి ముఖ్యమైన ఇన్నింగ్స్‌ను నిర్వహించాడు.

ఫాస్ట్ బౌలర్ సల్మాన్ మీర్జా తన నాలుగు ఓవర్లలో 314 పరుగులు సాధించాడు. ఇదే సమయంలో దక్షిణాఫ్రికా వికెట్ నుండి అదే సహాయాన్ని పొందలేకపోయింది. దీనికి తగినట్లు సైమ్ చక్కటి ఆటతీరుతో పాకిస్తాన్ విజయం వైపు దూసుకుపోయింది. 23 బంతుల్లో 28 పరుగులు చేసిన సాహిబ్‌జాదా ఫర్హాన్ మాత్రమే కార్బిన్ బాష్ బౌలింగ్‌లో లెగ్ బిఫోర్ వికెట్‌గా వెనుదిరిగి ఔటయ్యాడు.

## రూ.5 తగ్గిన వాణిజ్య సిలిండర్‌ధర!

**ముంబయి, నవంబరు 1:** హోటళ్లు, రెస్టారెంట్లు వంటి వాణిజ్య అవసరాలకు వినియోగించే గ్యాస్ సిలిండర్ వినియోగదారులకు చమురు మార్కెటింగ్ కంపెనీలు స్వల్ప ఊరట కల్పించాయి. 19 కిలోల కమర్షియల్ ఎల్పీజీ సిలిండర్ ధరను 5 రూపాయల మేర తగ్గిస్తున్నట్లు ప్రకటించాయి.



సవరించిన ఈ కొత్త ధరలు ఈనెల 1వ తేదీ నుంచే దేశవ్యాప్తంగా అమల్లోకి వచ్చాయి. ప్రతి నెల మొదటి తేదీన చమురు సంస్థలు గ్యాస్ సిలిండర్ల ధరలను సమీక్షిస్తుంటాయి. ఈ ప్రక్రియలో భాగంగా ఈరోజు వాణిజ్య సిలిండర్ ధరను తగ్గించాయి. తాజా తగ్గింపుతో దేశ రాజధాని ఢిల్లీలో 19 కిలోల సిలిండర్ ధర రూ.1,595.50 నుంచి రూ.1,590.50కి చేరింది. ఇతర ప్రధాన నగరాల్లో ధరలను పరిశీలిస్తే కోల్‌కతాలో రూ.1,694, ముంబైలో రూ.1,542, చెన్నైలో రూ.1,750గా ఉంది. ఇక మన హైదరాబాద్‌లో కమర్షియల్ సిలిండర్ కొత్త ధర రూ.1,812.50గా నమోదైంది. ఇళ్లలో వంట కోసం ఉపయోగించే 14.2 కిలోల గృహ వినియోగ సిలిండర్ ధరలో మాత్రం ఎలాంటి మార్పు చేయలేదు. ప్రస్తుతం దేశంలోని ప్రధాన నగరాల్లో డొమెస్టిక్ సిలిండర్ ధర రూ.850 నుంచి రూ.960 మధ్య స్థిరంగా కొనసాగుతోంది.




### పదోనెలలోనూ రికార్డు స్థాయికి

## జిఎస్టీ వసూళ్లు!

### అక్టోబరులో 1.96 లక్షలకోట్ల రాబడులు

**న్యూఢిల్లీ, నవంబరు 1:** దేశంలో పండగ సీజన్ వేళ వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) వసూళ్లు మరోసారి రికార్డు స్థాయిలో వసూలయ్యాయి. అక్టోబరు నెలలో జీఎస్టీ ద్వారా ప్రభుత్వ ఖజానాకు రూ. 1.96 లక్షల కోట్ల ఆదాయం సమకూరింది. గతేడాది ఇదే నెలతో పోలిస్తే ఇది 4.6 శాతం అధికమని శనివారం విడుదలైన అధికారిక గణాంకాలు వెల్లడించాయి.వరుసగా పదో నెలలో కూడా జీఎస్టీ వసూళ్లు రూ. 1.8 లక్షల కోట్ల మార్కును దాటడం గమనార్హం. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్‌అక్టోబరు మధ్య కాలంలో జీఎస్టీ వసూళ్లు 9 శాతం పెరిగి రూ. 13.89 లక్షల కోట్లకు చేరాయి. గత ఆర్థిక సంవత్సరం ఇదే కాలంలో ఈ మొత్తం రూ. 12.74 లక్షల కోట్లుగా ఉంది. రీఫండ్‌లను మినహాయించిన తర్వాత, అక్టోబరులో నికర పన్ను వసూళ్లు రూ. 1.69 లక్షల కోట్లుగా నిలిచాయి. సెప్టెంబరు 22న చేపట్టిన రేట్ల హేతుబద్ధీకరణ తర్వాత పండగ సీజన్‌లో వినియోగదారుల నుంచి బలమైన డిమాండ్ కనిపించిందని ఆర్థిక నిపుణులు విశ్లేషిస్తున్నారు. జీఎస్టీ తగ్గింపు ప్రయోజనాలను వినియోగదారులకు అందించడం వల్లే ఇది సాధ్యమైందని ప్రభుత్వం పేర్కొంది. ఈ ఏడాది వినియోగం 10 శాతానికి పైగా పెరిగే అవకాశం ఉందని, దీనివల్ల అదనంగా రూ. 20 లక్షల కోట్ల మేర కొనుగోళ్లు జరగవచ్చని అంచనా వేస్తున్నారు. పండగ సీజన్‌లో బలమైన డిమాండ్, మెరుగైన పన్ను విధానం, పెరుగుతున్న వినియోగం, సమ్మతి వంటివి అధిక జీఎస్టీ వసూళ్లకు కారణం. వినియోగం, పన్ను చెల్లింపులు సరైన దిశలో పయనిస్తున్నాయనడానికి ఇది ఒక సానుకూల సూచిక అని కేపీఎంజీ ఇండియా భాగస్వామి అభిషేక్ జైన్ అన్నారు. మరోవైపు, ప్రత్యక్ష పన్నుల వసూళ్లలోనూ ఇదే తరహా వృద్ధి కనిపించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో అక్టోబరు 12 నాటికి నికర ప్రత్యక్ష పన్ను వసూళ్లు 6.33 శాతం పెరిగి రూ. 11.89 లక్షల కోట్లకు చేరాయి. కార్పొరేట్ పన్ను వసూళ్లు రూ. 5.02 లక్షల కోట్లకు, వ్యక్తిగత పన్ను వసూళ్లు రూ. 6.56 లక్షల కోట్లకు పెరిగినట్లు ఆదాయపు పన్ను శాఖ తెలిపింది.

## నవంబరులో రూ.70వేల కోట్ల ఐపిఒలు!

**ముంబయి, నవంబరు 1:** భారత స్టాక్ మార్కెట్‌లో ఐపీఓల సందడి పెరుగుతోంది. నవంబర్ నెలలోనూ పెద్ద పెద్ద కంపెనీలు పబ్లిక్ ఇష్యూకు వస్తున్నాయి. రూ.76వేల కోట్ల విలువైన ఐపీఓలు వస్తున్నట్లు అంచనా. టెక్నాలజీ, రెన్యూవబుల్స్, కన్స్యూమర్ గూడ్స్ సహా అనేక కీలక పెద్ద కంపెనీలు పబ్లిక్ ఇష్యూకు వస్తుండటంతో ఇన్వెస్టర్లలో ఉత్సాహాన్ని నింపుతోంది. అలాగే సెన్సెక్స్, నిఫ్టీ సూచీలు ఈ అక్టోబర్ నెలలో 5 శాతంపైగా పెరగడంతో ఇన్వెస్టర్లు మొగ్గ





చూపుతున్నారు. ఈ క్రమంలోనే దిగ్గజ కంపెనీలు తమ షేర్లను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు సిద్ధమవుతున్నాయి. దేశంలోని అతిపెద్ద మ్యూచువల్ ఫండ్ కంపెనీగా ఉన్న ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ ఏఎంసీ రూ.10వేల కోట్ల భారీ ఐపీవోకు సన్నద్ధమవుతోంది. నవంబర్ నెలలోనే ఈ ఐపీఓ వస్తోంది. ఈ కంపెనీలు ఐసీఐసీఐ బ్యాంకుకు 51 శాతం వాటా ఉండగా ప్రుడెన్షియల్ పిఎల్‌సీ సంస్థకు 49 శాతం వాటా ఉంది. ఈ కంపెనీకి ప్రస్తుతం 1.46 కోట్ల కస్టమర్లు ఉన్నారు. 80 శాతాపైగా రిటర్న్ ఆన్ ఈక్విటీ కలిగి ఉంది. ఈ ఐపీఓ క్యాష్ మేనేజ్మెంట్ రంగంలో అతి పెద్ద మైలురాయిగా భావిస్తున్నారు. ఫిన్‌టెక్ సంస్థ గ్రో నవంబర్ నెలలో రూ.6,000- రూ. 8300 కోట్ల పబ్లిక్ ఇష్యూకు వస్తోంది.ఈ కంపెనీ విలువ 7 నుంచి 9 బిలియన్ డాలర్ల మధ్య ఉండొచ్చని అంచనా. ప్రస్తుతం ఈ కంపెనీ 5 కోట్లకు పైగా రిజిస్టర్డ్ యూజర్లు కలిగి ఉన్నారు. ఈ కంపెనీ రూ.1,819 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. పేమెంట్ సొల్యూషన్ కంపెనీ పైన్ లాబ్స్ రూ.6,667 కోట్లు విలువైన పబ్లిక్ ఇష్యూకు వస్తోంది. ఫ్రెష్ షేర్ల జారీతో పాటు ఆఫర్ ఫర్ సేల్ ద్వారా పీక్ ఎక్స్‌వీ పార్ట్‌నర్స్, టెమాసెక్, మాస్టర్‌కార్డ్ వంటి ప్రమోటర్లు తమ షేర్లను విక్రయిస్తున్నారు. భారత ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ 'బోట్' నవంబర్‌లో ఐపీఓకు వస్తోంది. సెప్టెంబర్‌లోనే సెబీ అనుమతి పొందింది. కంపెనీకి ఆడియో మార్కెట్లో 33 శాతం, స్మార్ట్‌వాచ్ మార్కెట్లో 15 శాతం వాటా కలిగి ఉంది. రూ.1,200 కోట్లు విలువైన కొత్త షేర్లను జారీ చేస్తోంది. ఆఫర్ ఫర్ సేల్ ద్వారానూ షేర్లు విక్రయిస్తోంది. ఎడ్ టెక్ కంపెనీ ఫిజిక్స్ వాలా నవంబర్ నెలలో రూ.35,000-40,000 కోట్లు విలువైన పబ్లిక్ ఇష్యూకు వస్తున్నట్లు తెలుస్తోంది. ఈ కంపెనీకి 6.4 కోట్ల యాప్ డౌన్ లోడ్స్ ఉన్నాయి. 100కి పైగా నగరాల్లో ఆఫ్‌లైన్ సెంటర్లూ నిర్వహిస్తోంది. గతేడాది రూ.2,886 కోట్ల ఆదాయం అందుకుంది. అలాగే రెండు రెన్యూవబుల్ ఎనర్జీ సంస్థలు కలిపి రూ.8,200 కోట్ల వరకు పబ్లిక్ ఇష్యూలకు వస్తున్నాయి. వీటితో పాటుగా పార్క్ మెడి వరల్డ్, నెఫ్రోప్లస్, ఇన్నోవాటివ్యూ ఇండియా, వీడా క్లినికల్ రీసెర్చ్, కాసాగ్రాండ్ ప్రీమియర్ బిల్డర్ లిమిటెడ్ వంటి మధ్య స్థాయి కంపెనీలు సైతం ఐపీఓలకు వస్తున్నాయి.

### ఒక్కనెలలో 2070 కోట్ల

## యుపిఐ లావాదేవీలు

**న్యూఢిల్లీ, నవంబరు 1:** దేశంలో యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యుపిఐ) వినియోగం మరింతగా పెరుగుతోంది. అక్టోబర్ నెలలో యూపీఐ లావాదేవీలు మరోసారి సరికొత్త రికార్డు స్థాయికి చేరాయి. ఈ నెలలో మొత్తం 20.70 బిలియన్ (2070 కోట్లు) లావాదేవీలు జరిగాయని నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్పీసిఐ) శనివారం ప్రకటించింది. గతేడాది ఇదే నెలతో పోలిస్తే లావాదేవీల సంఖ్యలో 25 శాతం వృద్ధి నమోదైంది. ఇక లావాదేవీల విలువ పరంగా చూస్తే, అక్టోబర్‌లో రూ.27.28 లక్షల కోట్లుగా నమోదైంది. ఇది గతేడాదితో పోలిస్తే 16 శాతం అధికం. సెప్టెంబర్ నెలలో నమోదైన రూ.24.90 లక్షల కోట్ల విలువ కంటే కూడాఇది ఎక్కువ కావడం గమనార్హం. ఎన్‌పీసీఐ డేటా ప్రకారం,అక్టోబర్‌లో రోజువారీ లావా దేవీల విలువ సగటున రూ.87,993 కోట్లుగా ఉంది. సెప్టెంబర్‌లో ఈ సంఖ్య రూ.82,991 కోట్లుగా ఉండేది. అలాగే, రోజువారీ లావాదేవీల సంఖ్య కూడా సెప్టెంబర్‌లోని 654 మిలియన్ల నుంచి అక్టోబర్‌లో 668 మిలియన్లకు పెరిగింది. యూపీఐతో పాటు ఇన్‌స్టంట్ మనీ ట్రాన్స్‌ఫర్ (ఐఎంటి) లావాదేవీలు కూడా అక్టోబర్‌లో రూ.6.42 లక్షల కోట్లకు పెరిగాయి. దేశ డిజిటల్ చెల్లింపుల రంగంలో యూపీఐ తన ఆధిపత్యాన్ని స్పష్టంగా చూపిస్తోంది. ఈ వారం విడుదలైన 'వరల్డ్‌లైన్ ఇండియా డిజిటల్ పేమెంట్స్ రిపోర్ట్' ప్రకారం, 2025 ప్రథమార్థంలో (జనవరి-జూన్) యూపీఐ లావాదేవీలు 35 శాతం వృద్ధితో 106.36 బిలియన్లకు చేరుకున్నాయి. ఈ లావాదేవీల మొత్తం విలువ రూ.143.34 లక్షల కోట్లు. ఇది భారతీయుల దైనందిన జీవితంలో డిజిటల్ చెల్లింపులు ఎంతగా భాగమయ్యాయో స్పష్టం చేస్తోంది. ముఖ్యంగా వ్యక్తి నుంచి వ్యాపారికి (పి2బి) జరిగే లావాదేవీలు 37 శాతం పెరిగాయి. దేశవ్యాప్తంగా కిరాణా దుకాణాలు, చిన్న వ్యాపారాలు డిజిటల్ చెల్లింపులను ఎక్కువగా స్వీకరించడమే ఇందుకు ప్రధాన కారణమని నివేదిక పేర్కొంది. దీనినే "కిరాణా ఎఫెక్ట్"గా అభివర్ణించింది. అదేవిధంగా క్యూఆర్ కోడ్ ఆధారిత చెల్లింపుల నెట్‌వర్క్ కూడా 2025 జూన్ నాటికి 678 మిలియన్లకు చేరి, జనవరి 2024తో పోలిస్తే 111 శాతం వృద్ధిని నమోదు చేసింది.







### లేఆఫ్ భయాలతో అమెజాన్

## ఉద్యోగులకు నిద్రకరవు!

**న్యూఢిల్లీ, నవంబరు 1:** ప్రపంచవ్యాప్తంగా అమెజాన్ సుమారు 14,000 నుంచి 30,000 కార్పొరేట్ ఉద్యోగాలను తొలగించాలని యోచిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. సీఈఓ ఆండీ జాస్సీ సంస్థ కార్యకలాపాలను క్రమబద్ధీకరించడం, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ), ఆటోమేషన్‌ను ఎక్కువగా ఉపయోగించుకోవడంలో భాగంగా ఈ కోతలకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఈలేఆఫ్స్ వార్తల నేపథ్యంలో, ఓ ఉద్యోగి పడుతున్న మానసిక వేదనకు సంబంధించిన రెడిట్ పోస్ట్ సోషల్ మీడియాలో తీవ్రంగా వైరల్ అవుతోంది. ఉద్యోగం పోతుందనే భయంతో తన స్నేహితుడు నిద్రలేని రాత్రులు గడుపుతున్నాడని, నిరంతరం ఆందోళనతో జీవిస్తున్నాడని ఓ యూజర్ పంచుకున్న అనుభవం టెక్కీలలో నెలకొన్న అనిశ్చితికి అద్దం పడుతోంది. ఉద్యోగంలో ఎంతో నైపుణ్యం ఉన్న వ్యక్తిపై లేఆఫ్స్ ఆందోళన ఎలాంటి ప్రభావం చూపుతుంది?" అనే శీర్షికతో అనే రెడిట్ గ్రూప్‌లో ఈ పోస్ట్ పెట్టారు. "నా స్నేహితుడు అమెజాన్‌లో పనిచేస్తున్నాడు. అతను ఎంతో ప్రతిభావంతుడు. ఇతరులు కనీసం అర్థం చేసుకోలేని టెక్నికల్ సమస్యలను కూడా సులభంగా పరిష్కరించగలడు. కానీ, కంపెనీలో లేఆఫ్స్ వార్తలు మొదలైనప్పటి నుంచి నిత్యం భయంతో బతుకుతున్నాడు" అని ఆ యూజర్ రాశారు. తన స్నేహితుడి పరిస్థితిని వివరిస్తూ, "రాత్రిపూట సరిగ్గా నిద్రపోవడం లేదు. కేవలం రెండుమూడు గంటలు మాత్రమే పడుకుంటున్నాడు. గతంలో ఉద్యోగం కోల్పోయిన వారికి అర్ధరాత్రి లేదా తెల్లవారుజామున ఈమెయిల్స్ వచ్చాయని, అందుకే ఆ నోటిఫికేషన్ కోసం భయంతో మేల్కొని ఉంటున్నాడు. ఒక ఈమెయిల్ కోసం ఇంతగా భయపడటాన్ని ఊహించుకోండి. అతని ఫోనే అతనికి ఒక ఆందోళన కలిగించే వస్తువుగా మారిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగం పోతుందనే భయం, అసలు ఉద్యోగం పోకముందే మనిషిని మానసికంగా విచ్ఛిన్నం చేస్తుంది. కార్పొరేట్ కంపెనీలు దీని గురించి అస్సలు మాట్లాడవని ఆ పోస్ట్‌లో పేర్కొన్నారు. ఈ పోస్ట్ వైరల్ కావడంతో, చాలా మంది నెటిజన్లు తాము కూడా ఇలాంటి అనుభవాలనే ఎదుర్కొన్నామని కామెంట్లు పెడుతున్నారు. ప్రతిభ ఉన్న వ్యక్తి భయపడాల్సిన అవసరం లేదని, సులభంగా మరో ఉద్యోగం సంపాదించగలడని సలహా ఇచ్చారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.



### కార్తీక ఏకాదశి సందర్భంగా

# ఆలయాల్లో పోటెత్తిన భక్తులు

భక్తులు వెలిగించిన నేతి దీపాలతో శోభాయమానంగా మారిన ఆలయ ప్రాంగణం -ఎవరికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేసిన ఆలయ సిబ్బంది

10లో

## విశాఖకు చేరుకున్న మంత్రి నారా లోకేష్

రోడ్డు మార్గాన కాశీబుగ్గకు పయనం..



10లో

## షీలానగర్‌లో కనకమహాలక్ష్మి కో-ఆపరేటివ్ బ్యాంకు 37వ శాఖ ప్రారంభం



10లో

## ఐపీఎస్‌ల బదిలీ

విశాఖ డీజిపి-1 బదిలీలో మార్పు
-డిసిపి-1గా మణికంఠ చందోలు నియామకం -సీఎంఎస్ ఇంటెలిజెన్స్ ఎస్పీగా జగదీష్ హడహళ్ళి బదిలీ

10లో

### కాశీబుగ్గ దేవాలయంలో

# భక్తుల తోపులాట

మృతుల కుటుంబాలకు రూ.15 లక్షల చొప్పున ఆర్థిక సాయం -తీవ్రంగా గాయపడిన వారికి రూ.3 లక్షల సాయం -పలాస సీహెచ్ సీలో క్షతగాత్రులను పరామర్శించి ధైర్యం చెప్పిన మంత్రి లోకేష్





పలాస, నవంబర్ 1, ప్రభాతవార్త:

శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ వెంకటేశ్వరస్వామి దేవాలయానికి అనుకోకుండా పెద్దఎత్తున భక్తులు తరలిరావడం వల్ల తోపులాట జరిగిందని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. దుర్ఘటన జరిగిన వెంటనే మంత్రి లోకేష్ హుటాహుటిన కాశీబుగ్గకు బయలుదేరారు. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, హోంమంత్రి వంగలపూడి అనితతో కలిసి ఆలయంలో తొక్కిసలాట జరిగిన ప్రాంతాన్ని పరిశీలించారు. ఘటన జరిగిన తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పలాసలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కి వెళ్లి క్షతగాత్రులను పరామర్శించారు. వారికి ధైర్యం చెప్పారు. క్షతగాత్రులకు అందుతున్న వైద్యాన్ని, వారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పలాస సీహెచ్ సీ వద్ద నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. శనివారం కాశీబుగ్గ వెంకటేశ్వరస్వామి ఆలయం వద్ద చాలా బాధాకరమైన ఘటన జరిగింది. ఏకాదశి సందర్భంగా భక్తులు పెద్దఎత్తున ఆలయానికి వెళ్లారు. అక్కడ ఆలయ ప్రవేశమార్గం వద్ద తోపులాట జరిగి 9 మంది దుర్మరణం పాలయ్యారు. మరో 16 మంది గాయపడ్డారు. ముగ్గురిని స్పెషాలిటీ కేర్ కోసం శ్రీకాకుళం జేమ్స్ ఆసుపత్రికి ప్రభుత్వం తరలించడం జరిగింది. 94 ఏళ్ల భక్తుడు పాండా ప్రజల కోసం సొంత ఖర్చుతో వెంకటేశ్వరస్వామి ఆలయాన్ని నిర్మించారు. ఈ రోజు ఇక్కడకు వచ్చిన చాలా మంది భక్తులు మొదటిసారి వచ్చినవారు. కేవలం 10శాతం మందే రెండు, మూడోసారి వచ్చారు. అనుకోకుండా పెద్దఎత్తున భక్తులు తరలిరావడం వల్ల తోపులాట జరిగింది. ఈ దేవాలయాన్ని గత నాలుగైదేళ్లు నిర్మిస్తూ వచ్చి నాలుగు నెలల క్రితం ప్రతిష్ట చేశారు. ఇక్కడ స్థానికంగా ఉన్న 10వ పేజీలో

## హోం మంత్రి అనిత పనితీరును ప్రశంసించిన ముఖ్యమంత్రి చంద్రబాబు



(నక్కపల్లి, ప్రభాతవార్త)

మొంథా తుపానులో ప్రజలకు అండగా నిలిచిన హోం మంత్రి వంగలపూడి అనిత పనితీరును ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభినందించారు. మొంథా తుఫాను సమయంలో అత్యుత్తమ సేవలు అందించిన అధికారులను, సిబ్బందిని శనివారం అమరావతిలోని 10వ పేజీలో

## తుపాను నష్టం తగ్గించడంలో మమేకమయ్యారు..

అధికార యంత్రాంగాన్ని ప్రశంసించిన గంటా



10లో

### పైడా కౌశిక్ మెమోరియల్ ట్రస్ట్, సిఎస్ఎన్ రాజు సంయుక్త ఆధ్వర్యంలో

## పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా విద్యార్థులకు ప్రోత్సాహకాలు



విశాఖపట్నం, నవంబర్ 1 ప్రభాతవార్త

పొట్టి శ్రీరాములు ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు కొరకు జీవితాన్నే అర్పించారని డాక్టర్ రాంబాబు అన్నారు. శనివారం పొట్టి శ్రీరాములు జయంతోత్సవాన్ని కళాభారతిలో నిర్వహించారు. ముందుగా అధ్యక్షులు ఎంఎస్ఎన్ రాజు, కార్యదర్శి రాంబాబు, పైడా ప్రసాద్, సుసర్ల రామగోపాల్, సరోజ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 58 రోజుల అఖుంటీత ఆమరణ నిరాహారదీక్ష చేసి, ప్రాణాలర్పించి, అమరజీవి యైన 10వ పేజీలో

## ఘనంగా అమ్మవారికి సారి పూజా మహోత్సవం





విశాఖపట్నం, నవంబర్ 1, ప్రభాతవార్త:

స్థానిక 65వ వార్డు, గాజువాక, బాపూజీ కాలనీలో శ్రీ గౌరీ సేవా సంఘం ఆధ్వర్యంలో శనివారం అమ్మవారికి సారి పూజ మహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గాజువాక వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ తిప్పల దేవన్ రెడ్డి మద్దాల అప్పారావు. దాడి వేణుగోపాల్. కొణతాల మల్లేశ్వరరావు. సూరిబాబు మహిళలు భక్తులు భారీగా పాల్గొన్నారు

## చింతకాయల పద్మావతి చేతుల మీదుగా వృద్ధులకు పెన్షన్ల అందజేత



నర్సీపట్నం, నవంబర్ 1, ప్రభాతవార్త

నర్సీపట్నం మున్సిపాలిటీ 26వ వార్డుకు చెందిన కౌన్సిలర్, స్పీకర్ అయ్యన్నపాత్రుడు సతీమణి చింతకాయల పద్మావతి శనివారం తెల్లవారుజామున ఆరు గంటలకు ప్రారంభమైన పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు. ఇంటింటికీ స్వయంగా వెళ్లి అర్హులైన వృద్ధులకు, వికలాంగులకు పెన్షన్ నగదు అందజేశారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడు ప్రోత్సాహంతో నర్సీపట్నం పట్టణ అభివృద్ధి వేగంగా కొనసాగుతోందని పద్మావతి తెలిపారు. నూకాంబిక అమ్మవారి ఆలయ చైర్మన్ కోరుప్రోలు శ్రీనివాస్ రావు, 28వ వార్డ్ కౌన్సిలర్ డబ్బీర్ శ్రీకాంత్, కార్యకర్తలు, మహిళా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## గల్లంతైన బీసీ హాస్టల్ విద్యార్థి ఆచూకీ కనుక్కోండి

రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ఆదేశం

అనకాపల్లి, నవంబర్ 1, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా పరవాడ మండలంలోని ముత్యాల మ్మపాలెం బీచ్‌లో బీసీ హాస్టల్ విద్యార్థి గల్లంతు కావడంపై రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. విద్యార్థి ఆచూకీ కోసం విస్తృతంగా గాలించాలని జిల్లా కలెక్టర్‌ను, డీబీసీడబ్ల్యూను ఆదేశిం చారు. ఈ మేరకు శనివారం విడుదల చేసిన ఒక ప్రక టనలో మంత్రి సవిత తెలిపారు. పరవాడ మండలం తానం బీసీ హాస్టల్‌లో ఉంటూ రావికమతం లోని తోట వానిపాలెం గ్రామానికి చెందిన సూర్రెడ్డి భానుప్రసాద్ పదో తరగతి చదువుతున్నాడు. తుఫాన్ సెలవుల అనంతరం శుక్రవారం సాయంత్ర హాస్టల్ కు వచ్చాడు. శనివారం హాస్టల్ లో ఎఫ్ఆర్ఎస్ వేసి,



అదే హాస్టల్ లో ఉంటున్న తోటి స్నేహితులు పదో తరగతి విద్యార్థి 10వ పేజీలో

## అధికసంఖ్యలో తరలి వచ్చిన భక్తులు..

కిటకిటలాడిన వెంకన్న ఆలయం..



10లో

## అభయ హస్తం పెన్షన్ల పంపిణీ



10లో

## పాండురంగనికి పంచామృత అభిషేకం



విశాఖపట్నం నవంబర్ 1 ప్రభాతవార్త

ఆర్కే బీచ్ పాండురంగాపురం దేవాదాయ ధర్మాదాయ శాఖ శ్రీ రుక్మిణి సమేత ప్రసన్న పాండురంగ స్వామి వారి దేవస్థానంలో వార్షిక కళ్యాణ మహోత్సవములు ఘనంగా జరుగుతున్నాయి ఈరోజు కార్తీక శుద్ధ ఏకాదశి పర్వదినం సందర్భంగా ఆలయంలో వేంచేసి ఉన్న రుక్మిణి అమ్మవారు పాండురంగ స్వామి దివ్య మంగళ మూర్తులకు ఆలయ అర్చకులు సాంప్రదాయ రీతిలో పంచామృత అభిషేకాన్ని ఘనంగా నిర్వహించి తదుపరి సర్వాంగ సుందరంగా అలంకరించి అర్చనలు, ప్రత్యేక పూజలు చేశారు. సాంస్కృతి కార్యక్రమాల్లో భాగంగా సంజన కూచిపూడి నృత్యాలయం అకాడమీ వ్యవస్థాపకురాలు శ్రీ సత్య దుర్గ సంజన శిష్య బృందం ప్రదర్శించిన కూచిపూడి నృత్యాంశాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. తండోపతండాలుగా భక్తులు విచ్చేసి శ్రీ స్వామివారి దర్శించుకుని తీర్థ ప్రసాదములు స్వీకరించారు. ఆలయ ప్రాంగణంలో వివిధ రుగ్మతులపై ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. దర్శనానికి విచ్చేసిన భక్తులు వినియోగించుకున్నారు. ముఖ్యంగా పోలీస్ శాఖ వారు రకాలుగా ఆలయానికి సేవలు అందించారు. వేడుకగా నిర్వహించిన కార్యక్రమంలో ఆలయఅర్చకులు శ్రీరామమూర్తి శర్మ, ఆలయ ఈవో ఏ దేవుళ్ళు, ఆలయ చైర్మన్ వి పద్మనాభం, ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త ఎం వీ రాజశేఖర్, ట్రస్ట్ బోర్డ్ సభ్యులు ఆలయ సిబ్బంది అధిక సంఖ్య భక్తులు పాల్గొన్నారు. స్వామివారి దర్శనానికి విచ్చేసిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ ఈవో తగు చర్యలు చేపట్టారు.

## భక్తి పారవశ్యంతో దామోదర దీపోత్సవం

ఆనందపురం, నవంబర్ 1, ప్రభాతవార్త:



మండలంలోని గంభీరంలో ఉన్న హరే కృష్ణ వైకుంఠం, శ్రీ రాధా మదన మోహన్ మందిరంలో నిర్వహిస్తున్న శ్రీ దామోదర దీపోత్సవంలో శనివారం పాల్గొన్న భక్తులు భక్తి పారవశ్యంలో మునిగి తేలారు. భక్తులు లయబద్ధంగా శ్రీ దామోదర అష్టకం పాడుతూ, భక్తి భావంతో శ్రీ కృష్ణ భగవానునికి నెయ్యి దీపాలు సమర్పించి హారతి నిర్వహించారు. రాధా మదన మోహన్ విగ్రహాలను సువాసన పుష్పాలతో సుందరంగా అలంకరించారు. ఈ సందర్భంగా శ్రీ యదురాజ దాస దామోదర మాసం యొక్క ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను వివరించారు. దామోదర మాసంలో దీపదానం ద్వారా భక్తులు తమ హృదయాలను శుద్ధి చేసుకొని శ్రీ కృష్ణుని అనుగ్రహం పొందగలరని ఆయన తెలిపారు. భక్తులు ఈ దివ్య అవకాశం వినియోగించుకొని తమ జీవితాలను కృష్ణ చింతనతో పావన పరచుకోవాలని, శ్రీ అంబరీష దాస చెప్పారు.

## మెడికల్ కాలేజిలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సంతకాల సేకరణ కార్యక్రమం





విశాఖపట్నం, నవంబర్ 1, ప్రభాతవార్త:

విశాఖపట్నం 51వ వార్డు కళింగ నగర్ ఈస్ట్ పార్కు వద్ద మెడికల్ కాలేజిలు ప్రైవేటీకరణకు వ్యతి రేకంగా సంతకాల సేకరణ కార్యక్రమం వైయస్సార్సీపి రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు, 51వ వార్డు కార్పొరేటర్ శ్రీ రెయ్యి వెంకటరమణ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు, విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె రాజు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, పార్లమెంట్, పార్టీ మండల అధ్యక్షులు, సిటీ నాయకులు,సీనియర్ నాయకులు, అనుబంధ సంఘాల సభ్యులు, కార్యకర్తలు ఇతర ప్రజా ప్రతినిధులతో కలిసి పాల్గొన్న వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖపట్నం మహిళా విభాగం అధ్యక్షురాలు పేడాద రమణికుమారి పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న ఆవులు పట్టివేత.. ఇరువురిపై కేసు

ఆనందపురం, నవంబర్ 1, ప్రభాతవార్త:



ఆనందపురం మండలంలోని దుక్కవానిపాలెం టోల్ గేట్ వద్ద అక్రమంగా తరలిస్తున్న ఆవులను ఆనందపురం పోలీస్ లు శనివారం పట్టుకున్నారు. ఇద్దరి పై కేసు నమోదు చేశారు. టోల్ గేట్ వద్ద ఎస్ఐ శివ వాహనాలు తనిఖీ చేస్తుండగా బొలెరో వ్యాన్‌లో 9 ఆవులను బంధించి అక్రమంగా తరలిస్తున్నట్టు గుర్తించారు. ఈ మేరకు వ్యాన్ డ్రైవర్లు ఆనంద్, శ్రీనులను విచారించగా శుక్రవారం రాజాం సంతలో కొనుగోలు చేసి తాడేపల్లి సంతలో విక్రయించడానికి తరలిస్తున్నట్టు వెల్లడించారు. ఈ మేరకు ఇరువురు పై కేసు నమోదు చేసిన సిఐ వాసునాయుడు ఆవులను సంరక్షణ కేంద్రానికి తరలించారు. కేసుని ఎస్ఐ సంతోష్ దర్యాప్తు చేస్తున్నారు.

## కోర్టు ఉద్యోగాల పేరిట నిరుద్యోగులకు టోకరా

### అధిక మొత్తంలో డబ్బులు వసూలు -గాజువాక పోలీసులను ఆశ్రయించిన బాధితులు -ముగ్గురు నిందితులు అరెస్టు








(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

కోర్టు ఉద్యోగాల పేరిట నిరుద్యోగులకు టోకరా వేసి అధిక మొత్తంలో డబ్బులు కాజేసిన నిందితులను గాజువాక పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పాత గాజువాక, జోగవానిపాలెంకు చెందిన పోకల సత్యవతి అలియాస్ ఒబ్బిన సత్యవతి(58) తాను న్యాయవాదిగా చెప్పుకొని జిల్లా కోర్టులో "అటెండర్" ఉద్యోగాలు ఇప్పిస్తానని అనేకమంది నుండి భారీ మొత్తంలో డబ్బులు వసూలు చేసింది. ఈ వ్యవహారంలో ఆమెకు ఆటో డ్రైవర్లు గుడివాడ అప్పన్న కాలనీ కి చెందిన గుల్లపల్లి అప్పల రమణ అలియాస్ పండు(33), గుడివాడ అప్పన్న కాలనీకి చెందిన అరేపల్లి సదాశివరావు(63)లను సహాయకులుగా పని చేశారు. ఈ మేరకు బాధితులు గుల్లపల్లి శ్రీను, గండికోట కొండబాబులు గాజువాక పోలీసులను ఆశ్రయించారు. తమ వద్ద కోర్టులో అటెండర్ ఉద్యోగాలు పేరిట రూ. 4,04,500 లక్షలు వసూలు చేశారనీ, కొంత ఫోన్ పే ద్వారా మరికొంత నగదు ద్వారా చెల్లించినట్టు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఉద్యోగం కల్పించడంలో విఫలమైన తర్వాత డబ్బు తిరిగి ఇవ్వమని అడగగా, నిందితురాలు సత్యవతి తిరస్కరించినట్టు ,తాను న్యాయవాదిని, తనపై ఎలాంటి చర్యలు తీసుకోలేరని బెదిరించినట్లు ఫిర్యాదు చేశారు.. దీంతో గాజువాక సిఐ పార్థసారథి నేతృత్వంలోని కేసు నమోదు చేసి దర్యాప్తు చేయగా నిరుద్యోగులు నుండి కోర్టు ఉద్యోగాలు పేరిట నిందితులు భారీ మొత్తంలో డబ్బులు వసూలు చేసినట్లు తేల్చారు. శనివారం గాజువాక పోలీసులు నిందితులు సత్యవతి, అప్పలరమణ సదాశివరావులను జోగవానిపాలెం ప్రాంతంలో అరెస్ట్ చేశారు.

## ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లను పంపిణీ చేసిన నగర మేయర్


విశాఖపట్నం, నవంబర్ 1 ప్రభాతవార్త



ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లతోనే వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు, దీర్ఘకాలిక రోగులకు ఆర్థిక భరోసా కలుగుతుందని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. శనివారం ఆయన 8వ జోన్ 98 వార్డు పరిధిలో అప్పన్నపాలెం ప్రాంతంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛను పంపిణీ కార్యక్రమంలో పాల్గొని పింఛన్లను పంపిణీ చేశారు. నగర మేయర్ మాట్లా డుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలతో పాటు దారిద్యరేఖకు దిగువున ఉన్న వారికి ఎంతో కృషి చేస్తుందన్నారు. కనీస అవసరాలు తీర్చుకోలేని వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు, దీర్ఘకాలిక రోగులకు చంద్రబాబు అండగా ఉంటూ పెద్దన్న పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. ప్రతినెల 1వ తేదీన అర్హులైన ప్రతి ఒక్కరికి ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లను అందిస్తున్నారని తెలిపారు. 98వ వార్డులో అప్పన్నపాలెం లోని పలువురికి ఇంటింటికి వెళ్లి ఎన్టీఆర్ సామాజిక పింఛన్లను అందించడం జరిగిందని తెలిపారు. సామాజిక పింఛన్ల పెంపు అనేది తెలుగుదేశం ప్రభుత్వం తోనే సాధ్యమని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పింఛన్లు ఇవ్వడం జరుగుతుందని మేయర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో 8వ జోన్ జోన్ల కమిషనర్ హెచ్ విజయ శంకర్, వార్డ్ కార్పొరేటర్ పీ.వీ. నరసింహం, జివిఎంసి ఏపిడి చిరంజీవి, వార్డ్ సచివాలయం వెల్ఫేర్ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి..

### లోకేష్ ప్రజా శక్తి ఫౌండేషన్ అధ్యక్షులు తులసిరామ్



గాజువాక,నవంబర్ 1,ప్రభాతవార్త

ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని లోకేష్ ప్రజా శక్తి ఫౌండేషన్ అధ్యక్షులు చదరం తులసిరామ్ కోరారు. జీవీఎంసీ 86వ వార్డులో శుక్రవారం తులసి రామ్ ఆధ్వర్యంలో సచివాలయం సిబ్బంది లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేసారు. తులసి రామ్ మాట్లాడుతూ ప్రతి నెల ఒకటో తారీఖున క్రమం తప్పకుండ అర్హులైన లబ్ధిదారులకు పింఛన్లు అందజేసే ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. అభివృద్ధి, సంక్షేమం కూటమి తోనే సాధ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సిఐఐ భాగస్వామ్య సదస్సు ఏర్పాట్లను పరిశీలించిన నగర మేయర్



విశాఖపట్నం నవంబర్ 1 ప్రభాతవార్త

విశాఖ వేదికగా నవంబర్ 14, 15 తేదీలలో నిర్వహించే సిఐఐ భాగస్వామ్య సదస్సు ప్రధాన వేదిక కు విచ్చేయు అతిథిలకు, ప్రతినిధులకు అవసరమయ్యే మౌలిక వసతుల ఏర్పాట్లను త్వరతగతిన పూర్తి చేయాలని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన సిఐఐ భాగస్వామ్య సదస్సు కొరకు ఆంధ్ర యూనివర్సిటీ గ్రౌండ్ లోని ఏర్పాటులను పరిశీలించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ దేశ విదేశాల నుండి సుమారు 3000 మంది ప్రతినిధులు, అతిథులు విశాఖ నగరంలో ఆంధ్ర యూనివర్సిటీ గ్రౌండ్‌లో జరగనున్న సిఐఐ భాగస్వామ్య సదస్సుకు విచ్చేయనున్నందున వారికి అవసరమయ్యే మౌలిక సదుపాయాలను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. పర్యవేక్షక ఇంజనీర్లు శాంతిరాజు, శ్రీనివాసరావు, కార్యనిర్వాహక ఇంజనీర్ గంగాధర రావు ఏపీ అర్బన్ గ్రీన్ కార్పొరేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కార్తీక ఏకాదశి సందర్భంగా..

విశాఖపట్నం, నవంబర్ 1 ప్రభాతవార్త

కార్తీక ఏకాదశి సందర్భంగా ఆలయాల్లో భక్తులు పోటెత్తారు. శనివారం ఏకాదశి కావడంతో వేకువ జాము నుండి భక్తులు ఆలయాలకు చేరుకొని తమ మొక్కులను తీర్చుకున్నారు. విష్ణు , శివాలయాలకు భక్తులు చేరుకొని నేతి దీపాలు వెలిగించి స్వామి సేవించారు. ఆలయాల్లో కూడా వేకువజాము నుండి గర్భాలయంలో స్వామివారికి అభిషేకాలు నిర్వహించి సాయంత్రం ప్రత్యేక అలంకరణలో స్వామిని భక్తులకు దర్శనం ఇచ్చే ఏర్పాట్లు చేశారు. ఆలయ గంట స్తంభం వద్ద దీపాలు వెలిగించడంతో ఆ ప్రాంతం ఎంతో శోభాయ మానంగా మారింది. భక్తులు వేకువజాము నుండి ఆలయానికి వెళ్లి తమ మొక్కలు తీర్చుకున్న అనంతరం మధ్యాహ్నం ఉపవాసం ఉండి సాయంత్రం చంద్రుని చూసిన తర్వాత ప్రసాదాన్ని స్వీకరిస్తారు. భక్తులకు ఎక్కడ ఇటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ సిబ్బంది ఏర్పాట్లు చేశారు. అదేవిధంగా ఆదివారం కూడా ద్వాదశి పూజలు చేయనున్నారు.

## పైడా కౌశిక్ మెమోరియల్ ట్రస్ట్, సిఎస్ఎన్ రాజు సంయుక్త ఆధ్వర్యంలో

9వ పేజీ తరువాయి ..



మహాపురుషుడు అని చెప్పారు. భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కారణభూతుడైనవాడు. అటువంటి మహనీ యుని గురించి నిర్వ హించిన వ్యాసరచన, వ్యకృత్వ పోటిల్లో 13 కాలేజీలు, 22 పాఠశాలలు పాల్గొన్నాయన్నారు. విశాఖ మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడమీ కళాభారతి అనేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకే కాకుండా భావి తరాల వారికి కూడా ఉపయోగపడే మంచి కార్యక్రమాలు చేస్తున్న సందర్భంగా కిందటి ఏడాది మన సంఘసంస్కర్త కందుకూరి వీరేశలింగం పంతులు మీద వ్యాసరచన వ్యకృత్వ పోటీలు నిర్వహించి బహు మతులు ఎంపీ చేతుల మీదుగా అందజేశారు.అధ్యక్షులు మాట్లాడుతూ విద్యార్థులు వికాసవం తులవ్వాలంటే క్రమశిక్షణ ఎంత అవరమో సంఘ సంస్కర్తలు గురించి అవగాహన కూడా చాలా అవసరం అని చెప్పారు. రాంబాబు మాట్లాడుతూ శ్రీరాములు ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు కొరకు 58 రోజుల అఖుంటీత ఆమరణ నిరాహారదీక్ష చేసి, ప్రాణాలర్పించి, అమరజీవి యైన మహాపురుషుడు. ఆంధ్రులకు ప్రాత: భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కారణభూతుడైనవాడు. అటువంటి మహనీయుని గురించి నిర్వహించిన వ్యాసరచన, వ్యకృత్వ పోటిల్లో 13 కాలేజీలు, 22 పాఠశాలలు పాల్గొన్నాయన్నారు. వ్యకృత్వ పోటీలో పాఠశాల స్థాయిలో ప్రథమ బహుమతి రూ.2000కుమారి భవిష్య - ప్రియాంక విద్యోదయ స్కూల్, ద్వితీయ బహుమతి రూ 1500 కుమారి. ప్రియాంక విద్యోదయ స్కూల్ తృతీయ బహుమతి రూ 1000 కుమారి. స్ రోహిణి, పోలక్ స్కూల్ జాయింట్ 3వ అ బహుమతి శుభం వర్మ- విశాఖ వాలీ స్కూల్ విజయం సాధించారని చెప్పారు. కాలేజీ లెవెల్ వ్యక్రుత్వ పోటీలో మొదటి బహుమతి కుమారి. బ్.ఆరుద్ర బివికె కాలేజీ, రెండవ బహుమతి కుమారి. శ్రావ్య పైడా కాలేజీ మూడవ బహుమతి ధనుష్ యాదవ్ ఆదిత్య కాలేజీ సాధించగా వ్యాసరచన పోటీలలో కాలేజీ స్థాయిలో ఫస్ట్ రూ 2000 కుమారి. ప్రీతి - ఆల్వేర్డాస్ కాలేజీ. రెండవ బహుమతి కుమారి భార్గవి- గాయత్రీ కాలేజీ మూడవ బహుమతి కుమారి. వర్షిత సాయి- ప్రిజంకాలేజీ స్కూల్ స్థాయి మొదటి బహుమతి కుమారి భూరెడ్డి అనూష - విజ్ఞాన్ విహార్ స్కూల్ రెండవ బహుమతి శుభం వర్మ- విశాఖ వాలీ స్కూల్ మూడవ బహుమతి పృథ్వి - శ్రీ భాష్యం స్కూల్ ఎంవీపీ గెలుపొందారున్నారు. వీరికి అధ్యక్ష,కార్యదర్శులు, కోశాధికార్లు బహుమతులు అందజేసేరు. సిఎస్ఎన్ రాజు బహుమతులను స్పాన్సర్ చేయగా పైడా కృష్ణ ప్రసాద్ 650 మంది విద్యార్థులకు, ఉపాధ్యాయులకు భోజనాలకు స్పాన్సర్ చేసేరు అని తెలియజేశారు. పి. నరసింగరావు నిర్వహణలో దోహదపడ్డారు అని తెలిపారు. పైడా కౌశిక్ మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ పైడా కృష్ణ ప్రసాద్ 650 మందికి మధ్యాహ్నం భోజనం అందజేశారు. సిఎస్ఎన్ రాజు బహుమతులకు స్పాన్సిర్ చేసేరు. కళాభారతి, సిఎస్ఎన్ రాజు, పైడా కౌశిక్ మెమోరియల్ ట్రస్ట్ సంయుక్తంగా నిర్వహించారు.

## గల్లంతైన బీసీ హాస్టల్ విద్యార్థి

9వ పేజీ తరువాయి ..

ఎం.చందు, తొమ్మిదో తరగతి విద్యార్థి ఎస్.రామచంద్రతో కలిసి తాము చదువుతున్న తానం ఉన్నత పాఠశాలకు శనివారం ఉదయం వెళ్లారు. వారు స్కూల్ కు వెళ్లకుండా పూర్వ బీసీ హాస్టల్ విద్యార్థి ఎన్.సిద్ధుతో కలిసి పరవాడ మండలంలోని ముత్యాలమ్మ పాలెం బీచ్ కు వెళ్లారు. వారు స్నానానికి సిద్ధమవుతుండగా, సముద్రం ఉధృతంగా ఉందని అక్కడే ఉన్న జాలర్లు హెచ్చరించారు. ఆ మాటలు పట్టించుకోకుండా ఆ నలుగురూ సముద్రంలోకి స్నానానికి దిగగానే, అలల ఉధృతికి లోపలికి కొట్టుకుపోయారు. అదే సమయంలో అప్రమత్తమైన జాలర్లు చందు, రామచంద్ర, సిద్ధూను కాపాడారు. అప్పటికే భానుప్రసాద్ అలల ఉధృతికి గల్లంతయ్యాడని జిల్లా బీసీ సంక్షేమ శాఖాధికారి శ్రీదేవి తెలిపారు. నాలుగు కోస్ట్ గార్డ్ బృందాలతో పాటు గజ ఈతగాళ్లు గల్లంతైన విద్యార్థి తీవ్రంగా గాలిస్తున్నారన్నారి మంత్రి సవితకు తెలిపారు.

### మంత్రి సవిత దిగ్భ్రాంతి...

బీసీ హాస్టల్ విద్యార్థి సముద్రంలో గల్లంతయ్యాడన్న విషయం తెలుసుకున్న మంత్రి సవిత.. జిల్లా కలెక్టర్ విజయతో ఫోన్లో మాట్లాడారు. తక్షణమే విద్యార్థి ఆచూకీ కనిపెట్టాలని, కోస్టుగార్డులు, గజ ఈతగాళ్ల సాయం తీసుకోవాలని కలెక్టర్ ను, తక్షణమే విద్యార్థి తల్లిదండ్రులకు సమాచారమందించాలని డీబీసీడబ్ల్యావో శ్రీదేవిని, బీసీ సంక్షేమ శాఖ అడిషనల్ డైరెక్టర్ చంద్రశేఖర్ రాజును మంత్రి ఆదేశించారు. విద్యార్థి గల్లంతు కావడంపై ఆ ప్రకటనలో మంత్రి సవిత దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు.

## హెూం మంత్రి అనిత పనితీరును..

9వ పేజీ తరువాయి ..

ఉండవల్లి ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సీఎం సత్కరించారు. ఈ సందర్భంగా హెూం మంత్రి వంగలపూడి అనితకు ప్రశంసా పత్రం, ఉత్తమ సేవా అవార్డు ను ముఖ్యమంత్రి స్వయంగా అందజేశారు. తుఫాను సమయంలో ప్రజల రక్షణ, సహాయక చర్యల సమన్వయంలో కీలక పాత్ర పోషించినందుకు హెూం మంత్రిని సీఎం ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ సందర్భంగా మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ ప్రజాసేవలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చూపిన మార్గం మాకు దిశానిర్దేశమన్నారు. మీ శిష్యరికంలో ప్రజలకు సేవ చేయడం నేర్చుకున్నామని చెప్పారు. ప్రజల సమస్యలను తెలుసుకుని, వారికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉండడం మా బాధ్యతగా భావిస్తున్నాం అని తెలిపారు. మీ చేతుల మీదుగా 'సైక్లోన్ మొంథా ఫైటర్' సర్టిఫికెట్ స్వీకరించడం, మీ నుంచి ప్రశంసలు అందుకోవడం నా జీవితంలో మర్చిపోలేని అనుభవమన్నారు. ముఖ్యమంత్రి మార్గదర్శకంలోనే మొంథా తుఫాను సమయంలో ఒక్క ప్రాణం కూడా కోల్పోకుండా కాపాడగలిగాం అని అన్నారు. తుఫాను సమయంలో ప్రజలకు అండగా నిలిచిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా మంత్రి అనిత ధన్యవాదాలు తెలిపారు.

## అధికసంఖ్యలో తరలి వచ్చిన భక్తులు..

(నక్కపల్లి, ప్రభాతవార్త)

మండలం లోని ఉపమాక గ్రామంలో గరుడాద్రి పర్వతముపై స్వయం వ్యక్తంగా వేంచేసియున్న శ్రీ కల్కి వేంకటేశ్వర స్వామి ఆలయం శనివారం నాడు వేలాది మంది భక్తుల గోవింద నామ స్మరణలతో మారుమ్రోగింది. కార్తీకమాసం శనివారం రోజున ఏకాదశి కూడా కలసి రావడంతో సుదూర ప్రాంతాల నుండి వచ్చిన భక్తులతో ఆలయం కిటకిటలాడింది. ఈ సందర్భంగా తెల్లవారుఝామున ఐదు గంటలకు కొండపై గల మూలవిరాట్టుకు అర్చకులు అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించిన తరువాత భక్తులందరికీ దర్శన సౌకర్యం ఏర్పాటు చేశారు. కొండ దిగువున ఆలయంలో ఆలయ క్షేత్ర పాలకుడు నారద మహర్షి ప్రతిష్టితమైన వేణుగోపాల స్వామి వారికి ఉపాలయాలలోనూ నిత్యపూజలు, విశేష ప్రసాద నివేదనలు నిర్వహించిన తర్వాత భక్తులకు స్వామి వారి దర్శనం కల్పించారు. ఉత్తరాంధ్ర తిరుమల గా పేరొందిన ఉపమాక వెంకన్న ను దర్శించుకోవడం కోసం శ్రీకాకుళం జిల్లా మందస, పలాస, ఉభయ గోదావరి జిల్లాల్లో గల వివిధ ప్రాంతాల నుండి వేలాదిమంది భక్తులు స్వామివారిని దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కొండపైన ధ్వజస్తంభం వద్ద మెట్ల మార్గంలోనూ భక్తులు దీపాలను వెలిగించి మొక్కలు తీర్చుకున్నారు. వందలాది వాహనాలు రావడంతో ఆలయం బయట ఉన్న పార్కింగ్ స్థలం నిండిపోవడతో ట్రాఫిక్ సమస్య ఏర్పడడంతో నక్కపల్లి పోలీసులు పరిస్థితిని వెంటనే చక్కదిద్దారు. దర్శనానికి వచ్చిన భక్తుల సంఖ్య పెరగడతో క్యూలైన్ భారీగా పెరిగి దేవాలయం బయట ఉన్న ఖాళీస్థలం వరకూ భక్తులతో రద్దీగా కనిపించింది.


## అభయ హస్తం పెన్షన్లు పంపిణీ

విశాఖపట్నం, నవంబర్ 1, ప్రభాతవార్త

20వ వార్డు 151 వ సచివాలయం పరిధిలో 209 మందికి సచివాలయం సిబ్బంది, తెలుగుదేశం పార్టీ నాయకుల చేతుల మీదుగా రూ.8,98,500 వృద్ధులు 71 మందికి, వితంతువులు 107 మంది వికలాంగులు 28 మంది ట్రాన్స్ జెండర్లు ఇద్దరికి అభయ హస్తం పెన్షన్లు పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమం శాసన మండలి సభ్యులు వేపాడ చిరంజీవి రావు చేతుల మీదుగా జరిగింది. ఈ కార్యక్రమంలో బైరెడ్డి పోతన్న రెడ్డి, కాకి శివ, కంబాపు శివారెడ్డి, బైరెడ్డి గోవింద రెడ్డి, వాసు, మద్ది శ్రీను, సచివాలయం సిబ్బంది వరలక్ష్మి, సంతోషిణి, అశ్విని, రేఖ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఏపీ ఐఆర్ఐఏ రాష్ట్ర రేడియాలజీ సదస్సు ప్రారంభం

విశాఖపట్నం, నవంబర్ 1, ప్రభాతవార్త




నగరంలో వున్న గీతం మెడికల్ కాలేజీలో ఇండియన్ రేడియాలజికల్ అండ్ ఇమేజింగ్ అసోసియేషన్ (ఐఆర్ ఐ ఏ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సదస్సు శనివారం ఘనంగా ప్రారంభమైంది. రాష్ట్రం నలుమూలల నుంచి 600 మందికి పైగా రేడియాలజిస్టులు, అధ్యాపకులు, పీజీ విద్యార్థులు పాల్గొన్నారు. సదస్సుకు ముఖ్య అతిథిగా రేడియాలజిస్టు, పార్లమెంట్ సభ్యుడు డా. శబరి బైరెడ్డి పాల్గొనగా, చిన్మయ విశ్వ విద్యాపీఠ్ మేనేజింగ్ ట్రస్టీ డా. ముక్కమాల అప్పారావు, ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ ఛైర్మన్ డా. శ్రీహరి రావు ప్రత్యేక అతిథులుగా హాజరయ్యారు. గీతం ప్రో వైస్ ఛాన్సలర్ డా. గీతాంజలి బట్నమనే రేడియాలజిస్టులను స్వాగతిస్తూ, నిన్న జరిగిన ఫీటల్ సిమ్యులేషన్ వర్క్‌షాప్ వంటి శిక్షణా కార్యక్రమాలు వైద్య నైపుణ్యాల అభివృద్ధికి ఎంతో దోహదం చేస్తాయని అన్నారు.

## ఐపీఎస్‌ల బదిలీ

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

రాష్ట్రవ్యాప్తంగా 21 మంది ఐపీఎస్ లను బదిలీ చేస్తూ రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా శనివారం ఉత్తర్వులు జారీ చేశారు.. వెయిటింగ్ లో ఉన్న వి. ఎన్. మణికంఠ చందోలు ను విశాఖ నగర శాంతిభద్రతల డీసీపీ -1 గా బదిలీ చేశారు.. అయితే ఇక్కడే ఓ ట్విస్ట్ నెలకొంది. నాలుగు రోజుల క్రితం జరిగిన ఐపీఎస్‌ల బదిలీల్లో విశాఖ సిటీ లా అండ్ ఆర్డర్ డిసిపి - 1 గా అల్లూరి సీతారామరాజు జిల్లా ఆపరేషన్ ఓఎస్డిగా ఉన్న జగదీష్ అడహల్లి ను ఇక్కడికి అదిలీ చేసినట్లు ఉత్తర్వులు జారీ చేశారు.. అయితే తాజాగా జరిగిన ఐపీఎస్ ల బదిలీల్లో డీసీపీ 1 బదిలీలో మార్పు చోటుచేసుకుంది.. కొన్ని రోజుల క్రితం ఇక్కడకు బదిలీ కాబడిన జగదీష్ అడహల్లి ను తాజాగా సీఎంఎస్జి ఇంటిలిజెన్స్ ఎస్పీగా బదిలీ చేశారు..

## తుపాను నష్టం తగ్గించడంలో మమేకమయ్యారు..

విశాఖపట్నం, నవంబర్ 1, ప్రభాతవార్త



మొంథా తుపాను నష్టం తగ్గించడంలో అధికారులు, సిబ్బంది కీలక పాత్ర పోషించారని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ప్రశంసించారు. తోటవీధి సచివాలయంలో తుపాను బాధితులకు శనివారం నిత్యావసరాలను పంపిణీ చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. ప్రకృతి విపత్తును ఆపే శక్తి ఎవరికీ ఉండదని, అయితే సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నష్ట తీవ్రత తగ్గించగలగడం సంతృప్తినిచ్చిందని పేర్కొన్నారు.జోనల్ కమిషనర్ అయ్యప్ప నాయుడు, ఎమ్మార్వో రామారావు, కార్పొరేటర్లు గాడు చిన్ని కుమారి లక్ష్మి, గంటా అప్పలకొండ, పార్టీ నాయకులు చిక్కాల విజయ్ బాబు, గంటా నూకరాజు, గాడు వెంకటప్పడు, గొలగాని నరేంద్ర, వై. అనిల్ ప్రసాద్, గరికిన కింగ్ తదితరులు పాల్గొన్నారు.

### మరణించిన బాలిక కుటుంబానికి నష్టపరిహారం..

పద్మనాభం మండల మద్ది పంచాయతీ తునిపోలం గ్రామంలో ప్రమాదవశాత్తు గెడ్డలో కొట్టుకుపోయి మృతి చెందిన కాళ్ల ధనుశ్రీ కుటుంబానికి రూ.4 లక్షల నష్టపరిహారం చెక్కును భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు శనివారం ధనుశ్రీ కుటుంబానికి అందజేశారు. ఇది చాలా దురదృష్టకర సంఘటన అని ధనుశ్రీ మరణం తనను కలచి వేసిందని ఆయన పేర్కొన్నారు. అనంతరం మండలంలో పెన్షన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్వో ఆనంద్, పార్టీ మండల శాఖ అధ్యక్షుడు కోరాడ రమణ, పార్టీ నాయకులు కాళ్ల నగేష్ కుమార్, మొకర అప్పలనాయుడు, కాళ్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## విశాఖకు చేరుకున్న మంత్రి నారా లోకేష్

విశాఖపట్నం, నవంబర్ 1 ప్రభాతవార్త

కార్తీక ఏకాదశి సందర్భంగా కాశీబుగ్గలో గల ఆలయంలో జరిగిన తొక్కిసలాటలో మృతి చెందిన వారిని పరామర్శించేందుకు నారా లోకేష్ శనివారం విశాఖ చేరుకున్నారు. విశాఖ నుండి కాశీబుగ్గకు ఆయన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, హెూంమంత్రి అనితతో కలిసి బయలుదేరు వెళ్లారు. నారా లోకేష్ సాయంత్రం విమానాశ్రయానికి చేరుకున్న తర్వాత రోడ్డు మార్గాన శ్రీకాకుళం జిల్లా కాశీ బుగ్గకు బయలుదేరి వెళ్లారు.

## షీలానగర్ కనకమహాలక్ష్మి ..

విశాఖపట్నం, నవంబర్ 1, ప్రభాతవార్త

నగరంలోని అక్కయ్యపాలెం కేంద్రంగా ఏర్పడిన ది కనకమహాలక్ష్మి కోఆపరేటివ్ బ్యాంకు లిమిటెడ్ తమ 37వ శాఖను షీలానగర్లో ప్రారంభించుకుంది. గాజువాక ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా, జిల్లా కేంద్ర సహకార బ్యాంకు లిమిటెడ్ పర్సన్-ఇన్-చార్జి కోన తాతారావు విశిష్ట అతిథిగా పాల్గొని బ్యాంకు నూతన శాఖను ప్రారంభించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ చిన్న, మధ్య తరహా, ఉన్నత స్థాయి ప్రజలకు సహకారాన్ని అందించేందుకు గాను కనకమహాలక్ష్మి కోఆపరేటివ్ బ్యాంకు తమ విధులను నిర్వర్తించాలని కోరారు. జిల్లా సహకార అధికారిణి టి.ప్రవీణ మాట్లాడుతూ దేశ ఆర్థిక అభివృద్ధికి సహకార బ్యాంకుల పాత్రే ప్రాధాన్యమన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా కనక మహాలక్ష్మి కోఆపరేటివ్ బ్యాంకు సేవలను అందించడమే కాకుండా కోఆపరేటివ్ రంగంలోనే. అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో అన్ని రంగాల ప్రజలకు సహకారంగా ఉండే కనకమహాలక్ష్మి కోఆపరేటివ్ బ్యాంకు సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బ్యాంకు వైస్ ఛైర్మన్ జి.రామకృష్ణ ఇతర డైరెక్టరులు, ముఖ్యకార్యనిర్వాహణాధికారి కె.శ్యామ్కిషోర్, ఇతర అధికారులు, షీలానగర్ శాఖ మేనేజరు కె.సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

## కాశీబుగ్గ దేవాలయంలో..

9వ పేజీ తరువాయి ..

అధికారులు, పోలీసులకు ఇంతమంది భక్తులు తరలివస్తారని తెలియలేదు. గతంలో తాము వచ్చినప్పుడు ఎలాంటి రద్దీ లేకుండా దర్శనం చేసుకుని వెళ్లేవాళ్లమని రెండోసారి వచ్చిన భక్తులు తెలిపారు. ఈ సారి ఎప్పుడూ లేని విధంగా పెద్దసంఖ్యలో భక్తులు తరలివచ్చారని చెప్పారు. అక్కడ పైకి వెళ్లేటప్పుడు రెండు మార్గాలు ఉంటాయి. ఒకటి వెళ్లేందుకు, మరొకటి వచ్చేందుకు. దేవాలయంలో ఉదయం ఆరు గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు దర్శనం ఏర్పాటుచేశారు. తర్వాత మూడు నాలుగు గంటలు విరామం ఇచ్చారు. తర్వాత సాయంత్రం దర్శనం ఏర్పాటుచేశారు. ఉదయం వెళ్లిన భక్తులు ఉదయం 11.30 ప్రాంతంలో ఎంట్రీ మార్గంలో వెళ్లారు. మధ్యాహ్నం 12 గంటలకు ఆలయం మూసివేస్తారు కనుక ఎంట్రీ మార్గం మూసివేయడం జరిగింది. లోపల ఉన్న భక్తులు దర్శించుకుని బయటకు వస్తున్నారు. బయట ఉన్న వారు మళ్లీ సాయంత్రం వరకు వేచి ఉండాలనే ఉద్దేశంతో కొంతమంది లోపలికి వెళ్లి దర్శనం చేసుకోవాలని భావించారు. ఒకే మార్గం ఉంది కనుక అక్కడ తోపులాట జరిగింది. పై మెట్లలో ఉన్నవారు ఒక్కొక్కరు కిందవరకూ పడుతూ వచ్చారు. బ్యారికేడింగ్ చేశారు. అయితే బ్యారికేడింగ్ ఫౌండేషన్ రెండున్నర అంగుళాలు మాత్రమే చేశారు. ఎక్కువ మంది భక్తులు వచ్చినప్పుడు కనీసం ఆరు అంగుళాలు వేస్తారు. ఇది చేయలేక పోయారు. ఒక సైడ్ లో అయితే బ్యారికేడింగ్ తర్వాత డైరెక్ట్ సిమెంటే ఉంది. అటువైపు పడిన వారు చాలా ఇబ్బంది పడ్డారు. కొంతమంది చనిపోవడం కూడా జరిగింది. నాకు సమాచారం తెలిసిన వెంటనే ఎమ్మెల్యే శిరీష గారికి ఫోన్ చేశాను. వెంటనే ఆమె బయలుదేరారు. తర్వాత మంత్రి అచ్చెన్నాయుడు గారికి ఫోన్ చేశాను. అధికారులతో మాట్లాడాను. అందరూ యుద్ధప్రాతిపదికిన ప్రాంగణానికి వచ్చి సీరియస్ గా ఉన్నవారిని శ్రీకాకుళానికి తరలించారు. గాయపడిన వారిని పలాస ఆసుపత్రికి తరలించి చికిత్స అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ఈ ఘటన జరిగినప్పుడు హెలికాప్టర్‌లో ఉన్నారని, కదిరిలో ల్యాండ్ అయిన వెంటనే ఆయనతో మాట్లాడటం జరిగిందని మంత్రి లోకేష్ వివరించారు. అప్పటి నుంచి ఇప్పటివరకు కూడా పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించారు. సీఎం ఆదేశాల ప్రకారం చనిపోయిన ప్రతి కుటుంబానికి రూ.15 లక్షలు ప్రభుత్వం తరపున ఆర్థిక సాయం అందించడం జరుగుతుంది. తీవ్రంగా గాయపడిన వారికి రూ.3 లక్షలు అందించడం జరుగుతుంది.

VAARTHA CLASSIFIEDS

**CHANGE OF NAME**

★ **I, ABDUL SHAREEF** S/O ABDUL KHADAR, previously called ABDUL SHARIFF R/O 45-3-14/1, MUSLIM THATICHETLPALEM, VIZAG now changed my name from ABDUL SHARIFF to ABDUL SHAREEF. Henceforth I will be called as **ABDUL SHAREEF** for all purposes. (Ro.No.28274)

★ **I, AZARA BEEBI** W/O SHAIK MADEENA previously called SHAIK HAZARA BIBI R/O 45-3-5, MUSLIM THATICHETLPALEM, VIZAG now changed my name from SHAIK HAZARA BIBI to AZARA BEEBI. Henceforth I will be called as **AZARA BEEBI** for all purposes. (Ro.No.28275)

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

यूनियन बैंक / యూనియన్ బ్యాంక్

**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

రీజనల్ ఆఫీస్, 2వ అంతస్తు, లలిత టవర్స్, కలెక్టరేట్ జంక్షన్ దగ్గర, పవర్‌హౌస్ ఎదురుగా, ఎస్.కోట రోడ్డు, విజయనగరం-535003.

**బంగారు నగల వేలం ప్రకటన**

ఈ క్రింద ఉదహరించిన ఖాతాదారు మా బ్యాంకు నందు బంగారు నగలు తనఖా పెట్టి అప్పు తీసుకున్నారు. రిజిష్టర్డ్ పోస్ట్ ద్వారా ఋణగ్రహీతలకు పంపిన నోటీసు వారి తీసుకోని కారణంగా బ్యాంకు వారికి తిరిగి వచ్చినవి. తేది. 13.11.2025 లోపు వారు తమ బకాయిలను తిరిగి చెల్లించి తాకట్టు పెట్టిన బంగారు ఆభరణములను విడిపించుకోవలసినదిగా కోరడమైనది. లేనిచో తేది. 14.11.2025 మ॥ 12.00 గం॥ల నుండి 02.00 గం॥ల వరకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, దిగువ తెలిపిన బ్రాంచ్ ఆవరణలో బహిరంగ వేలం వేయబడును. వేలము వేయగా వచ్చిన సొమ్ముతో సదరు అకౌంటు పూర్తిగా చెల్లుబాటు కాని యెడల వారిపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకొని మిగిలిన బకాయి వసూలు చేయబడును. ఈ దిగువ ఖాతాదారుల ఎవరైనా మరణించి యున్నచో వారి వారసులకు ఈ నోటీసు వర్తిస్తుంది. అప్పు నోటీసులు అందని వారికి మరియు నోటీసులను తిరస్కరించిన వారికి పత్రికా ముఖముగ చివరిసారిగా ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

| క్ర.స | బ్రాంచ్ పేరు | ఋణగ్రహీత పేరు & చిరునామా | ఖాతా నెం. | లోన్ యొక్క తేది |
|---|---|---|---|---|
| 1 | గవరపాలెం ఫోన్: 9550115306 | శ్రీ వాకపల్లి రమణ, S/o చినపన్న, 0-0, పెట్టుగొల్లపల్లి, ఎస్. రాయవరం, అనకాపల్లి, ఆం.ప్ర-531 083 | 015216540005365 | 05.06.2024 |

నియమ నిబంధనలు: (1) వేలంలో పాడిన సొమ్మును అంగీకరించుటకు లేక తిరస్కరించుటకు బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు. (2) ఏ స్థితిలోనైనా వేలం రద్దు చేయుటకు గాని, నిలుపుదల చేయుటకు గాని, నియమ నిబంధనలు మార్చుటకు గాని బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు.

తేది: 01.11.2025, స్థలం: విజయనగరం — సం/- బ్రాంచ్ మేనేజర్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

## పొట్టి శ్రీరాములు దీక్ష ఫలితమే ఆంధ్ర రాష్ట్రం



ఆనందపురం, నవంబర్ 1, ప్రభాతవార్త:

పొట్టి శ్రీరాములు ఆమరణ నిరాహార దీక్ష ఫలితంగానే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిందని ఉత్తరాంధ్ర గ్రామీణ వైద్యుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు జంగం జోషి చెప్పారు. మండలంలోని వేములవలస ఆర్ఎంపీ జోనల్ కార్యాలయంలో శనివారం ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ భాషా ప్రయుక్త రాష్ట్రాలలో ఆంధ్ర ప్రదేశ్ కు మంచి గుర్తింపు ఉందని రాష్ట్ర ప్రయోజనాలను కాపాడానికి అందరూ కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జోనల్ అడ్వైజర్ కోన ప్రకాష్, కోశాధికారి పచ్చిపులుసు కనకారావు, జాయింట్ సెక్రెటరీ కడగళ్ల నారాయణరావు, ఆర్ఎంపిల మండల శాఖ అధ్యక్షుడు పోతిరెడ్డి సుధాకర్ రెడ్డి, గొట్టుముక్కల రఘు, వెనిగళ్ళ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా గౌరీదేవి ఉత్సవాలు

మాధవధార నవంబర్ 1, ప్రభాతవార్త



మాధవధారలో గౌరీదేవి ఉత్సవాలు ఉత్సవ కమిటీ సభ్యులు సనపల అమ్ములు ఆధ్వర్యం లో ఘనంగా జరుగుతున్నాయి. ప్రతి రోజు విశేష పూజలు నిర్విహిస్తున్నారు. ఈ మహో త్సవాలలో జోన్-5 జోనల్ కమీషనర్ బొడ్డేపల్లి రాము పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు వేద ఆశీర్వచనం అందించి తీర్ధ ప్రసాదాలు అందించారు. బీజేపీ నాయకులు బగాది శ్యామల, తమ్మినేని లోహిత రావు,టీడీపీ నాయకులు సనపల కీర్తి, సనపల వరప్రసాద్,చిరంజీవి, సనపల రమణ, కంచరాన హరికృష్ణ పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

## బోగస్ మత్స్యకారులకు తుఫాన్ సాయం నిలిపివేత

వార్త ప్రభావం

ఆనందపురం, నవంబర్ 1, ప్రభాతవార్త:

ఆనందపురం మండలంలోని గంభీరం పంచాయితీలో మత్స్యకారులుగా చెలామణి అవుతున్న వారికి అధికారులు తుఫాన్ సాయాన్ని నిలిపి వేశారు. వార్త దినపత్రికలో శనివారం – గంభీరంలో బోగస్ మత్స్యకారులు 'దర్జాగా ప్రభుత్వ పరిహారాలు స్వీకరణ శీర్షికన ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. ఈ మేరకు తహసీల్దార్ శ్రీనుబాబు ఆదేశాలు మేరకు స్థానిక వీఆర్వో విచారణ జరుపుతున్నారు. ఈ మేరకు మత్స్యకారుల అవతారం ఎత్తి ప్రభుత్వ సాయం పొందుతున్నవారు ఇతర సామాజిక వర్గాలకు చెందిన వారని రూఢీ అయింది. దీంతో ఇంత వరకూ మత్స్యకారుల పేరుతో వారు ప్రభుత్వం నుంచి ఏ ఏ ప్రయోజనాలు పొందారో అన్న విషయమై అధికారులు ఆరా తీస్తున్నారు.

## మత్స్యకారులకు నిత్యావసరాలు పంపిణీ

గాజువాక, నవంబర్ 01,ప్రభాతవార్త




గంగవరం పల్లిపాలెంలో జాతీయ ప్రజా పంపిణీ సంస్థ ఆధ్వర్యంలో శనివారం పేదలకు రేషన్ పంపిణీ కార్యక్రమం జరి గింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా విశాఖ డిప్యూటీ మేయర్ దల్లి గోవిందరాజు, భాజపా రాష్ట్ర మీడియా పేనలిస్ట్, గాజువాక ఇంచార్జ్ కరణంరెడ్డి నరసింగరావు పాల్గొని మాట్లాడుతూ మొంథా తుఫాను కారణంగా చేపల వేటకు వెల్లని మత్స్యకారులను గుర్తించి కూటమి ప్రభుత్వం తరపున ఒక్కో కుటుంబానికి యాభై కేజీల బియ్యం, కేజీ కందిపప్పు, ఉల్లిపాయలు, పంచదార,నూనె,బంగాళదుంపలు వంటి నిత్యావసరాలను ఉచితం గా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో పదమూడు వేల మందికి ఉచితంగా రేషన్ పంపిణీ చేసామని తెలిపారు. అనంతరం పలువురు వృద్ధులకు నాలుగు వేల రూపాయల చొప్పున ఫించన్ నగదు అందజేశారు. పెదగంట్యాడ తహసీల్దార్ అమల, ఏఎస్ఓ కృష్ణ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## కాకి పోలిరెడ్డి ఆధ్వర్యంలో కిడ్నీ రోగికి రూ.10వేల పింఛను అందజేత

గాజువాక,నవంబర్ 01,ప్రభాతవార్త :

విశాఖ పశ్చిమ నియోజకవర్గం పారిశ్రామి క ప్రాంతం జీవీఎంసీ 61వవార్డు మల్కాపురం రెడ్డివీధిలో టీడీపీ నాయకులు,జింక్ ఆంజ నేయ స్వామి ఆలయ ట్రస్టీ కాకి పోలిరెడ్డి ఆధ్వర్యంలో కిడ్నీ రోగి చుక్క రామిరెడ్డికి 10వేల రూపాయల పింఛను శుక్రవారం ప్రభుత్వ విప్, పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు చేతులమీదుగా అంద జేశారు. ఈ సందర్భంగా గణబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పేదల పక్షపాతి అని,ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలు అర్హులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో, జోనల్ కమిషనర్, సివిల్ సప్లై ఏ ఎస్ ఓ, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాబా అవతారం ఎత్తిన నేరస్తుడు

**హత్య కేసులో కోర్టుకు హాజరుకాకుండా తప్పించుకు తిరుగుతున్న వైనం -ఎన్.బి.డబ్ల్యూ జారీ చేసిన న్యాయస్థానం -నాలుగేళ్లగా పరారీలో -సాంకేతిక పరిజ్ఞానంతో నేరస్తుడి సమాచారం సేకరించిన పోలీసులు -నిందితుడిని చాకచక్యంగా అరెస్ట్ చేసిన టూ టౌన్ సీఐ ఎర్రం నాయుడు అండ్ టీమ్**

( విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)




ఓ నేరస్తుడు హత్య కేసులో కోర్టుకు హాజరు కాకుండా పోలీసుల కళ్ళుగప్పి బాబా అవతారం ఎత్తి తప్పించుకు తిరుగుతున్నాడు.. పూర్తిగా వేషం మార్చి నిజమైన బాబా లాగా ఏళ్ళ పాటు హిమాల యాలు, కాశి, కేదార్నాథ్, బద్రీనాథ్‌లు సంచరిస్తూ వచ్చాడు. కానీ టూ టౌన్ పోలీసులు ఎదుట బాబా అవతారం ఎత్తిన నేరస్తుడి ఆట సాగలేదు. సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా నేరస్తుడి ఆచూకీని కనిపెట్టి కటకటాల వెనక్కి నెట్టారు. ఎన్.బి.డబ్ల్యూ జారీ కాబడిన నేరస్తుడిని టూ టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు.. శనివారం మధ్యాహ్నం టూ టౌన్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశాలు ఈస్ట్ ఏసీపీ లక్ష్మణమూర్తి వివరాలను తెలియజేశారు. ఒక్కపాకలు ప్రాంతానికి చెందిన పిచ్చేటి యుగంధర్ అలియాస్ రాఘవ (39) 2021 వ సంవత్సరంలో ఓ వ్యక్తిని హత్య చేశాడు. పోలీసులు దర్యాప్తులో నేరం రుజువు కావడంతో జైలు శిక్ష కూడా అనుభవించాడు. రాఘవ పై టూటౌన్ పోలీస్ స్టేషన్ లోని రౌడీ షీట్ తెరిచారు. అయితే రాఘవ హత్య కేసుకు సంబంధించి కోర్టుకు హాజరవకపోవడంతో కోర్టు ఎన్ బి డబ్ల్యూ జారీ చేసింది. పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి ఆదేశాల మేరకు డీసీపీ డి.మేరీ శాంతి నేతృత్వంలో ఈస్ట్ సబ్ డివిజన్ ఏసీపీ కె.లక్ష్మణమూర్తి ఆధ్వర్యంలో టూటౌన్ సీఐ వీవీసీఎం ఎర్రం నాయుడు ఇతర సిబ్బంది నిందితుడు రాఘవ కోసం గాలించారు. సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా హిమాలయాలు, కాశీ, కేదార్నాథ్, బద్రీనాథ్‌లలో తిరుగుతున్నట్లు తెలుసుకున్నారు. ఇటీవల విశాఖ చేరుకున్న పిచ్చేటి యుగంధర్ అలియాస్ రాఘవను రైల్వే క్వార్టర్స్ వద్ద పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఐదేళ్లుగా పోలీసుల నుంచి తప్పించుకుని తిరుగుతున్న నిందితుడిని పూర్తిస్థాయిలో పోలీసులు విచారణ చేపట్టారు. విచారణలో చేసిన నేరం నుంచి తప్పించుకునేందుకు భైరవ స్వామి (బాబా) అవతారంలో తిరుగుతున్నట్టు నిందితుడు అంగీకరించాడని ఈస్ట్ సబ్ డివిజన్ ఏసీపీ లక్ష్మణమూర్తి శనివారం సాయంత్రం టూటౌన్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వెల్లడించారు. నిందితుడు రాఘవను కోర్టులో ప్రవేశ పెట్టగా న్యాయమూర్తి రిమాండ్ విధించినట్లు ఏసీపీ తెలిపారు. ఎన్‌బి డబ్ల్యూ కేసులో నిందితున్ని అదుపులోకి తీసుకోవడంలో ప్రతిభ చూపిన సీఐ ఎర్రం నాయుడు, టూటౌన్ ఎస్ఐలు ఎ.మన్మధరావు, కె.సతీష్, కె.శ్రీలక్ష్మి, ఇతర సిబ్బందిని ఏసీపీ లక్ష్మణమూర్తి ప్రత్యేకంగా అభినందించారు.



## తుఫాను వరద బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణీ

పద్మనాభం,నవంబరు 1,ప్రభాతవార్త



మండలంలో రెడ్డిపల్లి, పద్మ నాభం, పొట్నూరు గ్రామాలలో ఉన్న మొంథా తుఫాను వరద బాధితులకు శనివారం అధికారులు, టీడీపీ నాయకులు నిత్యావసర సరుకులను పంపిణీ చేసారు. ఇరవై ఐదు కేజీల బియ్యం, 1 కెజి పంచదార, కెజి నూనె, కెజి ఉల్లిపాయలు, కెజి పప్పు, కెజి బంగాళాదుంపలను ప్రభుత్వం తరుపున తహశీల్దారు కె.ఆనందరావు ఆధ్వర్యంలో నాయకులు వరద బాధితులకు అందజేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు సందీశ్వరరావు, నాగు,ఎం శ్రీను, పాల్గొన్నారు.

## ఎయిర్పోర్ట్ పోలీస్ స్టేషన్ సీఐగా శంకర నారాయణ బాధ్యతల స్వీకరణ

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



ఎయిర్పోర్ట్ పోలీస్ స్టేషన్ శాంతి భద్రతల విభాగం సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా శంకర నారాయణ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్సైలు, రామకృష్ణ, ప్రసాద్, ఏఎస్ఐ రవిచంద్ర ఆధ్వర్యంలో సిబ్బందితో కలిసి సీఐని మర్యాదపూర్వకంగా ఆహ్వానం పలికి పుష్ప గుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. 2009 ఎస్ఐ బ్యాచ్‌కు చెందిన ఈయన గాజువాక దువ్వాడ, శాంతి భద్రతల విభాగం, కంచరపాలెం ట్రాఫిక్‌లో విధులు నిర్వహించారు. 2023లో సిఐగా పదోన్నతి పొందారు. సిఐగా కోర్టు మానిటరింగ్, సిసిఎస్-3లో విధులు నిర్వహించి సాధారణ బదిలీల్లో భాగంగా ఎయిర్పోర్ట్ స్టేషన్ కు బదిలీపై వచ్చారు. ఇప్పటివరకు శాంతిభద్రతల సర్కిల్ ఇన్స్పెక్టర్గా ఇక్కడ విధులు నిర్వర్తించిన ఉమామహేశ్వరరావు సిటీ విఆర్ 3కి బదిలీ అయ్యారు. ఈసందర్భంగా సీఐ శంకర్ నారాయణ మాట్లాడుతూ పెండింగ్ కేసులు, శాంతి భద్రతల పరిరక్షణకు, స్పందన ఫిర్యాదుల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. స్టేషన్ పరిధిలో సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి బ్లూ కోర్స్ డి కోర్స్ ఏర్పాటుచేసి నిఘా ఉంచుతామని అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కు పాదం మోపుతామన్నారు.

## ముంపుకు గురైన వరిపంటకు సస్యరక్షణ

ఆనందపురం, నవంబర్ 1, ప్రభాతవార్త



తుఫాన్ కారణంగా నీట మునిగిన వరి పంటను కాపాడుకోవడానికి వ్యవసాయ శాఖ అధికారులు పలు సూచనలు చేస్తున్నారు. వరి పంట పిలక దశలో ముంపుకు గురైనట్లైతే, నీటిని పూర్తిగా బయటకు తీసివేసిన తరువాత పైపాటుగా ఎకరాకు 20 కిలోల యూరియా, 20 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ వేయాలని దీని వలన ముంపు ప్రభావం నుండి పంట త్వరగా కోలుకుంటుందని చెప్పారు. అలాగే పిగులు పొట్ట లేదా పూత దశలో ఉన్న పైరు 2 రోజుల కన్నా ఎక్కువ రోజులు నీట మునిగితే కంకి పూర్తిగా బయటకు రాకపోవడం, పుష్పాలలో నీరు చేరడం వలన ఫలదీకరణ శక్తి కోల్పోయి తాలు గింజలు ఏర్పడతాయని గింజ రంగు మారకుండా ఉండటానికి లీటరు నీటికి 2 గ్రాములు కార్బండెజిమ్, మాంకోజెబ్ లేదా 1 మిల్లీ లీటర్లు ప్రొపికొనజోల్ మందును పిచికారి చేయాలని మండల వ్యవసాయ అధికారి సిహెచ్ సంధ్య రత్నప్రభ చెప్పారు.

## మృతురాలు కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన ఎమ్మెల్యే గంటా



పద్మనాభం, నవంబరు 1, ప్రభాతవార్త

మండలంలో తునిపాలం గ్రామంలో పల్లెగెడ్డలో గల్లంతై మృతిచెందిన దనుశ్రీ కుటుంబానికి శనివారం భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆర్థిక సాయం అందించారు. మృతురాలు తల్లిదండ్రులు శ్రీను, గౌరిలకు ప్రభుత్వం తరుపున తుఫాను ఆర్థిక సాయంలో బాగమ గా గంటా శ్రీనివాసరావు నాలుగువేల రూపాయల చెక్కు ను అందజేసారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు కోరాడ రమణ, తహశీల్దారు కె.ఆనందరావు, ఎండిఒ రుఇపేష్,నాయకులు కాళ్ల సత్యనారాయణ, నందీష్, నాగు, గిరి, ఎర్రినాయుడు,ఎఎంసి డైరెక్టర్ నందిని పాల్గొన్నారు.

## 13వ వార్డులో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ

ఆరిలోవ, నవంబర్ 1, ప్రభాతవార్త



తూర్పు నియోజకవర్గం స్థానిక 13 వ వార్డు శ్రీకృష్ణాపురంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేసే కార్యక్రమం వార్డు కార్పొరేటర్ కెల్లా సునీత సత్య నారాయణ ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ కార్యక్రమానికి జోన్-2 జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి హాజరై కార్పొరేటర్ సునీత తో పాటు లబ్ధిదారులకు పెన్షన్లు అందజేశారు. అనంతరం స్థానిక నాయకులు, గ్రామస్తులు అందరూ కలిసి శ్రీకృష్ణాపురం స్మశానవాటికలో పిచ్చి మొక్కలు విపరీతంగా పెరిగిపోయావని, వాటిని వెంటనే తొలగించాలని జోనల్ కమిషనర్ను కోరడంతో ఈ విషయంపై వెంటనే స్పందించిన జోనల్ కమిషనర్ రెండు రోజుల్లో పిచ్చి మొక్కలను తొలగిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు జక్కన్న , పైడ్రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కోల్పోయిన మత్స్యకారులకు ఉచిత రేషన్



ఆరిలోవ, నవంబర్ 1, ప్రభాతవార్త

తూర్పు నియోజకవర్గం స్థానిక తొమ్మిదో వార్డులో వార్డు ఇంచార్జ్ బుడుమూరి గోవింద్ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్‌లు అందజే శారు. అనంతరం మొంథా తుఫాన్ కారణంగా ఉపాధి కోల్పోయిన మత్స్యకారులకు రేషన్ డిపోలలో ఉచిత రేషన్‌ను పంపిణీ చేశారు. ఎన్ని ఆటంకాలు ఎదురైనా రాష్ట్ర అభివృద్ధి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతోనే సాధ్యమవుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు బాదరు బాలరాజు, బుడుమూరి భూలక్ష్మి , నల్ల ఈశ్వరరావు, కోన ఫకీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ

విశాఖపట్నం, నవంబర్ 1, ప్రభాతవార్త



విశాఖ దక్షిణ నియోజకవర్గం శాసన సభ్యులు వంశీ కృష్ణ శ్రీనివాస్‌తో బాటు 38వ వార్డులో జరిగిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో జనసేన సీనియర్ నాయకులు, బీసీ ప్రజా సంక్షేమ సంఘ రాష్ట్ర కార్యదర్శి కోసూరి శ్రీనివాసరావు శ్రీని వాసరావు పాల్గొన్నారు. విశాఖ దక్షిణ నియోజకవర్గం శాసన సభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్‌తో పాటు 38వ వార్డులో సచివాలయ సిబ్బందితో అన్ని ఏరియాల్లో ఎన్.టి. ఆర్ భరోసా ఫించన్లు కార్యక్రమంలో 35వ వార్డు జనసేన ఇన్చార్జి, రాష్ట్ర బీసీ ప్రజాసంక్షేమ సంఘం కార్యదర్శి కోసూరు శ్రీనివాస్ పాల్గొని ఫించన్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో 38వ వార్డు కార్పొరేటర్ గోడి నరసింహ చారి విజయ దంపతులు..కూటమి నాయకులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## 34వ వార్డులో జనవాణి కార్యక్రమం



విశాఖపట్నం, నవంబర్ 1, ప్రభాతవార్త

దక్షిణ నియోజకవర్గం 34వ వార్డులో మనోరమ థియేటర్ సాయిబాబా ఆలయం వద్ద జనవాణి (పబ్లిక్ గ్రీవెన్స్)కార్యక్రమంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్‌తో పాటు పాల్గొన్న 35వ వార్డు జనసేన ఇంచార్జ్ మరియు బిసి ప్రజా సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి కోసూరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.ప్రజల నుంచి నేరుగా వినతులు ఎమ్మెల్యే స్వీకరించారు. జనవాణి కార్యక్రమా నికి విశేష స్పందన వచ్చిందని జనవాణి కార్యక్రమానికి విచ్చేసిన 31,34, 35 వార్డుల విన్నపాలపై తక్షణమే ఎమ్మెల్యే వంశీకృష్ణ సమస్యలు పరిష్కరించాలని జనవాణిలో హాజరైన జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడు, వివిధ విభాగాల అధిపతులు, పోలీస్ సిబ్బంది, జీవీఎంసీ సిబ్బంది, సచివాల సిబ్బందిని ఆదేశించారు.

### ప్రజా సమస్యల పరిష్కార వేదికగా జనవాణి కార్యక్రమం

దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ 34వ వార్డు మనోరమ థియేటర్, సాయిబాబా ఆలయం వద్దవద్ద జనవాణి కార్యక్రమం నిర్వహించారు. స్థానిక కూటమి వార్డు అధ్యక్షులు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ పలువురు నుంచి వినతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పలు సమస్యలు అక్కడికక్కడే అధికారుల సమక్షంలో కొన్ని అర్జీలు పరిష్కారం కాగా పరిష్కారం కానీ అర్జీలను వెంటనే పరిష్కరించమని సంబంధిత అధికారులకు తెలిపారు.

## జీవీఎంసీ 71వ వార్డులో లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ

గాజువాక,నవంబర్01,ప్రభాతవార్త



జీవీఎంసీ 71వ వార్డు శ్రీరామ్ నగర్ ఏరియాలో అర్హులైన వికలాంగులకు,వితంతువులకు, వృద్ధులకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర పరిశీలకులు పప్పు రాజా రావు, సచివాలయ సిబ్బంది శనివారం పింఛన్లు పంపిణీ చేసారు. వివిధ కేటగిరీలో అర్హులైన వారికి, బడుగు బలహీన వర్గాల వారికి మొత్తం అందరికి పింఛన్లు ఒకటవ తారీకునే పంపిణీ చేయడం భారత దేశంలో ఒక్క ఆంధ్రప్రదేశ్ లోనే అది కూటమి ప్రభుత్వం తోనే సాధ్యం అయ్యిందని పప్పు రాజారావు అన్నారు. అర్హులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు, ప్రధాని నరేంద్ర మోడీ,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , ఐటీ మంత్రి నారా లోకేష్ సారాధ్యంలో రాష్ట్రం అభివృద్ధి పదంలోకి దూసుకు పోతుందని అన్నారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ఆదేశాలు మేరకు ఈ కార్యక్రమం జరిగిందని పప్పు రాజారావు తెలిపారు. ఈకార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ ప్రతాపరావు శ్రీనివాసరావు,సచివాలయ అడ్మిన్ ఎన్ .లలిత, వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ పి.శ్రీనివాసరావు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ విపత్తుల నుంచి ప్రజలను కాపాడటంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుది అలుపెరుగని పాత్ర

### మత్స్యకార కుటుంబాలకు భరోసా కిట్లు అందజేసిన టీడీపీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస్



గాజువాక,నవంబర్ 01,ప్రభాతవార్త

జాతీయ విపత్తుల నుంచి ప్రజలను కాపాడటంలో అలుపెరుగని పాత్ర పోషించిన వ్యక్తిగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చరిత్రలో నిలిచిపోతారని రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. గాజువాక మండల రెవెన్యూ కార్యాలయం వద్ద శనివారం మత్స్యకారుల భరోసా కిట్లు పంపిణీ, తుఫాను బాధితులకు రేషన్ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ముఖ్య అతిధిగా పల్లా శ్రీనివాసరావు పాల్గొని మత్స్యకార భరోసా పంపిణీలో భాగంగా దిబ్బపాలెం, గంగవరం లో చేపల వేట వల్ల నష్టపోయిన బాధిత కుటుంబాలకు పరిహారం అందజేయడం జరిగింది. రాష్ట్ర ప్రజల అభ్యున్నతే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. గాజువాక జోన్ 6 జెడ్సీ శేషాద్రి,మండల రెవెన్యూ అధికారి శ్రీనివాసరావు, గాజువాక పౌరసరఫరాల అధికారి రవి, ఏపీఐఐసీ డైరెక్టర్ ప్రసాదుల శ్రీనివాస్, జిల్లా లీగల్ సెల్ నాయకులు వెన్నెల ఈశ్వరరావు, నియోజకవర్గ కూటమి నాయకులు, పాల్గొన్నారు.

## శాంతిభద్రతల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు

### 22 మంది రౌడీ షీటర్లపై బైండోవర్ చర్యలు - పెందుర్తి సీఐ సతీష్ కుమార్

( విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో చట్టం, శాంతి భద్రతలను పరిరక్షణపై సీఐ సతీష్ కుమార్ ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. రౌడీ షీట్లు తెరిచిన వ్యక్తులు ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు, హింసాత్మక చర్యలు లేదా ప్రజా శాంతి భంగం కలిగించే పనులలో పాల్గొనకుండా మంచి ప్రవర్తనతో ఉండేలా బౌండోవర్ ప్రక్రియ అమలులోకి తెచ్చారు.ఇప్పటి వరకు మొత్తం 22 మంది రౌడీ షీటర్‌లను పెందుర్తి మండల ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ ఐ.వెంకట అప్పారావు సమక్షంలో హాజరుపరిచి, వారిపై బౌండోవర్ చర్యలు అమలు చేశారు. తదనుగుణంగా, మండల ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్, తహసీల్దార్ వారికి ఆరు నెలలపాటు మంచి ప్రవర్తనతో ఉండాలని ఆదేశించి, ఆ ఆదేశాలను లంఘిస్తే రూ.3 లక్షలు ప్రభుత్వ ఖజానాకు జరిమానాగా చెల్లించాల్సిందిగా బౌండోవర్ బాండ్‌లపై సంతకాలు తీసుకున్నారు.

## డిగ్రీ విద్యార్థి ఆత్మహత్యతో ఉద్రిక్తత

### కళాశాలను చుట్టుముట్టిన విద్యార్థులు, కుటుంబ సభ్యులు -సాయి తేజకు న్యాయం జరగకపోతే దూకేస్తామంటున్న మృతుని సోదరుడు స్నేహితులు

( విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



ఎంవీపీలోని సమతా కళాశాలలో శనివారం ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఈ నేపథ్యంలో కళాశాలను చుట్టుముట్టిన విద్యార్థులు, కుటుంబ సభ్యులు కళాశాల లోపలికి వెళ్లడానికి ప్రయ త్నించారు. సకాలంలో పోలీసులు చేరుకుని వారిని నిలువరించడంతో శనివారం సాయంత్రం వరకు ఆందోళన కొనసాగింది. సమతా కళాశాల లో డిగ్రీ తృతీయ సంవత్సరం చదువుతున్న సాయితేజ శుక్రవారం ఆత్మహత్యకు పాల్పడిన విషయం తెలి సిందే. కళాశాల అధ్యాపకురాలి వేధింపులు కారణంగానే ఆత్మహత్య చేసుకున్నాడని విద్యార్థి కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. దీంతో శనివారం విద్యార్థి సంఘ నాయకులు, విద్యార్థి కుటుంబ సభ్యులు న్యాయం జరిగే వరకు కళాశాల ప్రాంగణం నుంచి కదిలేది లేదని తోటి విద్యార్థులతో నిరసన చేపట్టారు. పోలీసులు వారించే ప్రయత్నం చేస్తున్నా పట్టించుకోకుండా గేట్లు తోసుకుంటూ సాయితేజ కుటుంబ సభ్యులు, విద్యా ర్థులు ముందుకెళ్లడంతో ఆందోళనకారులు, పోలీసులకు మధ్య తోపులాట జరిగింది. జిల్లా కలెక్టర్ వచ్చి సమాధానం చెప్పే వరకు కళాశాల వద్ద నుంచి కదిలేది లేదని కళాశాల బయట రహదారిపై బైఠాయించారు. సమతా కళాశాల బిల్డింగ్‌పై సాయి తేజ సోదరుడు సిద్ధు, మరో ముగ్గురు స్నేహితులు ఎక్కి న్యాయం జరగ కపోతే బిల్డింగ్‌పై నుండి దూకేస్తామని కేకలు వేశారు. వారిని కిందకు దించేందుకు పోలీసులు నానా అవ స్థలు పడుతున్నారు. కుమారుడి సిద్దు బిల్డింగ్‌పైకి ఎక్కిన విషయం తెలిసి సాయి తేజ తల్లి కింద నుంచి కేకలు వేస్తూ న్యాయం జరిగింది రారా బాబు అంటూ కుప్పకూలిపోయింది. ఎంత బతిమి లాడుతున్న సిద్దు, అతని స్నేహితులు కిందకు రాకపోవడంతో పోలీసులు డ్రోన్ ఎగరవేసి పర్యవేక్షిస్తున్నారు. న్యాయం జరగకపోతే కిందికి దూకేస్తామంటూ సిద్దు, అతని స్నేహితులు నిరసనకు దిగారు. మరోవైపు రోడ్డు మీద విద్యార్థి తల్లి దండ్రులు, బంధువులు ఆందోళన చేస్తున్నారు. ఈ నేపథ్యంలో సంఘటన స్థలానికి ఏసిపి, సీఐలు, ఎస్ఐలు, ఇతర అధికారుల సిబ్బంది చేరుకొని ఇటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పర్యవేక్షిస్తున్నారు.

## భక్తి శ్రద్ధలతో సత్యనారాయణస్వామి సామూహిక వ్రతాలు



పద్మనాభం, నవంబరు 1,ప్రభాతవార్త

మండలంలో మద్దిగ్రామంలో ఉన్న సత్యనారాయణస్వామి,దుర్గా కాశీ విశ్వేశ్వర ఆలయాలలో కార్తీకమాస తొలి ఏకాదశి సంద ర్భంగా శనివారం సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలను భక్తులు భక్తి శ్రద్ధలతో నిర్వ హించారు. అర్చకులు సామవేదం బదిరికావాసు పలువురు పుణ్యదంపతులతో వేదమంత్రాలు, సత్యనారాయణస్వామి వ్రతాలను జరిపించారు. అలాగే అనంతపద్మనాభస్వామి ఆలయంలో స్వామివారికి పంచామృత అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు విశేష పూజలు చేసారు.

## ఘనంగా మహన్యాస పూర్వక రుద్రాభిషేకాలు

పద్మనాభం, నవంబరు 1, ప్రభాతవార్త



మండలంలో గెద్దపేట గ్రామంలో ఉన్న వేంచేసియున్న సుబ్రమణ్యేశ్వరస్వామి ఆల యంలో కార్తీకమాస ఏకాదశి సందర్భంగా శనివారం సామూహిక మహన్యాస పూర్వక రుద్రాభిషేకాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పలువురు పుణ్యదంపతులతో వేదమంత్రాలతో శివునికి మహన్యాస పూర్వక రుద్రాభిషేకాలు చేయించారు. ఈ కార్యక్రమానికి భక్తుల నుండి విశేష స్పందన లభించింది.ముందుగా సుబ్రహ్మణ్య స్వామికి పంచామృత అభిషేకాలు చేసారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త పూర్ణచంద్రరావు, భక్తులు పాల్గొన్నారు.

## జీవీఎంసీ 62వ వార్డ్‌లో మత్స్య కార కుటుంబాలకు రేషన్ పంపిణీ



గాజువాక,నవంబర్ 01,ప్రభాతవార్త

జీవీఎంసీ 62వ వార్డులో మెంథా తుఫాన్ బాధితులైన మత్స్యకార కుటుంబాల కు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రభుత్వ విప్, విశాఖ పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు ఆదేశాల మేరకు 50 కేజీల బియ్యం, 1 కేజీ ఉల్లిపాయలు, 1 కేజీ బంగాళాదుంపలు, 1 లీటర్ పామ్ ఆయిల్ ప్యాకెట్, 1 కేజీ కంది పప్పు, 1 కేజీ పంచదార తదితర నిత్యావసర సరుకులు ఉచిత రేషన్‌గా 8మంది లబ్ది దారులకు శనివారం రేషన్ డిపోలో వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మజ్జి మాలినాయుడు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థిని బలి తీసుకున్న రాకాసి అలలు

### ముత్యాలంపాలెం సముద్రంలో ఒకరు గల్లంతు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



సరదాగా సముద్ర స్నానానికి దిగిన పాపానికి ఓ విద్యార్థి గల్లంతయ్యాడు.. ఈ విషాద ఘటన పరవాడ, ముత్యాలంపాలెం బీచ్‌లో జరిగింది.. వివరాల్లోకెళితే శనివారం ఉదయం 10.45 గంటల సమయంలో పదవ తరగతి విద్యార్థులు ఆర్.దుర్గాప్రసాద్ (15), ఎం సిద్ధి (15), ఎస్.రామ్ చరణ్(14), ఎమ్.చందు(15),ఎస్. భాను(15)లు కలిసి పరవాడలో కలుసుకొని ముత్యాలం పాలెం సముద్రంలో స్నానానికి దిగారు.ఆ సమయంలో విద్యార్థులందరూ రాకాసి అలలకు చిక్కారు. అది గ్రహించిన మత్స్యకారులు, హోంగార్డ్ సిహెచ్. అప్పారావులు కలిసి వారిలో నలుగురు విద్యార్థులను కాపాడారు. మిగిలిన విద్యార్థి ఎస్.భాను సముద్రంలో గల్లంతయ్యాడు.. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని గాలింపు చర్యలు చేపట్టారు.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.




## అవ్వాతాతల ఆనందం ఎన్టీఆర్ భరోసా పెన్షన్‌తో సాకారం

**- జిల్లా కలెక్టర్ ఎస్ దినేష్ కుమార్**

**పాడేరు, నవంబర్ 1, ప్రభాతవార్త**



అవ్వాతాతల ఆనందం ఎన్టిఆర్ భరోసా పెన్షన్ తో సాకారమవుతోందని జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ అన్నారు. శనివారం జి మాడుగుల మండలం పరదేశిపుట్టు పీవీటీజీ గ్రామం కే.కోడపల్లి గ్రామ సచివాలయం లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ దినేష్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం ద్వారా పేద, బలహీన వర్గాల ప్రజలు లబ్ధిపొందుతున్నారని చెప్పారు. ఈ పథకం వృద్ధులు,ఒంటరి మహిళలు,దివ్యాంగులు, కిడ్నీ బాధితులు వంటి వర్గాలకు ఆర్థిక భరోసా అందజేస్తోందని కలెక్టర్ పేర్కొన్నారు. పెన్షన్ తీసుకునే ప్రతీ ఒక్కరికీ సమయానికి పెన్షన్లు అందేలా గ్రామ,వార్డు సచివాలయాల ద్వారా పంపిణీ చేయడం జరుగుతోందని తెలిపారు. ప్రభుత్వం పేదల సంక్షేమం పట్ల అంకితభావంతో ఉన్నదని, ఎవ్వరూ వెనుకబడి ఉండకూడదనే సంకల్పంతో ఈ పథకాన్ని బలోపేతం చేస్తోందని ఆయన అన్నారు. అర్హత కలిగి, పెన్షన్ రాని లబ్ధిదారులు సచివాలయాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అనంతరం కలెక్టర్ లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి వారి కష్టసుఖాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన పెన్షన్ మొత్తాన్ని వారికి అందజేసారు. జిల్లాలో 92.46 శాతం పెన్షన్ పంపిణీ జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాగ్రామీణఅభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ వి మురళి,జి. మాడుగుల తహసీల్దార్ జి.రాజ్ కుమార్, ఎంపీడీవో డేవిడ్ రాజు, సర్పంచ్ మత్తే చిలకమ్మ, ఎక్స్ ఎంపీటీసీ సోమేలి జానకమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పొలాల్లోకి దూసుకువెళ్లిన కారు.. నలుగురుకి స్వల్ప గాయాలు

**రాజవొమ్మంగి, నవంబరు 1, (ప్రభాతవార్త)**



దూసరపాము గ్రామ శివారున శనివారం మధ్యాహ్నం కారు పొలాల్లోకి వెళ్లి పల్టీ కొట్టింది. ఉండి భీమవరం నుండి అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం గడిగొమ్మలో ఆదివారం జరిగే శుభకార్యానికి వెళుతుండగా ఈప్రమాదం సంభవించింది. ఏ. పి. 40 హెచ్. యం 0819 నంబరు గల ఈకారులో పశ్చిమ గోదావరి జిల్లా ఉండి భీమవరంకు చెందిన వడ్డిపర్తి కామరాజు (40) సం, భార్య రాజమణి (35) సం. పిల్లలు కౌసల్య,, దుర్గాభవాని ఉన్నారు. రాజవొమ్మంగి ఎస్. ఐ శివకుమార్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది ప్రమాద ప్రాంతంలో గాయాలు అయిన వారి వివరాలను హెడ్ కానిస్టేబుల్ వెంకటరమణ సేకరించి నమోదు చేసారు. రాజవొమ్మంగి పి. హెచ్. సి కి తరలించారు. పొలాల నుండి కారును బయటకు తీశారు.

## స్వాతంత్ర్య సమర యోధుల కుటుంబీకులకు సన్మానం

**రాజవొమ్మంగి, నవంబరు 1, (ప్రభాతవార్త)**



బిర్స ముండ 150 జయంతి సందర్భంగా రంపచోడవరం ఐ.టి.డి.ఏ.పి.ఓ శనివారం పి. ఓ. స్మరణ్ రాజ్ ఆధ్వర్యంలో బిర్స ముండ 150 వ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈసందర్భంగా రాజవొమ్మంగి మండలం శరభవరం గ్రామ స్వాతంత్ర్య సమర యోధుడు ద్వారబంధాల చంద్రయ్య నాలుగో తరం వారసులను ఎస్టీ కమిటీ చైర్మన్ బొజ్జిరెడ్డి, ఎస్టీ కమిటీ డైరెక్టర్ గొర్లె సునీత మాజీ ఎమ్మెల్యేలు, వైస్సార్సీపీ ప్రజాప్రతినిధులు ఘనంగా సన్మానించారు. వారి సమస్యలను పి. ఓ అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో డిఎస్పీ సాయి ప్రశాంత్, సర్పంచ్ మంగా బొజ్జయ్య, మాజీ ఎమ్మెల్యేలు చిన్నం బాబూ రమేష్, సీతంశెట్టి వెంకటేశ్వరరావు, కోసూరి కాశీ విశ్వనాథ సత్యనారాయణరెడ్డి, కొమ్మిశెట్టి బాలకృష్ణ, వెదుళ్ల లచ్చిరెడ్డి, స్వప్నకుమారి, శరభవరం కార్యదర్శి శివ, జడ్డంగి కార్యదర్శి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట నెరవేర్చిన చంద్రబాబు: జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్

**అరకులోయ, నవంబర్ 1: (ప్రభాతవార్త)**



దివంగత మాజీ ఎమ్మెల్యే సీవేరి సోమ రెండవ కుమారుడు సురేష్ కుమార్ కారుణ్య నియామకం ద్వారా డిప్యూటీ తహసీల్దార్ హోదాలో నియమితులైన సందర్భంగా, రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్, మాజీ మంత్రి, అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్ శనివారం ఫోన్ ద్వారా తన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ, సీవేరి సోమ ప్రజల కోసం పనిచేసిన నాయకుడని, ఆయన సేవా స్ఫూర్తిని సురేష్ కొనసాగించడం గిరిజన సమాజానికి గర్వకారణమన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీకు అనుగుణంగా సోమ కుటుంబానికి న్యాయం కావడం సంతోషకరమని తెలిపారు. ఇచ్చిన మాట నెరవేర్చిన చంద్ర బాబు నాయుడు అని సోమ కుటుంబాన్ని ఆదుకున్నందుకు చంద్ర బాబు నాయుడుకి ప్రత్యేక ధన్య వాదాలు తెలుపుతున్నాను అని అన్నారు. సురేష్ కుమార్ ప్రజలకు సేవ చేసే నిబద్ధతతో పనిచేసి ప్రజావిశ్వాసాన్ని నిలబెట్టాలని, గిరిజన యువత అభివృద్ధికి ప్రేరణగా నిలవాలని ఆకాంక్షించారు.

## సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసిన సివేరి కుటుంబ సభ్యులు

**అరకులోయ, నవంబర్ 1, (ప్రభాతవార్త)**



కూటమి ప్రభుత్వం లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దివంగత నేత అరకు మాజీ ఎమ్మెల్యే సివేరి సోమ కుటుంబంలో ఆనందాన్ని నింపారు. 2018 లో మావోల చేతి లో సివేరి సోమ, కిడారి సర్వేశ్వరరావులు మృతి చెందడంతో అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,మంత్రి నారా లోకేష్‌లు స్వయంగా సివేరి సోమ ఇంటికి వచ్చి, కుటుంబాన్ని పరామర్శించి, సోమ ఇద్దరు కుమారులకు అన్ని రకాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. సోమ పెద్ద కుమారుడు అబ్రహం కు అప్పట్లో రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యునిగా నియమించి న్యాయం చేశారు. అయితే సివేరి సోమ రెండవ కుమారుడు సురేష్ కు నాడు ఇచ్చిన హామీని, నేడు కూటమి ప్రభుత్వంలో నెరవేర్చారు. దివంగత నేత సోమ రెండవ కుమారుడు సివేరి సురేష్ కు డిప్యూటీ తహసిల్దార్ గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసి నాడు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు. దీంతో సివేరి కుటుంబం తో పాటు, టిడిపి నాయకులు కార్యకర్తలు ఆనందాన్ని వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం లో కష్టపడిన వారికి గుర్తింపు లభిస్తుందనడంలో సివేరి సురేష్ ని డిప్యూటీ తహసిల్దారుగా నియమించడమేనని, ఇందుకు తమంతా ముఖ్యమంత్రి, చంద్రబాబు, మంత్రి లోకేష్, డిప్యూటీ సి ఎం పవన్ కళ్యాణ్ కి రుణపడి ఉంటామని సివేరి కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేసారు. అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబు, దివంగత నేత సివేరి సోమ తో కలిసి ఉన్న చిత్ర పటానికి సివేరి కుటుంబం సభ్యులు, టిడిపి నాయకులు కార్యకర్తలు, రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యుడు కిల్లో సాయిరాం లు పాలాభిషేకం చేసి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యుడు కిల్లో సాయిరాం ఈ సందర్భంగా సివేరి సురేష్ కు శుభాకాంక్షలు తెలియజేస్తూ, కూటమి ప్రభుత్వానికి తన ధన్యవాదాలను తెలిపారు. ఈ సందర్భంగా సివేరి అబ్రహాం, సివేరి సురేష్, సివేరి సోమ భార్య ఇచ్ఛావతి లు మాట్లాడుతూ మావోలు చేతిలో తమ కుటుంబం పెద్ద మృతి చెందడం చాలా బాధను కలిగించిందన్నారు. ఆ సమయంలో అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మా కుటుంబాన్ని పరామర్శించి ఆదుకుంటానని హామీ ఇచ్చారన్నారు, అయితే నాడు ఇచ్చిన హామీ నేడు నెరవేర్చడంతో ఎంతో ఆనందంగా ఉందని చెప్పారు. తెలుగుదేశం పార్టీ బలోపేతానికి తమ వంతు నిరంతరం కృషి చేస్తామని చెప్పారు. పార్టీ విజయానికి తమ వంతు కృషి చేయడానికి మనస్ఫూర్తిగా, సిద్ధంగా ఉన్నామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పి వైస్ చైర్మన్ కొట్టగుల్లి అప్పారావు, రమేష్, మాజీ సర్పంచ్ పూజ, అరకులోయ నియోజకవర్గం కు చెందిన అరు మండలాల తెలుగుదేశం పార్టీకి చెందిన పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ధర్తీ ఆభా భగవాన్ బిర్సాముండా 150వ జయంత్యుత్సవాలుని విజయవంతం చేయాలి

**- జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ పిలుపు - ర్యాలీలో థింసా నృత్యం చేసిన కలెక్టర్ దినేష్ కుమార్ ,పీఓ శ్రీపూజ**







**పాడేరు, నవంబర్ 1, ప్రభాతవార్త**

జన్ జాతీయ గౌరవ్ దివస్ కార్యక్రమంలో భాగంగా గొప్ప గిరిజన వీరుడు , స్వాతంత్ర్య సమరయోధుడు ధర్తీ ఆభా భగవాన్ బిర్సా ముండా 150వ జయంత్యుత్సవాలుని నవంబర్ ఒకటి నుండి పదిహేను వరకు అల్లూరి జిల్లాలో ఉన్నటువంటి మూడు ఐటిడిఏ పరిధిలో ఘనంగా జరుపుకోనున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ తెలిపారు.భారత స్వాతంత్ర్య పోరాటంలో గిరిజనుల సేవలను, త్యాగాలను గౌరవించడం ఈ జయంత్యుత్సవాల ముఖ్య ఉద్దేశ్యమన్నారు. పాడేరు ఐటిడిఏ కార్యాలయం నుండి కాఫీ హౌస్ వరకు కార్నివాల్ ను జిల్లాకలెక్టర్ ప్రారంభించారు. పండగ వాతావరణంలో జరిగిన ఈ కార్నివాల్ లో గిరిజన సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించే విన్యాగా ధింసాలు, కోలాటాలు గిరిజన కళాకారులు ప్రదర్శించిన వివిధ సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకొన్నాయి.ఈ ప్రారంభోత్సవంలో జిల్లా.కలెక్టర్ దినేష్ కుమార్,పీఓ శ్రీపుజ, కళాకారులతో కలిసి థింసా నృత్యం చేసారు. పాడేరు కాఫీ హౌస్ లో ధర్తీ ఆభా భగవాన్ బిర్సా ముండా 150వ జయంత్యుత్సవాలను కలెక్టర్,పీఓ జ్యోతి ప్రజ్వలన చేసి , బిర్సా ముండా చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించి ఉత్సవాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ దేశ స్వాతంన్త్ర్య కోసం అలుపెరగని పోరాటం చేసిన గిరిజన ముద్దు బిడ్డ బిర్సా ముండా అని అయన కొనియాడారు. గిరిజన స్వాతంత్ర్య సమరయోధులు, గిరిజన సాంఘీక సమస్యలపై పోరాడిన సంఘసంస్కర్తల యొక్క విజయాలు, విజయగాథలు కనుమరుగు అయ్యిపోకుండా గిరిజన సమాజ అభివృద్ధికి, ఆ జ్ఞానాన్ని భవిష్యత్తు తరాలకు అందించాలన్నదే ఈ కార్యక్రమాల ముఖ్య ఉద్దేశ్యం కలెక్టర్ అన్నారు. దేశములోనే మొట్టమొదటగా మన రాష్ట్రంలో ఐటిడిఏ అనే విధానమును తీసుకువచ్చి ప్రభుత్వం గిరిజనులు అభివృద్ధికి, వారి బంగారు భవిష్యత్తుకి బాటలు వేస్తుందన్నారు. మన గిరిజన అభివృద్ధి విధానాలను, పథకాలను, సేంద్రియ వ్యవసాయ పద్దతులను దేశములో ఉన్న పక్క రాష్ట్రాలు అవలంబిస్తున్నాయని అయన ఆన్నారు. ఈ సందర్భంగా కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలకు ఈ ప్రాంత ప్రజల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు కలెక్టర్ తెలిపారు. అధియోగి కర్మయోగి అభియాన్ పథకము ద్వారా జిల్లాలో 521 గ్రామాలకు గ్రామ అభివృద్ధి ప్రణాళికలకు, మోళిక వసతులు , ఆర్థిక సామజిక అభివృద్ధికి, నాయకత్వ లక్షణాలు పెంపొదించడానికి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిందని ఇంకా జిల్లలో 800 గ్రామాలను ఈ పదకములో పరిగణనలోకి తీసుకొంటుందని, ఆ ప్రక్రియలో జిల్లాకు జాతీయ అవార్డ్ లభించిందన్నారు . జన్ జాతీయ గౌరవ్ దివస్ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు , అధికారులు , ప్రజలు పాల్గొని జిల్లలో విజయవంతం చేయాలి కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి తిరుమణి శ్రీ పూజ అద్యక్షతోపాన్యాసం చేస్తూ స్వాతంత్ర్య సమరయోధులైన అల్లూరి సీతారామరాజు, బిర్సా ముండా కాకుండా మరెందరో గిరిజన స్వాతంత్ర్య సమరయోధులు మరియు సాంఘిక సంస్కర్తలు గుర్తు చేసుకోవడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని కొనియాడారు. చేయి చేయి కలిపి ముందుకు వెళ్లాలని ప్రణాళికలో భాగంగా ఈ 15 రోజులు విస్తీర్ణంగా రకరకాల కార్యక్రమాలు అనగా మొక్కలు నాటడం, యువతతో యూత్ పార్లమెంటరీ ప్రోగ్రామ్స్, పరంపర వైద్య తో కలిసి ఆధునిక వైద్యం వర్క్ షాప్స్ చేపడుతున్నామని అన్నారు. గిరిజనుల భాష, జ్ఞానం, ఆచారాలు, పండుగలు కనుమరుగు కాకుండా డాక్యుమెంటరీ చేసి గిరిజనులు గుర్తింపు అందరికీ తెలియజేసేలా చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిసిసి డైరెక్టర్ బొర్రా నాగరాజు, ట్రైకార్ డైరెక్టర్ కె.కృష్ణ రావు, పాడేరు ఐటిడిఏ ఏపిఓ వెంకటేశ్వర్లు,పాడేరు ఐ టి డి ఏ పరిపాలన అధికారిణి హేమలత పలు శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శిరిగాం పంచాయతీ పరిధిలో తిష్టవేసిన సమస్యను పరిష్కరించండి

**అరకులోయ, నవంబర్ 1, ప్రభాతవార్త**



అరకులోయ మండలంలోని సిరిగం పంచాయతీ పరిధిలో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ఆ పంచాయతీ వై ఎస్ ఆర్ సి పి నాయకుడు జగన్ డిమాండ్ చేశారు. ముఖ్యంగా చొంపి గ్రామం నుండి వర్రా గ్రామ వరకు రహదారి అద్వాన్నంగా మారుతుందని, దీనివలన పంచాయతీ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. అలాగే పంచాయతీ పరిధిలో అనేక కల్వర్టులు దెబ్బతిన్నాయని వాటికి వెంటనే మరమ్మతులు చేపట్టాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని తెలిపారు. ఇటీవల మొంథా తుఫానుకు కురిసిన భారీ వర్షాలకు పంచాయతీ పరిధిలో ఉన్న అనేక రహదారులు దెబ్బతిన్నాయని , వాటిని అభివృద్ధి పరిచి సమస్యలను పరిష్కరించాలన్నారు. వర్రా, నడిమివలస కల్వర్ట్ లు నిర్మించాలని, కొత్తవలస జంక్షన్ నుండి వర్రా గ్రామం వరకు రోడ్ అధ్వానంగా ఉందని తక్షణమే మరమ్మతులు పనులు వేగవంతం చేయాలని, వర్రా నుండి నుండి పెదపాడుకు తారు రోడ్డు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేసారు. కప్పలగొంది వంతెనకు అధికారు లు 2 కోట్లు 75 లక్షలు ప్రతిపాదనలు చేసినట్లు జగన్ తెలిపారు. ఏది ఏమైనాప్పటికీ సిరిగం పంచాయతీలో తిష్ట వేసిన సమస్యలను పరిష్కరించే దిశగా అధికారులు వేగవంతమైన చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.

## సంక్షేమ పథకాల అమల్లో ముందంజలో కూటమి ప్రభుత్వం

**- మాజీ మంత్రి,జిసిసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్**

**పాడేరు,నవంబర్1, ప్రభాతవార్త**



సంక్షేమ పథకాల అమల్లో కూటమి ప్రభుత్వం ముందంజలో ఉందని మాజీ మంత్రి,జిసిసీ చైర్మన్ కిడారి శ్రావణ్ పేర్కొన్నారు. అల్లూరి జిల్లా పాడేరు మండలం పాడేరు పంచాయతీ ముల్లుమెట్ట గ్రామంలో రాష్ట్ర జిసిసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ పర్యటించారు. ఈ కార్యక్రమంలో శ్రావణ్ కుమార్ వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు పెన్షన్లు పంపిణీ చేశారు. గ్రామస్తులతో మాట్లాడి గ్రామ సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ స్వర్గీయ ఎన్టీ రామారావు ఆవిష్కరించిన సంక్షేమ భావజాలాన్ని కొనసాగిస్తూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రభుత్వం సంక్షేమ పథకాలను బలంగా అమలు చేస్తోందని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం వృద్ధులకు రూ 4,000, వికలాంగులకు రూ 6,000, ఒంటరి మహిళలకు రూ 4,000, సికిల్ సెల్ రోగులకు రూ 10,000, పెరాలిసిస్ రోగులకు రూ 15,000, వితంతువులకు 4,000 పెన్షన్ అందజేస్తోందని ఆయన పేర్కొన్నారు. అలాగే గత ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమం నిర్లక్ష్యానికి గురయ్యాయని, కూటమి ప్రభుత్వమే అభివృద్ధి-సంక్షేమాలను సమతుల్యంగా అమలు చేస్తోందని అన్నారు. త్వరలో నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం పలు కార్యక్రమాలు చేపడతుందని తెలిపారు. ప్రతి కుటుంబ ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిసిసీ డైరెక్టర్ బొర్రా నాగరాజు, రాష్ట్ర కార్యదర్శి సుబ్బారావు, ఎంపీటీసీ గుడెపు ఉషారాణి, క్లస్టర్ ఇంచార్జీ రమేష్ నాయుడు, టీడీపీ సీనియర్ నాయకులు భవాని రాము, దారేల సర్పంచ్ పాండు రంగ స్వామి వైస్ సర్పంచ్ బూరెడ్డి రాము కొణతాల ప్రశాంత్ ఈఓ పి ఆర్ డి రమేష్ అచ్చి బాబు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబు గిరిజన పక్షపాతి.. ఇదే నిదర్శనం..!

**- రాష్ట్ర జిసిసి మాజీ చైర్మన్ ఎంవివి ప్రసాద్**

**కొయ్యూరు నవంబరు 1 ప్రభాతవార్త**



ముఖ్యమంత్రి చంద్రబాబు గిరిజన పక్షపాతి అని మరోసారి రుజువైందని, మాజీ ఎమ్మెల్యే దివంగత సివేరి సోమ కుమారుడికి ఉద్యోగ కేటాయింపు ఇందుకు నిదర్శనమని జిసిసి మాజీ చైర్మన్, టిడిపి నేత ఏవి ప్రసాద్ అన్నారు. గతంలో మావోయిస్టుల కాల్పుల్లో మాజీ ఎమ్మెల్యేలు కిడారి సర్వేశ్వరరావు, సివేరి సోమ మరణించిన విషయం తెలిసినదేనన్నారు. అప్పుడు సీఎం చంద్రబాబు పాడేరు, అరకు ప్రాంతాల్లో ఇరువురి కుటుంబాలను పరామర్శించడానికి వచ్చినప్పుడు ఆ కుటుంబాలకు అండగా ఉంటానని, ఎమ్మెల్యేల కుమార్లకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తానని హామీ ఇచ్చారన్నారు. ఆ హామీలో భాగంగా సర్వేశ్వరరావు కుమారుడుకి గ్రూప్ 1 డిప్యూటీ కలెక్టర్ పోస్టును గత ప్రభుత్వంలో ఇచ్చారన్నారు. సోమ కుమారుడుకి గ్రూప్ 2 పోస్ట్ డిప్యూటీ తాహశీల్దార్ ఇస్తానని హామీ ఇచ్చి, జీవోను కూడా విడుదల చేశారన్నారు. కానీ పోస్టింగ్ ఇవ్వడంలో లేట్ అవ్వడంతో, ఆ ప్రభుత్వంలో ఉద్యోగం ఇవ్వలేకపోయారన్నారు. అప్పటి జీవో ను తీసుకొని, గత వైసిపి ప్రభుత్వంలో ఎన్నిసార్లు తిరిగ్గిృ ఉద్యోగం ఇవ్వలేదని, కానీ మరలా టీడీపీ ప్రభుత్వం రాగానే ఆ జీవోను బయటకు తీసి సీఎం చంద్రబాబు సివేరి సోమ కుమారునికి గ్రూప్ 2 ఉద్యోగం ఇచ్చారన్నారు. ఈ విషయమై గౌరవ సీఎం చంద్రబాబుకు గిరిజన లు పట్ల ఉన్న సానుభూతి, ప్రేమ తెలుస్తున్నాయన్నారు. సీఎం చంద్రబాబు ఎప్పుడూ గిరిజనుల పక్షాన్నే ఉంటారని మరొకసారి నిరూపించుకున్నారన్నారు. సీఎం చంద్రబాబుకు గిరిజనులందరి తరపున ధన్యవాదాలు తెలుపుచున్నానన్నారు.

## గిరిజనుడి వైద్యచికిత్స కై బిజెపి నేత ఆర్థిక సాయం

**కొయ్యూరు నవంబర్ 1 ప్రభాతవార్త**



మండలంలోని యు. చీడిపాలెం గ్రామానికి చెందిన గిరిజనుడు పల్లాల రాంబాబు డెంగ్యూ ఫీవర్ వచ్చి కోమాలోకి వెళ్లిపోయి, రాజమహేంద్రవరం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. గంగవరం మండలం పెద్ద అడ్డపల్లి బీజేపీ నాయకురాలు సుధా ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులు విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నేత కంబాల శ్రీనివాసరావు వద్దకు శనివారం వెళ్లి సాయం చేయాలనీ కోరారు.తక్షణమే స్పందించిన ఆయన రూ. 10వేలు ఆర్థిక సాయం అందజేశారు. ముందుందు తనకు చేతనైన సహాయ సహకారాలు అందిస్తానని బాధిత కుటుంబానికి భరోసానిచ్చారు.

## రాష్ట్ర అభివృద్ధి సంక్షేమమే ఎన్డీఏ కూటమి ప్రభుత్వం లక్ష్యం

**- పెన్షన్ కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ నాయకులు పాటి చలపతిరావు**

**ఎటపాక, నవంబర్ 1, ప్రభాతవార్త**



మండల పరిధిలోని ఏటపాక గ్రామంలో రంపచోడవరం నియోజకవర్గం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి సూచనల మేరకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పాటి చలపతిరావు పాల్గొని వృద్ధులకు వికలాంగులకు వితంతువులకు పెన్షన్ పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్రం ఆర్థిక కష్టాల్లో ఉన్న కూడా ప్రతి నెల ఒకటో తారీకు ని పెన్షన్ పంపిణీ చేస్తూ వృద్ధులకు వితంతువులు వికలాంగులు కళ్ళల్లో ఆనందంగా ఉండటం చూస్తున్నారని అన్నారు అలాగే రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో తీసుకెళ్తూ సంక్షేమంలో దేశంలోనే మొదటి స్థానంలో ఉండేటట్లు మన నాయకులు ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు కృషి చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో తెలుగు యువత నాయకులు పాటి సంపత్ కుమార్,ఐ టి డి పి మండల ఇన్చార్జి బాచినేని శ్రీకాంత్, గ్రామ కమిటీ అధ్యక్షులు సరిహద్దు వెంకన్న, యూనిట్ ఇన్చార్జి పాలడుగు నవీన్, బూత్ ఇన్చార్జిలు పాటి దామోదర్ రావు, రాసాల నాగేంద్రబాబు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

## పోలవరం ముంపు నిర్వాసితుల పట్ల అలసత్వం ఎందుకు..?

**- మండలం ముంపు జాబితాలో ఉందా లేదా..? పోలవరం నిర్వాసితుల జేఏసి**

**ఎటపాక, నవంబర్ 1, ప్రభాతవార్త**



ఎటపాక మండల కేంద్రంలో ఎటపాక మండలానికి సంబంధించిన పోలవరం నిర్వాసితులు సమస్యల పట్ల మండలంలో పలువురు అఖిలపక్ష నాయకులు జేఏసీగా ఏర్పడి సమావేశం ఏర్పాటు చేశారు..ఈ సమావేశం యొక్క ముఖ్య ఉద్దేశం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్విభజన అనంతరం ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పోలవరం ముంపుకు గురి అవుతున్న 7 విలీన మండలాల లో భాగంగా భద్రాచలం రూరల్ మండలాన్ని నెల్లిపాక మండలంగా మార్చి విలీనం చేయడం జరిగింది. నాటి నుంచి నేటి వరకు మండలంలో ప్రజలు పరిపాలన పరమైనటువంటి సౌలభ్యం లేక జిల్లా కేంద్రం కు,డివిజన్ కేంద్రం కు వెళ్లాలంటే వందల కిలోమీటర్లు ప్రయాణించాల్సి వస్తుంది. పోలవరం ముంపులో మండలం లేకపోతే నిర్వాసితులకు న్యాయం చేయలేని పక్షంలో తిరిగి యధావిదంగా భద్రాచలం రూరల్ మండలాన్ని తెలంగాణలో కలపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పోలవరం నిర్వాసితుల సమస్యల పట్ల మండలాలు అఖిలపక్ష నాయకులు కలిసి రావాలని పిలుపునిచ్చారు ఈ సమావేశంలో పూసం రాఘవయ్య, తానికొండ శ్రీనివాస్, గొల్లపల్లి శివబాబు,కంటే రాజు, సున్నం బొజ్జయ్య, జుట్టుపాక బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నయ్యపాలెంలో మలేరియా పాజిటివ్ కేసు నమోదు

**రాజవొమ్మంగి, నవంబరు 1, ప్రభాతవార్త**





జడ్డంగి పంచాయతీ చిన్నయపాలెం గ్రామంలో మోడిద దుర్గాప్రసాద్ (29) సం. మలేరియా పాజిటివ్ కేసు నిర్ధారణ అయ్యిందని జడ్డంగి పి. హెచ్. సి డా. పావని తెలిపారు. శనివారం గ్రామంలో ఎంపీహెచ్ ఇ ఓ గొడుగు నాగవాసు, హెచ్. వి లు నీలాద్రి లక్ష్మీ, భూముల వెంకటరమణ పర్యవేక్షణలో 11 మంది వైద్యబృందం ఇంటింటా ఫీవర్ సర్వే చేసి పరిసరాలు పరిశుభ్రతపై అవగాహన కల్పించారని డా. పావని అన్నారు. మలేరియా కు గురైయిన దుర్గాప్రసాస్ కు ప్లేట్లెట్స్ తక్కువగా ఉన్నాయని డా. పావని అన్నారు. జీవనోపాది పనుల కోసం దుర్గాప్రసాద్ గుంటూరు జిల్లాకు వెళ్లి ఇటీవల వచ్చాడని స్థానికులు తెలిపారన్నారు. దుర్గాప్రసాద్‌ను కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి రిఫర్ చేయగా 108 వాహనంలో తరలించారు. ఈకార్యక్రమంలో డా. పావని, యం. పి. హెచ్. ఇ. ఓ గొడుగు నాగవాసు, హెచ్. వి లు నీలాద్రి లక్ష్మీ, భూముల వెంకటరమణ, హెల్త్ అసిస్టెంట్స్ కంచెం శ్యామ్యూల్, కోండ్ల రాజబాబు, ఏ. ఎన్ యం మంగ, ఆశ వర్కర్స్ సీతాదేవి, చంద్రావతి, మల్లేశ్వరి పాల్గొన్నారు.

## చిన్నయ్యపాలెంలో సంచార చికిత్స వైద్యశిబిరం

**రాజవొమ్మంగి, నవంబరు 1, ప్రభాతవార్త**



జడ్డంగి పంచాయితీ చిన్నయ్య పాలెం గ్రామంలో శనివారం సంచార చికిత్స వైద్య శిభిరాన్ని నిర్వహించారు. 30 మంది రోగులకు డా. పావని బి. పి., సుగరు, అన్ని వైద్య పరీక్షలను చేసి మందులను ఇచ్చారు. ప్రతి ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని డా. పావని అవగాహనను కల్పించారు. ఇంటి ఆవరణలో కొబ్బరి డొక్కలు, పాడు బడ్డ టైర్లు, లేకుండా చూడాలన్నారు. మురుకునీరు నిల్వ ఉండకూడదని సూచించారు. నీరు నిల్వ చేసే పాత్రలను ఎప్పటికప్పుడు ఆరబెట్టాలన్నారు. కార్య క్రమంలో డా. పావని, యం. పి. హెచ్. ఇ.ఓ గొడుగు నాగవాసు, హెచ్. విలు నీలాద్రి లక్ష్మి, భూముల వెంకటరమణ, హెల్త్ అసిస్టెంట్స్ కంచెం శ్యామ్యూల్, కోండ్ల సూరిబాబు, 104 డి. ఇ. ఓ శ్రీనివాస్, పైలట్ శివకనకరాజు, ఆశ వర్కర్స్ చంద్రావతి, మల్లేశ్వరి, సీతాదేవి పాల్గొన్నారు.

## నేడు జడ్డంగి శివాలయం వద్ద అన్నదాన కార్యక్రమం

**రాజవొమ్మంగి, నవంబరు 1, ప్రభాతవార్త**

జడ్డంగి గ్రామంలో గల శ్రీశ్రీశ్రీ భ్రమరాంభికా మల్లిఖార్జునస్వామి ఆలయం వద్ద గ్రామానికి చెందిన కోప్పిలి సత్యనారాయణరెడ్డి, లక్ష్మీ దంపతులు ఆధ్వర్యంలో భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయకమిటీ తెలిపారు. కార్తీక మాసం కావడంతో భక్తులు అన్నదాన కార్యక్రమాలను చేస్తున్నారని, ముందుగా ఆలయ కమిటీకి తెలుపాలన్నారు

Main tab page 7_2_Main tab page 7_2.qxd 11/1/2025 11:19 PM Page 1






## అన్ని వర్గాల వారికి సరుకులు పంపిణీ చేయాలి.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



తూఫాన్ కారణంగా నష్టపోయిన తీర ప్రాంతపు కుటుంబాలకు ప్రభుత్వం ఇచ్చే 50 కేజీ ల బియ్యం, నిత్యావసర సరుకులు అన్ని వర్గాల వారికి పంపిణీ చేయాలని మండలంలోని రాజయ్యపేట గ్రామానికి చెందిన మత్స్యకార నాయకులు పిక్కి స్వామి, కుందేటి శ్రీను, పూడి తాతాజీ, నాని, కుందేటి బుజ్జి, నాగేశ్వరరావు, తాతాజీ, సతీష్, పండు తదితరులు ఉప తాసిల్దార్ జీవి నారాయణరావు ను కలిసి పంపిణీ చేయాలని కోరారు. ఈ మేరకు శనివారం వినతి పత్రం అందజేశారు. రాజయ్యపేట గ్రామంలో మత్స్యకార కుటుంబాలతో పాటు గ్రామంలో నివసిస్తున్న అన్ని వృత్తుల వారికి రేషన్ సరుకులు పంపిణీ చేయాలని కోరారు.

## రేబాకలో అద్భుత శివాలయం నిర్మాణానికి ఏర్పాట్లు..3న శంకుస్థాపన

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలోని రేబాక కేంద్రంగా అద్భుత శివాలయం నిర్మాణం కానుంది. ఎన్నో విశిష్టలతో ఎక్కడా లేని విధంగా రేబాక గ్రామంలో శివాలయాన్ని నిర్మించేందుకు విశ్వహిందూ పరిషత్ జిల్లా మాజీ అధ్యక్షులు, గొట్టుముక్కల శ్రీహరి రాజు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈనెల మూడవ తేదీ రెండవ కార్తీక సోమవారం నాడు శివాలయం నిర్మాణానికి శంకుస్థాపన జరుగుతుందని ఆయన చెప్పారు. దేశవ్యాప్తంగా అనేక ప్రాంతాలలో ఉన్న ద్వాదశ జ్యోతిర్లింగాలు, పంచారామాలు, పంచభూత లింగాలు, ఇలా మొత్తం 27 విశిష్ట శివలింగాలు ఒకే చోట ఉండేలా నిర్మాణం చేపడతామని చెప్పారు. ప్రధాన ఆలయంలో పార్వతీ పరమేశ్వరులు దర్శనమిస్తారని, బలిపీఠం, నవగ్రహాల మండపం, గణపతి అయ్యప్ప స్వామి కుమారస్వామి దేవతా మూర్తులతో ఈ శివాలయం నిర్మాణం జరుగుతుందని శ్రీహరి రాజు చెప్పారు. మూడవ తేదీ ఉదయం శాస్త్రోక్తంగా జరిగే శివాలయం శంకుస్థాపనకు భక్తులంతా హాజరుకావాలని కోరారు. గత కొన్ని దశాబ్దాల నుంచి మెరక గ్రామాల భక్తులకు శివాలయం లేకపోవడంతో, రేబాక కేంద్రంగా ఎన్నో విశిష్టలతో అపురూపమైన శివాలయం నిర్మాణం చేపట్టనున్నట్లు చెప్పారు. ఏడాది కాలంలో అనేకమంది దాతల సహకారంతో ఈ శివాలయ నిర్మాణం పూర్తి చేసేందుకు కృషి చేస్తామని శ్రీహరి రాజు చెప్పారు.

## ఉపమాక వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఎంపీడీవో

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలోని కలియుగ దైవం శ్రీ ఉపమాక వెంకటేశ్వర స్వామిని ప్రబోధిని ఏకాదశి సందర్భంగా ఎంపీడీవో దెందుకూరు సీతారామరాజు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు గొట్టుముక్కల ప్రసాద్ ఆచార్యులు గోత్రనామాలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. డిప్యూటీ ఎంపీడీవో కే. చలపతి రావు, నక్కపల్లి ,ఉపమాక గ్రామాలు చెందిన మీసాల ఉమామహేశ్వరరావు (బాబులు), కేవీ సత్యనారాయణ,కొప్పిశెట్టి జగదీష్ తదితరులు దర్శించుకున్న వారిలో ఉన్నారు.

## తుఫాను బాధితులకు రేషన్ పంపిణీ.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలోని నెల్లిపూడి, అమలాపురం, డిఎల్‌పురం గ్రామాల్లో తుఫాను బాధిత మత్స్యకార చేనేత కుటుంబాలకు రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ఆదేశాలు మేరకు ఆర్. నరసింహమూర్తి, పాయకరావుపేట నియోజకవర్గ టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ ల చేతుల మీదుగా రేషన్ కార్డు ఉన్న కుటుంబాలకు 50 కేజీలు బియ్యము, ఒక కేజీ బంగాళదుంప, ఒక కేజీ ఉల్లిపాయలు, ఒక కేజీ పప్పు, ఒక కేజీ వంటనూనె శనివారం అందజేశారు. ఆయా గ్రామాల్లో జరిగిన కార్యక్రమాల్లో టిడిపి మండల శాఖ అధ్యక్షులు గింజల లక్ష్మణరావు, పిఎసిఎస్ అధ్యక్షులు వెలగా శ్రీనివాసరావు, సర్పంచులు కొలుకులూరి సురేష్ వర్మ, పెదపూడి శంకర్రావు, జిల్లా బీసీ సంఘం నాయకులు గోసల చిన్న తాతారావు, కూటమి నాయకులు అయినంపూడి అప్పలరాజు ,కట్టమూరి మోహనరావు, సత్యనారాయణ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## గోడ పత్రికను ఆవిష్కరించిన ఎమ్మెల్యే సుందరపు

**ఎలమంచిలి, నవంబర్ 1, ప్రభాతవార్త**



నియోజకవర్గ రాంబిల్లి మండలం పంచదార్ల గ్రామంలో అతి ప్రాచీన పుణ్యక్షేత్రమైన పంచదార్ల ఉమా ధర్మలింగేశ్వర స్వామి ఫణిగిరి ప్రదర్శన ఐదో తారీఖున నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ ఫణిగిరి గిరి ప్రదర్శన సంబంధించిన గోడ పత్రికను ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు

## ట్రాఫిక్ పోలీసుగా మారిన ఎమ్మెల్యే సుందరపు

**ఎలమంచిలి, నవంబర్ 1, ప్రభాతవార్త**



నియోజకవర్గంలోని ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని పూర్తి చేసుకుని తిరిగి వస్తున్న సమయంలో కొండకర్ల జంక్షన్ వద్ద ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉండటంతో ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ స్వయంగా కారు దిగి ట్రాఫిక్ ను పునరుద్ధరించారు. ఎమ్మెల్యే స్వయంగా వాహనాలను రాకపోకలను స్వయంగా జరిగేలా మార్గ నిర్దేశం చేశారు. ప్రజల సౌకర్యం కోసం స్వయంగా ట్రాఫిక్ పోలీస్ గా మారిన ఎమ్మెల్యేను పలువురు అభినందించారు. అటుగా వెళ్తున్న వారు ఎమ్మెల్యే అంటే ఇలా ఉండాలి అంటూ ప్రజల సమస్యను తన సమస్యగా చూస్తూ స్వయంగా పరిష్కారం చూపిస్తున్నారని పలువురు ప్రశంసించారు.

## మూగజీవాల అధునాతన ఆరోగ్య కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే సుందరపు

**ఎలమంచిలి, నవంబర్ 1, ప్రభాతవార్త**



నియోజకవర్గ రాంబిల్లి మండలం భాగవతుల చారిటబుల్ ట్రస్ట్ నూతనంగా పెట్టిన ది జనామిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మూగజీవాల ఆరోగ్య పరీక్ష కేంద్రాన్ని ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా టీసీపీఎల్ అధునాతన శాస్త్ర సాంకేతిక ఏర్పాటు చేసిన కేంద్రాన్ని ప్రారంభించి అనంతరం అక్కడ నెలకొల్పిన టెక్నాలజీ, పనిచేసే తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ మనుషులతో పాటు మూగజీవాలు కూడా చాలా ముఖ్యమైన మని వాటిని చేస్తున్నప్పటికీ ఆలోచన నియమని అన్నారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యులు డాక్టర్ మోహన్ పీలా, టీసీపీ వైద్య బృందం, సిబ్బంది పాల్గొన్నారు.



## మత్స్యకారుల పోరాటానికి
# కమ్యూనిస్టు పార్టీలు అండగా ఉంటాయి: వామపక్ష పార్టీల నేతలు

**నక్కపల్లి, ప్రభాతవార్త**





బల్క్ డ్రగ్స్ పార్క్ కు వ్యతిరేకంగా గత నలభై ఎనిమిది రోజులు గా రాజయ్యపేట కేంద్రంగా మత్స్యకారులు చేస్తున్న పోరాటానికి రాష్ట్రంలో గల కమ్యూనిస్టు పార్టీల అగ్రనేతలు శనివారం ధర్నా శిబిరంలో పాల్గొని మద్దతు ప్రకటించారు. ముందుగా మత్స్యకారుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ గత నలభై ఎనిమిది రోజులుగా మత్స్యకారులు బల్క్ డ్రగ్స్ పార్క్ ఏర్పాటుకు వ్యతిరేకంగా పోరాడుతున్న ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేకపోవడం అత్యంత దుర్మార్గమన్నారు. అభివృద్ధి పేరుతో బల్క్‌డ్రగ్స్ పార్క్ ఏర్పాటు చేసి ప్రజలు ప్రాణాలు తో చెలగాటం ఆడటం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ఇప్పటికే ఈ ప్రాంతంలో నెలకొల్పిన మందులు కంపెనీ వ్యర్థ రసాయన జలాలు పర్యావరణ నిబంధనలకు అనుగుణంగా శుద్ధి చేయకుండా సముద్రంలోకి వదలడం వలనే చేపలు చనిపోయి వేట లేక ఉపాధి కోల్పోతున్నారు,మరో పక్క తీవ్ర మైన వ్యాధుల బారినపడి అనేక మంది మరణించారు, ఇప్పుడు మరలా బల్క్ డ్రగ్స్ కుంపటి మత్స్యకారుల గుండెల మీద పెట్టడానికి ప్రభుత్వం సిద్ధపడటం ఏ విధమైన అభివృద్ధి అని ప్రశ్నించారు. ప్రజలు కోరుకునే అభివృద్ధి చేయాలి తప్ప ప్రజలు వద్దనే బల్క్‌డ్రగ్స్ పార్క్ ఎలా ఏర్పాటు చేసారని ప్రశ్నించారు. ఇక్కడ బల్క్ డ్రగ్స్ పార్క్ ఏర్పాటు కు ఏవిధమైన అనుమతులు లేవని శ్రీనివాసరావు స్పష్టం చేశారు. ప్రజాభిప్రాయ సేకరణకూడా పోలీసుల నిర్బంధంలో ప్రజలు గొంతు నొక్కి నిర్వహించాలని ఆయన చెప్పారు.అయినా ప్రజలు పెద్ద ఎత్తున వ్యతిరేకించారని, ప్రజా ప్రభుత్వం అని చెప్పుకుంటున్న కూటమి ప్రభుత్వం ప్రజలు వ్యతిరేకతను పరిగణనలోకి తీసుకుని బల్క్ డ్రగ్స్ పార్క్ రద్దు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.అత్యంత ప్రమాదకరమైన రసాయన కంపెనీ లు సముద్ర తీరంలో ఏర్పాటు చేసి సముద్ర తీరాన్ని డంపింగ్ యార్డ్ గా మార్చుతున్నారని, ప్రభుత్వాలు మత్స్యకారులు పై యుద్ధం ప్రకటించాయని, దీనిని మత్స్యకారులు అందరూ రాజకీయాలకు అతీతంగా పోరాడి సముద్ర తీరాన్ని, మత్యసంపద ను కాపాడుకోవాలని కోరారు.రాజయ్యపేట మత్స్యకారులు చేస్తున్న పోరాటానికి మేమంతా రాష్ట్ర కమ్యూనిస్టు పార్టీలు గా పూర్తి మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. సిపిఐ రాష్ట్ర సమితి కార్యదర్శి బి.ఈశ్వరయ్య మాట్లాడుతూ రాష్ట్ర హోం మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న ఈ నియోజకవర్గం మత్స్యకారులు నలభై ఎనిమిది రోజులుగా పోరాడుతున్న హోం మంత్రి స్పందించకపోవడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. వెంటనే ప్రభుత్వం బల్క్ డ్రగ్స్ పార్క్ రద్దు చేస్తామని ప్రకటించాలని డిమాండ్ చేశారు. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు పోలా ఈశ్వరరావు, సిపిఐ ఎంఎల్ నాయకులు ఎమ్మెస్ నాగరాజు, ఎస్వీయూ సిఐ నాయకులు గోవిందరాజులు, సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు కె.లోకనాథం,సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ప్రభాకర్, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు,మహిళా సమాఖ్య నాయకులు విమల మాట్లాడారు. ఈ కార్యక్రమానికి సిపిఎం నాయకులు ఎం.మహేష్ బాబు,సిపిఐ నాయకులు బి.బాబ్జీ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి జీ.కోటేశ్వరరావు,సిపిఐ జిల్లా కార్యదర్శి రాము నాయుడు,డి.వెంకన్న, బి.వెంకటరమణ, ఆర్.శంకరరావు, ఆర్.దొరబాబు, జి.శ్రీరామ్, ఆర్.జగ్గారావు,జీ.సత్యనారాయణ, ఎం.రాజేష్, వి.అర్జునరావు, సి.హెచ్.ప్రమీల, ఎం.సత్యనారాయణ, గురు బాబు, ఆర్.రాము, జీ.దేముడునాయుడు, జీ.సోమేశ్వరరావు, పి.తాతీలు, నానాజీ, సోమేష్, కాశీ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవ వేడుకలు..

### - పొట్టి శ్రీరాములుకి భారతరత్న ఇచ్చి గౌరవించాలి... గుప్త

**ఎలమంచిలి, నవంబర్ 1, ప్రభాతవార్త**



పట్టణములోని దిమిలి రోడ్ సెంటర్ పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ గుప్త, ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు బండారు సత్య బంగారు శెట్టి, పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ గుప్తా మాట్లాడుతూ నవంబర్ 1 తెలుగు వారికి ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ వాసులకు సువర్ణ అక్షరాలతో లిఖించిన రోజు భాషా ప్రయోక్త రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ అవతరించిన రోజుని ప్రతి ఏడాది ఇదే తేదీన ఆంధ్రప్రదేశ్ ప్రజలు రాష్ట్ర అవతరణ దినోత్సవం ఘనంగా నిర్వహించుకుంటారని అన్నారు. చెయ్యెత్తి జై కొట్టు తెలుగోడా గతం ఎంతో ఘన కీర్తి గలవాడా అని నినదిస్తారు. అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగఫలం ఏర్పడిన రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని మద్రాస్ రాష్ట్రం నుంచి తెలుగు మాట్లాడే ప్రాంతాన్ని వేరుచేసి ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చేయాలని పొట్టి శ్రీరాములు ఉద్యమించారని అన్నారు. తెలుగు వారందరినీ ఏకతాటిపైకి తెచ్చి సుదీర్ఘ పోరాటం చేశారని అన్నారు. పొట్టి శ్రీరాములుకి భారతరత్న ఇచ్చి గౌరవించాలని కోరారు. ఈ కార్యక్రమంలోరంగా చిన్న వెంకటస్వామి, ఆర్యవైశ్యదేవస్థానం కమిటీ ప్రెసిడెంట్ బసవరాజు,ఆర్యవైశ్య సంఘకమిటీసభ్యులు పాల్గొన్నారు.

## పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న కరణం రవికుమార్

**ఎలమంచిలి, నవంబర్ 1, ప్రభాతవార్త**



పట్టణంలోని 11వ వార్డు ఎర్రవరం సచివాలయానికి కొత్తగా మంజూరైన పెన్షన్లు పంపిణీ కార్యక్రమం లో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గొర్లె నానాజీ, జనసేన పట్టణ పార్టీ అధ్యక్షుడు బొద్దపు శ్రీనివాసరావు, క్లస్టర్ కరణం రవికుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మూడు నూతన పెన్షన్లను, డయాలసిస్ ప్రగడ వరహాలమ్మ కు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ బొద్దపు శ్రీనివాసరావు, పిఎసిఎస్ చైర్మన్ మోటూరు గోపీనాథ్, యూనిట్ ఇన్చార్జ్ సేనాపతి రాజా మహేష్, ఎర్రవరం టిడిపి అధ్యక్షులు సేనాపతి తులసిరాం, ముప్పిన కృపారావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న దంట్ల వెంకటస్వామి

**ఎలమంచిలి, నవంబర్ 1, ప్రభాతవార్త**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్‌లో భాగంగా మాజీ పార్లమెంట్ సభ్యులు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పప్పల చలపతిరావు, రాష్ట్ర రోడ్డు భవనాల అభివృద్ధి కమిటీ చైర్మన్, నియోజవర్గం ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావు ఆదేశాలతో మున్సిపాలిటీ పరిధిలోని 20, 21 వార్డుల్లోని పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు దంట్ల వెంకటస్వామి పాల్గొని పెన్షన్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఐ టి డి పి బొద్దపు అశోక్ కుమార్, భూతి ఇంచార్జ్ బోద్ధపు గోపి, పెద్దపల్లి హైస్కూల్ కమిటీ చైర్మన్ మణేశ్వరరావు, దంట్ల భాస్కరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీసు నిర్బంధానికి భయపడకండి..పార్టీ అండగా ఉంటుంది

### : రాష్ట్ర సిపిఎం కార్యదర్శి శ్రీనివాసరావు

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలం లోని రాజయ్య పేట గ్రామంలో బల్క్ డ్రగ్స్ పార్క్ ఏర్పాటుకు వ్యతిరేకంగా పోరాడుతున్న మత్స్యకారులకు అండగా ఉంటున్న సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజుకు రాజయ్య పేట వెళ్ళకుండా పోలీసులు పలు మార్లు నోటీసులు ఇచ్చి, పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేయడం,వారాలు తరబడి గృహ నిర్బంధం లో ఉన్న విషయాన్ని పై మండిపడ్డ సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు,సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు కె.లోకనాథం ఎస్ రాయవరం మండలం, ధర్మవరం అగ్రహారం గ్రామంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు ఇంటి సందర్శించి అప్పలరాజు కు వారి కూటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు .పోలీసులు కేసులు, నిర్బంధం పై మీరు అధైర్య పడకండి మీకు పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి జీ.కోటేశ్వరరావు, అప్పలరాజు తల్లి లచ్చమ్మ, భార్య లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## పిరాట్లకు అమరజీవి పురస్కారం ప్రదానం

**అనకాపల్లి, నవంబర్ 1, ప్రభాతవార్త**



సిద్దార్థ సోషల్ సర్వీస్, కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవ కార్యక్రమం పొట్టి శ్రీరాములు భవన్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు పిరాట్ల నర్సింహమూర్తికి అమరజీవి పొట్టి శ్రీరాములు సేవాపురస్కారం ప్రదానం చేశారు. అలాగే సంస్థ అధ్యక్షులు బల్లానాగభూషణం ఆధ్వర్యంలో స్థానిక కన్యకాపరమేశ్వరి దేవాలయం జంక్షన్ లో పొట్టి శ్రీరాములు విగ్రహానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ఆర్.టి.సి.డిపో మేనేజర్ కె.హనుపమశ్రీ పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అమరజీవి ఆశయ సాధనకు గాను ఎన్నో ఏళ్లుగా నిరంతరం తన సేవలను అందిస్తూ , పొట్టి శ్రీరాములు భవనాన్ని పట్టణంలో నిర్మించి, ఆయన పేరిట ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు. అనంతరం పిరాట్ల న రసింహ మూర్తికి పొట్టి శ్రీ రాములు సేవాపురస్కారం ను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి వినకోట నీలేష్ గుప్తా, సహాయ కార్యదర్శి రొబ్బి మల్లేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు బొడ్డు సోమరాజు, అయ్యగారు వెంకట రమణ మూర్తి, ఊడా నాగేశ్వరరావు, పిరాట్ల నాగేశ్వరరావు, సూరే సుబ్బారావు, ఆర్.టి.సి.కార్యాలయ పర్యవేక్షకులు కె.ఎస్.రావు పాల్గొన్నారు.

## భక్తులతో కిటకిటలాడిన స్వామి వారి ఆలయం

**అనకాపల్లి, నవంబర్ 1, ప్రభాతవార్త**



కార్తీక మాసం శుద్ధ ఏకాదశి పర్వదినం సందర్భంగా దేముని గుమ్మం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో స్వామివారిని దర్శించుకోవడానికి తెల్లవారి జామున నాలుగు గంటల నుండి భక్తులు క్యూ లైన్ లో వేచి ఉన్నారు. ఐదు గంటలకు స్వామివారి సుప్రభాతం, మంత్రపుష్పం, నక్షత్ర హారతి, భోగం, అనంతరం దర్శనాలు ప్రారంభించడం జరిగింది. కార్తీక ఏకాదశి పర్వదినం శనివారం రోజున రావడం భక్తులు వేలాదిగా వస్తారని ఉత్సవ కమిటీ మాజీ చైర్మన్ బొలిశెట్టి శ్రీనివాసరావు, దేవాలయం ఈవో బి మురళీకృష్ణ, అర్చకులు పులకడం గిరిబాబు, పులకండం ప్రసాదు, నాలుగు రోజులు ముందు నుండి దేవాలయం లోపల క్యూలైన్లు ఏర్పాటు చేయడం కారణంగా ప్రశాంతంగా స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా బొలిశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ నిమిషానికి 22 నుంచి 25 మంది భక్తులు ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 1:00 వరకు సుమారుగా 10,000 మంది శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారని, సాయంత్రం కూడా భక్తులు తాకిడి ఉంటుందని తెలిపారు, ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ మాజీ సభ్యులు గోలి మురళి, సిహెచ్ నూకరాజు, వేదుల సూర్యప్రభ, కొణతాల అరుణ, సోమధుల తులసి మహిళా కానిస్టేబుల్స్, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ .!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఒక వరం అని, పేద కుటుంబాలు వైద్యకోసం దరఖాస్తు చేసిన వెంటనే ప్రతి ఒక్కరికి సాయం మంజూరు అవుతుందని హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. నక్కపల్లి మంత్రి క్యాంప్ కార్యాలయంలో మంత్రి అనిత శుక్రవారం సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు. సీఎం సహాయనిధి చెక్కులు హోం మంత్రి అనిత చేతుల మీదుగా రాజయ్య పేటకు చెంది నబొంది రమణమ్మ,పిక్కి రాజమ్మ, మైలిపల్లి కొండయ్య ,డిఎల్ పురంకు చెందిన ప్రసాదుల వరలక్ష్మి, ఎస్ రాయవరం మండలం క్రీవానిపాలెం చెందిననిమ్మల నారాయణమ్మ, చిన్న గుమ్ములూరు కు చెందిన సాదిరెడ్డి నాగేంద్ర, పాయకరావుపేట మండలం గుంటుపల్లి కి చెందిన వాసంశెట్టి నరసింహామూర్తి, సత్యవరం కు చెందిన కీర్తి వెంకటేశ్వరరావు, పాల్తేరు గ్రామానికి చెందిన పొడపట్ల మంగ, రాజయ్య పేటకు చెంది నపిక్కి పాపయమ్మ లకు చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో పాయకరావుపేట నియోజకవర్గానికి చెందిన టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, మండల పార్టీ అధ్యక్షులు గింజల లక్ష్మణరావు ఉన్నారు.

## ఫోర్జరీ, చీటింగ్ కేసులో ఒక వ్యక్తికి సంవత్సరం జైలు, జరిమానా.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**

ఒక తాసిల్దార్ సంతకాన్ని చీటింగ్, ఫోర్జరీ చేసిన కేసులో ఒక వ్యక్తికి సంవత్సరం జైలు శిక్ష ,తొమ్మిది వేల రూపాయలు జరిమానా విధిస్తూ శుక్రవారం సాయంత్రం ఏజే ఎఫ్ సీఎం (ఎలమంచిలి) జడ్జి తీర్పు చెప్పారని ఎస్సై సన్నీ బాబు స్థానిక విలేకరులకు శనివారం తెలిపారు. 2015 సంవత్సరంలో మండలంలోని న్యాయం పూడి గ్రామానికి చెందిన కొప్పునీడు వెంకటరమణ అనే వ్యక్తి అప్పట్లో నక్కపల్లి తాసిల్దార్‌గా పనిచేసిన సుందర రావు విషయంలో చీటింగ్,ఫోర్జరీ చేసిన విషయంలో ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్సైగా ఉన్న ఎల్. రామకృష్ణ కేసు నమోదు చేయడం జరిగిందని, ఆ మేరకు కేసు విచారణ అనంతరం తీర్పు చెప్పడం జరిగిందని ఎస్సై తెలిపారు.

# భవిష్యత్తులో విపత్తుల నిర్వహణకు సమగ్రప్రణాళిక రూపొందించాలి

### - ప్లాస్టిక్ నిషేదంలో అధికారులు ప్రజలకు ఆదర్శంగా నిలవాలి: జిల్లా కలెక్టరు విజయకృష్ణన్

**అనకాపల్లి, నవంబరు 1, ప్రభాతవార్త**



ముంథా తుఫాను ఎదుర్కొన్న అనుభవాలతో భవిష్యత్తులో విపత్తుల నిర్వహణకు మరింత సమగ్ర ప్రణాళిక రూపొందించాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ అధికారులకు సూచించారు. కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారులతో సమావేశం నిర్వహించి తుఫాను సమయంలో తీసుకున్న ముందుజాగ్రత్త చర్యల వలన ఫలితాలు, ఎదుర్కొన్న యిబ్బందులు, అధికారులు అనుభవాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ జిల్లాయంత్రాగం తీసుకున్న ముందుజాగ్రత్త చర్యలు మరియు జిల్లా యంత్రాంగం, మండల ప్రత్యేక అధికారులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయం, సమిష్టికృషి మూలంగా జిల్లాలో ఎటువంటి ప్రాణ నష్టం జరుగకుండా నివారించగలిగినట్లు తెలిపారు. ఈ సంధర్బంగా అహర్నిషలు శ్రమించిన అన్ని శాఖల అధికారులు, సిబ్బందిని జిల్లా కలెక్టరు అభినందించారు. విద్యుత్ శాఖకు సంబంధించి ముందుగానే సిద్ధంచేసుకున్న విద్యుత్ స్థంబాలు, పరికరాలతో విద్యుత్ అంతరాయం రాకుండా పనిచేసారని, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది గర్భిణీ స్త్రీలందరిని ఆసుపత్రులకు తరలించి సుఖప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకున్నారని, ఇరిగేషను శాఖ అధికారులు నిరంతరం రిజర్వాయర్లు, కాలువలు తనిఖీచేసి అవసరమైన చోట్ల ముందస్తుచర్యలు తీసుకున్నారని, అదేవిధంగా రెవిన్యూ, పోలీసు, రోడ్లు భవనాలు, ఐసిడిఎస్, మునిసిపాలిటీ, రవాణా, గ్రామపంచాయతీ తదితరశాఖలన్ని కూడా వారికి కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహించడంతో తుఫానును సమర్ధవంతంగా ఎదుర్కొనడం జరిగిందని కలెక్టరు తెలిపారు. జె.సి.బి.ల వివరాలు ఎల్లప్పుడూ అధికారుల వద్ద సిద్దంగా ఉంచుకోవాలన్నారు. పారిశుద్యంనకు సంబంధించి ప్లాస్టిక్ అతిపెద్ద సమస్యఅని, అనేక కాలువలు ప్లాస్టిక్ కవర్లు, సీసాలు మూలంగా మూసుకుపోతున్నాయని, కాలువలలో చెత్తను వేయకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి ఒక్కరు వ్యక్తిగతంగా ప్లాస్టిక్ సంచులు వినియోగం మానుకోవాలని, అందుకు ముందుగా అధికారులు గుడ్డ, జ్యూట్ సంచులు వినియోగించి, ప్లాస్టిక్ సీసాలు వినియోగించకుండా ఆదర్శంగా నిలవాలని తెలిపారు. ప్లాస్టిక్ బాటిల్స్, కవర్లకు విలువ కల్పించాలని, వాటి పునర్ వినియోగం నకు చర్యలు తీసుకోవాలని అధికారులు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

## బావిలో జారిపడి వ్యక్తి మృతి



**మాకవరపాలెం నవంబర్ 1 ప్రభాతవార్త**

ప్రమాదవశాత్తు బావిలో జారిపడి మద్దిలి లక్ష్మన్ (50)అనే వ్యక్తి మృతి చెందాడు. ఈ మేరకు పోలీస్ లు గ్రామస్థులు అందించిన వివరాలు ప్రకారం మండలంలోని గిడుతూరుకు చెందిన మద్దిలి లక్ష్మన్ అనే వ్యక్తి ప్రమాద సాత్తు మృతి చెందినట్లు తెలిపారు. గ్రామ సమీపంలో ఉన్న బావి వద్దకు వెళ్లగా ప్రమాదం సాత్తు జారిపాడినట్లు తెలిపారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీస్ లు కేసునమోదుచేసి ధర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## 3వ వార్డులో విద్యుత్ స్తంభాన్ని తక్షణమే మార్చండి

**నర్సీపట్నం,నవంబర్ 01,ప్రభాతవార్త**



నర్సీపట్నం 3వ వార్డు ఎస్సీ కాలనీ అంబేడ్కర్ విగ్రహం వద్ద గల ఎస్ఎస్ 38 ఏ6 నెంబరు గల విద్యుత్ స్తంభం ప్రమాదకరంగా మారింది. ఈ విద్యుత్ స్తంభం పైభాగంలో దెబ్బతిని పడిపోయేందుకు సిద్ధంగా ఉందని ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మారుడి పూడి సతీశ్ తెలిపారు. ఈ విషయమై గత మూడు నెలల క్రితం విద్యుత్శాఖ అధికారులకు తెలియజేసినా కనీసం పట్టించు కోలేదని తెలిపారు. ప్రమాదం జరిగితే నష్టం జరిగితే దీనికి పూర్తి బాధ్యత విద్యుత్ శాఖ అధికారుల దేనని చెప్పారు. ప్రమాదం జరగకముందే విద్యుత్ శాఖ అధికా రులు స్పందించి ఈస్థంభం స్థానంలో నూతన స్తంభాన్ని ఏర్పాటుచేయాలని ఆయనడిమాండ్ చేశారు.

## జర్మనీలో ఎలక్ట్రిషియన్ ఉద్యోగ అవకాశాలపై అవగాహన సదస్సు

**నర్సీపట్నం,నవంబర్ 1,ప్రభాతవార్త**



నర్సీపట్నం ప్రభుత్వ ఐటీఐలో శనివారం జర్మనీలో ఎలక్ట్రిషియన్ ఉద్యోగ అవకాశాలపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రిన్సిపాల్ గౌరిమణి మాట్లాడుతూ అర్హత గల అభ్యర్థులు వెబ్సైట్లో సమర్పించాల్సి ఉంటుందని వివరించారు. ఐటీఐ(ఎలక్ట్రిషియన్), డిప్లమో (థర్డ్ ఇయర్) పూర్తి చేసి ఉండాలని, గరిష్ఠంగా 30 సంవత్సరాలు వయస్సు కలిగి ఉండాలన్నారు. అలాగే ఎలక్ట్రిషియన్గా కనీసం రెండు సంవత్సరాల అనుభవం కలిగి ఉండాలని చెప్పారు. ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ.2600 నుండి రూ.2700 యూరోలు(దాదాపు రూ.2.60లక్షల నుండి రూ.270లక్షల వరకు) జీతం లభిస్తుందని, ఎంపికైన వారు రెండు సంవత్సరాల పాటు ఉద్యోగంలో కొనసాగుతారన్నారు. మరెన్ని వివరాలకు 9010793492 నెంబరుకు సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ కోఆర్డినేటర్ కే.శ్రీనివాస్, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

## జనసేనపార్టీ ఆధ్వర్యంలో కార్మికులకు దుప్పట్లు, చీరలు పంపిణీ

**నర్సీపట్నం(నాతవరం),నవంబర్ 1, ప్రభాతవార్త**



జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్, బీసీ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ రాజాన వీర సూర్యచంద్ర ఆధ్వర్యంలో శనివారం నాతవరంజనసేన పార్టీ కార్యాలయంలో పారిశుధ్య కార్మికులకు దుప్పట్లు, తుపాన్ బాధిత మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షులు, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. మొంథా తుపాన్ సమయంలో గ్రామాలను పరిశుభ్రంగా ఉంచేలా విశేష కృషి చేసిన పారిశుధ్య కార్మికులకు తమ వంతుగా ఈ దుప్పట్లను పంపిణీ చేశారు. అలాగే తుపాన్ కారణంగా అవస్థలు పడుతున్న పేద మహిళలకు చీరలు పంపిణీ చేశామని తెలిపారు. పేదలకు జనసేన పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని వివరించారు. జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయాలకు, సిద్దాంతాలకు అనుగుణంగా అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు పోలుపర్తి శ్రీనివాసరావు, వర్రే నరసింహ, మల్లాటి శ్రీను, గుడివాడ అశ్విన్ కుమార్, గుడివాడ కృష్ణ, మాకిరెడ్డి వెంకటరమణ, సింగంపల్లి దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**చోడవరం, నవంబర్ 1, ప్రభాతవార్త**



చోడవరం పంచాయతీలో గల ఐదు సచివాలయాల పరిధిలో కోటవీధి, గండికోలనీ,శివాలయం వీధి,తదితర ప్రాంతాలలో శనివారం స్థానిక ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ ఎస్ రాజు చేతులమీదగా పెన్షన్స్ పంపిణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారధ్యంలో కూటమి ప్రభుత్వం ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని వాటిని లబ్ధిదారులు సద్వినియోగ పరుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లోఎండిఒ అంజనేయులు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, పార్టీ నాయకులు గూనూరు మల్లునాయుడు, గూనూరు పెదబాబు, టిడిపి పట్టణ అధ్యక్షులు చిన్న, టిడిపి యువసేన నకురు కోటేశ్వరరావు, వార్డు మెంబర్ దివ్య, ఎంపీటీసీ కొట్యాడ రూపా దేవి చిన్న, వేదుల నాగేశ్వరరావు, నాయకులు పాల్గొన్నారు

## ప్రభుత్వ ఆసుపత్రిలో ఎక్సే ప్లాంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే

**చోడవరం, నవంబర్ 1, ప్రభాతవార్త**



చోడవరం ప్రభుత్వ ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటుచేసిన ఎక్సే ప్లాంట్ ని స్థానిక ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ ఎస్ రాజు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో ఉన్న రోగులను పరామర్శించి ఆసుపత్రిలు సేవలు ఏ విధంగా అందుతున్నాయి అనే విషయాలపై మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని ఉద్దేశంతో ఆసుపత్రులను ఆధునికరిస్తూ కావలసిన మందులను పరికరాలను అందుబాటులో ఉంచుతుందని చెప్పారు దాంట్లో భాగంగానే చోడవరం ఆస్పత్రిలో ఎక్సే ప్లాంట్ ఏర్పాటు చేయడం జరిగిందని దీనివల్ల పేద ప్రజలకు మరిన్ని వైద్య సేవలో ఉచితంగా అందుతాయని అవసరమైన వారు వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమం లో మండల అభివృద్ధి అధికారి అంజనేయులు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, గూనూరు మల్లునాయుడు , గూనూరు పెదబాబు ,హాస్పిటల్ అభివృద్ధి కమిటీ ఛైర్మన్ దేవరపల్లి వెంకటప్పారావు ,టిడిపి పట్టణ అధ్యక్షులు ఉద్దరాజు చిన్న ,జిల్లా ఎస్ సి సెల్ అధ్యక్షులు యలక మల్లిబాబు నకురు కోటేశ్వరరావు ,ఎంపీటీసీ రూపదేవి చిన్న ,వార్డు మెంబర్ నేమాల హరి, పట్నాల సంతోష్ , రొంగలి దివ్య, హాస్పిటల్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ పప్పు శ్రీను , డైరెక్టర్ బొబ్బిలి ఈశ్వరరావు,కండిపల్లి అప్పలరాజు ,పార్టు రాజు ,గవ్వ హాస్పిటల్ ఛైర్మన్ గుమ్మల సత్తిబాబు,గూనూరు ముత్యాల నాయుడు,వేదుల నోవేష్, నాయుడు సుధాకర్, రెడ్డి శ్రీను ,పొట్నూరు అప్పలరాజు పువ్వుల ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సంతాన గణపతి దేవాలయం ప్రారంభోత్సవం,విగ్రహ ప్రతిష్ఠ

**చోడవరం, నవంబర్ 1, ప్రభాతవార్త**



చోడవరం మండలం లక్ష్మీపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన సిద్ధి బుద్ధి సమేత శ్రీ సంతాన గణపతి ఆలయ ప్రారంభోత్సవం, విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని గ్రామ పెద్దలు ప్రారంభించారు. గ్రామంలో చిన్న రామాలయం దగ్గరలో తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవాణి ట్రస్ట్ ద్వారా 2022 లో పది లక్షల రూపాయలు మంజూరవగా, గ్రామ ప్రజలు సహకారంతో పూర్తి చేసుకున్న ఈ దేవాలయంలో విగ్రహ ప్రతిష్ఠతో శిఖరాభిషేకం కూడా వేద పండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక హోమాలతో, పూజలతో నిర్వహించారు. శ్రీ బాల గణపతి ఆలయ అభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్థానికులతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి వచ్చిన అనేకమంది భక్తులు పాల్గొని వారాహి కార్యక్రమాలు తిలకించి స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గంగా భవాని గణపతి నాయుడు, రమణ స్వామి, ఆచార్య మూరు ముత్యాల నాయుడు అధికారులు ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మధ్యాహ్నం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## జాతీయస్థాయి టాలెంట్ చర్చ్ ఘనంగా ప్రారంభం

**పాడేరు,నవంబర్1, ప్రభాతవార్త**



కూచిపూడి, భరతనాట్యం పోటీలు మరియు టాలెంట్ సెర్చ్ శ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఆశీస్సులతో అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్ర పాడేరు శ్రీ మోద కొండమ్మ అమ్మవారి ఓపెన్ ఆడిటోరియంలో శనివారం ఘనంగా ప్రారంభం అయ్యాయి. ఈ కార్యక్రమాన్ని పాడేరు మాజీ ఎమ్మెల్యే కొట్ట గుల్లిభాగ్యలక్ష్మి, పాడేరు మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి పాల్గొని ఇటువంటి సంస్కృతిక నాట్ ఉత్సవాలు గిరిజన ప్రాంతంలో జరగడం తొలిసారి శ్రీ మోదకొండమ్మ అమ్మవారి పేరిట ఈ అవార్డును గెలుపొందిన వారికి ప్రధానం చేయడం ఆనందదాయకమని భాగ్యలక్ష్మి, ఈశ్వరి అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నలుమూలల నుంచి అనేకమంది నాట్య కళాకారులు పాల్గొని తమ యొక్క ప్రదర్శనను ఇస్తున్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో నృత్యాంజలి గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ గురువు,చైతన్య ప్రభు, పాడేరు గిరి కైలాస క్షేత్ర ధర్మకర్త మండలి సభ్యులు సిహెచ్ రమాదేవి,ఆర్గనైజర్స్ కొండపల్లి సత్యవతి, రూపి నిర్మల, వెంకట్రావు, ఉచిత కూచిపూడి శిక్షణాలయం కాకినాడ బృందం, వెంకటరాయ నృత్యాలయం రాజమహేంద్రవరం, యశోద కృష్ణ బృందం. రాష్ట్ర నలుమూలల నుంచి కళాకారులు హాజరై నృత్య ప్రదర్శనలో పాల్గొంటూ తమ టాలెంట్ చూపుతున్నారు. తొలిరోజు అవార్డ్స్ ప్రధానోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కళాకారులకు బహుమతులను పాడేరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి తిరుమణి శ్రీ పూజ, పాడేరు మాజీ ఎమ్మెల్యేలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, గిడ్డి ఈశ్వరి అందజేశారు. ఈ కార్యక్రమంలో గిరి కైలాస ఆధ్యాత్మిక బృందం సభ్యులు పాల్గొన్నారు.

## సీలేరు డ్యామ్కు పుష్కలంగా నీటి నిలువలు

**గూడెం కొత్తవీధి, నవంబర్ 1, ప్రభాతవార్త**



సీలేరు జలవిద్యుత్ కాంప్లెక్స్ పరిధిలోగల పలు రిజర్వాయర్లలో నిలకడగా నీటిమట్టాలు ఉన్నాయని జెన్కో సూపరింటెండెంట్ ఇంజనీర్ చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. విలేకరులతో ఆయన మాట్లాడుతూ మొంథా తుఫాన్ కారణంగా గత మూడు రోజులుగా కురిసిన వర్షాలకు జోలాపూట్, బలిమెల,గుంటవాడ, డొంకరాయి జలాశయాల్లో పుష్కలంగా నీటి మట్టాలు పెరిగాయని తెలిపారు. రానున్న రోజుల్లో ఈ నీటితో పుష్కలంగా విద్యుత్ ఉత్పత్తి చేయొచ్చని రెండు రాష్ట్రాల సరిహద్దు బలిమెల జలాశయంలో ఈ తుఫాన్ కారణంగా గురువారం ఉదయంకి 108 టిఎంసిల నీరు ఉందని ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు బలిమెల జలాశయానికి రోజుకి 7000 క్యూసెక్కుల నీరు చేరుతుందని అన్నారు. బలిమెల పూర్తిస్థాయి నీటిమట్టం 1516 అడుగులో ప్రస్తుతం 1508 అడుగులు నీటిమట్టం ఉందని అన్నారు. జోలాపుట్ లో 33 టీఎంసీలు, డొంకరాయిలో 14 టీఎంసీలు నీరు ఉందని అన్నారు. ప్రస్తుతం సీలేరు కాంప్లెక్స్ లో జల విద్యుత్ కేంద్రాల్లో విద్యుత్తు ఉత్పత్తికి డిమాండ్ లేదని అన్నారు. ప్రస్తుతం తుఫాను కారణంగా జల విద్యుత్ కేంద్రాల్లో నీరు ఎక్కువగా ఉండడంతో అక్కడ విద్యుత్ ఉత్పత్తి ఎక్కువగా చేపడుతున్నామని అన్నారు.



## అదృశ్యమైన ముగ్గురు బాలికలను గంటల వ్యవధిలోనే వెతికి పట్టుకున్న పోలీస్ యంత్రాంగం

**గూడెం కొత్త వీధి, నవంబర్ 1, ప్రభాతవార్త**



మండలంలోని ముగ్గురు గిరిజన బాలికలు అదృశ్యమైన ఘటనలో గూడెం కొత్త వీధి పోలీసుల బృందం సకాలంలో స్పందించి గంటల వ్యవధిలోని చేదించింది. అల్లూరి జిల్లా గూడెం కొత్తవీధి మండలంలోని రింతాడ బాలికల ఆశ్రమోన్నత పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు వసతి గృహం నుంచి శుక్రవారం ఉదయం అదృశ్యమయ్యారు. పాఠశాల యాజమాన్యం తల్లిదండ్రులకు సమాచారం అందించి సాయంత్రం వరకు వెతికారు. వారు దొరకకపోవడంతో సాయంత్రం 6 గంటలకు పోలీసులను ఆశ్రయించారు చింతపల్లి ఏ.ఎస్.పి నవజ్యోతి మిశ్రా ద్వారా సమాచారం అందుకున్న జీ.కే వీధి ఎస్సై సురేష్ బృందం గాలింపులో దిగారు. పాఠశాలకు వెళ్లి వివరాలు సేకరించి రాత్రి సమయంలో వసతి గృహ సంక్షేమ అధికారిని తీసుకొని విశాఖ వెళ్లారు , వెళ్తూనే వాళ్ళు ఎక్కడ ఉన్నారనే దానిపై సమాచారం సేకరిస్తున్నారు. ఆ ముగ్గురు బాలికలు ఆధార్ కార్డు సాయంతో ఆర్టీసీ బస్సులో విశాఖ వెళ్లినట్టు రాత్రి 9 గంటల సమయంలో అక్కడ ఆర్టీసీ కాంప్లెక్స్ లో ఉన్నట్టు గుర్తించారు. దీంతో అక్కడ పోలీసులను అప్రమత్తం చేసి వారిని పట్టుకున్నారు. రాత్రి 11 గంటలకు వారికి అదుపులోకి తీసుకొని తెల్లవారు జామున 4 గంటలకు తిరిగి రింతాడ వసతిగృహానికి చేర్చారు. సమాచారం అందిన ఐదు గంటల్లోనే అదృశ్యమైన గిరిజన బాలికల ఆచూకీ కనుక్కొని తిరిగి చేర్చడంపై పోలీసు యంత్రాంగాన్ని పలువురు అభినందనలు తెలిపారు. అనంతరం బాలికల పాఠశాలను సందర్శించి క్రమశిక్షణపై ఏఎస్పీ నవజ్యోతి మిశ్రా అవగాహన కల్పించారు. రింతాడ బాలికల పాఠశాలను సందర్శించి ప్రస్తుతం బాలికలపై దాడులు విద్యార్థులుగా పూర్తి అప్రమత్తంగా ఉండాలని చింతపల్లి ఏఎస్పి నవజ్యోతి మిశ్రా సూచించారు. రింతాడ బాలికల ఆశ్రమ పాఠశాలలో శనివారం సాయంత్రం సమావేశం నిర్వహించి బాలికల చదువుపై ఆటలపై శ్రద్ధ చూపడంతోపాటు తనకంటూ ప్రత్యేకతను చాటుకునేందుకు ప్రయత్నించాలన్నారు. అంతే తప్ప చెడు వ్యసనాలకు పక్కదారి పట్టి భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని ఆయన అన్నారు. బాలికలపై తల్లిదండ్రులు ఉపాధ్యాయులు నిగా పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి ఏటిడబ్ల్యు జయనాగలక్ష్మి, ప్రధానోపాధ్యాయురాలు సుమిత్ర, వసతి గృహ సంక్షేమ అధికారి భవాని, ఎస్ఐ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసిపి కోటి సంతకాల సేకరణ

**పాయకరావుపేట నవంబర్ 1 ప్రభాతవార్త**



మండలంలోని అరట్లకోటలో శనివారం సాయంత్రం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పార్టీ గ్రామ శాఖ కొత్త అధ్యక్షులు పేపకాయల అప్పారావు ఆద్వర్యంలో పార్టీ మండల అధ్యక్షులు గెడ్డమూరి శ్రీనివాసరావు (దొంగబాబు) అధ్యక్షతన మెడికల్ కాలేజీల ప్రైవేటీకారణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పార్టీ రాష్ట్ర కార్యదర్శి చిక్కాల రామారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా చిక్కాల రామారావు మాట్లాడుతూఆంధ్ర రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో 17 నూతన మెడికల్ కాలేజీలకు శ్రీకారం చుట్టారన్నారు. ఈ కాలేజీలను కూటమి ప్రభుత్వం పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేస్తూ ప్రైవేటీకరణకు సిద్ధమయిందని విమర్శించారు. ప్రతి ఒక్కరు తమ సంతకం రూపంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా తమ గళాన్ని వినిపించాలని చిక్కాల రామారావు అన్నారు. ఈ సంధర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అరట్లకోట గ్రామ శాఖ కొత్త అధ్యక్షులుగా పేపకాయల అప్పారావును నియమించి శాలువాలతో ఘనంగా సన్మాంచారు. ఈ సంధర్భంగా పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున బాణా సంచా కాల్చి సందడి చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ లంక సూర్య నారాయణ, పార్టీ సీనియర్ నాయకులు ధనిశెట్టి బాబురావు, రాష్ట్ర మత్స్యకార కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ చోడిపిల్లి శ్రీనివాసరావు, పాయకరావుపేట పంచాయతీ ఉప సర్పంచ్ జగతా శ్రీను, సర్పంచులు పన్నీరు పాపారావు, పందిరి ధర్మాజీ, వైసీపీ మండల ఉప అధ్యక్షులు యజ్జల సత్యనారాయణ (అన్నవరం), పాయకరావుపేట పిఏసిఎస్ మాజీ చైర్మన్ దేవవరపు రాజేష్ ఖన్నా, నామవరం మాజీ ఎంపిటిసి రామాల శ్రీనివాసరావు, ఎంపీటీసీ ఎద్దు గుణశీల, మండల బీసీ, ఎస్సీ సెల్ అధ్యక్షులు పక్కుర్తి లోవకుమార్, బోడపాటి గోవిందు, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి తూము రమణ, బొడ్డా శ్రీదేవి, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబు చేతుల మీదుగా తహశీల్దార్కు ప్రశంసాపత్రం

**పాయకరావుపేట నవంబర్ 1,ప్రభాతవార్త**



బంగాళాఖాతంలో ఇటీవల సంభవించిన మొంథా తుఫాన్లో మండలంలోని పాయకరావుపేట తీర ప్రాంత గ్రామాలు సహాలోతట్టు ప్రాంతాల్లో ప్రాణాలను పణంగా పెట్టి రేయిం బవళ్ళు మండల వాసులకు నిర్విరామ సేవలు అందించిన స్థానిక తహసిల్దార్ ఎస్ఏ మహేశ్వ రరావుకు రాష్ట్ర ఉత్తమ అధికారి పురస్కారం లభించింది. ఈ మేరకు శనివారం ఉదయం ఏపీ రాజధాని అమరావతిలో గల సీఎం క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతులమీదుగా తహసిల్దార్ మహేశ్వర రావుకు ఉత్తమ అధికారి ప్రశంసా పత్రం అందజేశారు. తహసిల్దార్ మహేశ్వరరావును రాష్ట్ర ఉత్తమ అధికారిగా ఎంపిక చేసి సీఎం చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందజేశారు. తుఫాన్ లో మండల వాసులకు ఉత్తమ సేవలందించి నస్థానిక తహసిల్దార్ మహేశ్వరరావు రాష్ట్ర ఉత్తమ అధికారిగా ఎంపిక కావడం పట్ల మండలంలోని అన్ని రాజకీయ పక్షాల ప్రజాప్రతినిధులు, అధికార వర్గాలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు సహా మండల వాసులు పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## ఇల్లు కోల్పోయిన రెండు గిరిజన కుటుంబాలకు జమాల్ ఖాన్ ఇంటి నిర్మాణ సామాగ్రి వితరణ

**చింతూరు నవంబర్ 1 ప్రభాతవార్త**




చింతూరు మండలంలోని ఏజి కోడేరు గ్రామానికి చెందిన రవ్వ రాములమ్మ, బీరబోయిన సీతమ్మ అనే ఇద్దరు గిరిజన మహిళల ఇల్లు కోల్పోవడంతో నిలువ నీడ లేకుండా పోయింది. రవ్వ రాములమ్మ ఇంటిపై చింత చెట్టు పడటంతో ఇల్లు పూర్తిగా ధ్వంసం అయినది. ఇల్లు నిర్మించుకునే స్తోమత లేక అనేక ఇబ్బందులు పడుతున్న నే ప ద్యంలో గ్రామస్తులు జెకె సిటీ ట్రస్ట్ చైర్మన్ తెలుగుదేశం మండల అధ్యక్షులు జమాల్ ఖాన్ వద్దకు వెళ్లి ఆమె పరిస్థితిని వివరించి సహాయాన్ని అభ్యర్థించారు. అదే క్రమంలో బీరబోయిన సీతమ్మ అనే గిరిజన మహిళ నివాసం లేక పూరి గుడిసెలో ఇబ్బందులు పడుతున్న పరిస్థితిని కూడా జమాల్ ఖాన్ దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది. దానికి ఆయన సానుకూలంగా స్పందిస్తూ శనివారం నిమ్మలగూడెం ఆశ్రమంలో రవ్వ రాములమ్మ, బీర బోయిన సీతమ్మ లకు సిమెంటు రేకులు ఇనుప పైపులు ఇంటి నిర్మాణ సామాగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో జెకె సిటీ ట్రస్ట్ సెక్రటరీ ఎండి ఇమ్రాన్ ఖాన్, పి సాల్మన్ రాజు, గ్రామ పెద్దలు బీరబోయిన కన్నారావు, జల్లి మల్లయ్య, తుర్రం ముత్తయ్య, తుర్రం బోజ్జి, ముత్తయ్య పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా ఏకాదశి పూజలు

### - కలియుగ దైవం ఆలయంకు బారులు తీరిన భక్తులు

**అరకులోయ నవంబర్ 1, ప్రభాతవార్త**



అరకులోయ లో వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం లో శనివారం కార్తీక శుద్ధ ఏకాదశి పూజలు భక్తిశ్రద్ధలతో జరిగాయి. కార్తీక మాసంలో వచ్చిన ఏకాదశి ని పురస్కరించుకొని భక్తులు అధిక సంఖ్యలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి చేరుకుని గోవింద నామ స్వరాన్ని స్మరించుకొని వెంకన్న స్వామికి ప్రత్యేక పూజలు జరిపించారు. శ్రీ వెంకటేశ్వర స్వామి, అలివేలు మంగా పద్మావతి అమ్మవార్లను దర్శించుకుని తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఆలయ ప్రధాన అర్చకులు బాల గణేష్, భాను గణేష్ మంత్రార్చనల మధ్య స్వామివారికి పూజలు నిర్వహించారు. కాగా ఉపవాసాలతో స్వామివారి ని దర్శించుకుని పూజలు నిర్వహిస్తే కోరిన కోరికలు నెరవేరుతాయి అని భక్తులు అభిప్రాయపడ్డారు. కాగా స్థానిక గుప్తా హార్డ్ వేర్ యజమాని రేపాక గుప్తా దంపతులు స్వామి వారి కి పూల అలంకరణ చేసి, భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు.

## ఎన్ని కష్టాలున్నా 1వ తేదీనే పింఛన్ పంపిణీ

### - ఏపీఎస్ఆర్టీసీ విజయనగరంజోన్ చైర్మన్ సియ్యారి దొన్నుదొర

**ముంచంగిపుట్టు, ప్రభాతవార్త**



రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న అవ్వ తాతలను, వితంతువులను, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి సమస్యలు ఉత్పన్నం కాకుండా ఉండాలన్న ఉద్దేశంతో ప్రతి నెల ఒకటో తేదీనే ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అందిస్తున్నారని తెలుగుదేశం పార్టీ అరకు ఇన్చార్జి, ఏపీఎస్ ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ ..సియ్యారి దొన్ను దొర పేర్కొన్నారు. ముంచంగిపుట్టు మండలం కిలగడ పంచాయతీ కిలాగడ గ్రామంలో, వనభసింగ్ పంచాయతీ లుంగాపుట్ గ్రామంలో,ఏనుగురాయి పంచాయతీ బొండాపుట్ గ్రామంలో,కించాయిపుట్టు పంచాయతీ ముంచంగిపుట్టు గ్రామంలో తెలుగుదేశం, బిజెపి, జనసేన పార్టీ నాయకులతో కలిసి శనివారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పెన్షన్ దారులను అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కిల్లో సన్యాసమ్మ, ప్రధాన కార్యదర్శి కొంతెరి జగత్రాయ్,రాష్ట్ర ఎస్టీసెల్ ఆర్గనైజేషన్ సెక్రటరీలు గడ్డంగి రామమూర్తి, అడికటియ తిరుపతిరావు, సర్పంచ్లు వండేడబు లక్ష్మణ్,కోడా శివశంకర్, పిఏసిఎస్ మండల చైర్మన్ ఎస్ బాబూజీ,మాజీ మండల అధ్యక్షులు కిల్లో బలరాం, వంతాల రామస్వామి, అరకు పార్లమెంట్ ఆర్గనైజేషన్ సెక్రటరీ పి శాస్త్రి బాబు,సీనియర్ నాయకులు నీలకంఠం పాత్రో, కె లైకోన్, జీ రఘునాథ్,క్లస్టర్ ఇన్చార్జి రామరావు, క్లస్టర్ ఇంచార్జ్ మజ్జి చిన్ని,పంచాయతీ అధ్యక్షులు కోడా సూర్యనారాయణ, ఎం బీమన్నా, డి తిరుపతి, కె కామరాజు,పంచాయతీ కార్యదర్శి చిరంజీవిపాడల్, గోపాల్,మండల నాయకులు, పార్టీ అభిమానులు, కార్యకర్తలు, మూడు పంచాయతీలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## హాస్టల్స్ సమస్యలను వెంటనే పరిష్కరించాలి


**ముంచంగిపుట్టు, ప్రభాతవార్త**



గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల మరియు వసతి గృహాలలో ఉన్న సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం అధికారులు విఫలం అయ్యారని ఏబీవీపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు ఆనంద్ అన్నారు. ఈ సందర్భంగా అంగనైని ఆనంద్ మాట్లాడుతూ శనివారం ముంచంగిపుట్టు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులతో సమావేశమై విద్యార్థులు ఎదుర్కొంటున్నా సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగిందని, అక్కడ ఉన్న వసతి గృహంలో ఉన్న నిరూపయోగంలో మరుగుదొడ్లు ఉపయోగంలో తీసుకు రావాలని, హాస్టల్ లో కొన్ని రూమ్స్ లో కిటికీలు పాడైపోవడంతో చలిలో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని, భోజనం డైనింగ్ హాల్ లేక భోజనం చెయ్యడానికి విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని, కనీస సౌకర్యాలు లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని గిరిజన సంక్షేమ హాస్టల్స్ లో కనీస సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వం, అధికారులు పూర్తిగా విఫలం అవుతున్నారని వారు డిమాండ్ చేసారు. అదేవిధంగా ప్రతి హాస్టల్ లో సోలార్ హిటర్లను పంపిణి చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మర్రి వెంకట్, ఏబీవీపీ కళాశాల అధ్యక్షులు శ్రీను బాబు, కార్యదర్శి ప్రవీణ్ కుమార్, మహేష్, శ్రీరామ్ పాల్గొన్నారు.

## దొన్నుదొరను సత్కరించిన కూటమి నాయకులు

**ముంచంగిపుట్టు, ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలంలో కిలగడ గ్రామంలో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ సివేరి దొన్నుదొర శనివారం హాజరయ్యారు. ఈ సందర్భంగా ముంచంగిపుట్టు మండల టిడిపి పార్టీ అధ్యక్షురాలు కిలో సన్యాసమ్మ ఆధ్వర్యంలో జనసేన కూటమి నాయకులు ఆయనను కలిసి దుస్సాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా మండలంలో పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాలని కోరారు. అనంతరం మండలంలో కూటమి పార్టీ స్థితిగతులు రానున్న స్థానిక సంస్థల గత ఎన్నికల్లో అనుసరించాల్సిన విధానాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకుడు గంపరాయి జవహర్ శాలువ కప్పి దొన్ను దొరను సత్కరించారు. టీడీపీ పార్టీ అధ్యక్షురాలు శ్రీ సన్యాసమ్మ , కార్యదర్శి శాస్త్రిబాబు, జనసేన పంచాయతీ ఇన్చార్జి పవన్ సాయి, ఉపాధ్యక్షులు మురళి పాల్గొన్నారు.

## చింతూరు ఐటీడీలో ఘనంగా జన జాతీయ గౌరవ దివాస్

**చింతూరు, నవంబర్ 1, ప్రభాతవార్త**



చింతూరు ఐటీడీఏలో శనివారం జన జాతీయ గౌరవ దివాస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. చింతూరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి శుభం నొక్వాల్ చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వాలన చేసి గిరిజన స్వాతంత్ర సమరయోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. గిరిజన స్వాతంత్ర సమరయోధులకు ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. గిరిజన సాంప్రదాయాలైన డోలు కోయ్యాల నృత్యాలతో ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏపీ టీ డబ్ల్యూ ఆర్ ఎస్ చింతూరు పాఠశాలలో ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి చేతుల మీదుగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పాఠశాల విద్యార్థుల చేత గిరిజన స్వాతంత్ర సమరయోధులు బిరస ముండా తన జాతి కోసం స్వతంత్ర పోరాటం కోసం ఎలా తన జీవితాన్ని జాతికి అంకితం చేశాడో ఈ సందర్భంగా విద్యార్థులు వివరించారు. ఈ కార్యక్రమంలో చింతూరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారితో పాటు వివిధ శాఖల అధికారులు, విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు



## ముంపు ప్రాంత సమస్యను పరిష్కరించిన మాజీ ఎంపీ

చీపురుపల్లి నవంబర్ 1 ప్రభాతవార్త

చీపురుపల్లి పట్టణ ప్రధాన కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఎదురుగా గల చిన్న చెరువు పూర్తిగా నిండి సమీప నివాసాలలోకి మీరు చేరడంతో బాధితుల రోదనల మేరకు మాజీ ఎంపీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బెల్లాన చంద్రశేఖర్, యువ నాయకులు బెల్లాన వంశీయులు శనివారం నాడు సంఘటన స్థలానికి చేరుకుని బాధితులకు భరోసా కల్పించారు. ఇటీవల కురిసిన వర్షాల కారణంగా చిన్న చెరువు పూర్తిగా నిండిపోవడంతో సుమారు 5 మోటార్లను ఏర్పాటు చేసి చెరువులకు ఇరువైపులా నీటిని బయటికి తరలించారు. చెరువు నుండి నీటిని బయటికి తరలించడం వలన సమీప ప్రాంతాలలో నివాసం ఉంటున్న పలువురు ఊపిరి పీల్చుకున్నారు. పంచాయతీ సిబ్బంది నాయకులు, ఎంపీటీసీలు ముల్లు పైడిరాజు, కోసిరెడ్డి రమణ, మెంబర్ కర్ణపు ఆదినారాయణ, ఇప్పిలి తిరుమల, మల్లంపూడి శ్రీనివాసరావు, చీపురుపల్లి పంచాయతీ శానిటర్ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్ జూనియర్ అసిస్టెంట్ ఎన్.రామ్మోహన్ రావు, పంచాయితీ సిబ్బంది .పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## రెడ్ క్రాస్ సొసైటీ ప్రెసిడెంట్‌గా చీపురుపల్లి తహశీల్దార్



చీపురుపల్లి నవంబర్ 1 ప్రభాతవార్త

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ప్రెసిడెంట్ గా చీపురుపల్లి తాసిల్దార్ డి ధర్మరాజు ఎన్నికయ్యారు.చీపురుపల్లి రెవెన్యూ డివిజన్లో గల రెడ్ క్రాస్ బ్రాంచ్ నందు లైఫ్ మెంబర్లుగా నమోదు కాబడిన వ్యక్తులతో కమిటీని ఏర్పాటుచేసి రెడ్ క్రాస్ సొసైటీ ప్రెసిడెంట్‌ను ఎన్నుకోవడం జరిగిందన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ నెల 10న ఇండియన్ రెడ్ క్రాస్ చీపురుపల్లి రెవెన్యూ డివిజన్ పరిధిలో గల రెడ్ క్రాస్ లైఫ్ మెంబర్ లు హాజరు కావలసిందిగా తాసిల్దార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ మేనేజింగ్ కమిటీ మెంబర్ బి వి గోవిందరాజులు, ఇప్పిలి నీలకంఠం డిఆర్ ప్రసాదరావు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలతో రైతులను ఆదుకోండి.. ప్రభుత్వానికి వైసీపీ నాయకుల సూచన..




చీపురుపల్లి నవంబర్ 1 ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు రైతాంగానికి ఇచ్చిన హామీలను ప్రస్తుత ఆపద సమయంలో ఆదుకోవాలని చీపురుపల్లి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇప్పిలి అనంతం వలి రెడ్డి శ్రీనివాస నాయుడు తదితరులు కోరారు. ఇటీవల కురిసిన మెంతా తుఫాను కారణంగా చీపురుపల్లి వ్యవసాయ సబ్ డివిజన్ పరిధిలో సుమారు 4300 ఎకరాలు మొక్కజొన్న పంటను రైతులు సాగు చేయగా ఎక్కువ శాతం మంది రైతులు మొక్కజొన్న పంటను తీవ్రంగా నష్టపోయారని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. ఎన్నికలకు ముందు మొక్కజొన్న పంటకు 2400 రూపాయలు కిట్టుబాటు ధర కనిపిస్తామంటూ హామీలు చేసిన కూటమి నాయకులు ప్రస్తుతం దాని విస్మరించారని 1950 రూపాయలకు కనీస మార్కెట్ ధర కూడా లేదని వారు ఆరోపించారు. వైసిపి నాయకులు గవిడి సురేష్ పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయద్దు..మాజీ ఎమ్మెల్యే కడుబండి..

శృంగవరపుకోట,నవంబర్1,ప్రభాతవార్త...



మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయద్దని మాజీ ఎమ్మెల్యే కడుబండి శ్రీనువాసరావు తెలిపా.ఈమేరకు శనివారం మండలంలోని వశి,తిమిడి, కొత్తూరు పంచాయతీలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు.ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కాలేజీలను కూటమి ప్రభుత్వం ప్రైవేటి పరం చేయడం దుర్మార్గపు చర్యగా పేర్కొన్నారు.ప్రభుత్వ వైద్యం ప్రజల హక్కు అని దానిని కాపాడుకోవలసిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. జడ్పీటీసీ ఎం.వెంకటలక్ష్మీ,వైస్ ఎంపీపీ పి.వెంకటరమణ,మండల వైసీపీ మోపాడ అధ్యక్షుడు కుమార్,పోతనాపల్లి సర్పంచ్ కె.వెంకటరావు,మాజీ పుణ్యగిరి ట్రస్టు చైర్మన్ పి.రామక్రిష్ణ పలువురు సర్పంచ్,ఎంపీటీసీలు, వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## మాకు ప్రభుత్వ సహాయం ఏదీ..

### మాపట్ల ఎందుకింత చిన్నచూపు..దారపర్తి గిరిజనులు ఆవేదన...

శృంగవరపుకోట,నవంబర్1,ప్రభాతవార్త...

కొండ ప్రాంతాల్లో ఉన్న గిరిజనులు పట్ల ప్రభుత్వ వ్యతిరేకత కన్పిస్తుంది.తుఫాన్ ప్రభావంతో కొండ ప్రాంతాల్లో గిరిజనలు అన్ని విధాలుగా నష్టపోయినా కిందనున్న మైదాన ప్రాంతాల ప్రజలకు ప్రభుత్వం ఆర్థిక సహాయం చేసారే తప్పా మమ్మల్ని పట్టించుకోలేదని మండలంలోని పక్కా కొండ ప్రాంతంలో ఉన్న దారపర్తి పంచాయతీలోని పలు గ్రామాల గిరిజనులు ఆవేదన వ్యక్తం చేశారు.దారపర్తి పంచాయతీలో మొత్తం 12గ్రామాలు ఉన్నాయి.ఇక తుఫాన్ ప్రభావంతో పలు గ్రామాల్లో ఇల్లులు కూలిపోయాయని వర్షాల్లో తడుస్తూ పిల్లలతో జీవనం సాగించామని కనీసం ఒక్క పునరావాస కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేయలేదని అంతేకాకుండా ముందస్తుగా తుఫాన్ హెచ్చరికల సమాచారం కూడా అందజేయలేదని గిరిజనలు వాపోయారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మాకు పక్కా ఇల్లాలు నిర్మించాలని ఆర్థికంగా సహయ సహకారాలు అందజేయాలని చేయాలని పలు గ్రామాల గిరిజనులతో పాటు వారి తరుపున పలువురు గిరిజన సంఘం నాయకులు కూడా కోరారు.

## ఆలయ ధర్మకర్త అయిన సామాన్యుల వలె దర్శనం



బొబ్బిలి నవంబర్ 1 ప్రభాతవార్త

బొబ్బిలి శ్రీ వేణుగోపాల స్వామి ఆలయం ధర్మకర్త అయిన ఆర్ వి ఎస్ కే కే రంగారావు కార్తీక మాస శుద్ధ ఏకాదశి సందర్భంగా ఆలయంలో ఉత్తర ద్వారం వైపు భక్తులు వచ్చే విధంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడానికి వారం రోజుల నుండి సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు స్వయంగా ఆయన వచ్చి పరిశీలన కూడా చేశారు నేడు ఆలయంలో విశేష పూజలు చేసి సామాన్య భక్తుని వలె క్యూ లైన్ లో నిలబడి దర్శనం చేసుకున్నారు భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా గత రెండు రోజులుగా ఏర్పాట్లు అన్ని పర్యవేక్షణ చేశారు ఈ కార్యక్రమానికి ఆర్డిఓ జేవిఎస్ఎస్ రామ్మోహన్ ఎమ్మార్వో శ్రీను పోలీసులు భారీ బందోబస్తు కూడా ఏర్పాటు చేశారు.


## నిస్వార్థ సేవతో చేసేదే ఎన్ఎస్ఎస్.. సీఐ విఎన్.మూర్తి..




శృంగవరపుకోట,నవంబర్1,ప్రభాతవార్త..

నిస్వార్థ సేవతో చేసేది ఎన్ఎస్ఎస్ అని సీఐ విఎన్.మూర్తి తెలిపారు.శనివారం ఎస్.కోట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్-2(జాతీయసేవా పథకం) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సేవా శిబిరం ప్రారంభం కార్యక్రమంలో సీఐ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రత్యేక సేవా శిబిరం ఏర్పాటు చేయడం వలన విద్యార్థులు ఎన్నో విషయాలు నేర్చుకోవచ్చునని ముఖ్యంగా క్రమశిక్షణ,నాయకత్వ లక్షణాలు ఎదుట వారికి సహాయం చేయడం వంటివి విద్యార్థి తొలి దశనుంచే అలవర్చుకోవచ్చునని ఆయన తెలిపారు.ప్రిన్సిపాల్ సీహెచ్ కేశవరావు మాట్లాడుతూ ప్రత్యేక శిబిరం వారం రోజుల పాటు నిర్వహిస్తామని విద్యార్థులు మంచి పేరు తీసుకురావాలని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్-2 పీఓ సీహెచ్ శ్రీను వాసరావు,వైస్ ప్రిన్సిపాల్ కె.వాసుదేవరావు, ప్రభుత్వ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు జగదీశ్వరరావు,ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ సుధీర్,ఎన్ సీసీ అధికారి డాక్టర్ ఈరన్న పలువురు అధ్యాపకులు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## క్రీడాపోటీల్లో సతాచాటిన కౌముది విద్యార్థులు..



శృంగవరపుకోట,నవంబర్1,ప్రభాతవార్త..

ఎస్.కోటలో మహంతి కౌముది గ్లోబల్ పాఠశాలకి చెందిన విద్యార్థులు జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో సత్తా చాటారు. తొమ్మిదివ తరగతకు చెందిన విద్యార్థినీలు ఎస్.కీర్తి,ఎండీ నిషాద్ ఫాతీమాలు అండర్-17 బ్యాడ్మింటన్ జిల్లా స్థాయి పోటీల్లో మంచి ప్రతిభను కనబరిచి జిల్లా స్థాయికి ఎంపికైయ్యారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ శాంతి మొహంతి మాట్లాడుతూ మానసిక ఉల్లాసానికి క్రీడలు ముఖ్యమైనవని విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు అవసరమని ఆమె తెలిపారు.ఎంపికైన విద్యార్థులను ప్రత్యేకంగా ఆమె అభినందించారు.అలాగే విద్యార్థులను ఉపాధ్యాయులు,పాఠశాల సిబ్బంది కూడా అభినందించారు.

## ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే లోకం నాగ మాధవి



నెల్లిమర్ల, నవంబరు 1 ప్రభాతవార్త

ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే లోకం నాగ మాధవి అన్నారు. మండలంలోని అలుగోలు గ్రామంతో పాటు ఆ పంచాయతీ పరిధిలోని పల్లిపేట, కొత్తూరు గ్రామాల్లో శనివారం నిర్వహించిన 'మన ప్రజలతో – మన ఎమ్మెల్యే' కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయా గ్రామాల్లో తోలుతా సామాజిక పింఛన్ సొమ్మును లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం వీధుల్లో పర్యటించి ప్రజలతో ముఖాముఖి మాట్లాడారు వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు పరిష్కార మార్గాలను కూడా సూచించారు. అలుగులలో జరిగిన సభా కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ గత వైసిపి పాలకులు చేసిన తప్పులు వల్ల రాష్ట్రంలో అప్పులు మిగిలాయని తమ కూటమి ప్రభుత్వం ప్రజలకు జవాబుదారీగా పనిచేస్తున్నదని అన్నారు. జనసేన పార్టీ నాయకులు చనమల్లు వెంకటరమణ, కరుమజ్జి గోవిందరావు,అంబల్ల అప్పలనాయుడు,ఎడ్ల గోవిందరావు, పతివాడ గోవిందరావు, గదల అచ్చమనాయుడు, బద్రి,గ్రామ టిడిపి నాయకులు కురిమినేని దివాకర్, ఆల్తి బాబురావు,అన్ని శాఖల మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు గురుకుల పాఠశాల విద్యార్థులు ఎంపిక



దత్తిరాజేరు నవంబర్ 1 ప్రభాతవార్త

మండలంలోని మహాత్మా గాంధీ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో 10వ తరగతి చదివిన విద్యార్థులు రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల ప్రిన్సిపాల్ సీతారాం తెలిపారు మండలం డివిజన్ స్థాయిలో నిర్వహించే అతిలాటిక్స్ క్రీడా పోటీల్లో ప్రతిభ డివిజన్కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు 11 మంది విద్యార్థులు ఎంపిక కావడం ఎంతో గర్వకారణం అన్నారు మా పాఠశాల విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా బాగా రాణిస్తున్నారని తెలిపారు అద్భుతమైన విజయాలు వెనుక ఉపాధ్యాయులు సబ్జెక్టు టీచర్స్ మరియు వ్యాయామ ఉపాధ్యాయుడు ప్రోత్సాహమే గుర్తింపుకు కారణమని తెలిపారు

## అసెంబ్లీ పోటీలకు ఎంపికైన గవర్నమెంట్ స్కూల్ విద్యార్థిని నందిని

సాలూరు నవంబర్ 1 ప్రభాతవార్త :



రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు నియోజకవర్గ స్థాయి లో నిర్వహించిన పోటీలలో కొల్లి అప్పలనాయుడు మున్సిపల్ హైస్కూల్ (గాడివీధి) 10వ తరగతి విద్యార్థిని కొల్లి నందిని అసెంబ్లీ కార్యక్రమానికి ఎంపికైంది.శనివారం సాలూరు పట్టణంలోని కేహెచ్ హైస్కూల్లో హెచ్ఎం బి గోవింద ఆధ్వర్యంలో నియోజకవర్గస్థాయిలో వ్యాసరచన, ఉపన్యాస,క్విజ్ పోటీలను నిర్వహించారు.మండల స్థాయిలో ఇప్పటికే నిర్వహించిన ఈ పోటీలలో గెలుపొందిన ముగ్గురేసి విద్యార్థులు హాజరయ్యారు.ఈ పోటీల్లో కొల్లి నందిని మూడు విభాగాలలోనూ ప్రథమ స్థానంలో నిలవగా మిగిలిన రెండు స్థానాలలో మండలం పెదబోరబంధ జడ్పీ హైస్కూల్ కు చెందిన 10వ తరగతి విద్యార్థి కోంద్రు తనూజ,మక్కువ జెడ్పీ హైస్కూల్ విద్యార్థిని లెంక సాయి సౌమ్య నిలిచారు. న్యాయ నిర్ణీతలుగా సీనియర్ ఉపాధ్యా యుడు కొనిసి గౌరీ శంకరరావు, రిటైర్డ్ ఉపాధ్యాయుడు,లావుడి వెంకటేశ్వర రావు ఒకేషనల్ టీచర్ గౌరీశంకర్ వ్యవహరించారు. విజేత లను ఎంఈఓ 2 ఎన్ వెంకటరావు అభినందించారు.

## అరుహులందరికి పెన్షన్ పంపిణి చేసిన చింతల రామకృష్ణ



రామభద్రపురం, నవంబర్ 1 ప్రభాతవార్త :

రామభద్రపురం మండలం మేజర్ పంచాయతీ లో అరుహు లందరికి పెన్షన్ పంపిణి చేసియినట్లు టిడిపి పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చెప్పియున్నారు ఈ కార్యక్రమం లో సర్పంచ్ రవ్వ ఈశ్వర్ రావు పాల్గొన్నారు చింతల రామకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రజలను ఆదుకుంటున్నాయి అన్నారు అందరికి అవసరమగు ముఖ్యమైన సదుపాయాలు అందిస్తున్నాం అన్నారు

## బాలికల విద్యకు అధిక ప్రాధాన్యత : రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్

గజపతినగరం, నవంబర్ 1 (ప్రభాతవార్త)



బాలికల విద్యాభివృద్ధికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతనిస్తోందని రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్నారై సాధికారత సంబంధాల శాఖా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. ప్రతీ ఆడపిల్ల చదువుకోవాలని మంత్రి పిలుపునిచ్చారు. మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను మంత్రి శ్రీనివాస్ శనివారం ప్రారంభించారు. మంత్రికి గ్రామస్తులు, అధికారులు, విద్యార్థులు ముందుగా ఘనస్వాగతం పలికారు. మరుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 15.58 లక్షల పి.ఎం.శ్రీ నిధులతో నిర్మించిన కెమిస్ట్రీ ల్యాబ్‌ను , అదేవిధంగా రూ.43లక్షల అంచనాతో కెజిబివి పాఠశాలలో నిర్మించిన అదనపు గదులను మంత్రి ప్రారంభించారు. ఉపాధ్యాయ ఎంఎల్‌సి గాదె శ్రీనివాసులనాయుడు, జిల్లా విద్యాశాఖ అధికారి యు .మాణిక్యం నాయుడు, సమగ్ర శిక్ష ఏపీసి ఏ. రామారావు, ఏఎంసీ చైర్మన్ పివివి గోపాల్రాజు, పిఏసిఎస్ చైర్మన్ లెంక బంగారు నాయుడు, మాజీ ఎంపీపీలు మక్కువ శ్రీధర్, గంట్యాడ శ్రీదేవి, సర్పంచ్ రామలక్ష్మి , డిప్యూటీ డిఇఓ మోహన్ రావు మండల విద్యాశాఖ అధికారులు ఎస్ విమలమ్మ ,బి .సాయి చక్రధర్ పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీలు ప్రవేటికరణ దుర్మార్గపు చర్య : మాజీ ఉప ముఖ్యమంత్రి పుష్పశ్రీవాణి



కురుపాం, నవంబర్1ప్రభాతవార్త

మెడికల్ కాలేజీలు ప్రవేటికరణ చేయటం ప్రభుత్వ దుర్మార్గపు చర్యాని మాజీ ఉపముఖ్యమంత్రి పాముల పుష్పశ్రీవాణి అన్నారు.శనివారం గుమ్మలక్ష్మిపురం మండలం పుట్టజమ్ము గ్రామంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆధ్వర్యంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి గ ఆదేశాల మేరకు కోటి సంతకాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ ముఖ్యమంత్రి పాముల పుష్ప శ్రీవాణి పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ కూటమి ప్రభుత్వ నిర్ణయం అయిన ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమం చేపట్టినట్లు ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ, జడ్పీటీసీ, మండలం ఎంపీటీసీలు, సర్పంచులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఇట్లమామిడి పల్లిలో అతి సారా వ్యాధి ప్రభాలింది : కర్ణం విజయభాస్కర్ రావు

రామభద్రపురం,నవంబర్1ప్రభాతవార్త



రామభద్రపురం మండలం పరిధిలో గల ఇట్లామామిడి పల్లి గ్రామం లో అతి సారా వ్యాధి తో బాధపడుతున్న వారిని టిడిపి మండల అధ్యక్షుడు కర్ణం విజయభాస్కర్ రావు గుర్తించి వెంటనే డీఎమ్ అండ్ హెచ్ ఓ కీ మరియు అరికాతోట పి ఎచ్ డాక్టర్ అపర్ణ కు తెలియచేయగా వారు హుటాహుటిన గ్రామం చేరి వ్యాధి సోకిన గొర్లే మంగ, గంట అప్పలనర్సమ్మ తో పాటు పలువురు వ్యాధి లక్షణం ఉన్న వారిని బాడంగి ప్రభుత్వ హాస్పిటల్ లో చేర్పించారు డీ ఎమ్ అండ్ ఎచ్ ఓ జీవనరాణి డిపివో మల్లికార్జున రావు, డాక్టర్ అపర్ణ వీరు వెంటనే శిబిరం ప్రారంభం చేసి రోగులకు సేవలు అందించారు.

## అమరజీవి పొట్టి.శ్రీరాములకు ఘననివాళులు: మాజీ డి సీఎం




సాలూరు నవంబర్ 1 ప్రభాతవార్త

ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు కోసం అమరణ నిరాహార దీక్ష చేసి అసువులు బాసిన మహనీయుడు అమరజీవి పొట్టి శ్రీరాములు అలుపెరగని కృషికి ఫలితం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా మాజీ డిప్యూటీ సీఎం పిడీక రాజన్న దొర ఘణ నివాళులు అర్పించారు.శనివారం ఆయన నివాసం వద్ద అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు.ఆయన మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి, ప్రాణ త్యాగం చేసిన మహనీ యుడు అన్నారు.అలాగే భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు ఎంతగానో కృషి చేసారన్నారు. అంతే కాకుండా పొట్టి శ్రీరాములు జీవితం భావితరా లకు ఆదర్శమని స్పష్టం చేసారు. వైస్ ఎంపీపీ రెడ్డి సురేష్, గండిపల్లి.రాము, మద్దెల. గోవింద్, సత్తరపు.రాము పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛను ఘనత సీఎం చంద్రబాబుదే: ఏపీ మార్క్ ఫెడ్ చైర్మన్ బంగార్రాజు

నెల్లిమర్ల, నవంబర్ 1, ప్రభాతవార్త



ఎన్టీఆర్ భరోసా పింఛను ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దేనని ఏపీ మార్క్ ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగారు రాజు అన్నారు. నగర పంచాయతీ నెల్లిమర్లలో శనివారం ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ సొమ్ము పంపిణీకి బంగార్రాజు లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పింఛను పేద వృద్ధులు వికలాంగులు, వితంతువులు కు ఆసరాగా నిలుస్తున్నదని అన్నారు. ఒకప్పుడు సామాజిక పింఛను కేవలం 75 రూపాయలు మాత్రమే ఉండేదని, వివిధ దశల్లో పెంపుదల చేసి ప్రస్తుతానికి 4 వేల రూపాయలు చేసిన ఘనత చంద్రబాబు దేనిని, చంద్రబాబు రాష్ట్ర ప్రజల గుండెల్లో ఎప్పటికీ నిలిచి ఉంటారని బంగారు రాజు పేర్కొన్నారు. సామాజిక పింఛన్ సొమ్మును లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. పేదల సంక్షేమం కోసం తమ కోటమి ప్రభుత్వం నిరంతరం శ్రమిస్తున్నదని ఆయన అన్నారు. టిడిపి సీనియర్ నాయకుడు, విశాఖ ఉత్తర నియోజకవర్గం పరిశీలకుడు సువ్వాడ రవిశేఖర్ తోపాటు టిడిపి మండల కమిటీ అధ్యక్షుడు కడగల ఆనంద్ కుమార్, జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు, జిల్లా కార్యదర్శి లెంక అప్పలనాయుడు, పార్టీ నాయకులు పతివాడ తమ్మి నాయుడు, అవనాపు సత్యనారాయణ, అట్టాడ శ్రీధర్, గురాన చక్రధర్ , రెడ్డి వేణు, కాళ్ల రాజశేఖర్, వానపల్లి వీరభద్ర రావు, బైరెడ్డి కళ్యాణ్ చక్రవర్తి,రాజగిరి వాసు, నగర పంచాయతీ కమిషనర్ టి. జయరాం సిబ్బంది,పాల్గొన్నారు.

## పేదల సేవలో కూటమి ప్రభుత్వం : ప్రభుత్వ విప్. జగదీశ్వరి

కురుపాం నవంబరు1 ప్రభాత వార్త.



పేదల సేవలో కూటమి ప్రభుత్వ ముఖ్య లక్ష్యం అని ప్రభుత్వ విప్ కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు.శనివారం కురుపాం నియోజకవర్గం, కురుపాం మండలం, బియ్యాలవలస గ్రామంలో పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఆమె పాల్గున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం ప్రతినెల ఒకటవ లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్ ఇస్తున్నామని, రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్పర్సన్ కద్రక కళావతి, రాష్ట్ర ట్రైకార్ బోర్డ్ డైరెక్టర్ పువ్వల లావణ్య, నియోజకవర్గ మహిళ కార్యదర్శి వెంపటాపు భారతి, మాజీ ఏఎంసి చైర్మన్ కోలా రంజిత్ కుమార్, మండల పార్టీ అధ్యక్షుడు కొండయ్య,ఎంపీడీవో ఉమామహేశ్వరి,కూటమి నాయకులు ధుళికేశ్వరరావు, మురళి, సచివాలయ సిబ్బంది, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విజయనగరం పార్వతీపురం మన్యం
వార్త
25 Glorious years

## రామతీర్థం ఆలయానికి పోటెత్తిన భక్తులు



నెల్లిమర్ల, నవంబర్ 1 ప్రభాతవార్త

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్థం రామస్వామి వారి దేవస్థానానికి కార్తీక మాస ఏకాదశి పవిత్ర దినాన్ని పురస్కరించుకొని శనివారం భక్తులు పోటెత్తారు. శనివారం ఉదయానికే రామతీర్థం దేవస్థానానికి నెల్లిమర్ల గొర్ల విజయనగరం ప్రాంతాలకు చెందిన వందలాదిమంది భక్తులు చేరుకొని, సీతారాములను, ఉమా సదాశివ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, అర్చనలు చేశారు. అలాగే మొక్కులు చెల్లించుకున్నారు. మధ్యాహ్నం 12 గంటల వరకు భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి చేరుకొని క్యూలైన్లలో బారులు తీరారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా దేవస్థానం ఈవో వై శ్రీనివాసరావు పర్యవేక్షణలో ఏర్పాట్లు చేశారు. ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని ఏపీ మార్క్ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగారు రాజుతోపాటు టిడిపి నాయకులు సువ్వాడ రవి శేఖర్, కడగల ఆనంద్ కుమార్ గేదెల రాజారావు లెంక అప్పలనాయుడు, గురాన అసిర్నాయుడు తదితరులు కూడా దేవస్థానానికి చేరుకొని సీతారాములను దర్శించుకున్నారు. అర్చకుల నుంచి ఆశీర్వాదం అందుకున్నారు.

## దత్తి వెంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు

దత్తిరాజేరు నవంబర్ 1 ప్రభాతవార్త



మండల పరిధిలోగల దత్తి గ్రామంలో వేంచేసిన శ్రీదేవి భూదేవి శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో కార్తీక మాసం తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా ఆలయానికి భక్తులు పోటెత్తారు భక్తులు తెల్లవారి నాలుగు గంటల నుండి ఆలయలో క్యూకట్టారు పురోహితులు కందాడ హరికృష్ణ ఆచార్యులు భక్తులకు గోత్రనామాలు చదివి అభిషేకాలు చేశారు వెంకటేశ్వర స్వామి అనుగ్రహం మాపై ఉంటుందని భక్తులకు నమ్మకం చుట్టుపక్క గ్రామాల నుండి ఎక్కువ మంది భక్తులు వచ్చారని ఆలయ ధర్మకర్త వెంకీ తిరుపతి నాయుడు లక్ష్మి దంపతులు తెలిపారు

## విద్యార్థులకు భారత రాజ్యాంగంపై అవగాహన అవసరం : డిప్యూటీ డిఈఓ మోహన్ రావు

గజపతినగరం, నవంబర్ 1 ప్రభాతవార్త




విద్యార్థులు భారత రాజ్యాంగం పై అవగాహన కలిగి ఉండాలని బొబ్బిలి ఉప విద్యాశాఖ అధికారి కే. మోహన్ రావు అన్నారు. భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం నియోజకవర్గస్థాయి వ్యాసరచన, క్విజ్, డిబేట్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థుల్లో దాగివున్న సామర్థ్యాలను వెలికి తీసేందుకు ఈ పోటీలు దోహదపడతాయిన్నారు. అనంతరం ఆయన పదవ తరగతి విద్యార్థుల తరగతి గదులకు వెళ్లి ఇంగ్లీష్, మ్యాథ్స్ సబ్జెక్టులపై విద్యార్థినీలను ప్రశ్నించారు. వారికి పలు సూచనలు చేశారు. ఈ పోటీల్లో ప్రథమ, ద్వితీయ ,తృతీయ స్థానాలను కే.హారిక, పి దీక్ష జే .పవన్ కుమార్ దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ2 బి.సాయిచక్రధర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సి.హెచ్. రమేష్ కుమార్, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు ఏ. పైడితల్లి , సి.ఆర్పి రెడ్డి, వివిధ మండలాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు సారథి చంద్రబాబు

### ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేసిన కిమిడి

గరివిడి అక్టోబర్,1 ప్రభాత వార్త



సంక్షేమ పథకాలు అందివ్వడం తెలుగుదేశం పార్టీకే సాధ్యమని చీపురుపల్లి శాసనసభ్యులు కిమిడి కళా వెంకట రావు అన్నారు. సంక్షేమ పథకాల సారథి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని ఆయన పేర్కొన్నారు. మండలం లోని బొండపల్లి, గొట్నంది గ్రామాల్లో శనివారం ఆయన స్థానిక దేశం నాయకులు తో కలసి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు వృద్ధులు, వికలాంగులు, వితంతువులు కి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే కూటమి సర్కారు ప్రథమ ద్యేయమన్నారు. ప్రభుత్వ పథకాలు సకాలంలో ప్రజలకు అందించి వారు మోముల్లో చిరునవ్వు చూడటమే ప్రభుత్వ అభిమతమన్నారు. ఇంటి వద్దకు పింఛన్లు ఎమ్మెల్యే అందివ్వడం పట్ల ఇరుగ్రామాల ప్రజలు ఆనందం వ్యక్తం చేసి ,కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి పైల బలరాం,మండల టిడిపి అధ్యక్షుడు ఎల్.సురేష్, మాజీ వైస్ ఎంపీపీ బలగం వెంకట రావు, ఎంపిడిఓ సుబ్రహ్మణ్యం, టీడీపీ నాయకులు శంబాన సూర్యనారాయణ, రేగాన రామారావు,గొట్టిముక్కల సత్తిరాజు, వెంపడాపు రమణమూర్తి, జనసేన చీపురుపల్లి నియోజకవర్గ ఇంచార్జి విసినిగిరి శ్రీనివాసరావు ,స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, వివిధ శాఖల ప్రభుత్వ సిబ్బంది పాల్గొన్నారు.

## కాశీబుగ్గ దుర్ఘటన విచారకరం : జనసేన ఇంచార్జ్ వబ్బిన ఆవేదన..

శృంగవరపుకోట,నవంబర్1,ప్రభాతవార్త..

శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలో జరిగిన దుర్ఘటన విచారకరమని ఎస్.కోట జనసేన పార్టీ ఇంచార్జ్ వబ్బిన సత్యనారాయణ తెలిపారు.శనివారం ఆయన మాట్లాడుతూ కాశీబుగ్గలోని శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయం వద్ద జరిగిన తొక్కిసిలాటలో తొమ్మిది మంది మృతి చెందడం మనసు కలిచివేసిందన్నారు.మృతుల కుటుంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## హాకీ క్రీడా పరికరాలు వితరణ

మెరకముడిదాం, నవంబర్ 1, ప్రభాతవార్త

ఇటీవల బిళ్ళల వలస ఉన్నత పాఠశాల నుండి రాష్ట్రస్థాయి హాకీ క్రీడా పోటీలకు ఎంపికైన బిల్లలవలస విద్యార్థినులకు బాలమిత్ర ఫౌండేషన్ హైదరాబాద్‌కు చెందిన బి. రామరాజు హాకీ క్రీడా పరికరాలు అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు సుచరిత, ఉపాధ్యాయ సిబ్బంది ఫౌండేషన్ వారిని అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యారాలు వై.సుచరిత, ఉపాధ్యాయ సిబ్బంది, పి.ఇ.టి.వి. వి. రమణారావు విద్యార్థినిలు పాల్గొన్నారు.


यूनियन बैंक | యూనియన్ బ్యాంక్

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
రీజనల్ ఆఫీస్, 2వ అంతస్తు, లలిత టవర్స్, కలెక్టరేట్ జంక్షన్ దగ్గర, పవర్‌హౌస్ ఎదురుగా, ఎస్.కోట రోడ్డు, విజయనగరం-535003.

బంగారు నగల వేలం ప్రకటన

ఈ క్రింద ఉదహరించిన ఖాతాదారు మా బ్యాంకు నందు బంగారు నగలు తనఖా పెట్టి అప్పు తీసుకున్నారు. రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా ఋణగ్రహీతలకు పంపిన నోటీసు వారి తీసుకోని కారణంగా బ్యాంకు వారికి తిరిగి వచ్చినవి. తేది. 13.11.2025 లోపు వారు తమ బకాయిలను తిరిగి చెల్లించి తాకట్టు పెట్టిన బంగారు ఆభరణములను విడిపించుకొనవలసినదిగా కోరడమైనది. లేనిచో తేది. 14.11.2025 మ॥ 12.00 గం॥ల నుండి 02.00 గం॥ల వరకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, దిగువ తెలిపిన బ్రాంచ్ ఆవరణలో బహిరంగ వేలం వేయబడును. వేలము వేయగా వచ్చిన సొమ్ముతో సదరు అకౌంటు పూర్తిగా చెల్లుబాటు కాని యెడల వారిపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకొని మిగిలిన బకాయి వసూలు చేయబడును. ఈ దిగువ ఖాతాదారుల ఎవరైనా మరణించి యున్నచో వారి వారసులకు ఈ నోటీసు వర్తిస్తుంది. అప్పు నోటీసులు అందని వారికి మరియు నోటీసులను తిరస్కరించిన వారికి పత్రికా ముఖమున చివరిసారిగా ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

| క్ర.స | బ్రాంచ్ పేరు | ఋణగ్రహీత పేరు & చిరునామా | ఖాతా నెం. | లోన్ యొక్క తేది |
|---|---|---|---|---|
| 1 | దుప్పాడ ఫోన్: 6300184821 | శ్రీ చప్పా అప్పలనాయుడు, C/o CH సత్యనారాయణ, ఫ్లాట్ నెం.402, నర్సింహా హోమ్స్, ఫేజ్-1 వెనుక, కాళీఘాట్ కాలనీ, కంటోన్మెంట్, విజయనగరం-535 003. | 225816540001603 | 24.05.2024 |
| | | | 225816540001604 | 24.05.2024 |

నియమ నిబంధనలు: (1) వేలంలో పాడిన సొమ్మును అంగీకరించుటకు లేక తిరస్కరించుటకు బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు. (2) ఏ స్థితిలోనైనా వేలం రద్దు చేయుటకు గాని, నిలుపుదల చేయుటకు గాని, నియమ నిబంధనలు మార్చుటకు గాని బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు.

తేది: 01.11.2025, స్థలం: విజయనగరం  సం/- బ్రాంచ్ మేనేజర్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

శ్రీకాకుళం వార్త

# తొక్కిసలాట ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మంత్రి లోకేష్





**శ్రీకాకుళం, నవంబర్ 1 ప్రభాతవార్త**

జిల్లాలోని కాశీబుగ్గ వేంకటేశ్వరస్వామి ఆలయం వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనపై రాష్ట్ర ఐటీ, పంచాయతీరాజ్ శాఖ మంత్రి నారా లోకేష్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. దుర్ఘటన జరిగిన వెంటనే హుటాహుటిన శనివారం సాయంత్రం పలాస ఆసుపత్రికి చేరుకున్న ఆయన, సహాయక చర్యలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ మృతుల కుటుంబాలకు, క్షతగాత్రులకు ప్రభుత్వం, పార్టీ తరఫున అందించే తక్షణ సహాయాన్ని ప్రకటించారు. కాశీబుగ్గ తొక్కిసలాట దుర్ఘటనలో మృతి చెందిన 9 మంది భక్తుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.15 లక్షలు, కేంద్ర ప్రభుత్వం రూ.2 లక్షలు కలిపి మొత్తం రూ.17 లక్షల ఆర్థిక సాయం అందిస్తుందని మంత్రి లోకేష్ ప్రకటించారు. తీవ్రంగా గాయపడిన వారికి రాష్ట్రం నుంచి రూ.3 లక్షలు, కేంద్రం నుంచి రూ.50 వేలు కలిపి మొత్తం రూ.3.5 లక్షలు ఇస్తారు. మృతుల కుటుంబాలకు మట్టి ఖర్చుల కింద తక్షణ సహాయంగా రూ.పదివేలు పరిహారం లభిస్తుంది. అంతేకాక, మృతుల్లో తెలుగుదేశం పార్టీ సభ్యత్వం ఉన్న ముగ్గురు కార్యకర్తల కుటుంబాలకు పార్టీ తరఫున బీమా కింద ఒక్కొక్కరికి అదనంగా రూ.5 లక్షల చొప్పున సాయం అందుతుందని మంత్రి తెలిపారు.

**గుడి నిర్మాణంలో లోపాలపై దృష్టి :**

ఈ ఘటనలో మొత్తం 16 మంది క్షతగాత్రులు కాగా, వారిలో ముగ్గురు ఇంటెన్సివ్ కేర్ యూనిట్‌లో చికిత్స పొందుతున్నారని మంత్రి తెలిపారు. ఆలయం నిర్మించి నాలుగు సంవత్సరాలు అవుతున్నప్పటికీ, పెద్ద సంఖ్యలో భక్తులు వస్తారనే విషయాన్ని నిర్వాహకులు పోలీసులకు ముందస్తు సమాచారం ఇవ్వలేదు. దశల వారీగా గుడి నిర్మాణం జరిగింది. భారీ గేట్లు వేశారు కానీ, ఫౌండేషన్ (పునాది) బలంగా లేకపోవడం ప్రమాద తీవ్రతను పెంచింది. గుడి నిర్మాణంలో జరిగిన లోపాలపై పై అధికారులు పూర్తిస్థాయిలో విచారణ జరుపుతారని లోకేష్ వెల్లడించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని అన్నారు. క్షతగాత్రులకు పూర్తి స్థాయిలో వైద్యంతో పాటు ఇతర సహకారం అందిస్తామని, వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఎప్పుడెప్పుడు ఏయే కట్టేరో అన్న వివరాలు తెలుసుకుంటామని, ఇటువంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మంత్రి లోకేష్ వెంట కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, హోం మంత్రి వంగలపూడి అనిత, వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సహా ఎమ్మెల్యేలు గౌతు శిరీష, మామిడి గోవిందరావు, గొండు శంకర్, బగ్గు రమణమూర్తి, టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ తదితర ప్రముఖులు లోకేష్‌తో పాటు పర్యటించిన వారిలో ఉన్నారు. డిఐజి గోపీనాథ్ జట్టి, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎస్పీ కేవీ మహేశ్వర్ రెడ్డి వంటి ఉన్నతాధికారులు కూడా మంత్రితో పాటు ఉన్నారు.

## ఉదయపురం రోడ్డుకు తాత్కాలిక మరమ్మత్తులు





వార్త ప్రభావం

**సంతబొమ్మాళి, నవంబర్ 1 ప్రభాతవార్త**

మండలంలోని ఉదయపురం రోడ్డుకు ఎట్టకేలకు తాత్కాలిక మరమ్మతులు చేపట్టారు. బోరుభద్ర పెద్ద చెరువు వద్ద పడిన గుంతలను క్రషర్ చిప్స్, డస్ట్ వేసి బాగుచేశారు. ఈ రహదారి దుస్థితిపై ఇటీవల వార్త దినపత్రికలో 'గుంతలతో నిండిన ఉదయపురం రహదారి పొంచి ఉన్న ప్రమాదం' అనే శీర్షికతో వెలువడిన వార్త కథనానికి సంబంధిత శాఖ ఏఈ ఈ.సౌజన్య స్పందించి గత రెండు రోజులుగా దగ్గరుండి మరమ్మతు పనులు చేపట్టారు. దీనితో మలగాం పంచాయతీ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. చెరువుకు ఆనుకుని ఉన్న ఈ రహదారిలో సుమారు 200మీటర్లు సిమ్మెంట్ రహదారి నిర్మాణం చేస్తే తప్ప ఈ సమస్య పూర్తి స్థాయిలో పరిష్కారం కాదని స్థానికులు అంటున్నారు. ఆ దిశగా అధికారులు చర్యలు చేపట్టాలని పలువురు వాహనదారులు, ప్రజలు కోరుతున్నారు.

## పోస్టుకార్డుపై 150 సంవత్సరాల క్యాలెండర్ తయారు చేసిన మద్దు తిరుపతి



**కంచిలి, నవంబర్ 1 ప్రభాతవార్త:**

ఒకే దేశం, ఒకే ఆత్మ, ఒకే లక్ష్యం ఆశయంతో ఎన్నో స్వతంత్ర సంస్థానాలు విలీనం చేసి స్వతంత్ర భారతాన్ని తీర్చిదిద్దిన ఉక్కుమనిషి, భారతదేశపు మొట్టమొదటి ఉపప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా కంచిలి మండలం బూరగాం గ్రామంనకు చెందిన గణిత అవధాని మద్దు తిరుపతిరావు మాస్టర్ 150 సంవత్సరాల క్యాలెండరు ( 1905 నుంచి 2075)ను పోస్ట్‌కార్డు పై ఒకే వైపున ప్రతి ఒక్కరికీ సులభంగా అర్థమయ్యే రీతిలో తయారు చేయడం జరిగింది. ఈ క్యాలెండర్‌లో మూడు విభాగాలు ఉన్నాయి.మొదటి విభాగంలో సంవత్సరాలు(1905 నుంచి 2075 వరకు), రెండవ విభాగంలో నెలల పేర్లు(జనవరి నుంచి డిసెంబర్ వరకు), మూడవ విభాగంలో వారాల పేర్లు(ఆది నుంచి శని) మరియు సంఖ్యలు (1 నుంచి 37) వరకు ఇవ్వబడినవి. తేది ఇస్తే వారం పేరు తెలుసుకోవడం ఎలా? ఉదాహరణకు: తే 14.11.2025 ది ఏ వారం అవుతుంది? మొదటి విభాగంలో 2025వ సంవత్సరంనకు అడ్డంగా, నవంబర్ నెలకు దిగువగా చూస్తే రెండు ఖండించుకొనే చోట కోడ్ 6 ఉంది. ఈ కోడ్ 6ను మనకు కావలసిన తేది 14కు కలుపగా 14+6=20 వస్తుంది. ఈ 20ను వారంల పట్టికలో అడ్డంగా చూస్తే 20కు ఎదురుగా శుక్రవారం ఉంది. అంటే ఈ సంవత్సరం మనకు బాలల దినోత్సవం నవంబర్ 14వ తేదీ శుక్రవారం అవుతుంది.

## కాశీబుగ్గ ప్రమాద బాధితులను ఆదుకోవాలి

**ఇచ్ఛాపురం, నవంబర్ 1 ప్రభాతవార్త**



కాశీబుగ్గ చిన్నతిరుపతి వెంకటేశ్వరస్వామి ఆలయంలో కార్తీక ఏకాదశి సందర్భంగా శనివారం జరిగిన దుర్ఘటనలో సుమారు 10 మంది మృత్యువాత పడడంతో మృతుల కుటుంబాలను ఆదుకోవాలని వైఎస్సార్ సీపీ రాష్ట్ర బీసీ విభాగం కార్యదర్శి నర్తు నరేంద్రయాదవ్ కోరారు. గాయపడిన కుటుంబాలను ఆదుకోవాలని, క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని చెప్పారు. మృతుల కుటుంబాలకు 50లక్షలు, గాయపడిన వారికి 10లక్షల రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సంఘటనపై సమగ్ర దర్యాప్తు చేసి భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు జరగకుండా చూడాలని జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు రాంపత్ని చిట్టిబాబు కోరారు.

## మౌళిక సదుపాయాలు కల్పన కూటమి ప్రభుత్వంలోనే

**కోటబొమ్మాళి, నవంబర్ 1 ప్రభాతవార్త:**



మౌళిక సదుపాయాల కల్పన కూటమి ప్రభుత్వంతోనే ముమ్మరంగా జరుగుతున్నాయని టిడిపి పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోయిన గోవిందరాజులు అన్నారు. శనివారం కోటబొమ్మాళి గ్రామంలోని కరణాలవీధి నుంచి ఊరమ్మతల్లి ఆలయం వరకు నిర్మించనున్న సీసీరోడ్డుకు ఆయన భూమి పూజ చేశారు. సుమారు రూ.50లక్షల అంచనాల వ్యయంతో గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణం జరుగుతుందన్నారు. అలాగే మౌళిక సదుపాయాల కల్పనలో భాగంగా తాగునీరు అందించేందుకు రూ.600కోట్లు వ్యయంతో ప్రభుత్వం ప్రణాళికలు చేపట్టిందని, ఫలితంగా గ్రామంలో తాగునీటి సమస్య ఉండదని ఆయన అన్నారు. అంతకుముందు ఎన్టీఆర్ భరోసా పింఛన్‌లను పలువురుకి అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బోయిన రమేష్, మాజీ సర్పంచ్ దేవాది సింహాద్రమ్మ, టిడిపి పట్టణ పార్టీ అద్యక్షుడు కోరాడ గోవిందరావు, కొత్తమ్మతల్లి ఆలయ పాలక మండలి అధ్యక్షుడు కోరాడ చిన్నగోవింద, కల్లి నాగయ్యరెడ్డి, లక్ష్మణరెడ్డి, నౌగాపు నాగరాజు, టీపీ పంగ రమేష్, తదితరులు ఉన్నారు.

## పేదలకు అండగా కూటమి ప్రభుత్వం



**ఆమదాలవలస, నవంబర్ 1 (ప్రభాతవార్త):**

పేదలకు అండగా కూటమి ప్రభుత్వం నిలుస్తుందని బొబ్బిలిపేట సర్పంచ్ గోండు రమణమూర్తి అన్నారు. ఆమదాలవలస మండలం సచివాలయం పరిధిలో అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్లు శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులందరికీ పెన్షన్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. భర్తకు పెన్షన్ వస్తూ ఆ భర్త మరణిస్తే అటువంటి పింఛన్ భార్యకు అందించడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఈ పెన్షన్లు పంపిణీ జరగకపోవడంతో అర్హులైన చాలామంది లబ్ధిదారులు తీవ్ర అన్యాయానికి గురయ్యారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పింఛన్ పెంపుదల చేసి, ఇంటి వద్దకే అందించడం జరుగుతుందన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు పరిపాలనలో రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలన్నీ అమలు చేసి ప్రజలకు అందించడం జరుగుతుందన్నారు. అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న రాష్ట్రంపై వైసీపీ నాయకులు విమర్శలు చేయడం తగదన్నారు. నియోజకవర్గన్ని స్థానిక ఎమ్మెల్యే కూన రవికుమార్ అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. ప్రతి గ్రామానికి సిసి రోడ్డు, బిటి రోడ్డు, మురికి కాలువలు, సౌకర్యాలు కల్పిస్తూ ఇంటింటికి తాగునీటి సౌకర్యం కల్పించడమే ధ్యేయంగా పనిచేస్తున్నారన్నారు. ప్రతి గడపకు సుపరిపాలన అందిస్తున్న ప్రభుత్వానికి ప్రజలు మద్దతు తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పైడి హరీష్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కాశీబుగ్గ ఆలయంలో తొక్కిసలాట..తొమ్మిది మంది మృతి







**శ్రీకాకుళం, నవంబర్ 1 ప్రభాతవార్త:**

పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీలో వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం జరిగిన తొక్కిసలాటలో 9 మంది మృతి చెందగా పలువురికి గాయాలయ్యాయి. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. వివరాల్లోకి వెళితే పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీలో ఇటీవల కొత్తగా కట్టిన శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం అనతి కాలంలోనే పేరు ప్రతిష్టలతో పాటు చిన్న తిరుపతిగా ప్రసిద్ధి గాంచిన ఆలయం వద్ద తొక్కిసలాట జరిగి 9 మంది మరణించారు. కార్తీక మాసం ఏకాదశి కావడంతో వైష్ణవ ఆరాధన కోసం భక్తులు అంచనాలకు మించి తరలి రావడంతో పాటు ఆలయంలో భక్తులు పెరిగితే తీసుకోవలసిన ఎటువంటి జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్లే ఈ దుర్ఘటన సంభవించిందని స్థానికులు, మరియు భక్తులు వాపోతున్నారు. ఈ దుర్ఘటనలో పెద్దసంఖ్యలో గాయపడగా మృతుల సంఖ్య పెరిగే అవకాశముంది. స్థానిక అధికారులు సంఘటనా స్థలంనకు చేరుకొని వివరాలు సేకరిస్తున్నారు. పోలీసులు సంఘటనా స్థలంనకు చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## ఘనంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం



**మెళియాపుట్టి, నవంబర్ 1 ప్రభాతవార్త:**

ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం కార్యక్రమం కొసమల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీనియర్ స్కూల్ అసిస్టెంట్ అట్ల రవి అధ్యక్షతన, పాతపట్నంనకు చెందిన రామరాజు ఛారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పారశెల్లి రామరాజు ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. మొదట పొట్టి శ్రీరాములు విగ్రహానికి జాతీయ నూలు పోగులు వేసి నివాళులర్పించారు. అట్ల రవి మాట్లాడుతూ భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు ఆమరణ నిరాహారదీక్ష చేసి 1952 డిసెంబర్ 15వ తేదీన ప్రాణ త్యాగం చేసిన ధన్యజీవి అమరజీవి పొట్టి శ్రీరాములు. ఉమ్మడి మద్రాసు రాష్ట్రం నుండి విడిపోయి 1953 అక్టోబర్ 1న ఆంధ్ర రాష్ట్రం అవతరించింది. 1956 నవంబర్ 1న హైదరాబాదు రాష్ట్రం విలీనం కావడంతో ఆంధ్ర రాష్ట్రం కాస్త ఆంధ్రప్రదేశ్‌గా మారిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆంధ్ర రాష్ట్ర దినోత్సవం

**కవిటి, నవంబర్ 1 ప్రభాతవార్త:**



ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి ఎంపీడీవో మండల పరిషత్ కార్యాలయంలో పులమల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఓ, ఏవో, మండల పరిషత్ సీనియర్ సహాయకులు, సిబ్బంది మరియు హౌసింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# బాధితులకు నారా లోకేష్ పరామర్శ









